20-06Pg1exHMNWJQEBPRCKLT.qxd:20-06Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 6:10 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
20-6-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 139 పేజీలు: 16 వెల: 6.50


అపూర్వ యోగా సంగమం
యోగాతో జీవన విధానం - ఆరోగ్యకర ఆనందానికి సాధనం


సత్యమేవ జయతే

# అపూర్వ యోగా సంగమం



11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న
యోగా సమ్మేళనంలో పాల్గొనేందుకు విశాఖపట్నం విచ్చేస్తున్న...

గౌ॥ భారత ప్రధాని
## శ్రీ నరేంద్ర మోదీ గారికి
స్వాగతం.. సుస్వాగతం...

మీకు దగ్గరలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025
కార్యక్రమంలో పాల్గొనండి

**ముఖ్య వేదిక**
RK బీచ్,
విశాఖపట్నం

యోగాంధ్ర

**తేదీ & సమయం**
21 జూన్, 2025
ఉదయం 5:30 గంటల నుండి

**యోగా డే కార్యక్రమాలు**

- ప్రధానితో పాటు విశాఖలో 3 లక్షల మందికి పైగా యోగాసనాలు
- 50 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు
- రాష్ట్రవ్యాప్తంగా 1 లక్షకు పైగా ప్రాంతాల్లో 2 కోట్ల మంది ప్రజలు పాల్గొంటారు
- గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు మన ప్రభుత్వ లక్ష్యం

యోగా ఆచరణ.. ప్రశాంత జీవనానికి సూచన

యోగాతో జీవన విధానం - ఆరోగ్యకర ఆనందానికి సాధనం



ఇండోనేసియాలోని తబనాన్‌లోగల ఓ ఆలయంలో గురువారం స్థానికులు యోగా సాధన చేస్తున్న దృశ్యం

## ఎపి పిజిఎల్‌సెట్ 2025
# ఫలితాలు విడుదల

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో న్యాయ విద్య కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించిన ఎపి లాసెట్-2025, ఎపి పిజిఎల్‌సెట్-2025 ఫలితాలు విడుదల అయ్యాయి. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. పరీక్ష రాసిన అభ్యర్థులు తమ ఫలితాలను అనే అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ ఎక్స్ పోస్టులో వివరాలను వెల్లడించారు. లాసెట్ పరీక్షల్లో మొత్తం 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మొత్తం 27,253 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 20,826 మంది అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. 'మనమిత్ర' వాట్సాప్ సర్వీస్ ద్వారా కూడా ఫలితాలను సులభంగా తెలుసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం 9552300009 అనే వాట్సాప్ గవర్నెన్స్ నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపి, ఆ తర్వాత 'విద్యా సేవలు' ఆప్షన్‌ను ఎంచుకుని, ఎపి లాసెట్ ఫలితాలు2025 పై క్లిక్ చేయడం ద్వారా ర్యాంక్ కార్డును పొందవచ్చు.



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర క్రీడలమంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయిన మంత్రి లోకేష్

# జగన్ లక్ష్యం

>> రాష్ట్రాన్ని నడపాలని అనుకుంటున్నాడు. ఇక్కడ సీఎంగా ఉంది. నక్సలైట్లను, సంఘ విద్రోహశక్తులను ధైర్యంగా ఎదుర్కొన్న చంద్రబాబు అనేది గుర్తుంచుకోవాలి. జగన్ చేసే అరాచకాలను సహించేది లేదు. ఈ తరహా మాటలను సమర్థించి సమాజానికి జగన్ ఏం చెప్పాలనుకుంటున్నారు. ఎవర్ని నరుకుతారు.. ప్రజలనా ప్రజాస్వామ్యాన్నా, గంజాయి బ్యాచ్‌లోఉన్నవారిని పరామర్శకు వెళ్తారా. తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా పట్టించుకోకుండా వెళ్ళిపోయారు. ప్రమాదం చేసి రోడ్డు పక్కన వదిలేసి పోతే ప్రభుత్వం కాపాడింది. బెట్టింగ్‌లో డబ్బులు కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని ఏడాది తర్వాత పరామర్శకు వెళ్ళారు. జగన్ తన బాబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేయవచ్చుకదా. సొంత బాబాయ్ కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదు. తప్పులు చేసి అరెస్టైన మీ పార్టీ నేతలందరినీ అమాయకులంటూ జగన్ వెనకేసుకొస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎక్కడా పరిధి దాటి వ్యవహరించడం లేదు. ప్రభుత్వం స్వేచ్ఛ ఇచ్చింది కాబట్టే రాష్ట్రంలో జగన్ స్వేచ్ఛగా తిరగగల్గుతున్నారు. తన పర్యటనల ద్వారా రాష్ట్రంలో అరాచకాన్ని విధ్వంసాన్ని సృష్టించడమే లక్ష్యంగా జగన్ పర్యటనలు సాగుతున్నాయి. జగన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం. రాష్ట్రంలో అరాచకాన్ని రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కల్గించేలా జగన్ ప్రయత్నిస్తున్నారు. లిక్కర్ కేసులో ఎన్నివేలకోట్లు దోపిడి జరిగిందో బయటకు వస్తే రాష్ట్రం నివ్వెరపోతుంది అన్నారు.

# ఇక భీకర సమరమే!

>> బ్రిగేడియర్ జనరల్ ఎఫీ డెఫ్రిన్ మాట్లాడుతూ ఇరాన్ సుమారు 450 బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించిందని, ఇజ్రాయెల్‌పై 1000కిపైగా డ్రోన్లుప్రయోగించిందని ప్రకటించారు. అయితే ఇజ్రాయెల్‌కూడా తాము ఇరాన్‌లోని మూడొంతుల క్షిపణి లాంచర్లను ధ్వంసంచేసామని చెపుతోంది. ఆసుపత్రిపై దాడులుచేసి యుద్ధ నేరాలకు పాల్పడుతోందని, యుద్ధ నియమాలను ఉల్లంఘిస్తోందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. అయితే ఇరాన్ ఐఆర్జీసీ మాత్రం తాము ఆసుపత్రిపై దాడులుచేయలేదని, ఆసుపత్రి సమీపంలో ఉన్న ఇజ్రాయెల్ గూఢచర్య కమాండ్ సెంటర్‌ను ధ్వంసంచేసామని వివరణ ఇచ్చింది. అలాగే ఇరాన్‌లోని ముషెహార్ అణు ఇంధన ప్లాంట్‌పై దాడిచేయడాన్ని రష్యా తీవ్రంగా పరిగణిస్తూ హెచ్చరికలుచేసింది. ఈ దాడి చెర్నోబిల్ అణుకేంద్రంపై దాడి తరహాలో ఉందని అక్కడ మా రష్యా సిబ్బంది అధికారులే పనిచేస్తున్నారని గుర్తుచేసింది. రష్యా విదేశాంగ ప్రతినిధి మారియా జఖరోవా మాట్లాడుతూ బుషెహార్ అణు ఇంధన ప్లాంట్‌లో రష్యా స్పెషలిస్టుల రక్షణ మాబాధ్యత అని పేర్కొంది. ఈలోపు యూరోప్ దేశాలమద్దతు కూడగట్టేందుకు ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చి జెనీవాలో భేటీ అవుతున్నారు. అరాక్ న్యూక్లియర్‌కేంద్రాన్ని కూడా ధ్వంసంచేసామని ఇజ్రాయెల్ తాజాగాప్రకటించుకుంది. మిలిటరీ ఇంటెలిజెన్స్ ప్రాంతాలకు చేరువగా ఉండవద్దని ఇరాన్ అటు తమ దేశ పౌరులతోపాటు ఇజ్రాయెల్ వాసులను కూడా హెచ్చరించింది.

దెబ్బతిన్న సరోకా మెడికల్ కేంద్రాన్ని ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సందర్శించారు. ఇప్పటికే అమెరికా ఎంతో సాయం చేసిందని, ఇరాన్‌తో యుద్ధం మొదలయిన తర్వాత అమెరికా తనవంతుగా ముందుకువస్తోందని, గగనతలాన్ని పరిరక్షిస్తోందని అభినందించారు. అమెరికా ప్రత్యేకప్రతినిది స్టీవ్ విట్‌కాఫ్ ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చి లు అనేక పర్యాయాలు దౌత్యపరమైన చర్చలుజరిపినా ఫలితం కనిపించడంలేదు. సరికదా దాడులు మరింత తీవ్రం అయ్యాయి. ఇపుడు అమెరికా కూడా ఇజ్రాయెల్‌కు వత్తాసు పలుకుతూ ఇరాన్ మరింతగా ప్రత్యక్ష నరకం చవిచూస్తుందని హెచ్చరించారు. అలాగే ఇజ్రాయెల్ అయితే అయతొల్లాఖమైనీ అంతమే మా లక్ష్యం అంటూ త్వరలోనే మాసైన్యం అపనిచేస్తుందని ప్రకటించుకుంది. 40 యుద్ధవిమానాలు, వంద బాంబులతో ఇజ్రాయెల్ ఏకకాలంలో ఇరాన్‌పై దాడులుచేసింది. కీలకమైన అణుస్థావరాలను కూడా లక్ష్యంగాచేసుకుని దాడులుచేసింది. అణుస్థావరాల్లో కీలకంగా ఉన్న అరాక్ హెవీ వాటర్ రియాక్టర్‌కూడా ఉంది. ఇజ్రాయెల్ మరో యుద్ధవిమానం నాతాంజ్ సమీపంలోని యురేనియం నిల్వలకేంద్రంపైగ ఆడిచేసినట్లుప్రకటించుకుంది. నాతాంజ్‌పై ఇదేమీ కొత్తగాచేసిన దాడి కానేకాదు. 2021 ఏప్రిల్‌లోకూడా ఇజ్రాయెల్ సైబర్ దాడులుచేసి ఇరాన్ యురేనియం మౌలికవనరులను లక్ష్యంగాచేసుకుంది. ఆపరేషన్ రైజింగ్ లయన్‌పేరిట నిర్వహిస్తున్న ఈ దాడరలు రెండుదేశాలమధ్య భీకర పోరుకు దారితీయడంతో ఇరాన్ వాసులే ఎక్కువగా దాడుల భయం ఉన్న ప్రాంతాలను వీడి వెళ్లిపోతున్నారు.

## జులై 1దాకా రిమాండ్

>> కేసు నమోదు చేశారని...ప్రభుత్వానికి పోలీసులకు ఈ విషయం తెలుసన్నారు. కోర్టులో చెవిరెడ్డి తన వాదనలను స్వయంగా వినిపించారు. బాలాజీ తన పిఎ కాదని, అతను ప్రభుత్వ ఉద్యోగని తెలిపారు. ఎన్నికల సమయంలో నామినేటెడ్ పోస్టుల్లో ఉన్న వ్యక్తుల అధికారిక వాహనాలను ఎవరూ వినియోగించుకునే అవకాశం ఉండదని, ఈసీ స్వయంగా పర్యవేక్షిస్తుందన్నారు. తనకున్న ఎగుమతుల వ్యాపారం పనిమీద తరచూ కొలంబో వెళ్తుంటానని, మంగళవారం అలాగే వెళ్లబోగా బెంగుళూరు విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులు ఆపారని, తనపై ఎల్‌ఓసి ఉన్నట్లు చెప్పారని అన్నారు. గన్‌మెన్ గిరిని ప్రలోభపెట్టి తమకు అనుకూలంగా పోలీసులు స్టేట్‌మెంట్ ఇప్పించుకున్నారని, మరో గన్‌మెన్ మదన్‌రెడ్డి.. అనుకూలంగా చెప్పనందున సిట్ అధికారులు దాడి చేశారని, దీంతో అతను చికిత్స పొందుతున్నాడని చెవిరెడ్డి వాదించారు. విజయవాడ ప్రభుత్వాసుపత్రికి వైద్యపరీక్షల కోసం తీసుకొచ్చినపుడు చెవిరెడ్డి భాస్కరరెడ్డి పోలీసులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పోలీసు వ్యానులో ఆయనను బుధవారం సాయంత్రం నాలుగు గంటలు ఆసుపత్రి ప్రాంగణానికి తీసుకొచ్చారు. ఆ సమయంలో అస్పత్రి వద్ద ఉన్న వైకాపా శ్రేణులను చూసి...తనను అక్రమంగా అరెస్ట్ చేశారంటూఅరిచారు. 'తప్పుడుకేసులు ఎదుర్కోవడానికి సిద్దంగా ఉన్నాను. వాళ్ళు చెప్పిన చోట సంతకం పెట్టాలని ఒత్తిడిచేశారు. వాళ్ళు చెప్పినట్లు సంతకం చేయడానికి నేనున్నాను' అంటూ చెవిరెడ్డి హాల్‌చల్ చేయడంతో పోలీసులు ఆయన్ను ఆస్పత్రి లోపలకు తీసుకెళ్లారు.

## పిఎస్సార్‌కు ఊరట

>> నేత కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తనపై తప్పుడు కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి వేధింపులకు గురిచేసారంటూ జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదుపై ఇబ్రహీంపట్నం పోలీసులు, ఐపీఎస్‌లు, ఇతర పోలీసు అధికారులపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. తనపై కేసును కొట్టేయాలని కోరుతూ పిఎస్సార్ దాఖలు చేసిన వ్యాజ్యంపై హైకోర్టు విచారణ జరిపింది. ఇదే కేసులో ఐపిఎస్ అధికారులు కాంతిరాణా టాటా, విశాల్ గున్నీ, ఎసిపి కె.హనుమంతరావు, సిఐ ఎం.సత్యన్నారాయణలపై తదుపరి చర్యలు నిలుపుదల చేస్తూ హైకోర్టు ఈ ఏడాది మేలో మధ్యంతర ఉత్తర్వులిచ్చింది.

# అమరావతిలో స్పోర్ట్స్ సిటీకి సహకరించండి
## ఎపిని స్పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు చేయూతనివ్వండి: కేంద్రమంత్రి మాండవీయను కోరిన మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించే స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక, ఉపాధి శాఖల మంత్రి మన్సుఖ్ మాండవీయను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. న్యూఢిల్లీలో కేంద్రమంత్రి మన్సుఖ్‌తో లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అమరావతిలో రాజధాని నిర్మాణపనులు శరవేగంగా కొనసాగుతున్నాయి, స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రపంచస్థాయి శిక్షణ, సౌకర్యాలను కల్పించడం, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై వివిధ క్రీడావిభాగాల్లో అథ్లెట్లకు మద్దతు నివ్వడం స్పోర్ట్స్ సిటీ ప్రధాన లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ ను స్పోర్ట్స్ హబ్ గా మార్చడానికి సహకారం అందించాలని కోరారు. కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన గుంటూరు సమీపాన నాగార్జున యూనివర్సిటీలో అథ్లెటిక్స్, ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్, కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్‌లో హాకీ, షూటింగ్‌లకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేయాలని కోరారు. ఖేలో ఇండియా పథకంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా 39 ప్రాజెక్టులకు సంబంధించి రూ.341.57 కోట్లతో ఎపి ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలకు త్వరితగతిన ఆమోదంతెలపాలన్నారు. ఖేలో ఇండియాలో భాగంగా అథ్లెటిక్స్, రెజ్లింగ్ స్టేట్ లెవల్ సెంటర్ ను తిరుపతిలో నెలకొల్పాలన్నారు. ఎపిలో ఇఎస్ఐ హాస్పిటల్స్ అభివృద్ధికి సహకరించాలని లోకేష్ విజ్ఞప్తిచేశారు. కేంద్రమంత్రి మాండవీయ స్పందిస్తూ ఎపిని స్పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారు.

# టోనీ బ్లెయిర్‌తో మంత్రి లోకేష్ భేటీ

>> యేడాది జులైనెలలో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబాయిలో కలిశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యావ్యవస్థలో ఎఐ టూల్స్ ను ఉపయోగించడానికి తమ సంస్థ అయిన టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టిబిఐ) ద్వారా సహకరించేందుకు టోనీ బ్లెయిర్ అంగీకరించారు. ఆ మేరకు విద్యారంగంలో అధునాతన సాంకేతికతను అమలుచేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ఎపి విద్యాశాఖ, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టిబిఐ) నడుమ 2024 డిసెంబర్‌లో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా టిబిఐ విజయవాడలో తమ ఎంబెడెడ్ బృందాన్ని మొహరించి రెండు ప్రధాన అంశాలపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తోంది. అందులో 1). ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యలో సంస్కరణలు 2). గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్థాపన. ఎపి విద్యాశాఖ, టిబిఐ నడుమ ఒప్పందం తర్వాత ఏ మేరకు పురోగతి సాధించారనే అంశంపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న నైపుణ్యాభివృద్ధి ఎజెండా, స్కిల్ సెన్సస్, దేశం వెలుపల యువతకు ఉపాధి వంటి అంశాల్లో టిబిఐ సాంకేతిక మద్దతుపై ఈ సమావేశంలో చర్చించారు. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సలహా బోర్డులో చేరాల్సిందిగా టోనీ బ్లెయిర్‌ను మంత్రి లోకేష్ ఈ సందర్భంగా ఆహ్వానించారు. నైపుణ్య శిక్షణ అంశాలు మరియు గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారం పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య ఒప్పందం కుదిరింది. ఆగస్టులో విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్‌కు టిబిఐ భాగస్వామిగా ఉంటుందని టోనీ బ్లెయిర్ అన్నారు. ఈ సమావేశంలో విద్య శాఖ కార్యదర్శి కోన శశిధర్, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# యోగా వర్సిటీకి కృషి

>> బీచ్ నుంచి భోగాపురం వరకు కార్యక్రమాలు ఉంటాయి. యోగా నిర్వహణకు యోగి 5 స్మార్ట్ మ్యాట్ యాప్ అందుబాటులోకి వచ్చింది. ఇది మ్యాట్ టీచర్‌కు అసిస్టెంట్‌గా, విద్యార్థికి గైడ్‌లా పనిచేస్తుంది. సిఎస్ఆర్ ద్వారా యోగాను జిల్లాల్లో ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటాము. భారత్‌లో యోగా వారసత్వంగా వచ్చింది. యోగా ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ నినాదంతో ఈ ఏడాది కార్యక్రమం చేపట్టాము. 2 గిన్నిస్ బుక్ రికార్డుల కోసం కృషిచేస్తున్నాము. పెద్ద సంఖ్యలో యోగాలో పాల్గొనడంలో రికార్డు. 3.50 లక్షల మందితో సూర్య నమస్కారాల కార్యక్రమం ఉంటుంది. రేపు 108 నిమిషాలపాటు సూర్య నమస్కారాల కార్యక్రమం ఉంటుంది. ఏజెన్సీ ప్రాంతాల నుంచి 25000 మంది విద్యార్థులు వస్తారు. మొత్తం 22 వరల్డ్ బుక్ రికార్డుల కోసం కృషిచేస్తున్నాము. ఉ.6.30 నుంచి ఉ.8 వరకు కార్యక్రమం ఉంటుంది. ఉదయం 7 గం.కు యోగా ప్రారంభమవుతుంది. ఆర్కె బీచ్ నుంచి 3.75లక్షల మందికిపైగా యోగాలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం, ఇదే సందర్భంలో విశాఖలోనే కొన్ని ప్రత్యేక స్కెరుల్లో లక్షల సంఖ్యలో యోగా చేస్తారన్నారు. యోగా ఇకపై మన జీవన సరళిగా మారుతుందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ యోగాసనాలు చేసేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఒక యువకుడు ఆరోగ్యపరంగా ఉపయోడే ఒక విధానాన్ని వివరించారు. ఇక ఇదే కార్యక్రమంలో సిఎం మాట్లాడుతూ యోగ పరమైనది కాదన్నారు. ఇది భారతీయ సాంస్కృతిక జీవనమన్నారు, హిందువులు గతంలో శనివారం ఉపవాసం ఉండే వారు. క్రైస్తవులు ఉపవాసం చేసారు. ముస్లిములు ఉపవాసం చేసారు. వీటిని మతపరంగా భావించకూడదు. ఇవన్ని ఆరోగ్య సూత్రాలతో ముడిపడి ఉంటాయన్నారు. తాము బ్రహ్మోత్సవాల సమయంలో ఉపవాసం ఉండే వాళ్లమన్నారు. యోగా ఆరోగ్యానికి ఉపకరించే శారీరక వ్యాయమన్నారు.

# బనకచర్లను అడ్డుకోండి

>> విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం2014లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు తెలియజేశారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఎపి చెబుతోందని, జిడబ్ల్యూడీటీ 1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఎపి పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్‌కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలని, బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్‌శక్తి మంత్రితో సిఎం పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్ల కుండా చూడాలని కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు. సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్త పట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఎపి చేపట్టిందని కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్‌కు తెలియజేశారు.

# యుద్ధాన్ని నేను ఆపలేదు..

>> ట్రంప్ మాట్లాడుతూ చాలా తెలివైనిద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆపరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తికలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయన్నారు. అంతేకాకుండా భారత్ ఫాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు తెలిపారు. భారత్ పాకిస్థాన్‌మధ్య గతనెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయం ఏమీ లేదని మోడీ తేల్చిచెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండుదేశాల సైన్యం చర్చలుజరిపి తీసుకున్న నిర్ణయమని మధ్యవరినత ఎవరూ లేరన్నారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌కు ఫోన్‌లో చెప్పానని మోడీ అన్నారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించదని ఆయన స్పష్టంచేసారు. ఈ చర్చల తర్వాతకూడా ట్రంప్ మళ్లీ పాతపాటే పాడారు. మంచిది నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోడీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నానని అన్నారు. ఆ తర్వాత 24 గంటలు గవవకముందే అమెరికా అధ్యక్షుడు యుద్ధాన్ని తాను ఆపలేదని ఇద్దరు మేధావులైన ప్రముఖులే పరిష్కరించుకున్నారన్నారు.

# 'రివర్స్ పంపింగ్' శ్రేయస్కరం

>> వరం నుంచి సంవత్సరానికి వందరోజులు రోజుకు 3నుంచి నాలుగు టిఎంసిలు తీసుకొని రావొచ్చని దీనికి గాను పోలవరం కుడికాల్వకు మరో కాల్వకూడా సమాంతరంగా తవ్వి ఉపయోగించుకోవచ్చని వారు తెలిపారు. ఏలాంటి భూసేకరణ చేపట్టకుండా నాగార్జునసాగర్‌కు, శ్రీశైలంకు నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని పేర్కొన్నారు. నాగర్జునసాగర్, శ్రీశైలంలో రివర్స్ టర్బన్స్ కూడా ఇప్పటికే ఉపయోగిస్తున్నారు. 2019 నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో తెలంగాణ ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌లో గోదావరి జలాలు ఉభయరాష్ట్రాలు శ్రీశైలం వరకు తీసుకొచ్చి అన్ని బేసిన్‌లకు వాడుకొందామని అనేక సమావేశాలలో చర్చించారు. కృష్ణానదిలో తగ్గిపోతున్న వరదజలాలను పూడ్చుకోవడానికి నాలుగు సార్లు ఉభయరాష్ట్రాల ఇంజనీర్ల సమావేశం కూడా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసినజగన్ రెండు టిఎంసిలు పోలవరం నుంచి బనకచర్లద్వారా ఎత్తిపోసుకుంటామని రివర్స్ పంపింగ్ ప్రతిపాదనకు సమ్మతి తెలుపకుండా తిరస్కరించారు. ప్రస్తుత సిఎం చంద్రబాబు కూడా అదే ప్రతిపాదనతో ముందుకు పోతున్నారు. ఈ పథకాన్ని హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్‌ఏఎం) అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో నిర్మించతలపెట్టారు. 3 లక్షల హెక్టార్ల ఆయకట్టు స్థిరీకరణ, కొత్తగా 9.14 లక్షల హెక్టార్ల ఆయకట్టుకు సాగునీరు, 80 లక్షల మందికి తాగునీరు, పారిశ్రామికావసరాలకు 20 టీఎంసీలు, 200 మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకోసం రోజుకు రెండు టీఎంసీల చొప్పున 100 రోజుల పాటు 200 టీఎంసీల గోదావరి వరద జలాలను ఈ ప్రాజెక్టుకు తరలిస్తారు. . కరువు సీమ రాయలసీమతో పాటు పల్నాడునూ సస్యశ్యామలం అవుతుందని భావిస్తున్నారు.

పెన్నాబేసిన్‌కు నీటిని తరలించే బనకచర్ల పథకం మూడు దశల్లో చేపడుతారు. పోలవరం-బనకచర్ల మొదటి దశ కింద గోదావరి జలాలను పోలవరం డ్యాంనుంచి కుడి ప్రధాన కాలువ ద్వారా ప్రకాశం బ్యారేజీకి మళ్లిస్తారు. ఇప్పటికే ఈ కుడి కాలువ ద్వారా పట్టిసీమ నుంచి 80 టీఎంసీలను కృష్ణా డెల్టాకు మళ్లిస్తున్నారు. ఈ కాలువ సామర్థ్యం రోజుకు 18,000 క్యూసెక్కుల నుంచి 35,000 క్యూసెక్కుల చొప్పున రెండు టీఎంసీల చొప్పున 100 రోజులు ఎత్తిపోస్తారు. ఇందుకు 290 మెగావాట్ల విద్యుత్ అవసరం. కుడికాలువ విస్తరణకు 9,000 ఎకరాల భూమి సేకరించాలి. అలాగే దీనికి సమాంతరంగా 40 కిలోమీటర్ల మేర కొత్త కాలువ నిర్మించాల్సి ఉంటుంది. ఈ దశకు రూ.13,800 కోట్లు వ్యయమవుతుందని అంచనావేశారు. బొల్లాపల్లి రిజర్వాయర్లోకి ఎత్తిపోయడంతో రెండోదశ మొదలవుతోంది. పోలవరంబనకచర్ల ప్రాజెక్టుకు వెన్నెముక బొల్లాపల్లి రిజర్వాయరు వ్యవహరిస్తుంది. దీని సామర్థ్యం 173 టీఎంసీలు. రెండో దశలో ప్రకాశం బ్యారేజీ ఫోర్‌షోర్ నుంచి ఆరు దశల్లో ఈ రిజర్వాయరులోకి నీటిని ఎత్తిపోస్తారు. దీనికి మరో ప్రత్యామ్నాయం 1.2 కిలోమీటర్ల పొడవున టన్నెల్‌ను నిర్మించడం. అయితే మొదటి ప్రణాళికతోనే సాంకేతికంగా, ఆర్థికంగా లబ్ధి చేకూరుతుంది. దీని అమలుకు కేవలం 15 గ్రామాలకు సహాయ, పునరావాసం కల్పిస్తే సరిపోతుంది. పైగా జాతీయ స్థాయిలో నిర్మించే రిజర్వాయర్లకు ఒక టీఎంసీకి సగటున రూ.100 కోట్ల నుంచి 200 కోట్లు వ్యయమవుతుంటే, బొల్లాపల్లి రిజర్వాయరుకు టీఎంసీకి సగటున రూ.30 కోట్లు మాత్రమే ఖర్చవుతుంది. పైగా దీనిద్వారా 230మెగావాట్ల జలవిద్యుదుత్పత్తి కూడా జరుగు తుంది. ఈ రిజర్వాయరు నిర్మాణానికి రూ.35,760 కోట్ల వ్యయమవు తుందని అంచనా. మూడు ఎత్తిపోతలతో మూడో దశ ఉంటుంది.

మూడో దశలో బొల్లాపల్లినుంచి రోజుకు రెండు టీఎంసీలను బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌కు తరలించేందుకు 3 ఎత్తిపోతల పథకాలను నిర్మించాల్సి ఉంటుంది. ఆ రిజర్వాయరు నుంచి సిద్ధాపురం చెరువుకు నీటిని తీసుకెళ్లి.. అక్కడి నుంచి 11 కిలోమీటర్ల టన్నెల్ మార్గంగుండా బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్ లోకి తరలించాలి. సిద్ధాపురం నుంచి నీటిని తోడిన తర్వాత.. కాలువ ద్వారా 200 మెగావాట్ల జల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే వీలుంది. అలాగే నల్లమల సాగర్ నుంచి వెలిగొండ ప్రాజెక్టుకు కూడా 0.5 టీఎంసీని తరలించాలి. మూడో దశ పూర్తి చేసేందుకు రూ.32,350 కోట్ల ఖర్చవుతుందని అంచనా. మొత్తంగా మూడు దశల్లో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.81,900 కోట్లు వ్యయమవుతాయి. తెలంగాణ విశ్రాంత ఇంజనీర్లు ప్రతిపాదన కేవలం 25వేల కోట్లతోనే పూర్తవుతోంది అంతే కాదు ఉభయ రాష్ట్రాలలోని కోట్లాది మందికి తాగునీరు మూడు కోట్లఎకరాల సాగుభూమికి స్థిరీకరణ ఏర్పడే అవకాశం కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈదిశగాఆలోచిస్తే తెలుగు రాష్ట్రాలమధ్య స్నేహబంధం పెరుగుతోంది. అలాకాదని మొండిగా ముందుకు పోతే పెన్నాబెసిన్‌కు 200 టిఎంసిలు ఎపి తరలిస్తున్నదని కృష్ణానదిలో తెలంగాణ అదనంగా 200 టిఎంసిలు నీటిని డిమాండ్ చేస్తుందని తెలంగాణ విశాంత ఇంజనీర్లు అప్పుడే గొంతు విప్పారు. ఒకవేళ తెలంగాణ విశ్రాంత ఇంజనీర్ల ప్రతిపాదన ఒప్పుకొంటే ఈ ప్రాజెక్టు నిర్మాణబాధ్యత కేంద్రప్రభుత్వం తీసుకొంటుంది. ఇరురాష్ట్రాలకు ఆర్థికభారం ఉండదు అంతేకాదు పాలమూరు రంగారెడ్డి, డిండి, కల్వకుర్తి, నెట్టెంపాడు ఎస్ఎల్‌బిసి, ఉదయసముద్రం ప్రాజెక్టులకు నికరనీటి జలాలు ఉపయోగించుకొనే అవకాశం గోదావరి జలాల ఎత్తిపోతలతో వస్తుంది.

## వారం - వర్జ్యం

తేది : 20-06-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
నవమి ఉ.9.47
రేవతి రా.9.42
వర్జ్యం సా.4.06-5.35
దు.8.13-9.04, 2) మ.12.36-1.28
శుభసమయం : ఉ.5.15-6.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం** : పెండింగ్‌లో పడిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభం**: సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఇంటాబయిటా ప్రోత్సాహం.

**మిథునం**: బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. వివాహయత్నాలు ఫలిస్తాయి.

**కర్కాటకం** : వృత్తి - వ్యాపారాలలో లాభాలు పొందుతారు. తండ్రిద్వారా ఆస్తి లాభాలు పొందుతారు.

**సింహం** :కాంట్రాక్టులు లాభిస్తాయి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య** : దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. రుణ ఒత్తిడులనుండి బయటపడతారు.

**తుల** : అందరిలోను ప్రత్యేక గుర్తింపు పొందుతారు. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం**: సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు**: జీవిత భాగస్వామి సలహాతో నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వాహన సౌఖ్యం.

**మకరం**: రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలవారికి ఊహించని సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**కుంభం** : శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు.

**మీనం** : భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అరాచకాలు సృష్టిస్తే తాటతీస్తాం
## అభివృద్ధికి అడ్డు తగిలితే అసలు సహించం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అరాచకాలు. అల్లర్లు సృష్టించాలనుకుంటే తాట తీస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. తమ ప్రభుత్వం ఎవ్వరిపైన కక్షసాధించదన్నారు. గత ప్రభుత్వంలో తప్పులు చేసిన పరిధిలో శిక్షలకు గురికాక తప్పదన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు. ఏ వ్యవస్థను తాము దుర్వినియోగం చేయమని స్పష్టం చేసారు. విశాఖలో యోగా కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసిన తరువాత గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా అల్లర్లు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. రాష్ట్రంలో అభివృద్ధికి అడుగడుగున అరాచకం సృష్టించాలనే ఓ దుర్మార్గపు ఆలోచన దోరణి కొనసాగుతుందన్నారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన నిమిత్తం 3 కార్లు, 100 మంది జనానికి మాత్రమే పోలీసులు అనుమతిఇచ్చారు. అంతకంటే ఎక్కువమంది ఎలావెళ్తారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాకు అనుమతులు ఇచ్చారా? విశాఖకు, తిరుపతికి నేను వచ్చినప్పుడు మీరు ఎలా వ్యవహరించారు. అయినా సహించామన్నారు. మీరు ఎంత చేస్తున్నారు. 2029లో ఎన్నికలు ఉంటాయి.. ఇప్పుడు నీ వెంట వచ్చిన జనాన్ని చూసి మేము ఎందుకు భయపడతాం. ప్రజలు అడిగితే మేము సమాధానం చెబుతాం. కానీ మా నేతలను వైకాంగ్రెస్ శ్రేణులు నిలదీస్తే తాటతీస్తాను .. ఇందులో సందేహం లేదు. నీ వాహనాలు ఢీ కొట్టి ఒకరు చనిపోతే ఎందుకు పరామర్శించవు. బెట్టింగ్ ప్రాణానికి ఉన్న విలువ నీ వాహనం ఢీకొట్టి చనిపోయిన వారి ప్రాణానికి లేదా. నన్ను, వైజాగ్, తిరుపతిలో ఆపితే నేను దౌర్జన్యం చేశానా. శాంతి భద్రతలు ప్రభుత్వానికి చాలా ముఖ్యం. ఓ వైపు యోగా జరుగుతుంటే.. మరోవైపు వైకాంగ్రెస్ పార్టీ శ్రేణులు రఫ్ఫా రఫ్ఫా అంటున్నారని మండిపడ్డారు. చంపండి.. నరకండి.. అని ఎవరైనా అంటారా అని ప్రశ్నించారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని సీఎం చంద్రబాబు నిలదీశారు. ఎపిలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా అని ప్రశ్నించారు. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శా. వైసీపీ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. వైసీపీ నేతల వాహనం ఢీకొని చనిపోతే పట్టించుకోరా అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు. కొందరికి క్రైమ్ కూడా అలవాటు అయిపోయింది. అంతా యోగా చేస్తే పబ్లిక్ అటెన్షన్ డైవర్ట్ చేయాలని ఇలాంటివి చేస్తున్నారు. ఒకప్పుడు చెడ్డ లక్షణాలు ఉన్న వ్యక్తిని రాజకీయాల్లో దూరం పెట్టేవారు. ఇప్పుడు వారినే వెనకేసుకుని తిరుగుతున్నారు. మేము ఎప్పుడైనా పోలీసులు వద్దంటే నిబంధనలకు విరుద్ధంగా వెళ్లామా. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్, అత్యాచారాలు చేసే వారికి విగ్రహాలు పెడుతున్నారు. ఎపిలో గంజాయి చాలా వరకు కంట్రోల్ చేశాం. గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అరాచకాలు జరిగాయి. తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుంది. మీరు మారాలి.. లేకుంటే ప్రజలు మార్చాలి. ప్రశాంతంగా ఉండే కుప్పంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అటువంటి వారిని ఉపేక్షిస్తే చరిత్ర క్షమించదన్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

20-6-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 139 పేజీలు: 16 వెల: 6.50

జస్టిస్ వర్మ ఇంట్లో కరెన్సీ కట్టలు నిజమే: కమిటీ
13

అమెరికా స్టూడెంట్ వీసా జారీ ప్రక్రియ షురూ

# సముద్రంలో కలిసే నీటిపై జగడమా?

- తెలంగాణవాదం వింతగా ఉంది..
- రెండు రాష్ట్రాలు ఆ నీటిని వాడుకోవచ్చు
- వివాదం సృష్టించడం ప్రజలను మభ్యపెట్టడానికే
- 'బనకచర్ల'ప్రాజెక్టుపై సిఎం చంద్రబాబు



**విజయవాడ, జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** సముద్రంలో కలిసే నీళ్ల వాడకంపై వివాదం ఎందుకు తెలంగాణా లేవనేత్తుందో అర్ధంగాని అంశమని ఏపీ చంద్రబాబు వ్యాఖ్యానించారు. గురువారం మీడియాతో ఇష్టాగోష్టిలో బనకచర్లపై అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణా లేవనెత్తిన అభ్యంతరంపై ముఖ్యమంత్రి సముద్రంలోకలిసే జలాలను రెండు రాష్ట్రాలూ కలిసి వాడుకుందామని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "గోదావరిలో నీళ్లను ఇరురాష్ట్రాలు వాడుతున్నాయి. పోలవరం తప్ప మిగతావి అనుమతి రాని ప్రాజెక్టులే. విభజన చట్టంలో భాగంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. గోదావరి ప్రవాహంలో చిట్టచివరి రాష్ట్రంగా వచ్చిన నీటిని మరో బేసిన్ కు తరలిస్తున్నాం. గతంలో కృష్ణా బ్యారేజ్ పై ఇరు రాష్ట్రాల సిబ్బంది గొడవ పడ్డారు. గవర్నర్‌వద్ద కూర్చొని గతంలో సమస్య పరిష్కరించు కున్నాం. కృష్ణాలో తక్కువ ఉన్న నీటిపై గొడవ పడితే లాభంలేదు. ప్రాజెక్టుల వారీగాచేసిన కేటాయింపులను అలాగే కొనసాగిద్దాం. కొత్త ట్రిబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేనే చాలా ప్రాజెక్టులు మొదలుపెట్టాను. దేవాదుల, కల్వకుర్తి ప్రాజెక్టులు నేనే మొదలు పెట్టాను. ఎల్లంపల్లి ప్రాజెక్టుపై వివాదం వస్తే అసెంబ్లీలో పోరాడాం. కాళేశ్వరం గురించి ఎప్పుడూ నేను అభ్యంతరం చెప్పలేదు. రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి వాడుకునే నీటిపై ఎందుకు వివాదాలు పెట్టుకోవాలి. సముద్రంలో కలిసే నీటి వాడకంపై చట్టబద్ధత కావాలంటే కేంద్రంతో చర్చిద్దాం. సముద్రంలో కలిసే నీటివాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసం? రెండు రాష్ట్రాల జల వివాదాల వల్ల ఎలాంటి లాభం లేదు. వివాదం సృష్టిస్తే ప్రజలను మభ్యపెట్టడమే అవుతుంది. ఈ అంశంపై పోరాటాలు అక్కర్లేదు. ప్రాజెక్టులు కట్టి నీళ్లు తీసుకోండి ఎవరు వద్దన్నారని ముఖ్యమంత్రి అన్నారు.

## బనకచర్లను అడ్డుకోండి

### కేంద్రాన్ని కోరిన తెలంగాణ సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్



ఆ ప్రాజెక్టు తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధం

జిడబ్ల్యుడిటి, పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ఎపి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్19:** తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఎపి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సిఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు >>2



గురువారం న్యూఢిల్లీలో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో భేటీ అయిన మంత్రి లోకేష్

## బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో మంత్రి లోకేష్ భేటీ

### రాష్ట్ర విద్యాశాఖ, టిబిఐ నడుమ ఒప్పందంపై సమీక్ష

### విద్యలో ఎఐ టూల్స్ వినియోగంపై చర్చలు

**విజయవాడ, జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** బిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ తో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో టోనీ బ్లెయిర్‌ను మంత్రి లోకేష్ కలుసుకుని పలు అంశాలపై చర్చించారు ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యలో ఎఐ టూల్స్ వినియోగంపై నైపుణ్య శిక్షణ అంశాలు గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉన్నత విద్యలో సంస్కరణలు, సాంకేతిక మద్దతుపై సమీన్యూఢిల్లీ: బ్రిటన్ మాజీ ప్రధాని, టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టిబిఐ) వ్యవస్థాపకుడు టోనీ బ్లెయిర్‌తో రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి లోకేష్ సమావేశంలో చర్చించారు. గత >>2

## 23న కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభ

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్డీయే పాలన ఏడాది పూర్తి చేసుకుంది. ఈ నెల 23న కూటమి ప్రభుత్వం మొదటి వార్షికోత్సవ సభ జరుపుకోనుంది. ఎపి సచివాలయం వెనక ప్రాంతంలో సాయంత్రం ఐదు గంటలకు సభ ప్రారంభం కానుంది. 'సుపరిపాలన తొలి అడుగు' పేరుతో దీనిని నిర్వహించనున్నారు. ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం ఏం సాధించింది? రాబోయే నాలు గేళ్లలో ఎలాంటి లక్ష్యాలను సాధించాలనుకుంటోంది? ఏ విజన్‌తో అడుగులు ముందుకు వేయనుందన్న అంశాలు ప్రజలకు వివరించేలా ఈ కార్యక్రమం రూపొందించారు. సుపరిపాలన, సమ్మిళితవృద్ధికి పునరంకితం అయ్యేలా ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 12న కూటమి మొదటి వార్షికోత్సవ సభ జరగాల్సి ఉంది. కానీ ఆ రోజు అహ్మదాబాద్ విమాన ప్రమాదంతో అది కాస్తా వాయిదా పడింది. ఈ క్రమంలో ఈ నెల 23న దీనిని నిర్వహించనున్నారు.

## చెవిరెడ్డి, వెంకటేష్ జులై 1దాకా రిమాండ్

### రెండు రోజులు కస్టడీ కోరిన సిట్

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో వైకాంగ్రెస్‌పార్టీ నేత,మాజీ ఎంఎల్‌ఎ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఆయన సన్నిహితుడు వెంకటేష్‌నాయుడులకు విజయవాడలోని ఎసిబి ప్రత్యేక కోర్టు రిమాండ్ విధించింది. వచ్చే నెల ఒకటవ తేదీ వరకు ఇద్దరికీ రిమాండ్ విధిస్తూ న్యాయాధికారి భాస్కరరావు...బుధవారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. వీరిని విజయవాడ లోని జిల్లా జైలుకు తరలించారు. చెవిరెడ్డిని బెంగుళూరు అరెస్ట్ చేసారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్యపరీక్షల అనంతరం నిందితులను సాయంత్రం ఎసిబి కోర్టు న్యాయాధికారి ఎదుట సిట్ అధికారులు ప్రవేశపెట్టారు. ఇరువర్గాల వాదనల అనంతరం న్యాయాధికారి ఈమేరకు ఆదేశాలిచ్చారు. తనకు వెన్నునొప్పి ఉందని, ప్రత్యేక వసతులు కల్పించాలని న్యాయాధికారిని చెవిరెడ్డి భాస్కరరెడ్డి కోరారు. దీనిని పరిగణనలోకి తీసుకుని.. మంచం,దిండు,దుప్పటి,దోమతెరకు అనుమతించారు. వైద్యపరీక్షల అనంతరం నిందితులను న్యాయాధికారి ఎదుట హాజరుపర్చేందుకు కోర్టు కాంప్లెక్స్‌కు పోలీసులు తీసుకొచ్చినపుడు చెవిరెడ్డి వారిపై మండిపడ్డారు. బస్సు దిగి, కోర్టులోకి వెళ్లే తనపై తప్పుడు >>2


## జెత్వానీ కేసు: పిఎస్సార్‌కు ఊరట

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:** సినీనటి కాదంబరి జెత్వానీ కేసులో ఐపిఎస్ అధికారి పిఎస్సార్ ఆంజనేయులుకు హైకోర్టులో ఊరట లభించింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు నమోదు చేసిన కేసులో పిఎస్సార్‌పై తదుపరి చర్యలన్నింటినీ నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఇదేకేసులో ఇతర నిందితులు, ఐపిఎస్ అధికారులు కాంతిరాణా టాటా, విశాల్‌గున్నీ తదితరులు చేసిన వ్యాజ్యాలతో పిఎస్సార్ వ్యాజ్యాన్ని జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ బుధవారం ఈ మేరకు మధ్యం తర ఉత్తర్వులిచ్చారు. వైకాపా >>2



## పోలవరం నుంచి శ్రీశైలం 'రివర్స్ పంపింగ్' శ్రేయస్కరం

### రెండు తెలుగు రాష్ట్రాలకు లాభదాయకం



### రూ. 25 వేల కోట్లతో సాగర్ నుంచి శ్రీశైలానికి గోదావరి జలాలు

### భూసేకరణ వంటి ప్రతిబంధకాలు లేని ప్రాజెక్టు

### తెలంగాణ విశ్రాంత ఇంజనీర్ల కొత్త ప్రతిపాదన

**హైదరాబాద్,జూన్ 19,ప్రభాతవార్త:** జాతీయ నదుల అనుసంధానంలోనూ కీలక భూమిక వహించే పోలవరంబనకచర్ల అనుసంధాన పథకానికి రాయలసీమకు మాత్రమే గేట్‌వేగా పరిమితం చేయకుండా ఉభయ తెలుగురాష్ట్రాలకు వరప్రదాయినిగా ఉపయోగించుకొనే అవకాశం ఉంది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌ల మధ్య చిచ్చు రాజేసిన పోలవరం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంకు రూ.81,900 కోట్ల వ్యయమవుతుందన్నది ప్రాథమిక అంచకట్టారు. పోలవరం నుంచి శ్రీశైలంకు రివర్స్ నీటిని తరలిస్తే ఉభయ రాష్ట్రాల మధ్య శాశ్వతంగా నీటి యుద్ధాలకు ముగింపు పలకడమే కాకుండా పసిడి పంటలతో తులతూగే అవకాశం ఉంది. పోలవరం నుంచి శ్రీశైలంకు గోదావరి నీటిని రివర్స్‌పంపింగ్ ద్వారా ఎత్తిపోయడం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు మేలుజరుగుతుందని తెలంగాణ విశ్రాంత ఇంజనీర్ల సంఘం అధ్యక్షులు శ్యాంప్రసాద్‌రెడ్డి, కార్యదర్శులు వెంకటేశం అభిప్రాయపడుతున్నారు. పోలవరం నుంచి గోదావరి వరదజలాలు రోజుకు 3నుంచి 4 టిఎంసిలు పులిచింతల, నాగార్జున సాగర్ టేయిల్‌పాండ్,ఎన్ఎస్‌పి జలాశయాలను ఉపయోగించుకొని శ్రీశైలం వరకు రివర్స్‌పంపింగ్ ద్వారా తరలించి ఉభయ తెలుగురాష్ట్రాల నీటి అవసరాలను తీర్చుకోవచ్చని వారు తెలిపారు.

బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం కర్నాటక రాష్ట్రం లాల్‌బహద్దూర్ డ్యామ్ 5మీటర్ల ఎఫ్ఆర్ఎల్ ఎత్తును పెంచుకోవడాని 125 టిఎంసిలు అదనంగా నిల్వచేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని తెలంగాణ విశ్రాంత ఇంజనీర్లు గుర్తుచేశారు. శ్రీశైలంకు తగ్గే కృష్ణానది వరద జలాలను ప్రత్యామ్నయంగా గోదావరి జలాలు సప్లమెంటరీ ఫీడింగ్‌గా ఉపయోగించుకోవ డానికి వీలవుతోందని వారు పేర్కొన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో లోటు ఏర్పడేజలాలు గోదావరి జలాలతో పూడ్చుకొనే అవకాశం ఉందని వారు వివరించారు. పోల >>2



## భారత్-పాక్ యుద్ధాన్ని నేను ఆపలేదు.. వారిద్దరే పరిష్కరించారు

### మాటమార్చిన ట్రంప్

**వాషింగ్టన్,జూన్ 19:** భారత్ పాక్ యుద్ధాన్ని ఆపింది తాను కాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఎట్టకేలకు నిజం అంగీకరించారు. భారత్ పాక్‌కు చెందిన ఇద్దరు మేధావులైన నేతలు ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలను పరిష్కరించారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌అన్నారు. ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయం ఏమీ లేదని అన్నారు. ఈ యుద్ధం విరమింపచేయడంలో తన జోక్యం ఏమీ లేదని భారత్‌పాక్ దేశాలే ఉద్రిక్తతలు పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీచీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవర్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా >>2



ఇరాన్ క్షిపణి దాడిలో ధ్వంసమైన ఇరాక్‌లోని సొరొకా హాస్పిటల్ భవనం

## ఇక భీకర సమరమే!

### ఇరాన్ యురేనియం నిల్వలే ఇజ్రాయెల్ టార్గెట్

### ఖమేనీ అంతమే తమ లక్ష్యమన్న నెతన్యాహు

### ఇజ్రాయెల్ హెచ్చరికలకు ట్రంప్ వత్తాసు

### దూసుకువస్తున్న క్షిపణులతో రణరంగంలా మారిన పశ్చిమాసియా


**టెహ్రాన్,జూన్ 19:** ఇరాన్ ఇజ్రాయల్‌లమధ్య దాడులు తీవ్రం అయ్యాయి. యుద్ధం తీవ్రతరం చేసినట్లుగా ఇపుడున్న సైనిక ఘర్షణలు చెపుతున్నాయి. ఇరాన్‌లోని అణుస్థావరాలు, అణు శాస్త్రవేత్తలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులుచేస్తే ఇరాన్ కూడా తామేమీ తక్కువ కాదంటూ ఇజ్రాయెల్‌కు చెందిన గూఢచర్య సంస్థ మొస్సాద్ కేంద్రకార్యాలయంపై దాడులుచేసామని ప్రకటించింది. అంతేకాకుండా కొత్తతరహా క్షిపణి,డ్రోన్లతో ఏకకాలంలో దాడులు ప్రారంభించామని హైఫా, టెల్ అవీవ్‌లేలక్ష్యంగా దాడులుచేసినట్లు ప్రకటించుకుంటున్నది. తీవ్రం అవుతున్న ఈ యుద్ధభేరిని విరమింపచేసేందుకు అటు రష్యా, ఇటు అమెరికా రెండూ కూడా తహతహలాడుతున్నాయి. తాను మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధమేనని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌ప్రకటించడాన్ని అమెరికా అధ్యక్షుడు వ్యంగ్యంగా విమర్శించారు. ముందు మీరు ఉక్రెయిన్ యుద్ధవిరమణ చేయండి ఆతర్వాత ఇరాన్ ఇజ్రాయెల్‌కు రావచ్చు అని వ్యంగ్యాస్త్రాలు సంధించడంతో చూస్తే శాంతి చర్చలు జరిగే సూచనలు ఎక్కడా కనిపించడంలేదు.

ఇరాన్ అధ్యక్షుడు అయొతుల్లా ఖమేనీ ఇక జీవించి ఉండేందుకు అర్హుడు కాదని, ఖమైనీ అంతమే ఇజ్రాయెల్ అక్ష్యంటూ నేరుగా ఇజ్రాయెల్ ఉప విదేశాంగమంత్రి ప్రకటించడాన్ని చూస్తుంటే ఇజ్రాయెల్ అమెరికా పరోక్ష సాయంతో ఈ దాడులు మరింత తీవ్రంచేస్తుందనేది తెలుస్తోంది. ఇప్పటి వరకూ వందలాదిగా సంభవిస్తున్న మరణాలు ఇక వేలు లక్షల్లోకి మారనున్నాయని ఈదేశాల పాలకులు వైఖరులు స్పష్టంచేస్తున్నాయి. ఇజ్రాయెల్ సైన్యంకూడా ఇరాన్ ఒక క్షిపణిని ప్రయోగించి అనేక వార్‌హెడ్‌లు జోడించిందని, బాలిస్టిక్ క్షిపణులకంటే తీవ్రత ఎక్కువ ఉంటుందని కూడా ప్రకటించింది. ఇజ్రాయెల్ ఐడిఎఫ్ >>2

## యోగా వర్సిటీకి కృషి

### రేపు విశాఖలో ఘనంగా యోగా దినోత్సవం

### రెండు గిన్నిస్ బుక్ రికార్డులకోసం యత్నం: సిఎం చంద్రబాబు



గురువారం యోగాపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** యోగా మన జీవితంలో భాగం కావాలని సిఎం చంద్రబాబు అన్నారు. అమరావతిలో డీమ్డ్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు ప్రత్యేకంగా ఆస్పత్రి అవసరం లేదన్నారు. మంతెన సత్యనారాయణరాజు ఏర్పాటు చేసిన యోగాస్పత్రిని అనుసంధానం చేస్తూ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసే, సూక్ష్మకాల కోర్సులు అమలులోకి తేవాలని ఉందన్నారు. తనకు యోగా డీమ్డ్ యూనివర్సిటీపై ఆలోచన బలీయంగా ఉంది. 9వ తరగతిలో సిలబస్‌గా యోగాపై ప్రతిపాదన ఉంది అని సిఎం చంద్రబాబు అన్నారు. యోగాంధ్రపై ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖలో ప్రధాని పాల్గొనే యోగా దినోత్సవానికి సంబంధించి ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేసారు. "యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలి. రాష్ట్రమంతా ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ శిక్షణ నిర్వహణ ఉండాలి. 9వ తరగతి నుంచి విద్యార్థులు యోగా చేయాలి. భవిష్యత్తులో ఆఫ్ లైన్, ఆన్‌లైన్ శిక్షణ, కోర్సులు కోర్సులు నిర్వహించనున్నాము" అన్నారు. గత నెల 21 నుంచి ఈ నెల 21 వరకు కార్యక్రమాలు చేస్తున్నాము. యోగాలో 2 కోట్ల మంది రిజిస్ట్రేషన్ జరగాలనేది లక్ష్యం. లక్ష్యానికి మించి 2.39 కోట్ల మంది రిజిస్టర్ చేసుకున్నారు. ఎల్లుండి రాష్ట్రంలో 1.30 లక్షల ప్రాంతాల్లో యోగా నిర్వహణ ఉంటుంది. దేశమంతా దాదాపు 7 లక్షల ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు చేస్తారు. ప్రపంచమంతా 8 లక్షల ప్రాంతాల్లో యోగా డేలో పాల్గొంటారు అని సిఎం చంద్రబాబు వివరించారు. విశాఖలో 3.5 లక్షల మంది మొబిలైజ్ చేసేలా ఏర్పాట్లు చేశాము. రామకృష్ణాపురం >>2

## రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం జగన్ లక్ష్యం

### ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



గురువారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కేశవ్

**సచివాలయం,జూన్ 19,ప్రభాతవార్త :** రాష్ట్రంలో రౌడీలంతా నా వెనుక నడవండి...మీకు నేను నాయకత్వం వహిస్తానని జగన్ అన్నట్లుందితప్ప జగన్ పరామర్శ కాదని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి అడ్డుకోవడం ఆయన లక్ష్యంగా ఆయన తీరు ఉందన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఐదేళ్ళు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. జగన్‌కు అధికారం పోయినా ప్రజలను అధికారులను భయపెట్టడాన్ని ఆపలేదు. రాష్ట్రంలోని రౌడీలు బ్లేడ్‌బ్యాచ్, బెట్టింగ్ బ్యాచ్‌లను జగన్ సమీకరణ చేస్తున్నారు. తన తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన జగన్ డైరెక్ట్‌గా ఫ్లెక్సీలు పెట్టుకుంటున్నారు. రప్పా రప్పా నరుకుతామనిఫ్లెక్సీలు పెట్టి చెబుతున్నారు. ఇది సినిమాకాదు.. ప్రజాస్వామ్యం...ఇలా చేయడాన్ని తప్పుపట్టకపోగా జగన్ సమర్థించడం దారణం. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా ఓటమి నుంచి కూడా జగన్ పాఠాలు నేర్చుకోలేదు. రాష్ట్రంలో రౌడీలందర్ని సమీకరించి >>2

వార్త


అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంటుంది.

-రామకృష్ణ పరమహంస

# మాటలతో ధరలు తగ్గవు!

అదుపు లేకుండా పెరిగిన, పెరుగుతున్న ధరలకు ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మాచట్టాన్ని ప్రయోగిస్తామంటూ పాలకులు చేస్తున్న హెచ్చరికలు, ప్రకటనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ధరలు పెరగడాన్ని నియంత్రిస్తామని చెప్పడం, అక్రమంగా నిల్వలు చేసేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదరించడం ఒక రివాజుగా మారిపోయింది. అయితే ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్‌మార్కెటీరులను జైళ్లకు పంపారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా అక్రమార్కులు గడగడలాడిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ రానురాను పరిస్థితులు మారిపోతున్నాయి. దళారుల ఆధిపత్యమే కొనసాగే దురదృష్టపు రోజులు దాపురించాయి. అందుకే పాలకుల అరుపులు తప్ప చర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. హెచ్చరికలు తప్ప ఆచరణ లేకుండాపోతున్నది. గతంలో ఉన్న భయభక్తులు నేడు కన్పించడం లేదు. రాజకీయ ఒత్తిడిలతోనో లేక చట్టాల్లో ఉన్న లోపాలతోనో ఇవేమీకాకపోతే లంచాలు ఇచ్చి అయినా కేసుల నుంచి బయటపడవచ్చుననే ధీమా కొందరు దళారులలో రానురాను పెరిగిపోతున్నది. జరుగుతున్న పరిస్థితులు కూడా ఈ అనుమానాలకుబలం చేకూరుస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు, అక్రమ వ్యాపారులతో మమేకం కావడం, కొన్ని ప్రాంతాల్లో రాజకీయ నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇదేమీ కొత్తకాకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలానే రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంత వరకు ఉందని చెప్పక తప్పదు. పెట్టుబడి, సంపాదన, తిరిగి పెట్టుబడిగా రాజకీయం ఒక విషవలయంగా మారింది. దీంతో కొందరు బడా వ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పడుతున్నాయి. కావడి ఎన్ని వంకలు తిరిగినా చివరికి ఇంటికి చేరాలన్నట్టే ఈ భారమంతా ప్రజలు భరించక తప్పడం లేదు. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా, ఉద్యమించినా తమను ఏమీ చేయలేవనే ధీమా ఈ అక్రమ వ్యాపారుల్లో పెరిగిపోయింది. కృత్రిమ కొరత సృష్టించడం, ఇష్టానుసారంగా పెంచడం పరిపాటి అయిపోయింది. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం కొత్తగా వచ్చిన జిఎస్టీ విధానం అన్నీ కలిపి సామాన్యుడు అందుకోలేనంతగా ధరలు పెరిగిపోతున్నాయి. రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పెరగడం అటుంచి తగ్గించే ప్రయత్నం చేస్తారు. రైతులందరూ తమ సరుకులను అమ్ముకున్న తర్వాత ధరలను పెంచే కార్యక్రమం ఆరంభమవుతుంది. కొరతను ఎంతగా సృష్టించగలిగితే అంతగా ధరలు పెంచుకోగలుగుతున్నారు.బియ్యం, నూనెలతోపాటు, ఉప్పు, పప్పు, ఒకటేమిటి ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర వస్తువులన్నీ పెరిగిపోయాయి. వాస్తవానికి తెలుగు రాష్ట్రాల్లో కానీ, దేశవ్యాప్తంగా కూడా గత మూడేళ్లుగా వరి పంట విస్తారంగా పండుతున్నది. దిగుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయి. అయినాబియ్యం ధర ఆకాశాన్ని అంటుతుంది. రైతులు అమ్ముకునేటప్పుడు అన్ని కలిపినా క్వింటాలుకు మూడు నుంచి నాలుగువేల రూపాయల లోపనే ఉంటున్నాయి.కానీ మార్కెట్లోకి వచ్చేసరికి క్వింటాలుకు ఆరువేల రూపాయలకు దాటిపోతున్నది. ఇవేకాదు అన్ని వస్తువుల పరిస్థితి అలానే ఉంది. ఈ రోజు ఉన్న ధర రేపు ఉండడంలేదు. కూరగాయాల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. సాగువిస్తీర్ణం తగ్గుతున్న మాట వాస్తవం కావొచ్చు. కానీ పెరుగుతున్న ధరలకు పొంతన లేకుండాపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లో కూరగాయాల ధరలను అదుపు చేసేందుకు కొన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఫలితాలు కన్పించడం లేదు. మొత్తం మీదఇటు కూరగాయాలు, అటు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇందువల్ల ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తెలియని నల్లధనస్వాములకు ఇబ్బంది ఉండకపోవచ్చు కానీ రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. గతంలో కూడా ఈ నిత్యావసర వస్తువుల ధరలను అందుబాటులో ఉంచేందుకు అప్పటి పాలకులు గట్టి ప్రయత్నమే చేశారు. భారతదేశానికి సంబంధించి 1851లో తీవ్ర క్షామం ఏర్పడి సరుకులు లభించక, లభించినా కొనే ఆర్థిక స్తోమత లేకపోవడంతో అనేకమంది ఆకలితో అసువులు బాయడంతో ఆనాటి బ్రిటిష్‌ప్రభుత్వం కమిటీని వేసింది. ఆహార కొరతలకు మూలకారణమైన కరవులు ఎందుకు వస్తున్నాయి? వాటిని ఎలా నివారించాలి? ఆహార ధాన్యాలను సరసమైన ధరల్లో ప్రజలకు ఎలా ఉంచాలో తదితర అంశాలపై ఆ కమిటీ అధ్యయనం చేసి కొన్ని సూచనలు చేసింది. 1943లో ఏర్పడిన తీవ్ర క్షామంతో భారత్‌లో ఎన్నో లక్షల మంది అసువులు బాయగా ఒక్క బెంగాల్‌లోనే ముప్ఫైలక్షల మంది చనిపోయారు. అప్పటి నుండి పేదలను ఆదుకునేందుకు సరసమైన ధరలకు సరుకులు అందించే కార్యక్రమం కొనసాగుతూనేఉన్నది. ఆ వ్యవస్థలు కూడా నిర్వీర్యమయ్యానేవిమర్శలకు పెరుగుతున్న ధరలు అద్దంపడుతున్నాయి. ఏదిఏమైనా పెరిగిన,పెరుగుతున్న ధరలను నియంత్రించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాల్సిన అవసరం ఉంది.

సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనమే.



గోల్డ్‌స్మిత్

హింసకు హేతువు అహంకారం, అహంకారమే స్వపరభేదాలను సృష్టిస్తుంది. ఈ విభేదాలు హింసకు దారితీస్తాయి.



శ్రీ రమణ మహర్షి

# ప్రజావాక్కు



## ఆన్‌లైన్ మోసాలను అరికట్టలేమా?

ఆధునిక డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ లాటరీ సైబర్ మోసాలు ప్రస్తుత సమాజానికి పెను సవాలుగా మారాయి. ఇంటర్నెట్ విస్తృతి పెరిగిన కొద్దీ ఈ మోసగాళ్లు కొత్త రూపాలుసంతరించుకుంటూ, ప్రజలసొమ్మును దోచుకుంటున్నారు.మనుషుల మానసిక అత్యాశను అడ్డంపెట్టుకొని అమాయకులను నిండా ముంచుతున్న సైబర్ నేరగాళ్ల వారి మోసపూరిత పన్నాగాలతో ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తున్నారు. ఈ మధ్యనే తెలంగాణా రాష్ట్రంలో 54ఏళ్ల ప్రభుత్వ ఉద్యోగిని కేరళ లాటరీ పేరుతో ఏకంగా 7.55లక్షల రూపాయలు పోగొట్టుకోవడం అనే సంఘటన ఆన్‌లైన్ లాటరీ మోసాల తీవ్రతను స్పష్టం చేస్తుంది. ముందుగా సైబర్‌నేరాల గురించి అంతఅవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండటం ప్రతీ ఒక్కరి భాధ్యత.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## మోటివేషన్ తరగతులను నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ గురుకులాలలో అదే గురుకులంలో పనిచేయుచున్న ఇద్దరు సీనియర్ లెక్చరర్స్‌ను నియమించి విద్యార్థులకు విజ్ఞానానికి సంబంధించిన, వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షలు, నోటిఫికేషన్ టైంటేబుల్, విద్యా అర్హతలు పోటీ పరీక్షలకు సిద్ధం చేయడం,అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలలో పనిచేయుచున్న ఇద్దరు సీనియర్‌లెక్చరర్‌లను విద్యార్థుల విద్య అభివృద్ధికి గాను, ఆర్థిక,సామాజిక, రాజకీయఅంశాలపై అవగాహన కలిగి ఉండడానికి గాను తరగతులను ఏర్పాటు చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

## చమురు నిల్వలపై ఆధిపత్యం

పశ్చిమాసియా మంటలు వచ్చేకాలంలోకూడా ఆరే సూచనలు కనిపించడం లేదు. ఒకవైపు అస్తిత్వ కాంక్ష, ఒకవైపు బలమైనశక్తిగా నిలవాలని ఇరాన్ కోరుకుంటుండగా మరోవైపు ఆధిపత్యం చేజారిపోతుంది అని అమెరికా లాంటి దేశాలు భయపడుతున్నాయి. వాటికి కావలసింది ఇరాన్ బలపడడం కాదు ఆదేశంలో ఉన్న ఖనిజ,చమురు నిల్వలపైన ఆధిపత్యం అని గమనించాలి.

- భారత అవినాష్, జనగామ

## అక్రమ మైనింగ్‌ను నిషేధించాలి

తూర్పుకనుమలు ఉత్తరాంధ్ర ప్రజలకు జీవనాధారంగా నిలుస్తున్న ప్రకృతి వరమని చెప్పవచ్చు. ఈ కనుమలు వేలాది సంవత్సరాలుగావాతావరణ సమతుల్యతను కాపాడుతూ,వర్షపు నీటిని నిల్వచేస్తూ, స్థానిక జనజీవనానికి ఆధారంగా నిలిచాయి. అయితే ప్రస్తుతం తూర్పు కనుమలు తీవ్రమైన ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. అక్రమమైనింగ్, రహదారి విస్తరణ పేరుతో జరిగే అట్టడుగు మార్పులు ప్రకృతివైపరీత్యాలకు దారితీస్తున్నాయి. అడవులను నరకడం వల్ల ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. వర్షాల ప్రమాణం తగ్గింది. తూర్పు కనుమలలో పుట్టే అనేక వాగులు, వంకలు కాలువలు ఇప్పుడు ఎండిపోతున్న పరిస్థితి ఏర్పడుతోంది. ఇవి ఉత్తరాంధ్రకు ముఖ్య నీటి మూలాలుగా పనిచేస్తూ సాగునీటి అవసరాలను నింపుతున్నాయి. వీటి ముసుగులో జరిగే అడవి నరుకులు, నిబంధనలకూ విరుద్ధంగా జరుగుతున్న అభివృద్ధి పనులు భవిష్యత్‌లో తీవ్ర ప్రభావాలు చూపే అవకాశం ఉంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పేదల గురించి ఆలోచించండి

వయసులో ఉన్నవారు ఆరోగ్యంగా ఉన్నవారు పనిచేయగల స్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వడం తప్పవుతుంది.కానీ వృద్ధులు, రోగాలతో బాధపడుతున్న వారు ఏ పనిచేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వటం తప్పెలా అవుతుంది. కార్పొరేట్ శక్తులకు సాయం చేయడం ఎంపీల జీతాలు పెంచటమేకాదు పాలకులు పేదల గురించి ఆలోచించాలి. దేశంలోని అర్హులైన పేదలందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

-కె.రామారావు, హైదరాబాద్

## ఉపాధ్యాయులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

వరుసగా రెండుసార్లు రేషనలైజేషన్‌కి గురి అయినటువంటి ఉపాధ్యాయులకు ప్రీవియస్ 8సంవత్సరాల స్టేషన్ పాయింట్లు కేటాయించాలి. రేషనలైజేషన్ గురైన వారందరికి పాత స్టేషన్ పాయింట్లు తోపాటు అదనంగా 5పాయింట్లు ఇవ్వాలి. వరుసగా రెండుసార్లు రేషనలైజేషన్‌కి గురి అయినటువంటి ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఈ బదలీల్లో ప్రస్తుత స్టేషన్ పాయింట్లు తోపాటు అదనంగా ఏడు పాయింట్లు ఇస్తున్నది. గతంలో ఒకసారి రేషనలైజేషన్ గురయ్యారు. 2025లో ఇంకోసారి గురవుతున్నారు. తప్పనిసరిపరిస్థితిలో రేషనలైజేష న్‌గురై, బదలీఅవుతున్న ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతున్నది.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రైతు సమస్యలకు పరిష్కారం లభిస్తుందా?

*గత ప్రభుత్వం రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి ఉచిత విద్యుత్‌కు మంగళంపాడి రైతుల నుంచి కరెంట్ చార్జీలు వసూలు చేసే కుట్ర చేస్తున్నదని, తాము అధికారంలోకి వస్తేమీటర్లు తొలగిస్తామని చెప్పిన కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత మీటర్ల తొలగింపు గురించి మాట్లాడటం లేదు. అందుకు కారణం మీటర్ల బిగింపు నిర్ణయం కేంద్ర ప్రభుత్వానిది కావటం. ఏపీలోని ఉత్తరాంధ్రలో ప్రతిమండలంలో పారిశ్రామిక హబ్లపేరుతో చంద్రబాబు ప్రభుత్వం వందలాది ఎకరాలు సేకరిస్తున్నది. ఇంకా రకరకాల పేర్లతో భూసేకరణ జరుగుతున్నది. అమరావతి రాజధాని కోసంగతంలో సేకరించిన 34వేల ఎకరాలుకాక కొత్తగా మరో 44వేలఎకరాల రైతుల భూములసేకరణకు సిద్ధమైయింది. రాష్ట్రప్రభుత్వాలేవీ రైతాంగ సమస్యలు పరిష్కరించే విధానాలు అమలు జరపలేదు. కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందా? ఈవాస్తవాన్ని రైతాంగం గ్రహించి తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకోసం ఉద్యమించాలి.*

బొల్లిముంతసాంబశివరావు

ఆంధ్రప్రదేశ్లో ఖరీఫ్ సీజన్ మొదలైంది. సేద్యానికి కావాల్సిన సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, పంట రుణాలు, గిట్టుబాటు ధరలు, మార్కెట్ సౌకర్యాలు, ప్రకృతి సృష్టించే పంట నష్టాలు వంటి సమస్యలు ప్రతిసంవత్సరం రైతాంగం ఎదుర్కొంటూ ఉన్నారు. ఈ సమస్యల పరిష్కారం వెడల ఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవటమేకాకుండా, రైతాంగ వ్యతిరేక విధానాలు అమల ఎజరుపుతూవచ్చాయి. ప్రభుత్వాలు మారినా విధానాలు మారలేదు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చి జూన్ నాటికి ఏడాది అవుతుంది. ఈ కాలమంతా కూటమి ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలనే అమలు జరిపింది. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మారుస్తానని, సంపదలు సృష్టించి పేదరికం తొలగిస్తానని చెప్పిన చంద్రబాబు, సంపద సృష్టి పక్కన పెట్టి పేదరిక నిర్మూలనకు పీ4 పథకాన్ని ముందుకు తెచ్చారు. రైతాంగానికి ప్రధానంగా కావాల్సింది సాగు నీరు. ప్రస్తుత ఏ ఆయకట్టు చివరి భూమివరకు నీరందించే పరిస్థితి లేక రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. 100నుంచి 200 కోట్ల ఖర్చుతో పూర్తయ్యే పథకాలున్నాయి.వెలుగొండ, హంద్రీ నీవా, వంశధార, నాగావళి, గుంటూరు ఛానల్ పొడిగింపు ఇంకా చిన్న, మధ్యతరహా నీటి పథకాలను పూర్తి చేయలేదు. హంద్రీనీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టుల ప్రధాన కాల్వల్లో నీరు ప్రవహిస్తున్నా, పిల్ల కాలువల నిర్మాణం లేక రైతుల పొలాలకు నీరు చేరటం లేదు. అతి తక్కువ ఖర్చుతో వీటిని పూర్తి చేయకుండా 81వేలకోట్లతో గోదావరి బనకచర్ల పథకాన్ని కూటమి ప్రభుత్వం ఎందుకు ప్రతిపాదించింది. 2014 నుంచి2019 వరకు పరిపాలించిన చంద్రబాబు ప్రభుత్వం తక్కువ ఖర్చుతో పూర్తి ప్రాజెక్టులు చేపట్టలేదు. కారణం పంట కాల్వలు తవ్వరాదు అన్నదే ప్రపంచ షరతు. ఆ భూముల్లో ఆరుతడి పంటలు, ఉద్యానవన పంటలు పండిస్తూ, నీటిని విదేశీకంపెనీలకు మళ్లించాలన్నదే ప్రపంచబ్యాంకు ఉద్దేశం. దీనికి అనుగుణంగానే ఆనాటి టిడిపి ప్రభుత్వం 2015ఫిబ్రవరిలో జీవో22 తెచ్చింది. ఈజీవో ద్వారా ప్రపంచబ్యాంకు షరతులను చంద్రబాబు ప్రభుత్వం అమలు జరుపుతున్నతీరును అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో వెయ్యి దాకా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలుఉన్నాయి. వీటినిప్రభుత్వాలు పట్టించుకోకపోవటం వల్లచాలా పథకాలు మూతపడి ఉన్నాయి. 2021వరదల్లో అన్నమయ్య ప్రాజెక్టు ఆన తెగిపోయింది. దాన్ని ఇప్పటికీ తిరిగి నిర్మించలేదు. ఈ ప్రాజెక్ట్ 1981 ప్రారంభమై 2001 పూర్తి అయ్యింది. దీని కరకట్టను మట్టితో నిర్మించారు. కరకట్టను మట్టితో ఏర్పాటు చేయటం ఆనాటి ప్రభుత్వ తప్పిదం. 30 సంవత్సరాల క్రితం శ్రీశైలం ప్రాజెక్టుకు పడిన భారీ గుంతను ఇప్పటికీ పూడ్చలేదు. అప్పటి నుంచి సర్వేలు చేయటం, నివేదికలు ఇవ్వటం తప్ప పూడ్చివేత పనులు చేపట్టలేదు. 2005లో ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రకటించిన జలయజ్ఞంలో వేళ్లమీద లెక్కపెట్ట గల పథకాలు మాత్రమే పూర్తి అయ్యాయి. అందుకు కేటాయించిన నిధుల్లో కాంట్రాక్టర్ల, రాజకీయనాయకుల వద్దకే చేరాయి. పోలవరం ప్రాజెక్టు ప్రారంభించి 20 సంవత్సరాలు గడిచినా ఇంకా పూర్తికాలేదు. ప్రాజెక్టు కింద వేలాది ఎకరాలు కోల్పోయిన ఆదివాసులకు, గిరిజనేతరులకు ఈనాటికి నష్టపరిహారం అందలేదు. రైతులుగా బతికిన వారు కూలీలుగా వలసలు పోతున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి టిడిపి, వైసీపీ నాయకత్వం లొంగిపోయింది. నేడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించటానికి అంగీకరించింది. ఫలితంగా అదనపు



సాగునీరు సాధ్యం కాదు. ప్రాజెక్టు వెడల అదనపు ప్రయోజనం ఉండదు. ప్రజల ముఖ్యంగా గిరిజనుల జీవితాలు మాత్రం నాశనమయ్యాయి.సేద్యానికి అవసరమైన విత్తనాల, ఎరువుల,పురుగుమందుల, డీజిల్‌ధరలు పెరగటంతో రైతాంగానికి సేద్యపుఖర్చు నిరంతరం పెరుగుతూ ఉండటంతో, పెట్టుబడి సమకూర్చుకోవటం రైతులకు సమస్యగామారింది. ముఖ్యంగా చిన్న,సన్నకారు రైతులకు పంటపెట్టుబడి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. సంస్థాగత రుణాలు 40 శాతం రైతులకు మించి అందటంలేదు. పావలావడ్డీకే పంట రుణాల పథకం చాలాకొద్దిమంది రైతులకే పరిమితం ఉంది. పంట రుణాలు అందించే చర్యలు తెలుసుకోకుండా గత వైసీపీ ప్రభుత్వ పంట ఖర్చుల కోసం ముందస్తు పెట్టుబడిపేరుతో కేంద్రప్రభుత్వం ఇచ్చే దాన్ని కలుపుకుని ప్రతి సంవత్సరం 13,500రూపాయలను మూడువిడతలగా రైతులకు ఇవ్వటం జరిగింది. 2024 ఎన్నికల్లో ప్రచారంలో కూటమి పార్టీలు ప్రతిసంవత్సరం 20 వేలు ఇస్తామని ప్రకటించాయి. అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా రైతు భరోసా పథకం కింద రాష్ట్రప్రభుత్వం ఒక్క రూపాయి రైతుకు ఇవ్వలేదు. అంటే 2024-25 సంవత్సరం రైతు భరోసా పథకం డబ్బులు ఇకరైతులకు అందవు. ఈవిధంగా పథకాన్ని మాటలకే పరిమితం చేస్తున్నది. పంటల బీమా పథకానికి ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించాల్సిన వాటాను కూటమి ప్రభుత్వం చెల్లించకపోవటం వలన రైతాంగం పంట నష్టపరిహారం పొందలేని పరిస్థితి ఏర్పడింది. కౌలు రైతులు దశాబ్దాలకాలంగా తీవ్రమైనసమస్యలు ఎదుర్కొంటున్నారు.కౌలు భారాలను భరిస్తూ అధికపెట్టుబడితో పంటలు పండించినా న్యాయమైన మద్దతు ధరలు లభించక నష్టపోతున్నారు. వడ్డీ వ్యాపారుల దోపిడీకి గురౌతున్నారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ, పంటనష్ట పరిహారాలు, పంటల భీమా పరిహారం, సంస్థాగత రుణాలు అందటం లేదు. తాము అధికారంలోకి వస్తే పంటముందస్తు పెట్టుబడి కౌలు రైతులకు కూడా అందిస్తామని కూటమి పార్టీలు ప్రకటించాయి. నేడు చంద్రబాబుప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కౌలురైతులకు వర్తించదని ప్రకటించి, కౌలు రైతులను వంచించింది. ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందక అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల్లో కౌలు రైతులసంఖ్య గణనీయంగాఉంది. తాము అధికారంలోకి వస్తే పంటలకు గిట్టుబాటుధర కల్పించి ప్రభుత్వ సంస్థలే కొనుగోలు చేస్తామని, అందుకు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని కూటమిపార్టీలు చెప్పాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ధరల స్థిరీకరణ నిధికి 300 కోట్లు మాత్రమే కూటమి ప్రభుత్వం కేటాయించింది. కోట్లే తక్కువ అనుకుంటే,అంతకన్నా చాలాతక్కువ కూటమి ప్రభుత్వం కేటాయించింది. ఈనిధితో ధరలస్థిరీకరణ ఏలా సాధ్యం. రైతులనుంచి ధాన్యం కొనుగోళ్లు చేసిన 48 గంటల్లో వారిబ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయటం జరుగుతుందని చెప్పినా ఆచరణలో అమలు జరగలేదు.చాలామంది రైతుల ఖాతాల్లోకి ఇప్పటికి డబ్బులు రాలేదు. రైతులనుంచి ధాన్యం కొనుగోళ్లు కూడా మొదట కొంతమేర జరిగి నేడు అసలు కొనుగోళ్లే ఆగిపోయాయి. ప్రభుత్వ సంస్థలు, మిల్లు యజమానులు కుమ్మక్కుతో అనేక వంకలు పెట్టి మద్దతు ధర తగ్గించటంలేదా అదనంగా ధాన్యం తీసుకుంటున్నారు. అలాంటి వారిపై ఎలాంటి చర్యలుతీసుకోలేదు.జగన్ నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి ఉచిత విద్యుత్‌కు మంగళంపాడి రైతుల నుంచి కరెంట్ చార్జీలు వసూలు చేసే కుట్ర చేస్తున్నదని, తాము అధికారంలోకి వస్తేమీటర్లు తొలగిస్తామని చెప్పిన కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత మీటర్ల తొలగింపు గురించి మాట్లాడటంలేదు.అందుకు కారణం మీటర్ల బిగింపు నిర్ణయం మోడీప్రభుత్వానిది కావటం. ఏపీలోని ఉత్తరాంధ్రలో ప్రతిమండలంలో పారిశ్రామిక హబ్లపేరుతో చంద్రబాబు ప్రభుత్వం వందలాది ఎకరాలు సేకరిస్తున్నది. ఇంకా రకరకాల పేర్లతో భూసేకరణ జరుగుతున్నది. అమరావతి రాజధాని కోసంగతంలో సేకరించిన 34వేలఎకరాలుకాక కొత్తగా మరో 44వేలఎకరాల రైతుల భూముల సేకరణకు సిద్ధమైయింది. రాష్ట్రప్రభుత్వాలేవీ రైతాంగ సమస్యలు పరిష్కరించే విధానాలు అమలు జరపలేదు. కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందా? ఈవాస్తవాన్ని రైతాంగం గ్రహించి తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకోసం ఉద్యమించాలి. ●

# శరణార్థులకూ మానవ హక్కులు కల్పించాలి


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

యుద్ధాలు, సంక్షోభాలు, హింసలు, పీడించడం, వాతావరణ ప్రతికూల మార్పులు, జాతి వివక్షలు, మత విద్వేషాలు, జాతీయత, కొన్ని సామాజిక లేదా రాజకీయ సంఘాల్లో సభ్యత్వాల కారణంగా ప్రాణ భయంతో మరో దేశానికి వెళ్లి శరణుకోరి ప్రాణాలు కాపాడుకునే ప్రత్యేక వ్యక్తులులేదా సమూహాలను శరణార్థులుగా నిర్వచిస్తాం. నేరుగా మరో దేశంలో శరణార్థులుగా చేరేవారు, ఆశ్రమం పొందే వారు, అంతర్గతంగా స్థానభ్రంశం పొందినవారు, ఏ దేశానికిచెందని వారు, అనేకఏళ్ల తర్వాత తిరిగి తమ దేశానికి చేరి వారందరూ శరణార్థుల జాబితాలో వస్తారు. శరణార్థులు, వారి పిల్లలు పడుతున్న అమానవీయ వేదనలను గుర్తించి ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతియేటా 20 జూన్ రోజున ప్రపంచ శరణార్థి దినం (వరల్డ్ రెఫ్యూజీ డే)"ను 2001 నుంచి పాటించడం జరుగుతోంది. మరో దేశం నుంచి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వచ్చిన శరణార్థులు కూడా సాధారణ మానవులే అని, వారికి కూడా కనీస మానవ హక్కులు వర్తిస్తాయని, వారిలో ధైర్యాన్ని నింపడం, వారి పిల్లలకు విద్య వసతులు విస్తరించాలని, ఆకలి చావుల కోరల్లో చిక్కకుండా చూసుకోవాలని ప్రపంచ దేశాలకు అవగాహన పరచడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. 2025 ప్రపంచ శరణార్థి దినం ఇతివృత్తంగా "శరణార్థులకు సంఘీభావం ఉందాం" అనేఅంశాన్ని నిర్ణయించారు. 2025 శరణార్థి వారం ఇతివృత్తంగా సూపర్ పవర్‌గా పౌర సమాజం" అనే అంశాన్ని తీసుకున్నారు. శరణార్థులను కూడా సాధారణ పౌరులుగా చూడాలని, శత్రువులుగా భావించవద్దని ఐరాస సూచిస్తున్నది. శరణార్థుల పట్ల సహానుభూతి చూపడం, కనీస మానవ హక్కులను కల్పించడం, వారికి సంఘీభావంగా ప్రచారాలు నిర్వహించడం,వారిజీవిత కథలను వినడం, వారి అనుభవాలను అర్థం చేసుకోవడం, వారిపట్ల రాజకీయ ఏకీకరణ జరగడం, వారి అభ్యున్నతికి నిధులు కేటాయించడం, వారి మనోభావాలను అర్థం చేసుకోవడం లాంటివి నిత్యం కొనసాగాలి. భారత్‌లోకి శ్రీలంక, మయన్మార్, అఫ్ఘానిస్థాన్, చిబెట్, బంగ్లాదేశ్ లాంటి ఇరుగు పొరుగు దేశాల నుంచి వేలమంది శరణార్థులు భారత భూభాగంలోకి శరణార్థులుగా చేరడం కొనసాగుతున్నది.శ్రీలంకన్ తమిళులు, రోహింగ్యాలు, టిబెటన్లు, చక్మాహజోంగ్‌లు, జూయిష్ వర్గాలు అధిక సంఖ్యలో భారత్‌కు రావడం, శరణార్థులుగా జీవితాలను కొనసాగించుకోవడం జరుగుతూ కొన్నిసార్లు మన దేశంలో శాంతి భద్రతల సమస్యలకు కూడా కారణం అవుతున్నారని కూడా భావించడం జరుగుతోంది. 2022 వివరాల ప్రకారం భారత్‌లో 46,000 మంది, అందులో 22,509 మంది రోహింగ్యాలు కూడా శరణార్థులుగా నమోదు అయినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. భారత్‌లో చేరిన శరణార్థులు అధిక శాతం పట్టణ ప్రాంతాల్లో స్థిరపడి అసంఘటిత పనుల్లో నిమగ్నం అవుతున్నారు. శరణార్థి కుటుంబాలకు చెందిన పిల్లలు 7శాతం మాత్రమే విద్య కొనసాగిస్తున్నారని,87శాతం శరణార్థులుఅల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లోనే జీవిస్తున్నారని తెలుసుకోవాలి. ప్రపంచ శరణార్థి దినం వేదికగా నిజమైన శరణార్థులను గుర్తించి వారికి కనీస వసతులను కల్పించడం, దురుద్దేశంతో భారత్‌లోకి చేరిన శరణార్థులను ఏరిపారేయడం నిరంతరం జరగాలి. నిస్సహాయ స్థితుల్లో శరణార్థులుగా చేరిన వారి కుటుంబాలకు కనీస అవసరాలు తీర్చడం, సానుభూతితో వారికి గొడుగు పట్టడం, వారి పిల్లలకు చదువుకునే అవకాశాలు కల్పించడం, మానవీయ కోణంలో అక్కున చేర్చుకోవడం, వారికి వైద్య ఆరోగ్య వసతులు కల్పించడం, వారిని మానవులుగా గౌరవించడం, సమానత్వ భావనలను ఆచరించడం, కనీస సహకారాలను అందించడం కొనసాగాలి. ఊహించని సందర్భాల్లో పరాయి దేశంలోకి చేరిన శరణార్థులకు మానవ హక్కుల గొడుగు పడదాం, వారి శ్రేయస్సుకు పాటుపడదాం. ●

# విద్యా విధానంలో సమూల మార్పులు అవసరం

ఎస్. సీతారామయ్య

విద్య సామాజిక, సాంస్కృతిక పరిణామానికి ప్రధాన వాహిక. ప్రతి తల్లీతండ్రి తమ బిడ్డలు విద్యావంతులు కావాలనీ, తమకంటే ఇంకా మెరుగ్గా బతకాలని ఆశిస్తారు. విద్య జీవన వ్యవస్థలను పరిపుష్టం చేస్తుంది.విద్య భారత దేశ, రాష్ట్రాల ఆర్థిక జీవనాన్ని మెరుగుపరుస్తుంది. ప్రపంచ దేశాల్లో విద్యావంతులు అందరూ ఆయా దేశాల అభివృద్ధికి, జీవన వ్యవస్థల పునరుజ్జీవనానికి కృషిచేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చే క్రమంలోను, వచ్చాక విద్యాభ్యాసానికి సంబంధించి ఒక సంస్కరణగా, ఒక విప్లవంగా విద్యా విప్లవం నడిచింది. దేశవ్యాప్తంగా విద్యా వ్యాపారం పెరిగింది. విద్యా విధానం జ్ఞానసంబంధమైనది. విద్యలో వ్యాపార ధోరణి వుండకూడదు, కొఠారి కమీషన్ విద్యా సంస్కరణల్లో ఓ ప్రధాన భూమిక పోషించిన విషయం అందరికీ విదితమే, విద్యయే దేశాన్ని శక్తిమంతంగా తీర్చిదిద్దడానికి సాంఘిక, జాతీయ సమైక్యతను పరిగణనలోనికి తీసుకొని అందరికీ నాణ్యమైన విద్యకోసం సరైన బోధనా వాతావరణాన్ని అందించడం అనేది ప్రధాన లక్ష్యంగా పక్కాణించారు.నాణ్యమైన విద్యఅందించడం ద్వారా జీవితాలను తద్వారా సమాజాన్ని ప్రభావితం చేయడమేకాక సమాజంలో నెలకొని ఉన్న అసమానత సామజిక వైషమ్యాలను తొలగించడానికి ఉపకరిస్తుందని వివరించారు. దీనికితోడు విద్య జీవిత సాఫల్యతకుఆదాయం, ఆరోగ్యం ఎన్నో అత్యున్నత అవకాశాలు అందుకోవడానికి చదువు ఒక ప్రధాన భూమిక. యునెస్కో ప్రకారం విద్య మానవహక్కు అని, జీవితకాలం ప్రతిఒక్కరు విద్యా హక్కును వినియోగించుకొనే అవకాశం ఉంటుందని నిర్వచించింది. నూతన విద్యా విధానం 2020 కూడా ఇదే ఒరవడిలో భావితరాలను మంచిప్రయోజకులుగా తీర్చి శాస్త్రీయ విద్య అవశ్యం దిద్దడానికి కొన్ని కీలక సిద్ధాంతాలను పొందుపరిచింది. ఏదైనా విషయం గురించి తార్కికంగా, హేతుబద్ధంగా ఆలోచించడం, నైతిక విలువలను దృష్టిలో ఉంచుకొని సృజనాత్మకతకు యోచించడం వంటి ప్రాధాన్యతా అంశాలను నూతన విద్యావిధానంలో పొందుపరచడం జరిగింది. తద్వారా ప్రయోజనకర పౌరులను తీర్చిదిద్దడానికి సమానమైన, సమ్మిళిత భరిత వాతావరణాన్ని ఏర్పరచి రాజ్యాంగ విలువల పరిరక్షణకూడా ప్రధాన లక్ష్యంగా భావించారు. ఈ లక్ష్యాలు నెరవేరాలంటే దేశంలో నాణ్యమైన విద్యను మరింత బలోపేతం చేయడం తప్పనిసరి. దీనికి కొన్ని ముఖ్యమైన సంస్కరణలు అనివార్యం. పాఠశాల కరికులం, ఉపాధ్యాయ వృత్తి విద్యా నైపుణ్యాల సరళి, తరగతుల నిర్వహణలో శాస్త్రీయ దృక్పథం, ఏదైనా విషయం గురించి తార్కికంగా, హేతుబద్ధంగా, సృజనాత్మకతతో యోచించడం వంటి ప్రాధాన్యత అంశాలపై దృష్టి సారించాలి. యువతకు ఉద్యోగ ఉపాధి రంగాలలో భరోసా, కృత్రిమ మేధస్సు దిశగా దేశం పరుగులు పెడుతున్న తరుణంలో మన విద్యా నైపుణ్యాలను త్వరితగతిన మెరుగుపర



చడానికి మౌలిక వసతులు, యువతకు నూతన నైపుణ్యాల వైపు అవగాహన, కళాశాల విద్యను కొత్త కోర్సులతో మెరుగుపరచడం, ఉన్నత విద్యా స్థాయి మొదలుకొని ఉపాధి ఉద్యోగ మార్కెట్ల డిమాండ్ సంబంధిత సమాచారాన్ని అందుబాటులో ఉంచాలి. కెరీర్ కౌన్సిలింగ్ సౌకర్యాలతో ప్రభుత్వాలు, విద్యాలయాలు గుర్తెరగాలి. లేకపోతే చదువుకు ఉద్యోగ ఉపాధి రంగాలకు అవసరమైన పనితనానికి ఎంతమాత్రం పొంతన ఉండక మనవాభివృద్ధికే పెద్ద విఘాతం ఏర్పడుతుంది. ఇండియా టుడే వారి నివేదిక ప్రకారం 93శాతం 14-21వయసు కల్గిన మంది విద్యార్థులు అందుబాటులో వున్న సుమారు 250 కెరీర్ ఉద్యోగ అవకాశాల ఆప్షన్లలో వారికి కేవలం 7రకాల ఉద్యోగ రంగ సమాచారం మాత్రమే కలిగి ఉన్నట్లు, సుమారు 50 శాతం మందివిద్యార్థులు తప్పు కెరీర్ ఎంపికను చేసుకుంటున్నట్లు వెల్లడైంది. ఈ ఎంపిక పట్ల వారికి అవగాహన లేకపోవడం వారి వైపుణ్యాలకు ఉద్యోగ అర్హతకు ఎంతమాత్రం సొంతన లేకపోవడం, దీనివల్ల ఎక్కువ శాతం మంది సరైన ఉద్యోగాలను పొందలేక, పొందినా సంతృప్తి చెందక, ఉద్యోగబాధ్యతను నిర్వహించలేక నిరాశలో వున్నారని తెలుస్తోంది. అంతేకాక, అవగాహనారాహిత్యం వల్ల ఇంజినీరింగ్, కంప్యూటర్ వివిధ టెక్నికల్ కోర్సులలో బాలికల చేరిక శాతం చాలా తక్కువని తెలుస్తోంది. నిజానికి 30-40శాతం మంది బాలికలు మాత్రమే టెక్నికల్ కోర్సులలో చేరుతున్నారని ఆల్ ఇండియా స్టడీ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ 2021 నివేదిక వెల్లడించింది. ఈ పరిస్థితిలో చదువు,నైపుణ్యాలు ప్రాథమిక స్థాయి నుంచి బహుళ ప్రయోజనాల ప్రాతిపదికన ఉండాలి. పటిష్టమైన కరికులం, డిమాండ్ కలిగిన వృత్తిపరమైనవిద్యా కోర్సుల రూపకల్పన, విద్యార్థులకు ఉత్సుకత సంతరింప చేసే నైపుణ్యాలతో కూడిన అనుభవాత్మక విద్య నుంచి సంభాషణా చాతుర్యం,సహకారం ప్రతిపాదికతో జట్టు కార్యక్రమాలు వంటి అంశాలను జోడించి వినూత్న విద్యావ్యవస్థను ప్రోత్సహించాలి. నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులఅధ్యాపకుల ఎంపికలో మౌలిక వసతుల కల్పనలో, నిధుల కేటాయింపులో ప్రాధాన్యత లేకపోతే పోటీ ప్రపంచంలోయువత నెగ్గుకు రావడం కష్టతరమే. సాంప్రదాయ రీతి బోధనకు స్వస్తిపలికి కృత్యాధార, డిజిటల్ బోధన, పీర్ లెర్నింగ్, లైబ్రరీ వినియోగం, స్టెమ్ ఆధారిత అనుభవాత్మక విద్యను అందుబాటులో ఉంచడం తప్పనిసరి. ఈ ఫలితాలు సాధించటానికి ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాల పెంపుదలలో ప్రభుత్వాలు తగినన్ని నిధులను వెచ్చించి వారికి వినూత్న బోధన విధానాలపై ప్రత్యేక శిక్షణలు, సేవ్ ది చిల్డ్రన్ (బాల్ రక్షా భారత్) వివిధ రాష్ట్రాల్లో ప్రయోగ ఫలితాల ఆధారంగా ఏర్పరచిన ఉత్సహవంతులైన సబ్జెక్టు ఆధారిత ఉపాధ్యాయుల ఫోరమ్‌లను ఏర్పరచి వారికి తగిన శిక్షణ, అదనపు కోర్సులను నేర్చుకొనే వెసులుబాటు కల్పించాలి. క్షేత్ర స్థాయి అవగాహన ద్వారా తద్వారా ఉపాధ్యాయులకు వృత్తి పరమైన నైపుణ్యాలను అందించి, ఉపాధ్యాయులను సంసిద్ధ పరచడం తప్పనిసరి అని ప్రభుత్వాలు గుర్తించాలి. అదనంగా క్షేత్ర స్థాయిలో ఉపాధ్యాయులకు అకడమిక్ సహకారాన్ని అందించడానికి స్థానిక జిల్లా ఉపాధ్యాయ శిక్షణా సంస్థలను బలోపేతం చేయడమే సమస్యలకు సరైన పరిష్కారం. అందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రణాళికలు రచించి యువత భవితకు భరోసా కల్పించాలి. ●



## గుంతకల్లులో రైల్వే విద్యుత్ లోకో షెడ్డులో అభివృద్ధి పనులను ప్రారంభించిన జిఎం జైన్


**గుంతకల్లు రైల్వే, జూన్ 19,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ బుధవారం గుంతకల్లు డివిజన్‌లో పర్యటించారు. ముందుగా నిర్ణీత కార్యక్రమంలో భాగంగా తిరుపతి నుంచి ప్రత్యేక రైలులో గుంతకల్లుకు విచ్చేసిన ఆయన స్థానిక రైల్వే విద్యుత్ లోకో షెడ్డులో రూ.65లక్షల వ్యయంతో నిర్మించిన అనుబంధ (ఆన్సిలరీ) భవనాన్ని, సిఎంటి ల్యాబ్స్‌ను, 51కెవి సోలార్‌ప్లాంట్‌లను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో డివిజన్ పరిస్థితిపై సమీక్షించి నిర్దేశిత లక్ష్యసాధనకు తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాల్లో డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్,సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు మంగాచార్యులు, అనిల్ కుమార్,యల్లయ్య, వీరయ్య,సుదర్శన్ రెడ్డి,ఆర్ నాగేశ్వరరావు, జిబిఎస్ శ్రీనివాస్,హెచ్ ఎల్ఎన్ ప్రసాద్,సందీప్, అధికారులు, నందగోపాల్, సబార్డినేట్లు పాల్గొన్నారు.

## త్వరలో రైల్వే పారామెడికల్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

**గుంతకల్లు రైల్వే, జూన్ 19,ప్రభాతవార్త** రాబోయే రోజుల్లో భారతీయ రైల్వేలోని వివిధ జోన్‌లు, ఉత్పత్తి కర్మాగారాల్లో ఖాళీగా ఉన్న 403పారా మెడికల్ పోస్టుల భర్తీకి సెంట్రలైజ్డ్ ఎంప్లాయిస్ నోటిఫికేషన్(సిఇఎన్) విడుదల చేయనున్నట్లు రైల్వే బోర్డు అధికార వర్గాలు తెలిపాయి. గత ఏడాది ఆఖరు నాటికి దేశవ్యాప్తంగా రైల్వే ఆసుపత్రులలో మొత్తం 403ఖాళీలున్నట్లు రైల్వే బోర్డు గుర్తించింది. ఈ మేరకు రైల్వే బోర్డు మ్యాన్ పవర్ ప్లానింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శత్రుఘ్న బెహరా ఆయా రైల్వే జోన్‌ల ఉత్పత్తి కర్మాగారాల జనరల్ మేనేజర్‌లకు తెలియ జేశారు. వీటిలో డయాలసిస్ట్ టెక్నీషి యన్-4, ఇసిజి టెక్నీషియన్-4,ల్యాబ్ అసిస్టెంట్ గ్రూప్-12,నర్సింగ్ సూపరిం టెండెంట్-246, ఫార్మాసిస్టు-100,రేడియోగ్రాఫర్/ఎక్స్‌రే టెక్నీషియన్-4, హెల్త్, మలేరియా ఇన్‌స్పెక్టర్-33 రైల్వే జోన్లు,ఉత్పత్తి కర్మాగారాల్లో కలిపి ఏడు పారా మెడికల్ కేటగిరిలలో 403ఖాళీలను భర్తీ చేసేందుకు సంబంధిత అధికారులు తమ ఆమోదం తెలిపారన్నారు.

## గోకులాలకు మరో రూ.200 కోట్లు

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:**ఉపాధి హామీ పథకంలో గత ఏడాది పెద్ద ఎత్తున చేపట్టిన గోకులాలకు సంబంధించి రూ.200 కోట్ల పెండింగ్ బిల్లులు మరో వారం నుంచి పది రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. పశువులకు నీడ,వాటి సంరక్షణ కోసం రైతుల అధ్వర్యంలో గోకులాల నిర్మాణాలు చేపట్టారు.రోడ్లు,ఇతరాలకు మరో రూ.980 కోట్లు మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో గ్రామాల్లో చేపట్టిన రోడ్లు,కాలువలు, ఇతరత్రా పనులకు సంబంధించిన మరో రూ.980 కోట్ల పెండింగ్ బిల్లులను చెల్లించనున్నారు. పది రోజుల్లో పనులు చేసిన వెండర్ల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమవుతాయని అధికారులు చెబుతున్నారు.



## దేశసమగ్రత సమైక్యత కాంగ్రెస్‌తోనే సాధ్యం

### - రాహుల్‌గాంధీ జన్మదినవేడుకల్లో కాంగ్రెస్ నేతలు

**తిరుపతి,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ సమగ్రత, సమైక్యతతోబాటు సంక్షేమం అభివృద్ధి ఫలాలు కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని తిరుపతి జిల్లా కాంగ్రెస్ నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు తెలిపారు. జీవితంలో ఊహించని ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని మేరుశిఖరంలా నిలబడిన యువనేత రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో బడుగు, బలహీన వర్గాలకు సంపూర్ణ సంక్షేమఫలాలు,పథకాలు అందాలంటే రాహుల్ గాంధీతోనే సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు. రాహుల్‌గాంధీ 54వ జన్మదినం సందర్భంగా తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు ఆధ్వర్యంలో గురువారం ఉదయం పాత మునిసిపల్ కార్యాలయం కూడలిలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద కేక్‌కట్‌చేసి జరుపు కున్నారు. శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్ళు దేశ అభ్యున్నతికి,ప్రగతికి దోహదపడే శక్తిసామర్థ్యాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. రాహుల్ గాంధీ నాయకత్వానికి మేధావులు, యువత, విద్యార్థులు, కాంగ్రెస్‌పార్టీ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. 2024 భారత సార్వత్రిక ఎన్నికలకు ముందు భారత్ జోడోయాత్ర,భారత్ జోడో న్యాయయాత్రలను నిర్వహించి దేశప్రజలను ఒకతాటిపైకి తీసుకువచ్చారన్నారు.

# రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం జగన్ లక్ష్యం

## మంత్రి పయ్యావుల కేశవ

**సచివాలయం,జూన్ 19 ,ప్రభాతవార్త :** రాష్ట్రంలో రౌడీలంతా నా వెనుక నడ వండి... మీకు నేను నాయకత్వం వహిస్తానని జగన్ అన్నట్లుంది తప్ప జగన్ పరామర్శ కాదని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.గురువారం సచివాలయంలో విలేకరు లతో మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి అడ్డుకోవడం ఆయన లక్ష్యంగా ఆయన తీరు ఉందన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఐదేళ్ళు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు.జగన్‌కు అధికారం పోయినా ప్రజలను అధికారులను భయ పెట్టడాన్ని ఆపలేదు. రాష్ట్రంలోని రౌడీలు బ్లేడ్‌బ్యాచ్,బెట్టింగ్ బ్యాచ్‌లను జగన్ సమీకరణ చేస్తున్నారు.తన తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన జగన్ డైరెక్ట్‌గా ఫ్లెక్సీలు పెట్టుకుంటున్నారు.రప్పా రప్పా నరుకుతామని ఫ్లెక్సీలు పెట్టి చెబుతున్నారు. ఇది సినిమాకాదు.. ప్రజాస్వామ్యం...ఇలా చేయడాన్ని తప్పు పట్టకపోగా...జగన్ సమర్థించడం దారుణం. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా...ఓటమి నుంచి కూడా జగన్ పాఠాలు నేర్చుకోలేదు.రాష్ట్రంలో రౌడీలందర్నీ సమీకరించి రాష్ట్రాన్ని నడపాలని అనుకుంటున్నాడు.ఇక్కడ సీఎంగా ఉంది... నక్సలైట్లను,సంఘ విద్రోహశక్తులను ధైర్యంగా ఎదుర్కొన్న చంద్రబాబు అనేది గుర్తుంచుకోవాలి. జగన్ చేసే అరాచకాలను సహించేది లేదు.ఈ తరహా మాటలను సమర్థించి సమాజానికి జగన్ ఏం చెప్పాలనుకుంటున్నారు.ఎవర్ని నరుకుతారు. .ప్రజలనా ప్రజాస్వామ్యాన్నా,గంజాయి బ్యాచ్‌లోఉన్నవారిని పరామర్శకు వెళ్తారా.తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా పట్టించు కోకుండా వెళ్ళిపోయారు. ప్రమాదం చేసి రోడ్డు పక్కన వదిలేసి పోతే ప్రభుత్వం కాపాడింది. బెట్టింగ్‌లో డబ్బులు కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని ఏడాది తర్వాత పరామర్శకు వెళ్ళారు.జగన్ తన బాబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేయవచ్చుకదా. సొంత బాబాయ్ కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదు. తప్పులు చేసి అరెస్టైన మీ పార్టీ నేతలందరినీ అమాయకులంటూ జగన్ వెనకేసుకొస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎక్కడా పరిధి దాటి వ్యవహరించడం లేదు.

## ప్రజలకు కృతజ్ఞతలు, యేడాది పాలనలో ఎన్నో సాధించాం: డిసిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం గత ఐదేళ్ల కాలంలో నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి ఏడాదిగా చిత్తశుద్ధితో పని చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై పవన్ కల్యాణ్ ప్రగతి నివేదిక విడుదల చేశారు.కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విజయం చేసిందన్నారు. ఎన్డీయే కూటమి విజయానికి అండగా నిలబడిన ప్రతిఒక్కరికీ, అలానే రాష్ట్రాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలను పవన్ తెలిపారు. సమగ్ర అభివృద్ధి నివేదిక 2024- 2025 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా; పర్యావరణ, అటవీ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రిగా ప్రజలకు తనకు అందిస్తున్న సహకారం మరవలేన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చేవారిలో విశ్వాసం నింపామని అలానే కేంద్ర ప్రభుత్వం కూడా అభివృద్ధి కార్యక్రమాలకు అండగా నిలుస్తోందని పవన్ వెల్లడించారు. సీఎం చంద్రబాబు అనుభవం, దూరదృష్టి నాయకుని పాలనలో రాష్ట్రం ముందుకెళ్తోందని అన్నారు. రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధికి చిరునామాగా మారుస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ హత్యకు గురయ్యారనేందుకు ఆధారాలున్నాయా?

### - మాజీ ఎంపి హర్షకుమార్‌ను ప్రశ్నించిన హైకోర్టు - రూ.5 లక్షలు జమ చేయాలని ఆదేశం

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:**పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యకు గరయ్యారనేందుకు మీ దగ్గర ఆధారాలున్నాయా? అని మాజీ ఎంపి హర్షకుమార్‌ను హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. మద్యం దుకాణం వద్ద ప్రవీణ్ ఉన్నట్లు ఫొటోలు,ఆ తర్వాత వాహనం నడిపినట్లు ఆధారాలున్నాయని, ఆ రెండు చర్యలూ ప్రమాదకర కలయిక(డేంజరస్ కాంబినేషన్) అని వ్యాఖ్యానించింది. పిల్ వేయడానికి మీరేమీ ప్రవీణ్ కుటుంబ సభ్యులు కాదు కదా?అని ప్రశ్నించింది. ఇప్పటికే ఈ వ్యవహారంపై రెండు పిల్స్ దాఖలయ్యాయని,మరో పిల్ వేయాల్సిన అవసరం ఏముందని వ్యాఖ్యానించింది. హైకోర్టు రిజిస్ట్రీ వద్ద రెండు వారాల్లో రూ.5 లక్షలు జమ చేయాలని హర్షకుమార్‌ను ఆదేశించింది. సొమ్ము జమచేశాక పిల్‌పై విచారణ జరుపుతామని స్పష్టం చేసింది. గతంలో దాఖలైన వ్యాజ్యాలతో దీన్ని జతచేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి .జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్,జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. ఫాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై హైకోర్టు జడ్జితో విచారణ జరిపించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ పిల్ దాఖలు చేశారు. న్యాయవాది బి.బాల వాదనలు వినిపిస్తూ,వాస్తవాలు వెలుగులోకి రావాలంటే మృతదేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించేలా ఆదేశించాలన్నారు.

## మదన్‌రెడ్డిని చిత్రహింసలకు గురిచేశారన్న ఆరోపణల్లో వాస్తవం లేదు

### సిట్ తరపున హైకోర్టుకు నివేదించిన ఎజి

విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:వైకాపా నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి గన్‌మెన్‌గా పనిచేసిన ఏఆర్ కానిస్టేబుల్ మదన్‌రెడ్డిని విచారణలో చిత్రహింసలకు గురిచేశారనే ఆరోపణలలో వాస్తవం లేదని సిట్ తరపున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టులో వాదనలు వినిపించారు. ఆయనను విచారించిన సమయంలో వీడియో రికార్డులున్నాయని వెల్లడించారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేస్తామన్నారు. విచారణ సమయంలో న్యాయవాదిని అనుమతించేందుకు అభ్యంతరం లేదన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్...మదన్‌రెడ్డిని విచారించే సమయంలో న్యాయవాదిని అనుమతించాలని సిట్‌ను ఆదేశించారు. విచారణ జులై 17కు వాయిదా వేశారు. మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా విచారణకు హాజరైన తనను సిట్ అధికారులు మానసికంగా శారీరకంగా హింసించారనే ఆరోపణలతో వైకాపా నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి గన్‌మెన్‌గా పనిచేసిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎన్.మదన్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సిట్ విచారణ సమయంలో తనతో పాటు న్యాయవాదిని అనుమతించాలని కోరారు.

## యుపిఎస్ పథకంలో చేరిన రైల్వే సిబ్బందికి పెన్షన్‌గా సగం జీతం

**గుంతకల్లు రైల్వే, జూన్ 19,ప్రభాతవార్త** రైల్వేలో పనిచేస్తున్న సిబ్బంది ఏకీకృత పెన్షన్ పథకం (యూపిఎస్)లో చేరితే వారు పొందే వేతనంలో యాభై శాతం పెన్షన్‌గా పొందవచ్చని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిపిఓ కో-ఆర్డినేషన్ హెచ్ఎల్ఎన్ ప్రసాద్, ఏపిఓ రాజశేఖర్ నాయక్‌లు తెలిపారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సెమినార్‌లో వారు మాట్లాడుతూ రైల్వేలో పాతికేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగికి అతని సర్వీసులో చివరి ఏడాదికి ముందు ఉన్న సగటు మౌలిక వేతనంతో లెక్కకట్టి ఇందులో సగభాగం యాభైశాతం కేంద్రప్రభుత్వ సిబ్బందికి పెన్షన్‌గా నిర్ధారించనున్నట్లు వారు తెలిపారు. యూపిఎస్ పథకంలో చేరిన వారికి 2025ఏప్రిల్ 1 నుంచి కొత్తగా అమలులోకి వచ్చిన యూపిఎస్ ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. పదేళ్ల సర్వీస్ పూర్తి చేసిన సిబ్బందికి కనీస పెన్షన్‌గా రూ.10వేలు పెన్షన్ లభిస్తుందన్నారు. సర్వీసులో ఉండి మృతిచెందిన ఉద్యోగి భార్యకు 60శాతం ఫ్యామిలీ పెన్షన్ చెల్లించడం జరుగుతుందన్నారు.



ఏకీకృత పెన్షన్ స్కీంపై నిర్వహించిన సెమినార్‌లో పాల్గొన్న రైల్వే సిబ్బంది

## సర్పంచ్ చంద్రశేఖర్‌ను అవమానించిన ఘటనపై చర్య తీసుకోవాలి: సిపిఎం

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి**,కర్నూలు జిల్లా ఆదోనిలో ఈనెల 16న స్థానికంగా అధికారికంగా జరిగిన ఒక కార్యక్రమంలో ఎస్సి సర్పంచ్ చంద్రశేఖర్ ను వేదికపైకి పిలవకుండా అవమానించిన ఘటనపై చర్య తీసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర విస్తృత సమావేశం డిమాండ్ చేసింది. ఈరోజు మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని ఆమోదించింది. ఈ మేరకు పత్రికా ప్రకటనను విడుదల చేసింది. సర్పంచ్ ను వేదికపైకి పిలవాలని మొదట ప్రతిపాదించిన ఎంఎల్ఏ పార్థసారథి ఆ తరువాత అతను ఎస్సీ అని తెలియగానే ఆగిపోవడం దుర్మార్గమని పేర్కొంది. కులవివక్షను ఒక ప్రజా ప్రతినిధి ఇంత నిస్సిగ్గుగా పాటించడం రాజ్యాంగ వ్యతిరేకమే కాదు అనాగరికం కూడా అని తెలిపింది.



సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్

# మహిళా సమస్యలపై ఎప్పుడైనా ఫిర్యాదు చేయవచ్చు

### జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్

**తిరుపతి కలెక్టరేట్, జూన్ 19 ప్రభాతవార్త :** మహిళా రక్షణ వారి హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందని, మహిళల రక్షణ కోసం 24 గంటలు హెల్ప్‌లైన్, మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదారి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన రాష్ట్రీయ మహిళా అయోగ్ అప్కే ద్వార్, మహిళా జన్ సున్వై అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్‌తో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఎస్పీ పి. హర్షవర్ధన్ రాజు పాల్గొన్నారు. జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు మాట్లాడుతూ మహిళలు వారి హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందన్నారు. మహిళ రక్షణ కోసం 24 గంటలు మహిళా కమిషన్ అందుబాటులో ఉంటుందన్నారు. బాధితులు ఏ సమయం లోనైనా తమకు ఫిర్యాదు చేయవచ్చునని తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశగా ఈ రోజు మహిళా కమిషన్ జిల్లాకు రావడం జరిగిందని తెలిపారు. 8 జిల్లాలకు గ్రీవెన్స్‌కు సంబంధించిన మహిళా జన్ సున్వై ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వచ్చిన ప్రతి సమస్యలను మహిళా కమిషన్ వారి సమస్యలను విని అక్కడికక్కడే విని ప్రతి కేసుకు సంబంధించిన పురోగతి వివరాలను తెలుసుకుని న్యాయం జరిగేలా చూస్తారని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ మహిళకు సంబంధించిన ప్రతి సమస్యను పర్సనల్‌గా తీసుకుని పరిష్కారం చూపేలా మహిళా కమిషన్ కృషి చేస్తుందని తెలిపారు. అర్జీదారులకు సమస్య తీరేవరకు కమిషన్‌కు పోలీస్ శాఖ సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప జిల్లా పోలీస్ శాఖ సిబ్బంది, రోఖాయ బేగం మెంబరు, అడ్వకేట్‌లు కంచి శ్యామల, కోమలాదేవి, శారద, నేశమ చౌదరి, చంద్రశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి వసంతబాయి, అర్జీదారులు, పాల్గొన్నారు.

## జగన్ పాలనలో తప్పు చేసిన వారంతా శిక్ష అనుభవిస్తారు :మంత్రి నారా లోకేష్



**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ పాలనలో తప్పు చేసిన వారంతా శిక్ష అనుభవిస్తారని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. తప్పు చేసిన వారిని ఎవరిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న కేసుల విచారణ కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు అధికారం తమకు ఇచ్చింది జగన్, ప్రతిపక్ష నేతలపైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడటానికి కాదని స్పష్టం చేశారు. చట్టప్రకారం అందరికీ శిక్షపడేలా చేస్తామని హెచ్చరించారు. తమ ప్రభుత్వంలో ఎవరిపైనా కక్షసాధింపులు ఉండవని స్పష్టం చేశారు. ఇవాళ(గురువారం) ఢిల్లీలో మీడియాతో నారా లోకేష్ ఇష్టాగోష్టిలో పాల్గొన్నారు.రాష్ట్రంలో సుపరిపాలన కోసం ప్రజలు తమకు అధికారం ఇచ్చారని.. వ్యక్తిగత కక్షసాధింపుల కోసం కాదని మంత్రి నారా లోకేష్ అన్నారు. తప్పు చేసిన వారి పేర్లన్నీ రెడ్‌బుక్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కుటుంబసభ్యులతో కలవడం మరిచిపోలేనిదని చెప్పారు. క్రమశిక్షణతో ఉండాలని, ప్రకృతిని ప్రేమించాలని దేవాన్ష్‌కి ప్రధాని మోదీ చెప్పారని గుర్తుచేశారు. రెండు రోజులపాటు పలువురు కేంద్రమంత్రులను ఢిల్లీలో కలిశానని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కి మంచి చేయాలన్న తపన వాళ్లందరిలో కనిపించిందని మంత్రి నారా లోకేష్ చెప్పారు. రాజకీయాల్లో ఎలా ఎదగాలి, కార్యకర్తలతో ఎలా మెలగాలన్న విషయాలు మోదీ చాలా చక్కగా వివరించారని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రధాని మోదీ సలహాలు, సూచనలను ఎప్పుడూ పాటిస్తానని చెప్పారు. ప్రధానితో దాదాపు రెండు గంటలకుపైగా జరిగిన సమావేశం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. ప్రధానితో జరిగిన సమావేశం తనకు మంచి ప్రేరణ కలిగించిందని తెలిపారు. ప్రతి మనిషి జీవితంలో కొన్ని పొరపాట్లు జరుగుతూ ఉంటాయన్నారు.

## గ్రూప్-1 ఇంటర్వ్యూల అనంతరం మార్కుల వెల్లడి.. సింగిల్ బోర్డు ద్వారా ఇంటర్వ్యూలు

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:**గ్రూపు-1 అభ్యర్థుల ఇంటర్వ్యూలు సింగిల్ బోర్డు దారా జరుగనున్నాయి. ప్రతి అభ్యర్థిని 25 నిముషాలు తక్కువ కాకుండా 30 నిముషాలకు మించకుండా ఇంటర్వ్యూ చేయనున్నారు. ఈ నెల 23 నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు ప్రతి రోజు 10 లేదా 11 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ ఇంటర్వ్యూల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులను బహిర్గతం చేయాలని ఏపీపీఎస్సీ సూత్రప్రాయంగా ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపింది. ఇది కార్యరూపం దాల్చితే ప్రధాన పరీక్ష,మౌఖిక పరీక్షల్లో వచ్చిన మార్కులను అభ్యర్థులు తెలుసుకోవచ్చు. వైకాపా ప్రభుత్వం మార్కులు వెల్లడించడాన్ని నిలిపివేసింది. యూపీఎస్సీలో మాదిరిగా మార్కులను ప్రకటించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ నేపథ్యంలో మార్కుల వెల్లడికి ఏపీపీఎస్సీ సిద్ధమవుతోంది. మరోవైపు కొందరు అభ్యర్థులు ఇబ్బందులు పడుతూ ఇంటర్వ్యూలకు సూటు,బూటు ధరించి వస్తున్నారు. ఇది అవసరం లేదని ఏపీపీఎస్సీ అభ్యర్థులకు సూచించింది.

## వైఎస్సార్సీపీహయాంలో రూ.100 కోట్ల ఉపాధి బిల్లుల చెల్లింపు

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కక్ష పూరితంగా ఉపాధి హామీ పథకంలో నిలిపివేసినరూ.100 కోట్ల పెండింగ్ బిల్లులను కూటమి ప్రభుత్వం చెల్లిస్తోంది. పనులు చేసిన వెండర్ల బ్యాంకు ఖాతాలకు వారం రోజుల్లో నిధులు జమకానున్నాయి. మూడు రోజుల క్రితమే అందుకు సంబంధించిన ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. 2014-19 మధ్య అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో చేపట్టిన పనుల్లో కొన్నింటికి బిల్లుల చెల్లింపులను వైకాపా ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో పనులు చేయించిన వారిలో కొందరు అప్పులపాలై ఆర్థికంగా దివాళా తీసారు. ఆత్మహత్యకు పాల్పడిన వారు కూడ లేకపోలేదు.

### యుపిఎస్ పెన్షన్‌దారులకు గ్రాట్యుటీ

### - పెన్షన్‌దారుల సంక్షేమ శాఖ స్పష్టీకరణ

**గుంతకల్లు రైల్వే, జూన్ 19,ప్రభాతవార్త** ఏకీకృత పెన్షన్ పథకం(యూపిఎస్)లో చేరేందుకు ఆప్షన్ ఇచ్చిన కేంద్రప్రభుత్వ సిబ్బందికి గ్రాట్యుటీ ప్రయోజనం పొందేందుకు అర్హులని కేంద్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కేంద్రప్రభుత్వ పెన్షన్, పెన్షనర్ల సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి ధరుభాజ్ జ్యోతి సెన్ గుప్తా ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రప్రభుత్వ సిబ్బంది పదవి విరమణ, సర్వీసులో ఉండగా మృతిచెందిన వారికి/నామినీకి డెత్ కమ్ గ్రాట్యుటీ (డిసిఆర్‌జి) చెల్లించాలని పేర్కొంటూ ఏకీకృత పెన్షన్ పథకం(యూపిఎస్)లో రిటైర్మెంట్ గ్రాట్యుటీ,డెత్ కమ్ రిటైర్మెంట్ గ్రాట్యుటీ ప్రయోజనాలను అమలు చేస్తుందన్నారు.

## జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది: వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచకానికి, విధ్వంసానికి మరో రూపం అంటూ ఉంటే అది పులివెందుల శాసనసభ్యుడు జగన్ రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. అధికారం కోల్పోయారని జగన్ రెడ్డి బాగా బాధపడుతున్నారని, అతని మానసిక పరిస్థితి సరిగా లేదన్న అనుమానం వ్యక్తం అవుతోందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు.ఇటీవల గంజాయి బ్యాచ్, ఉన్మాదులు, బెట్టింగులకు పాల్పడే నేరగాళ్లతో జగన్ రెడ్డి సమావేశమవుతుండటం ఇందుకు నిదర్శనమన్నారు. ఏడాది క్రితం చనిపోయిన వారిని ఇప్పుడు పరామర్శించడం వంటి పనులు చేస్తున్నారని, నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ చేష్టల వల్ల కార్యకర్తలు ఇబ్బంది పడి మరణిస్తున్నా తనకేం సంబంధం లేదన్నట్లు పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పర్యటన ఓదార్పులా కాకుండా పల్నాడుపై యుద్ధం ప్రకటించినట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. నాగమల్లేశ్వరరావు మృతికి నూటికి నూరు శాతం జగనే కారణమని మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. "చంపేస్తాం, నరికేస్తాం" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసీపీలోని కొందరు సైకోల చేష్టలను వ్యతిరేకించాల్సింది పోయి, చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని ఆరోపించారు.

## 22న మదురైలో మురుగన్ భక్తుల మహాసమ్మేళనం

### అతిథులుగా యోగి ఆదిత్యనాథ్, పవన్ కల్యాణ్, డా.గజల్ శ్రీనివాస్

**విజయవాడ.జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ మున్నని సంస్థ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకం గా మదురైలో ఈ నెల 22 వ తారీఖున మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 'మురుగన్ భక్తుల మహా సమ్మేళనాన్ని' అమ్మ తిడల్, పాండి కోవిల్ సమీపంలో ఏర్పాటు చేశామని, సుమారు 3 లక్షలమందికి పైగా భక్తులు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ నుండి హాజరు కానున్నారని హిందూ మున్నని అధ్యక్షులు కాడేశ్వర సుబ్రహ్మణ్యయన్ , సంస్థ ప్రతినిధి ఎలంగోవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ అదిత్య నాథ్, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సేవ్ టెంపుల్స్ భారత్ జాతీయ అధ్యక్షుడు , ముమ్మారులు గిన్నిస్ ప్రపంచ రికార్డుల గాయకులు డా.గజల్ శ్రీనివాస్‌లు ఆత్మీయ అతిథులుగా పాల్గొన నున్నారని తెలిపారు. సనాతన ధర్మ హిందూ బంధువులు పెద్ద యెత్తున పాల్గొనాలని నిర్వాహకులు పిలుపు నిచ్చారు.. వివిధ రాష్ట్రాల నుండి కళాకారులు ప్రత్యేక సాంస్కృతిక, భక్తి కార్యక్రమాలు వుంటాయని నిర్వాహకులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No.11/EE/R&B/VZM/2025-26, తేది: 17.06.2025
విజయనగరం జిల్లాలో (ఆర్ & బి) డివిజను పరిధిలో ఒక పని కొరకు టెండరు పిలువబడినది. పని విలువ : రూ.4.95 లక్షలు. టెండరు స్వీకరణ కొరకు ఆఖరు తేది: 08.07.2025 సా.4.00గం. వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in నందు చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు (ఆర్ & బి), విజయనగరం.
DIPR.NO. 16748/CL/ADVT/1/1/2022-23 తేది: 19.06.2025

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Center, Governorpet, Vijayawada - 520 002. (A.P.)
NIT No. 11/MAU61-USI0HB(OTH)/139/2025-HB Dt.19.06.2025
E PROCUREMENT TENDER NOTICE
Name of Work: "Providing Comprehensive Annual Maintenance Contract to VRV and Split based Mitsubishi Make Air Conditioning Units installed in the buildings of the High Court (Main building and Annexe building) of Andhra Pradesh Nelapadu, Amaravati"– Estimate Cost Rs.1,80,000/-. The bid can be downloaded on AP e-procurement portal from 20.06.2025 to 05.07.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 05.07.2025 up to 15.00 Hrs, Technical bid opening 05.07.2025 @ 16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
NIT No. 12/MAU61-USI0HB(BG)/7/2025-IFR2 Dt.19.06.2025
E PROCUREMENT SHORT TENDER NOTICE
Name of Work: "Providing Comprehensive Annual Maintenance Contract to Daikin make Air Conditioning Units Installed in the buildings of the High Court (Main building and Annexe building) of Andhra Pradesh, Nelapadu, Amaravati,for the period of 1 Year"– Estimate Cost Rs.79,50,000/-. The bid can be downloaded on AP e-procurement portal from 20.06.2025 to 28.06.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 28.06.2025 up to 15.00 Hrs, Technical bid opening 28.06.2025 @ 16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA, Vijayawada

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ : వైజాగ్, డి.నెం. 30-15-169, 1వ అంతస్తు, కెఎన్ టవర్, సరస్వతి పార్క్ దగ్గర, దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020.
ఉద్దేశించిన అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8 (6)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) ప్రకారం నోటీసు)
వీరికి :
శ్రీ నిక్కు రవి కుమార్, తండ్రి : ఎన్. తవిటి నాయు (లేటు), 1-10, కోమనపల్లి, హిర మండలం, శ్రీకాకుళం - 532214. వేరొక చిరునామా : శ్రీ నిక్కు రవి కుమార్, ఫ్లాట్ నెం.201, మొదటి అంతస్తు, హెచ్ఎన్ఆర్ ఆర్కేడ్, కొన్న వీధి, బలగ వార్డు, శ్రీకాకుళం - 532001.
డియర్ సర్,
విషయం: సెక్యూర్డు ఆస్తుల అమ్మకం గురించి
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువసంతకందారు / సర్కిల్ ఆఫీస్ - వైజాగ్ జారీ చేసిన 09.02.2023 నాటి నోటీసు మరియు తేది.01.06.2023న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన తేది.01.06.2023 నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.
సెక్యూరిటీ వివరములు : సమాన తనఖాలో గల శ్రీకాకుళం మున్సిపాలిటీ, బలగ వార్డు, కొన్నా వీధి, టి.ఎస్.నెం.882/2, 882/3, ఎస్.నెం.42 వద్ద 43.4 చ॥గ॥ల అవిభాజ్యపు ఏరియా విస్తీర్ణంతో హెచ్ఎన్ఆర్ ఆర్కేడ్ లోని ఫ్లాట్ నెం.201 నివాస ఫ్లాట్. ఆస్తి హద్దులు : తూర్పు: రోడ్డు, పడమర : హబీబున్నీసా బేగం గారి ఖాళీ భూమి, ఉత్తరం : రోడ్డు మరియు తంగి హరినారాయణ గారి స్థలం మరియు బొడ్డేపల్లి సునీల్ భరత్ కుమార్ గారి స్థలం, దక్షిణం : బొడ్డేపల్లి జనార్దనరావు గారి ఖాళీ భూమి. ఫ్లాట్ హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : డక్ట్ ఆ తరువాత ఫ్లాట్ నెం.202.
దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా రూ.50,12,760/- (అక్షరాల యాభై లక్షల పన్నెండు వేల ఏడు వందల అరవై రూపాయలు మాత్రమే) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న అస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.
తేది : 16-06-2025
ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

20-6Pg6exHMNWJQE.qxd:20-6Pg6exHMNWJQE.qxd 1/1/02 6:51 AM Page 1



# దుర్గమ్మ ఆలయంలో ఆక్రమణలే భక్తులకు అడ్డంకులు: ఇఓ


కలెక్టర్ లక్ష్మీషా దంపతులకు దుర్గమ్మవారి జ్ఞాపికనందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 19, ప్రభాతవార్త** దుర్గమ్మ ఆలయంలో ఆక్రమణలే భక్తులకు అడ్డంకిగా మారాయని వాటిని స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తొలగించాలని ఇఓ వికె శీనా నాయక్ అధికారులను ఆదేశించారు. దుర్ఘాఘాట్‌నుండి కేశఖండన శాలకు రావడానికి నిర్మించిన అండర్‌పాస్ దారిలో ఆక్రమించుకున్న హాకర్లను గంటలో తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణలు తొలగించిన అధికారులు సిబ్బంది ని ఇఓ అభినందించారు. దుర్గమ్మవారి సన్నిథిలో పనిచేసే పారిశుద్ధ్య సిబ్బంది పనితీరుపై ఆలయ ప్రతిష్ట ఆధారపడి వుందని ఇఓ వికె శీనా నాయక్ అన్నారు. గురువారం ఆయన సిబ్బందితో ముచ్చటించారు. వారికేమేనా ఇబ్బందికలిగితే వెంటనే తనను సంప్రదించాలన్నారు. మీ కష్టాలు నాకు తెలుసు, జీతాలు మరేమైనా ఇబ్బందులుంటే నేరుగా తనను సంప్రదించా లన్నారు. ప్రతిరోజూ ఉదయం 5.30 గంటలకు గూగుల్ లొకేషన్, టైంతో కూడిన సిబ్బంది వర్కింగ ఫోటో పంపాలని సూపర్‌వైజర్స్‌ను ఆదేశించారు. దుర్గమ్మవారి ఆలయానికి సంబంధించిన స్థలం ఆక్రమణలకు గురైందని ఇఓ వికె శీనా నాయక్ ఎమ్మార్వో పోలీస్ అధికారులకు లేఖ రాయగా ఆమేరకు ఆక్రమణలకు గురైన సుధాకర్ హోటల్ స్థలాన్ని ఎమ్మార్వో, పోలీస్ అధికారులు గురువారం పరిశీలించారు. అర్జున వీధి నుండి రథం సెంటర్‌కు వెళ్ళే దారిలో శ్రీ అమ్మవారి సేవా కేంద్రం ఏర్పాటుకు నిర్ణయించిన ఈఓ ఆస్థలం ఆక్రమణకు గురికావడంతో వెంటనే పోలీస్, మున్సిపల్ కమీషనర్లకు లేఖ రాశారు. సుధాకర్ హోటల్‌ను రు.1,82,13,902లకు శ్రీ అమ్మవారి సొమ్ము వెచ్చించి కొనుగోలు చేయగా, ఆస్థలాన్ని ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్నట్లు ఇఓ అధికారులకు రికార్డులను చూపారు. రెండు రోజుల్లో ఆక్రమణకు గురైన స్థలాన్ని సరిహద్దులు నిర్ణయించి ఆ మేరకు ఆక్రమణలు తొలగిస్తామని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఇఓకు వివరించారు. కార్యక్రమంలో ఏఇఓ రంగారావు పాల్గొన్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ వికె రామచంద్ర మోహన్‌ను గురువారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ వికె శీనా నాయక్ కలిశారు. ఈ సందర్భంగా దుర్గమ్మ ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలు, భక్తుల సంతృప్తస్థాయి, ఆషాఢమాస ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు తదితర వివరాలు కమీషనర్‌కు వివరించారు.

**- దుర్గమ్మవారి సేవలో కలెక్టర్ లక్ష్మీషా :**

దుర్గమ్మవారిని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఇఓ వికె శీనా నాయక్ వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.

# సేవ్ ఆర్డిటి పేరుతో 22న అనంతపురంలో సీనియర్ క్రికెటర్ల ర్యాలీ


రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్‌కు ఎఫ్‌సిఆర్ఏ సమస్యపై సీనియర్ క్రికెటర్ సమావేశమైన దృశ్యం

**అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో** రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్.డి.టి)ను పరిరక్షించాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆర్డిటికీ విదేశీ నిధులు వచ్చే విధంగా ఎఫ్‌సిఆర్ఏ అనుమతిలు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీనియర్ క్రికెటర్లు రంగంలో దిగారు. ఈనెల 22వ తేదీన అనంతపురం నగరంలో ర్యాలీ నిర్వహించి జిల్లా అధికారులకు వినతిపత్రం ఇవ్వనున్నారు. ఆర్డిటి వ్యవస్థాపకులు, సామాజిక సేవకుడు విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం సీనియర్ క్రికెటర్లు సమావేశమై ఆర్డిటి గురించి, ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్ఏ అనుమతి రాకపోవడంపై చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురంతోపాటు పలు జిల్లాల్లో వందల కోట్ల రూపాయలు ఖర్చుతో సామాజిక సేవ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్ఏ అనుమతులు పునరుద్ధరించకపోవడంపై సీనియర్ క్రికెటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య నుంచి ఆర్డిటిని కాపాడాలని సీనియర్ క్రికెటర్లు ఈనెల 22వ తేదీన అనంతపురం నగరంలో ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. జూన్ 22 తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు ఈ ర్యాలీ అనంతపురంలోని టవర్ క్లాక్ వద్ద ప్రారంభమై సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంగమేష్ సర్కిల్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగనున్నట్లు తెలిపారు.

వివిధ రంగాలలో అనేక అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేసిన, ముఖ్యంగా క్రికెట్ రంగంలో గణనీయమైన కృషి చేసిన ఆర్డిటికీ మా సమిష్టి మద్దతును ప్రదర్శించడం ఈ ర్యాలీ ఉద్దేశ్యం అని సీనియర్ క్రికెటర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెటర్లందరూ పాటు క్రీడా అభిమానులందరూ పాల్గొనాలని సీనియర్ క్రికెటర్లు విజ్ఞప్తి చేశారు. 22వ తేదీన ఉదయం ఎనిమిదిన్నర గంటలకు స్థానిక టవర్ క్లాక్ వద్ద జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు తొలిత సమావేశమై ఆ తర్వాత ర్యాలీ నిర్వహిస్తారు. ర్యాలీ పూర్తి అయిన తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆర్డిటి వ్యవస్థాపకులు విన్సెంట్రల్ విగ్రహం వద్ద ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని సీనియర్ క్రికెటర్లు నిర్ణయించారు.

# యోగాతో జీవితకాలం ఆరోగ్యవంతులుగా ఉండాలి

## కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, ఎస్పీ ఆర్ గంగాధర్ రావు

**విజయవాడ జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి రోజూ యోగా సాధన చేసి జీవితకాలం ఆరోగ్యవంతులుగా ఉండాలని జిల్లా కలెక్టర డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. జూన్ 21వ తేదీని 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవమును రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మే 21వ తేదీ నుంచి జూన్ 21 వ తేదీ వరకు యోగాంధ్ర - 2025 కార్యక్రమములు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం మోపిదేవి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ ఇతర అధికారులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులు, ప్రజలతోపాటు సామూహిక యోగాసనాలు నిర్వహించారు. ప్రత్యేక వేదిక నుండి యోగా శిక్షకులు రెబ్బా పోతన శాస్త్రి నమస్కార ముద్ర ప్రార్థన గీతంతో ప్రారంభించి ఆసనాలు వేసే విధానాన్ని చూపుతూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వారి చేత యోగాసనాలు వేయించి యోగా ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలు సౌకర్యంగా ఆసనాలు వేసేందుకు వీలుగా మైదానంలో పచ్చని తివాచీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసి వారికి అల్పాహారం, తాగునీరు అందించారు. ముఖ్యమైన ఔషధాలతో ఆవరణలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా సాధనను చిన్నతనం నుంచే అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో జీవితకాలం సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని, క్రమం త్పకుండా సాధన చేయాలని విద్యార్థులకు ఉద్బోధించారు. నిత్యం యోగ చేయడం వల్ల దేహం రబ్బరు మాదిరి వొంగే గుణం కలిగి ఉంటుందని తద్వారా ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయన్నారు. ఇతర శారీరక వ్యాయామాలు చేసినప్పుడు కేవలం శరీరం మాత్రమే ప్రయోజనం పొందుతుందని కానీ యోగ సాధనతో శరీరం మనసు రెండూ ఏకమై బహుళ ప్రయోజనాలు పొందుతామన్నారు. ఆరోగ్యం కోసం చేసే ఖర్చుల బాధ కూడా తప్పుతుందని, తద్వారా డబ్బును ఆదా చేసిన వారవుతారన్నారు. గత సంవత్సరం జూన్ 21 వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి మచిలీపట్నంలో యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నామన్నారు. యోగా వల్ల తన శరీరంలో ఎన్నో మార్పులు వచ్చాయని శరీర బరువు అదుపులో ఉండటంతో పాటు నాణ్యమైన నిద్ర, చురుకుదనం, వృత్తిపరంగా నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, ఒత్తిడిని జయించడం వంటివి యోగాతోనే సాధ్యమైందని కలెక్టర్ తన వ్యక్తిగత అనుభవాన్ని ఈ సందర్భంగా పంచుకున్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం యోగాను ప్రపంచానికి ప్రసాదించిన గొప్పవరం అని పేర్కొన్నారు. దాదాపు 5 లక్షల మందితో విశాఖపట్నంలో యావత్ ప్రపంచం ఆంధ్ర రాష్ట్రం వైపు చూసేలా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమమును ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో యోగ ప్రాముఖ్యతను ప్రజలందరికీ చాటి చెప్పేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఇటీవల అవనిగడ్డ నియోజకవర్గంలో జల యోగాసనాలు, అదేవిధంగా నేడు అవనిగడ్డలో ప్రముఖ పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నాగాయలంక గ్రామంలో జల యోగాసనాలు నిర్వహించటం దేశంలోని మొట్టమొదటిదిగా భావిస్తున్నామన్నారు.

## 'సిట్' అధికారులకు 'చెవిరెడ్డి' బహిరంగ లేఖ విడ్డూరం

### - చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 19:** మాజీ మంత్రి, వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సిట్ అధికారులకు బహిరంగ లేఖ రాసిన తీరు విడ్డూరంగా ఉందని చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని పేర్కొన్నారు. అసలు లేఖ రాయాల్సింది జగన్ మోహన్ రెడ్డికి అని, 'మీ మీద నమ్మకంతో చేసిన తప్పుకుతాను అధికారులు జైలుపాలయ్యాం' అంటూ జగన్ కు లేఖ రాయాల్సిందని అన్నారు. జగన్, చెవిరెడ్డిల ధనదాహం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాసిరకం మద్యంతో 30 వేల మంది మహిళల తాలిబొట్లు తెంచారని దుయ్యబట్టారు. ఇవన్నీ తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఇన్నాళ్లు ఇలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నామా..? అని సిగ్గుపడుతు న్నారన్నారు. ప్రజా సేవ పేరుతో అధికార దుర్వినియోగం చేసి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన పాలనకు ప్రజలు ఇటీవల జరిగిన ఎన్నికల ద్వారా స్వస్తి పలికారని తెలిపారు. చేసిన తప్పుల నుంచి తప్పించుకోవడానికే చెవిరెడ్డి వాయిస్ మెసేజ్‌లు పంపడం, బహిరంగ లేఖలు రాయడం మొదలుపెట్టారన్నారు. ఈ లేఖలూ, ఆడియోలూ డ్రామాలో భాగమే అన్నారు. కేసులో ఉన్న నిందితులు అప్రూవ్‌లుగా మారకూడదని చెవిరెడ్డి ప్రయత్నం చేస్తున్నారని, సర్వీసులో ఉండి రిటైర్ అయిన తరువాత వచ్చేంత డబ్బులు అందిస్తానని సాక్షులను చెవిరెడ్డి ప్రలోభపెడుతున్నారన్నారు. 2014, 2019లో దొంగ ఓట్లతో చెవిరెడ్డి గెలిచారని, 2024లో మద్యం, డబ్బుతో ఓటు కొనే ప్రయత్నం చేశారని ఆరోపించారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన అక్రమ ఆదేశాలను నిస్సిగ్గుగా అమలు చేసిన చరిత్ర చెవిరెడ్డిది అని వ్యాఖ్యానించారు. ఎర్రచందనం స్మగ్లింగ్, ఇసుక అక్రమ రవాణాలో 'బ్రాండ్ అంబాసిడర్ చెవిరెడ్డి'అని ఆరోపించారు.

# ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు యోగాభ్యసనం చేయాలి: మంత్రి సవిత

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), జూన్ 19 ప్రభాతవార్త:** ఆరోగ్యం కోసం ఆడపిల్లలు సైతం యోగాను అభ్యసించాలని రాష్ట్రబిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవితో కలిసి గురువారం ఆమె స్థానిక ఎంజెపి ఏపీ బీసీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించారు. ఉపాధ్యాయులతోనూ, విద్యార్థినులతోనూ విడి విడిగా సమావేశమై మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. జ్యోతి బా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పిల్లలు తయారుచేసిన పలు ప్రయోగాలను ఆమె పరిశీలించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా తమ కళాశాలలో ఇంటర్ తరగతుల నిర్వహణ కోసం ప్రత్యేక తరగతి గదులు నిర్మించాలని, అలాగే కళాశాలకు వచ్చే రోడ్డును బాగు చేయాలని ప్రిన్సిపాల్ కె. బిబి రావు ఆమెకు వినతి పత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన పలు పిరమిడ్ ఆకృతులను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. పిరమిడ్లు వేసిన చిన్నారులను వారి దగ్గరకు వెళ్లి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధి కోసం తమ కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో విద్యా రంగం నిర్వీర్యమైపోయిందని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఇంటిలో ఎంత మంది విద్యార్థులు ఉంటే వారికందరికి ఖితల్లికి వందనంఖి అమలుచేశామని వివరించారు. ఒక్కో విద్యార్థికి 2500 రూపాయిల విలువైన కిట్లను అందజేశామని అన్నారు. తమ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులైతే రాష్ట్రం, దేశం బాగుపడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 106 గురుకుల పాఠశాలలు గతంలో తమ తెలుగు దేశం ప్రభుత్వాలు ఏర్పాటుచేసినవేనని అన్నారు. గురుకుల వ్యవస్థకు ఆద్యుడు స్వర్గీయ ఎన్టిటి రామారావు అని ఆమె " గుర్తు చేశారు. రాష్ట్ర స్థాయి లో ఇంటర్మీడియేట్ పరీక్షల్లో బిసి గురుకులాలు మొదటి స్థానంలో నిలవడం గర్వంగా ఉందని ఆమె అన్నారు.

## జగన్.. యోగాంధ్రలో పాల్గొని ఫ్రస్టేషన్ తగ్గించుకో

### -మంత్రి అనగాని సత్యప్రసాద్



**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 19:** పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి మానసిక పరిస్థితి సరిగాలేక గంజాయి బ్యాచ్, ఉన్మాదులను, బెట్టింగులకు పాల్పడే నేరగాళ్లను కలుస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్రలో పాలొంటే జగన్ రెడ్డి ఫ్రస్టేషన్ కాస్త తగ్గతుందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. అల్లర్లు సృష్టించడం మాని యోగాసనాలు వేస్తే మానసిక పరిస్థితి కాస్తయినా తగ్గుతుందన్నారు. ఫ్రస్టేషన్ లో జగన్ రెడ్డి ఏదేదో మాట్లాడుతున్నారని,. చంపేస్తాం, నరికేస్తాం ...అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసీపీ సైకో బ్యాచ్ చేష్టలను వ్యతిరేకించాల్సింది పోయి చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని అన్నారు. నెలకు ఒకరోజు జనాల్లోకి వచ్చి నానా బీభత్సం సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. తెనాలికి వెళ్లి గంజాయి బ్యాచ్ ను పరామర్శించారని, ఏడాది క్రితం చనిపోతే ఇప్పుడు వెళ్లి పరామర్శిస్తున్నారని దుయ్యబట్టారు.

# శవ రాజకీయాలు చేయడమే జగన్ పని :

## ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:**మాజీ సిఎం జగన్ శవ రాజకీయాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని టిడిపి ఎంఎల్ఏ కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పల్నాడు జిల్లా రెంటపాళ్ళ పర్యటనకు వస్తుండగా జరిగిన ర్యాలీలో ఇద్దరి ప్రాణాలను బలిగొన్నారని విమర్శించారు. జగన్ అరాచక ర్యాలీతో సింగయ్య,జయవర్ధన్‌రెడ్డి ప్రాణాలు కోల్పోయారన్నారు. సత్తెనపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో కన్నా మట్లాడారు.ప్రజాస్వామ్యం గురించి జగన్ మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా ఉంది. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో మేం నిరసన ర్యాలీకి యత్నిస్తే గృహనిర్బంధాలు చేశారు. ఆ రాక్షస పాలనలో చంద్రబాబు పవన్ పర్యటనలు అడ్డుకున్నారు. జగన్ పల్నాడు పర్యటనకు మూడు వాహనాలు వందమందితో వెళ్ళాలని పోలీసులు అనుమతులు ఇచ్చారు. చెప్పినదానికంటే ఎక్కువమందితో వెళ్ళి అరాచకం సృష్టించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా ఏ నాయకుడినైనా బయటకు రానిచ్చారా?నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా పోలీసులను కూడ నెట్టేశారు...ఎపప్పుడో చనిపోయిన వ్యక్తిని పరామర్శించేందుకు వెళ్ళిన జగన్...బుధవారం జరిగిన అరాచక ర్యాలీలో చనిపోయిన వారిని ఎందుకు పరామర్శించలేదు?ఆ ఇద్దరి మృతికి ఆయనే భాధ్యత వహించాలి.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి రాచమల్లు హారినాథరెడ్డి రాజీనామా

**అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి రాచమల్లు హారినాథ్ రెడ్డి రాజీనామా చేశారు. ఈ మేరకు గురువారం డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, విజయవాడ వారికి లేఖ రాశారు. తన రాజీనామా లేఖలో ఈ విధంగా పేర్కొన్నారు. రాచమల్లు హారినాథరెడ్డి అను నేను మొట్టమొదటగా 2019 డిసెంబర్ 31వ తేదీన అప్పటి ప్రభుత్వం ఒక జీవో జారీ చేస్తూ అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా తనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకుండా నిజాయితీగా విధులు నిర్వహించాను. అనంతపురం జిల్లాలో కన్విక్షన్ రేటు మా కోర్టులోనే ఎక్కువగా ఉందనే విషయం మీకు తెలుసు. కేవలం ప్రభుత్వం మారిందనే కారణంతో, మమ్ములను తొలగించాలనే ఉద్దేశంతో మాకు కారణాలు తెలపకుండా తొలగించమని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, నేను అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి రాజీనామా చేస్తున్నాను. ఈ రాజీనామాను సహృదయంతో స్వీకరించవలసిందిగా కోరుచున్నాను అని హారినాథ రెడ్డి లేఖ రాశారు.

# పోలవరంలో డీ వాటరింగ్ ప్రారంభం..

పోలవరం ప్రాజెక్ట్ లో కీలకమైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ (ఈ సి ఆర్ ఎఫ్) నిర్మాణ పనులు చేపట్టేందుకు అనువుగా ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ ల మధ్య నిల్వ ఉన్న నీటిని తోడివేసే పనిని గురువారం ప్రారంభించారు. పోలవరం ప్రాజెక్ట్ ఈఈ డి.శ్రీనివాస్, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్) జనరల్ మేనేజర్ గంగాధర్ ఈ సందర్భంగా డీ వాటరింగ్ జరిగే ప్రాంతంలో పూజలు నిర్వహించారు. ఆ తరువాత నీటి తోడకాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మోటార్ల ద్వారా ప్రారంభించారు. పోలవరం ప్రాజెక్ట్ గ్యాప్ 1 నిర్మించాలంటే ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ల మధ్య నిర్మాణ ప్రాంతంలో నీటి లెవల్ తక్కువగా ఉండాలి. ప్రస్తుతం అక్కడ 16 మీటర్ల కంటే ఎక్కువ నీటి లెవల్ ఉంది. అది 15 మీటర్ల కంటే తక్కువకు చేరే వరకు నీటి తోడకాన్ని చేపడతారు. ఈ సి ఆర్ ఎఫ్ లో భాగంగా గ్యాప్ 1 నిర్మాణాన్ని ఆ వెంటనే చేపడతారు. నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అనువుగా ప్రస్తుతం మట్టి తవ్వకం పనులు గ్యాప్ 1 నిర్మాణ ప్రాంతంలో జరుగుతున్నాయి. ప్రస్తుతం నీటి నిల్వలను తగ్గించేందుకు శక్తీ వంతమైన మోటార్లను వాడుతున్నారు. 80 హార్స్ పవర్ సామర్థం ఉన్న మొత్తం 180 మోటార్లను నీటి తోడకానికి వినియోగించ నున్నారు. ఇప్పటికే 86 మోటార్లను సిద్ధం చేశారు. తొలిరోజు 15 మోటర్లతో నీటి 1తోడకం ప్రారంభించారు. నీటి తోడకం పెంచేందుకు మోటర్లను పెంచుకుంటూ పోతామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.

## 'యోగాంధ్ర' నేపథ్యంలో టిడిపి కార్యాలయంలో 4 రోజులపాటు 'గ్రీవెన్స్' రద్దు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 19:** ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 21న విశాఖలో 'యోగాంధ్ర' జరుగతున్న నేపథ్యంలో శుక్రవారం నుంచి నాలుగు రోజుల పాటు మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో జరగాల్సిన "ప్రజా వేదిక" కార్యక్రమం రద్దయిందని టిడిపి కేంద్ర కార్యాలయం కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు వెల్లడించారు. . ఈనెల 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు (శుక్రవారం నుండి సోమవారం) ఎటువంటి గ్రీవెన్స్ ఉండదని,. కావున తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలు గమనించాలని అశోక్‌బాబు తెలిపారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి సేవలో గణపతిసచ్చిదానందస్వామి



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం దత్తపీఠం మైసూర్ పీఠాధిపతి గణపతిసచ్చిదానందస్వామి దర్శించుకున్నారు. ఉదయం ఆయన శిష్యులతో కలసి ఆలయం వద్దకు రాగానే టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామివారు తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు, ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. అదనపు ఇఓ వెంకయ్యచౌదరి, ఆలయ అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తితో మెలిగినపుడు మంచి.

## భక్తుల భద్రతే ధ్యేయంగా భద్రతాదళాల విధులు

### - కాటేజీల ప్రాంతాల్లో మాక్‌డ్రిల్

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకు వచ్చే భక్తుల భద్రత ధ్యేయంగా భద్రత దళాలు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నాయి. అలిపిరి నుండి ఆనందనిలయం వరకు పోలీసు, ఆక్టోపస్, టిటిడి సెక్యూరిటీ, ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి దళాలు, టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ బలగాలు నిరంతరం డేగకళ్ళతో అప్రమత్తంగా నిఘా పర్యవేక్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తిరుమలకు ఏదేని ప్రమాదం, తీవ్రవాదులు చొరబడిన పరిస్థితుల్లో భక్తుల రక్షణ, వారిని కాపాడే తీరును భద్రతా బలగాలు మాక్‌డ్రిల్ నిర్వహించాయి. తిరుమలలోని పద్మావతి అతిథిగృహాల ప్రాంతంలో అన్ని భద్రత బలగాలు ఎలా స్పందిస్తాయి, ఎలా రక్షిస్తాయనేది కళ్ళకు కట్టినట్లు చేపట్టారు. ఈ కార్యాచరణలో భాగంగా బుధవారం రాత్రి 9.20గంటలకు ఓ ఇన్‌ఫార్మర్‌ద్వారా తిరుమల 2టౌన్ పోలీసులకు దుండగులు పద్మావతి అతిథిగృహంలో చొరబడ్డారు అనే సమాచారంతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, టిటిడి సివిఎస్ఓ కెవిమురళీకృష్ణ, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, ఇంటెలిజెన్స్, బాంబుడిస్పోజల్‌టీమ్, అగ్నిమాపకవిభాగం, రెవెన్యూ, వైద్యఆరోగ్యశాఖల సిబ్బందితో కలసి పద్మావతిఅతిథిగృహం పరిసరాల్లో అతిదిగృహాలను నిశితంగా తనిఖీచేశారు.

## ఎఫ్‌ఎంఎస్ యాప్‌తో పరిశుభ్రతా ప్రమాణాలు పాటించాలి

### - లడ్డూకౌంటర్లలో సిబ్బంది ఉండాలి - టిటిడి ఇఓ శ్యామలరావు



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల,తిరుపతిలోని టిటిడి వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలని, ఇందుకు రెసెప్షన్, ఐటి విభాగాలు సమన్వయంతో ఎఫ్‌ఎమ్‌ఎస్‌యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి ఇఓ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీ సమయాల్లో లడ్డూకౌంటర్లలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలస్యం చేయకుండా అదనపు సిబ్బందిని నియమించాలన్నారు. తిరుపతి,తిరుమల ప్రాంతాల్లో రవాణా వ్యవస్థ పై, విజిలెన్స్,పోలీస్, రవాణావిభాగాలు సమన్వయంతో పనిచేసి నిఘాను మరింత పెంచాలని ఆదేశాలిచ్చారు. కల్యాణకట్టలో విజిలెన్స్ విభాగం ,కల్యాణకట్ట విభాగాలు మరింత సమన్వయంతో భక్తులకు సేవలందించాలని ఇఓ సూచించారు. గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి అదనసు ఇఓ చిరుమామిళ్ళవెంకయ్యచౌదరి (వర్చువల్‌గా), సివిఎస్ఓ మురళీకృష్ణ, జెఇఓ వీరబ్రహ్మం, రవాణవిభాగం జిఎం శేషారెడ్డితో కలసి సమీక్షించారు.

## సంక్షేమపథకాలు అమలుచేసే శక్తిని ప్రసాదించాలని వేడుకున్నా

### - తెలంగాణమంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్ర ఆర్థికపరిస్థితి మెరుగుపడాలని, ప్రజలకిచ్చిన వాగ్ధానాల మేరకు సంక్షేమపథకాలు అమలుచేసే శక్తిని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రసాదించాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలంగాణమంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లుల కోసం తెలంగాణాప్రజలు దశాబ్ధకాలంగా వేచిచూస్తున్నారని, గత ప్రభుత్వం ఎన్నో మాయమాటలతో ఇల్లునిర్మించి ఇస్తామని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చి అమలుచేస్తోందన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల సంతోషాన్ని కోరుకుంటున్నారన్నారు. తెలంగాణామంత్రిగా తనకు అవకాశం కల్పించడంతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇస్తే తెలంగాణ ప్రజల 12ఏళ్ళ నిరీక్షణ పలిస్తుందన్నారు. ఇంకా రైతుభరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్‌ఆరోగ్యశ్రీ, సన్నబియ్యం వితరణతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వివేక్ తెలిపారు. కార్మికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరూవాత తొలిసారిగా మంత్రిహోదాలో గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు.

## భక్తులకు సులభంగా రవాణాసేవలు

### - తిరుమలలో ఎక్కడనుండైనా తిరుపతికి చేరుకునేలా ఆర్టీసి అదనపు బస్సులు

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం వచ్చిన భక్తులు తాము బసచేసిన కాటేజీలు, అతిథిగృహాల వద్దనుండిగానీ, ఆలయంసమీపంలోనుండి నేరుగా తిరుపతికి చేరుకునేలా టిటిడి అధికారులు ఆర్టీసితో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందుకోసం తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ఆర్టీసి విద్యుత్ బస్సులను భక్తుల సౌకర్యార్థం కొండపై అవసరమైన గమ్యస్థానాలకు చేరేలా ఉచిత సర్వీసు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ ఉచిత ఆర్టీసి బస్సులను గురువారం మధ్యాహ్నం టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఏపిఎస్‌ఆర్టీసి ఇడి పైడి చంద్రశేఖర్, టిటిడి రవాణా జిఎం శేషారెడ్డి, డిప్యూటీ ఇఓ లోకనాథం, తిరుపతి జిల్లా ప్రజారవాణా అధికారి వెంకట్రావు, డిప్యూటీ సిటిఎం విశ్వనాథ్, డిప్యూటీ సిఎంఇ బాలాజీ, అలిపిరి డిపో మేనేజర్ శ్రీహరితో కలసి అశ్వినీ ఆస్పత్రి కూడలివద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఇఓ మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులకు కొండపై ఒకచోటునుండి మరోచోటుకు భక్తులు సాఫీగా ప్రయాణించేందుకు ఉచిత బస్సులు ఏర్పాటుచేశామన్నారు. ప్రైవేటు వాహనాలు, ట్యాక్సీడ్రైవర్లు భక్తులను అధికఛార్జీలకు దోపిడీచేస్తుండటాన్ని అరికట్టండతోబాటు కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా నడిపేందుకు ఆర్టీసిని కోరామన్నారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసి అధికారులు త్వరితగతిన బస్సులను ఉచితంగా తిప్పేందుకు ముందుకు రావడంతో కృతజ్ఞతలు తెలిపారు.

## తమిళనాడు చోరీ కేసులో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్ అరెస్ట్

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఇటీవల తిరుపతి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న కొందరు పోలీసులు అక్రమకేసుల్లో ఇరుక్కుపోతున్నారు. మొన్నటికిమొన్న తిరుపతి ఏఆర్ కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుల్ గంజాయి అక్రమరవాణా చేస్తూ తెలంగాణ పోలీసులకు పట్టుబడి విధుల నుండి తొలగింపు వేటుకు గురయ్యారు. తాజాగా తమిళనాడులో ఓ ఇంట్లో దోపిడీయత్నంకేసులో తిరుమలలో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్ అరుణ్‌కుమార్ పేరు అక్కడి నిందితులు వెల్లడించడంతో తమిళనాడు పోలీసులు అరెస్టుచేయడం సంచలనంగా మారింది. తిరుమలలో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్ అరుణ్‌కుమార్ విధులు నిర్వహిస్తున్నాడు. ఎంతో నిజాయతీ, క్రమశిక్షణకు పేరుగా ఉన్న పోలీసుశాఖలోని ఎస్‌పిఎఫ్ విభాగం తిరుమలలో ఆలయంభద్రత, క్యూలైన్ల భద్రత విధుల్లో నిమగ్నమవుతారు. ఈ సమయంలో తమిళనాడుకు చెందిన కొందరు నేరస్తులు శక్తివేల్, ఇలవరసన్, శాంతికుమారితో కలసి ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల అరుణ్‌కుమార్ తమిళనాడు వానియంబాడి సమీపంలోని తోళ్ళపరిశ్రమ యజమాని ఇంతియాజ్ ఇంట్లో దోపిడీయత్నం జరిగింది. వ్యాపారి ఇంట్లో ముసుగులు ధరించి దోపిడీకి పాల్పడిన కేసులో కానిస్టేబుల్ కూడా ఉన్నట్లు గుర్తించారు. పట్టుబడిన తమిళనాడు నిందితులు కానిస్టేబుల్ పేరు కూడా వెల్లడించడంతో బుధవారం రాత్రి తమిళనాడు వేలూరు పోలీసులు తిరుమలకు చేరుకుని అరుణ్‌కుమార్‌ను అరెస్టుచేసి తీసుకెళ్ళారు. గురువారం ఉదయం ఆ విభాగంలో ఇదీ సంచలనంగా మారింది. వ్యాపారవేత్త ఇంట్లోకి పనిమనిషి శక్తివేల్ సహాయంతో ప్రవేశించిన ఇంతియాజ్, యజమాని భార్య సబితా కుల్బుమ్‌ను బంధించి దోపిడీ యత్నానికి పాల్పడ్డారు. తప్పించుకున్న బాధితుని భార్య చుట్టుపక్కలవారికి, స్థానికులకు గట్టిగాకేకలతో చెప్పడంతో నిందితులు అక్కడ నుండి పరారయ్యారు. ఇంతియాజ్ ఫిర్యాదు మేరకు ఇంట్లోని సిసిపుటేజ్ ఆధారాలతో పనిమనిషి శక్తివేల్‌ను అనుమానించి విచారణ చేపట్టారు. విచారణలో స్థానికుడు ఇలవరసన్, తిరుపతికి చెందిన శాంతికుమారి, కానిస్టేబుల్ అరుణ్‌కుమార్ పాత్ర ఉందని నిర్ధారించారు. దీంతో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్‌ను అరెస్టుచేసి తీసుకెళ్ళారు.అతనిపై శాఖాపరమైన చర్యలకు ఆదేశించినట్లు ఇన్‌ఛార్జి తెలిపారు.



## రాష్ట్ర గవర్నర్‌కు విశాఖ విమానాశ్రయంలో
# ఘన స్వాగతం పలికిన నగర మేయర్

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ జూన్ 21న నిర్వ హించే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్ర మానికి విచ్చేసిన సందర్భం గా గురువారం విశాఖ విమానాశ్రయంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆయనకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించారు.

## విశాఖపట్నాన్ని చరిత్ర పుటల్లో
# నిలిపే విధంగా అందరూ కృషి చేయాలి

### ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం అందరూ ముందుకు రావాలి : ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 19, ప్రభాతవార్త

విశాఖపట్నంను చరిత్ర పుటల్లో నిలిపే విధంగా అందరూ కృషి చేయాలని ఎంపీ శ్రీభరత్ అన్నారు. యోగాంధ్ర అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా గాజువాకలో గురువారం జరిగిన సమావేశంలో విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ పాల్గొన్నారు. రానున్న 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, విశాఖపట్నాన్ని చరిత్ర పుటల్లో నిలిపే విధంగా అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. గాజువాకలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు, సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో విస్తృతమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు యోగాంధ్ర సదస్సు ద్వారా అవగాహన కల్పిస్తున్నామని, ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన కోరారు. యోగా దినోత్సవం నాడు విశాఖపట్నంలో జరిగే కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలవాలని, ఈ లక్ష్య సాధనకు స్థానిక ప్రజలు, సంస్థలు, విద్యార్థులు, యోగా ఔత్సాహికులు అందరూ కలిసి పనిచేయాలని శ్రీభరత్ సూచించారు. ఈ కార్యక్రమంలో యోగాంధ్ర 8వ పేజీలో

# స్వచ్ఛందంగా భాగస్వామ్యమవుదాం..

### విశాఖ వేదికగా సరికొత్త రికార్డు సృష్టిద్దాం.. ప్రజలకు పిలుపునిచ్చిన రాష్ట్ర మంత్రులు బాలవీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్, సవిత -ఏయూ కన్వెన్షన్ హాలు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు ఉత్సాహంగా సాగిన వాక్ థాన్



8లో

# సమన్వయంతో కృషి చేద్దాం.. గిన్నిస్ రికార్డును సాధిద్దాం

### జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 19, ప్రభాతవార్త

ప్రతీఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని, ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి కోరారు. సమన్వంతో పనిచేయడం ద్వారా గిన్నిస్ రికార్డును సాధిద్దామని పిలుపునిచ్చారు. ప్రతీఒక్కరూ అప్రమత్తంగా ఉండి తమ విధులను నిర్వర్తించాలని కోరారు. యోగాంధ్ర కార్యక్రమంలో కంపార్ట్‌మెంట్ ఇన్‌ఛార్జిలు, తహశీల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లు, ఐఏఎస్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై స్థానిక ఉడా చిల్డ్రన్ థియేటర్లో గురువారం సాయంత్రం అవగాహనా సదస్సును నిర్వహించారు. యోగాంధ్ర రాష్ట్ర నోడల్ అధికారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణ బాబు మాట్లాడుతూ వివిధ స్థాయి అధికారులు, వేదికల ఇన్‌ఛార్జిలు చేయాల్సిన విధులను, ఏర్పాట్లను వివరించారు. ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణను ఎంతో ప్రతిష్టగా తీసుకుందని, హాజరయ్యే ఏ ఒక్కరికీ ఎటువంటి 8వ పేజీలో



# కష్టపడే కార్యకర్తకు గుర్తింపు దేశం పార్టీలోనే..



అనకాపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

కష్టపడే కార్యకర్తకు గుర్తింపు ఒక్క తెలుగు దేశం పార్టీలో మాత్రమేనని ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. అచ్యుతాపురం శిల్ప గెస్ట్ హౌస్‌లో గురువారం ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు సమక్షంలో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి 8వ పేజీలో

# సింబయోసిస్‌లో యోగ



8లో

# జగన్‌వి విద్వేష పర్యటనలు



8లో

### కులాల మధ్య చిచ్చు పెట్టేలా వ్యాఖ్యలు -ఎన్నికల హామీల అమలుపై చర్చకు సవాల్ : భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 19, ప్రభాతవార్త

యోగాంధ్ర లాంటి చారిత్రక ఘట్టానికి రాష్ట్రం వేదికవుతున్న తరుణంలో విద్వేషాలు రెచ్చగొట్టే పర్యటనలు చేయడం జగన్మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. ఎం.వి.పి. కాలనీలోని నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన ప్రభుత్వంలో రెండో కేబినెట్ లో కమ్మ సామాజిక వర్గానికి చోటు కల్పించని జగన్.. ఆ కులానికి నష్టం కలుగుతుందని ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించే పార్టీ కావడం వల్లే జగన్ నచ్చినట్టు పర్యటనలు.. పరామర్శలు.. చేయగలుగుతున్నారని, ఆయనలానే తాము కూడా ఆలోచిస్తే అడుగు బయట పెట్టలేరని హెచ్చరించారు. ఇంటింటికి వచ్చే కూటమి నాయకులను ఎన్నికల హామీలపై నిలదీయాలని జగన్మోహన్ రెడ్డి చెప్పడాన్ని ప్రస్తావిస్తూ.. మేనిఫెస్టోలో చెప్పిన 80 శాతం హామీలను నెరవేర్చామన్నారు. మేనిఫెస్టో హామీల అమలుపై బహిరంగ చర్చకు రావాలని.. వైసీపీ కంటే మెరుగుగా హామీలు అమలు చేసినట్టుగా నిరూపించకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని 8వ పేజీలో

# అకస్మాత్తుగా కాల్పులు జరిపారు..!



8లో

### కింటుకూరు అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ -కూమింగ్ చేస్తున్న పోలీసులపై మావోల కాల్పులు -ఆత్మరక్షణ కోసం ఎదురు కాల్పులకు దిగిన పోలీసులు -ముగ్గురు మావోయిస్టు మృతి -మూడు 47 తుపాకీలు, కిట్ బ్యాగులు, ఖాళీ తూటాలు, నగదు, మావోయిస్ట్ సాహిత్యం, ఆలివ్ గ్రీన్ దుస్తులు, ఇతర సామగ్రి లభ్యం -మీడియా సమావేశంలో అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ద్

## యోగాంధ్ర నేపథ్యంలో
# రెండు రోజులు చేపల వేట నిషేధం

### విశాఖపట్నం రేంజ్ గోపీనాథ్ జట్టి

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త



విశాఖ నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న యోగాంధ్ర కార్యక్రమం నేపథ్యంలో రెండు రోజులు చేపల వేట నిషేధించడమైనదని విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆర్.కే. బీచ్‌కు వస్తున్నందున ఈ నెల 20, 21వ తేదీలలో విశాఖ పట్నం సముద్రంలో చేపల వేట నిషేధించడ మైనదనీ ఆయన పేర్కొన్నారు. బీచ్ ప్రాంతాల్లో సుమారు 5 లక్షల మంది ప్రజలు గుమిగూడే అవకాశం ఉందన్నారు. ప్రజలు, మత్స్యకారులు గమనించగలరని విజ్ఞప్తి చేశారు.

## కష్టపడే కార్యకర్తకు గుర్తింపు

7వ తరువాయి ..

కర్రి సాయి కృష్ణ, బొడ్డేడ శ్రీనివాస రావు, ఆళ్ల మంగరాజు, స్టేట్ కమిటీ నాయకులు ధూళి రంగనాయకులు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో కమిటీలను ప్రకటించారు. ఎలమంచిలి నియోజక వర్గ మునగపాక మండలం క్లస్టర్ ఇన్ఛార్జిగా కాండ్రేగుల శంకర్రావును, మునగపాక మండల టీడీపీ అధ్యక్షునిగా పెంటకోట శ్రీరామమూర్తిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వీరికి శుభాకాంక్షలు తెలిపారు.

## స్వచ్ఛందంగా భాగస్వామ్యమవుదాం..

7వ తరువాయి ..

విశాఖపట్నం (ప్రతినిధి), జూన్ 19, (ప్రభాతవార్త)

దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు ఈ నెల 21న విశాఖ వేదికగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలో ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, సాగరతీరంలో సరికొత్త రికార్డు సృష్టించేందుకు సహకరించాలని రాష్ట్ర మంత్రులు డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్, సవిత పిలుపునిచ్చారు. ఆయుష్ శాఖ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఏయూ కన్వెన్షన్ హాలు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు నిర్వహించిన వాక్ థాన్ ర్యాలీలో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించతలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. 2 కోట్ల మందికి రిజిస్ట్రేషన్ చేయించాలని లక్ష్యించగా అతి కొద్ది కాలంలోనే లక్ష్యాన్ని చేరుకున్నామని, యోగా ప్రజలకు అతి చేరువైందని చెప్పడానికి ఇదే నిదర్శమన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం బాగుంటుందని, ప్రతి రోజూ ఒక గంట యోగా చేయాలని సత్యకుమార్ యాదవ్ సూచించారు. ఆయూ ష్ సెక్రటరీ రాజేశ్ కొట్చా మాట్లాడుతూ యోగా వేడుకల్లో ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్పెషల్ సీఎస్ ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో అందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావా లని, సరికొత్త విజయం ద్వారా ప్రపంచానికి మంచి సందేశం ఇవ్వాలని సూచించారు. యోగాను ప్రజల జీవన విధానంలో భాగస్వామ్యం చేసేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహించామని చెప్పారు. మూడు దశల్లో యోగాపై పోటీలు నిర్వహించామని, 25 లక్షల మందికి సర్టిఫికేట్లు జారీ చేశామన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో 126 మంది విజేతలుగా నిలిచారని, వారంతా ప్రధాని, ముఖ్యమంత్రితో పాటు ప్రధాన వేదికలో యోగాసనాలు వేస్తారని పేర్కొన్నారు. యోగాను ప్రజలకు చేరువ చేసేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు.

### ఉత్సాహంగా సాగిన వాక్‌థాన్...

యోగా వేడుకల సన్నాహాలు, విస్తృత ప్రచారంలో భాగంగా ఆయుష్ శాఖ, యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ థాన్ ఉత్సాహంగా సాగింది. ఏయూ కన్వెన్షన్ హాలు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు సాగిన వాక్ థాన్ లో మంత్రులు, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, యోగా అసోషియేషన్ ప్రతినిధులు, విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొన్నారు. అనంతరం వారంతా విశ్వప్రియ ఫంక్షన్ హాలు ముందు భాగంలో ఉన్న యోగాంధ్ర వేదికలో యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో భాగంగా మంత్రులు, అధికారుల చేతుల మీదుగా యోగా అభ్యసకులకు టీషర్టులు పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, మేయర్ పీలా శ్రీనివాస్, సీనియర్ ఐఏఎస్ అధికారులు సురేష్ కుమార్, వీరపాండ్యన్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ప్రజా ప్రతినిధులు నరసింహ రెడ్డి, పరశురామ్ రాజు, మాధవ్ పాల్గొన్నారు.

## అకస్మాత్తుగా కాల్పులు జరిపారు..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కింటుకూరు అటవీ ప్రాంతంలో పోలీసు పార్టీలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో అకస్మాత్తుగా మావోయిస్టులు కాల్పులకు దిగారని ఈ నేపథ్యంలో ఆత్మ రక్షణ కోసం పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ద్ అన్నారు. విశాఖ నగరంలోని కైలాసగిరి, ఆర్మ్ రిజర్వ్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. రంపచోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న కింటుకూరు అటవీ ప్రాంతంలో పోలీసు పార్టీలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా బుధవారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో అకస్మాత్తుగా మావోయిస్టులు పోలీసు పార్టీల మీదకి కాల్పులు జరిపారని తెలిపారు. దీంతో పోలీసు ఎదురు కాల్పులు జరిపగా సీసీఎంగాజర్ల రవి అలియాస్ ఉదయ్ అలియాస్ ఆనంద్ అలియాస్ గణేష్ అలాగే ఎస్జెడ్సిఎం వెంకట రవి చైతన్య అలి యాస్ ఆరుణ అలియాస్ రూప్పి అలాగే పీఎం అంజు అలియాస్ మాసే అనే ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు ఎస్పీ తెలిపారు. గాజర్ల రవి పైన సుమారు 150 కు పైగా కేసులు ఉన్నట్టు అలాగే అతనిపై రూ.25 లక్షలు రివార్డు ఉన్నట్టు ఎస్పీ తెలిపారు.. అరుణ పైన సుమారు 150 కు పైగా కేసులు ఉన్నట్టు ఆమె పైన కూడా రూ.25 లక్షల కలవు, ఇరవై లక్షల రివార్డు ఉన్నట్టు తెలిపారు. అంజుపైన సుమారు 22కు పైగా కేసులు ఉన్నవని ఆమె పైన లక్ష రూపాయల రివార్డు ఉన్నట్టు తెలిపారు. సంఘటనా స్థలంలో మూడు 47 తుపాకీలు, కిట్ బ్యాగులు, ఖాళీ తూటాలు, నగదు, మావోయిస్ట సాహిత్యం, ఆలివ్ గ్రీన్ దుస్తులు, ఇతర సామగ్రి లభ్యమయ్యాయన్నారు. ఇటీవల కాలంలో ఈ ముగ్గురు మావోయిస్టులు వై.రామవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సేశరాయి వద్ద మంప పోలీసు స్టేషన్ పరిధిలోని కాంటవరం, కాకులమామిడి వద్ద జరిగిన ఎదురు కాల్పుల నుండి తప్పించుకున్నారనీ తెలిపారు. వీరు ఇతర ప్రధాన హింసాత్మక సంఘటనలలో కూడా పాల్గొన్నారన్నారు. అరకు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే హత్య కేసు, అన్నవరం పోలీసు స్టేషన్ పరిధిలోని కోటగున్నల బ్లాస్టింగు, బలిమేళా ఘటన, కొంద్రు ఐఈడీ పేలుడు తదితరాలు. పై సంఘటనను రంపచోడవరం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగినదన్నారు. ఎవరైనా మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోవాలని అనుకుంటే అల్లూరి జిల్లా పోలీసులు అందుకు సిద్ధంగా ఉన్నారనీ ఎస్పీ అమిత్ బర్ద్ అన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2), ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

(రూల్-8(1) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది 21.03.2025 నాటికి మొత్తం రూ.18,22,029/- (అక్షరాల పద్దెనిమిది లక్షల ఇరవై రెండు వేల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత(లు): శ్రీ రమేష్ కోమటి, తండ్రి: ఈశ్వరరావు,** డి.నెం. 24-78-2, MIG-38, ఫ్లాట్‌నెం.102, గ్రౌండ్ ఫ్లోర్, హితేష్ ఎన్‌క్లేవ్, ఉడా లే-అవుట్ ఫేజ్-3, సమతానగర్, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044, **శ్రీమతి కోమటి దేవి, భర్త: రమేష్ కోమటి,** డి.నెం.24-78-2, MIG-38, ఫ్లాట్ నెం.102, గ్రౌండ్ ఫ్లోర్, హితేష్ ఎన్‌క్లేవ్, ఉడా లే-అవుట్ ఫేజ్-3, సమతానగర్, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044. మరొక చిరునామా : **శ్రీ రమేష్ కోమటి, తండ్రి: ఈశ్వరరావు,** డి.నెం.1-116, నరవ గ్రామం, నరవ పేట, పెందుర్తి మండలం, విశాఖపట్నం, **శ్రీమతి కోమటి దేవి, C/o గొన్నా మహేష్,** డోర్ నెం. 7-11, సచివాలయం ప్రక్కన, నరవ గ్రామం, పెందుర్తి, వైజాగ్-530027 వారిని కోరుతూ **తేది 21.03.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని **తేది 17.06.2025న నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **తేది 21.03.2025 నాటికి బకాయి మొత్తం రూ.18,22,029/- (అక్షరాల పద్దెనిమిది లక్షల ఇరవై రెండు వేల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఒకవేళ జమలు ఉన్నచో వాటిని తగ్గించబడును.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుటమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు:**

**(సేల్ డీడ్ నెం. 859/19 ప్రకారం):** విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ యస్.ఆర్.ఓ., పెదగంట్యాడ మండలం, జివియంసి పరిధి, పెదగంట్యాడ గ్రామం, సమతానగర్, ఫేజ్-III, ఉడా లే-అవుట్ లో ఫ్లాట్ నెం. MIG-38, అసెస్‌మెంట్ నెం. 1086301791, ఎలక్ట్రికల్ మీటర్ నెం. 111231252004266, డోర్ నెం. 24-78-2, సర్వే నెం. 11 నందు మొత్తం 267 చ॥గ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు 44.5 చ॥గ॥ లేదా 37.20 చ॥మీ వాటాతో "హితేష్ ఎన్‌క్లేవ్" స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో 860 చ॥అ॥ల నిర్మాణపు ఏరియా (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) కలిగిన **ఫ్లాట్ నెం. 102** యావత్తు. **హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం. HIG-15 & 16 ఫేజ్-III, **దక్షిణం:** ఫ్లాట్ నెం.MIG-37 లో ఫేజ్-III, **పడమర:** 33 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.MIG-39 లో ఫేజ్-III.

**కొలతలు: తూర్పు వైపు:** 40'-0" అ॥లు లేదా 12.2 మీ॥, **దక్షిణం వైపు:** 60'-0" అ॥లు లేదా 18.28 మీ॥, **పడమర వైపు:** 40'-0" అ॥లు లేదా 12.2 మీ॥, **ఉత్తరం వైపు:** 60'-0" అ॥లు లేదా 18.28 మీ॥. **గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెంబర్ 102 యొక్క హద్దులు: తూర్పు:** బహిరంగ ప్రదేశం, **దక్షిణం:** బహిరంగ ప్రదేశం, **పడమర:** మెట్లు మరియు ఫ్లాట్ నెం. 101, **ఉత్తరం:** బహిరంగ ప్రదేశం.

తేది : 17.06.2025 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## జగన్‌వి విద్వేష పర్యటనలు

7వ తరువాయి ..

సవాల్ విసిరారు. అరాచకాలు.. విధ్వంసాలను భరించలేకే ప్రజలు 151 నుంచి 11 స్థానాలకు పరిమితం చేశారన్న వాస్తవాన్ని గుర్తించాలన్నారు. పల్నాడు పర్యటనలో జగన్మోహన్ రెడ్డి స్థాయిని మరిచి రెచ్చగొట్టే ప్రసంగం చేయడం తీవ్ర ఆక్షేపణీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ అనేకమంది జీవితాలను నాశనం చేసి.. ఆత్మహత్య చేసుకున్న బెట్టింగ్ రాయుడిని సమర్థిస్తూ పల్నాడులో పర్యటించడాన్ని ఏరకంగా చూడాలని జగన్‌ను నిలదీశారు. రౌడీ షీటర్లు, గంజాయి మాఫియాలకు మద్దతుగా నిలబడుతున్న వ్యవహారశైలిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. గుంటూరు డీసీసీబీ అధ్యక్షులు ఎం.మల్లికార్జున్, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, గుంటూరు రవితేజ, జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, శాఖారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సమన్వయంతో కృషి చేద్దాం.. గిన్నిస్ రికార్డును సాధిద్దాం

7వ తరువాయి ..

ఇబ్బంది రాకుండా ఏర్పాట్లను చేయడం జరిగిందని చెప్పారు. గిన్నిస్‌బుక్ రికార్డును తప్పనిసరిగా సాధిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రతీ కంపార్ట్‌మెంట్‌కు ఒక ఇన్‌ఛార్జిను నియమించామని, కంపార్ట్‌మెంట్‌లో సుమారు 600 నుంచి 1300 మంది వరకు ఉంటారని తెలిపారు. యోగా ప్రక్రియను పర్యవేక్షించేందుకు 2,600 సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. వంద మందికి ఒక మరుగుదొడ్డిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. పారిశుద్ధ్య సిబ్బందిని వినియోగించి మరుగుదొడ్ల పరిశుభ్రతగా ఉంచాలని ఆదేశించారు. కంపార్ట్‌మెంట్‌కు ఒక ఏఎన్ఎం, ఇద్దరు ఆశా వర్కర్లను నియమించామని, 104 వాహనాలను, మందులను సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. అలాగే ప్రతీ 5 కిలోమీటర్లకు ఒక బెడ్ పడకల ఆసుపత్రిని కూడా సిద్ధం చేస్తున్నామని చెప్పారు. నిర్మానుష్య ప్రాంతాల్లో పాములు, ఇతర విష క్రిములు రాకుండా అటవీ శాఖ చేత మందులను మూడుసార్లు పిచికారీ చేయిస్తున్నామని, అలాగే 35 మంది పాములు పట్టేవారిని సైతం సిద్ధం చేశామని తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా సముద్రంలో గత ఈతగాళ్లు కూడా సిద్ధంగా ఉంటారని సంసిద్ధతను తెలియజేశారు. కార్యక్రమానికి హాజరయ్యేవారిని దింపిన కంపార్ట్‌మెంట్ దగ్గరకే వారిని తీసుకువెళ్లేందుకు బస్సులు వస్తాయని, వారు అక్కడే వేచి ఉండాలని సూచించారు. జిసిసి ఎండి కల్పన, ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ మాట్లాడుతూ, యోగా కార్యక్రమానికి హాజరయ్యే ప్రతీఒక్కరూ తమ హాజరు శాతాన్ని నమోదు చేసే విధానం, స్కానింగ్ పద్ధతులను వివరించారు. గిన్నిస్‌బుక్ రికార్డులో నమోదు కావడానికి అర్హతలు, నమోదుచేసే విధానాన్ని, తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. ముఖ్యంగా వలంటీర్లపై ఎంతో కీలక బాధ్యత ఉందని, వచ్చినవారందరిచేతా స్కానింగ్ చేయించాలని కంపార్ట్‌మెంట్ ఇన్‌ఛార్జిలకు సూచించారు. మంత్రులు పి.నారాయణ, గుమ్మడి సంధ్యారాణి, వంగలపూడి అనిత, కందుల దుర్గేశ్, కొలుసు పార్థసారధి, సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ కమిషనర్ వీరపాండియన్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, మూడు జిల్లాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విశాఖపట్నాన్ని చరిత్ర పుటల్లో ..

7వ తరువాయి ..

సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, యోగా శిక్షకులు పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం విశాఖపట్నంలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం అందరూ ముందుకు రావాలని ఎంపీ శ్రీభరత్ మరోసారి పిలుపునిచ్చారు.

## సింబయోసిస్‌లో యోగ

విశాఖపట్నం, జూన్ 19 ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా సింబయోసిస్ సిబ్బంది యోగాసనాలు వేశారు. ఈనెల 21న ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న యోగ డే కార్యక్రమానికి సాఫ్ట్వేర్ కంపెనీ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు.

## యోగాంధ్ర ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా చూడండి

### రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్



విశాఖపట్నం, జూన్ 19 ప్రభాతవార్త

విశాఖ వేదికగా యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జూన్ 21న విశాఖ బీచ్ ప్రాంతాల్లో నిర్వహించనున్న 11వ అంతర్జాతీయ దినోత్సవం కార్యక్రమం ఏర్పాట్లలో ప్రజలకు ,యోగా ఔత్సాహికులకు వసతులు, మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ .సురేష్ కుమార్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ పి.సంపత్ కుమార్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గర్గ్, ఇతర జీవీఎంసీ అధికారులతో కలిసి ఆర్కే బీచ్ కాళీమాత గుడి వద్ద యోగా ప్రధాన వేదిక, పార్కు హోటల్, తేనేటి పార్కు, సీతకొండ, ఏ వన్ గ్రాండ్, తిమ్మాపురం తదితర పరిసర ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాటులను, త్రాగునీరు, పబ్లిక్ టాయిలెట్లు,పారిశుద్ధ్య పనులు, లైటింగ్ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ నగరంలో నిర్వహించే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యోగా కార్యక్రమానికి లక్షలాదిమంది ప్రజలు వస్తున్నందున నగరంలో పలుచోట్ల తాత్కాలికంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లను పరిశీలించి పనులు ఎంతవరకు పూర్తయ్యాయో అని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆరా తీశారు. మరుగుదొడ్లలో నిరంతరం సమృద్ధిగా నీరు ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. యోగ కంపార్ట్మెంట్లల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేసి వాటిలో నిరంతరం నీరు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలందరూ ఆయా పాయింట్లకు వద్దకు రాత్రి వస్తున్నందున లైటింగ్, మరుగుదొడ్లు ,తాగునీరు పారిశుధ్యంలో ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు ప్రతి ప్రాంతంలో అధిక సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులను, అధికంగా అవసరమాకు మరుగుదొడ్లను ఏర్పాటు చేసి నిత్యం పారిశుధ్యం పై దృష్టి సారించి ఎప్పటికప్పుడు వ్యర్థాల లేకుండా రోడ్లను, పరిసరాలను పరిశుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. విశాఖ ఖ్యాతి దిశగా యోగా ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు అవసరమగో కార్యక్రమాలను జీవీఎంసీ తరఫున ఏర్పాటు చేయాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీరులు కృష్ణారావు కె.వి.ఎన్.రవి తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో ఘనంగా సిరి సహస్ర జన్మదిన వేడుకలు



పద్మనాభం, జూన్ 19, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఉన్న వైసీపీ కార్యాలయంలో ఎంపీపీ రాంబాబు,మండల వైసీపీ అధ్యక్షుడు లక్ష్మణరావు ఆధ్వర్యంలో గురువారం మజ్జి చిన్న శ్రీను సోల్జయర్స్ అధ్యక్షురాలు, సరి సహస్ర జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె కేక కట్ చేసారు. అనంతరం పిల్లలకు స్వీట్స్ అందజేశారు. అలాగే నాయకులు కార్యకర్తలు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిబాబు, సత్యనారాయణ, బి.శ్రీను, సన్యాసినాయుడు, అప్పలరాజు, శివరామకృష్ణ, పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంను విజయవంతం చేయాలి



పద్మనాభం, జూన్ 19, ప్రభాతవార్త

విశాఖపట్నంలో ఈ నెల 21 న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంను విజయవంతం చేయడానికి అధికారులు, నాయకులు శ్రమ పడాలని ప్రభుత్వ చీప్ విప్,యోగాంధ్ర భీమిలి నియోజకవర్గ పరిశీలకులు జి.వి.ఆంజనేయులు అన్నారు. గురువారం రాత్రి పద్మనాభం మండల పరిషత్ నూతన సమావేశ మందిరంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరిని యోగాకి తీసుకురావాలని అన్నారు. భీమిలిపై సి.ఎం చంద్రబాబుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆయన కోరారు.గంటా మాట్లాడుతూ నాయకులు, అధికారులు దగ్గరుండి బాధ్యతతో యోగాకి తీసుకురావాలని కోరారు. ఎండిఓ విజయకుమార్ యోగాంధ్ర ఏర్పాట్లును వివరించారు. ఆంజనేయులను ఎంపీటీసీ లక్ష్మినాయుడు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కె.శ్రీధర్ , మండల పార్టీ అధ్యక్షుడు రమణ,నాయకులు దాము, నందీష్, లీలావతి, నందిని ,పావని, ఎర్రిబాబు, ప్రసాదు,గంగరాజు, బుచ్చిపంతులు, మహేష, రాము , సత్యనారాయణ, ఎం.పైడినాయుడు పాల్గొన్నారు.

## యోగాంధ్ర లక్ష్య సాధనకు కృషి చేద్దాం : కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



ఆరిలోవ, జూన్ 19, ప్రభాతవార్త

యోగాంధ్ర లక్ష్యం సాధనకు కృషి చేయాలని కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డి, తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం స్థానిక 13వ వార్డు ఆరిలోవ అన్న క్యాంటీన్ వద్ద వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డ్ అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తో పాటు సచివాలయం సిబ్బంది, ఆర్పీలతో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుతో పాటు కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 21న కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవం లో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొంటున్నారని పార్టీ క్యాడర్‌తో పాటు సచివాలయం సిబ్బంది ఆర్పీలు కూటమి నాయకులు అందరూ కలిసి యోగా దినోత్సవానికి తరలివెళ్లి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, పదో వార్డ్ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ రాజశేఖర్, పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, పార్టీ నాయకులు ఒమ్మి సన్యాసిరావు, వార్డు కార్యదర్శి యల్లమిల్లి సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరుని దర్శించుకున్న మాజీ మేయర్ దంపతులు



ఆరిలోవ, జూన్ 19, ప్రభాతవార్త

స్థానిక 11వ వార్డు ఆరిలోవ టిఐసి పాయింట్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా గురువారం మాజీ మేయర్, వార్డ్ కార్పొరేటర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్ దంపతులు వేడుకల్లో పాల్గొని వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. హరి వెంకట కుమారి జన్మదినం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మాజీ మేయర్ దంపతులకు పూలమాలలతో ఘన స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆరిలోవ ప్రాంత ప్రజలకు ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని హరి వెంకట కుమారి అన్నారు.

## 9వ వార్డులో యోగాంధ్ర కరపత్రాలు పంపిణీ



ఆరిలోవ, జూన్ 19, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డ్‌లో విశాలాక్షి నగర్, సంజీవ్ నగర్, ఎస్సీ, ఎస్టీ కాలనీలో సచివాలయం సిబ్బంది, ఆర్పీలతో కలిసి తెదేపా నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి యోగాంధ్ర కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డ్ ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ పాల్గొని యోగ చేయటం వలన ఉపయోగాలను ప్రజలకు వివరించి వారికి రిజిస్ట్రేషన్ చేశారు. శనివారం జరగబోయే యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ పాల్గొని యోగపై మరింత అవగాహన పొందాలని ప్రజలకు సూచించారు. వార్డు మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, ఆర్పి వీర వేణి, తెదేపా నాయకులు నల్ల ఈశ్వరరావు, ఈగల కొండలరావు పాల్గొన్నారు.

## విశాఖలో మరో రోడ్డు ప్రమాదం

### బొలెరో వాహనాన్ని ఢీ కొట్టిన బైకు -ఒకరు మృతి ..మరొకరి గాయాలు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని ముఖ్యంగా గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈమధ్య రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయి. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ సరిగ్గా పాటించకపోవడం, అతివేగం, అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం తదితర కారణాల వలన రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. తాజాగా గురువారం రాత్రి మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరి మృతి చెందారు. వివరాల్లోకెళ్తే ఇద్దరు యువకులు షీలా నగర్ నుంచి బైకుపై బయల్దేరారు. సబ్బవరం రోడ్డులో వెళ్తూ నరవ గోదావరి పంపు హౌస్ వద్ద మలుపు తిరుగుతూ బొలెరో వాహనాన్ని ఢీకొట్టారు. బైక్ మీద ఉన్న ఇద్దరు యువకుల్లో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. కాగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న స్థానిక ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కేజీహెచ్‌కు తరలించారు. శతకాత్రాన్ని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స నేర్పిస్తున్నారు. మృతుడు వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా అందరూ కృషి చేద్దాం



గాజువాక, జూన్ 19,ప్రభాతవార్త:

వికసిత్ భారతదేశపు అమృతకాలం సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా గాజువాక నియోజకవర్గం గంగవరం మండలం అధ్యక్షులు పేర్ల అప్పారావు ఆధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా నియోజకవర్గం కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని అన్నారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. వికసిత్ భారత్ 2047 ధ్యేయం ప్రతి ఒక్కరూ పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ముఖ్య వ్యక్తగా పాల్గొన్న రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు రోహిణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి, ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ఈ కార్యక్రమ కోకన్వీనర్ జిలకర్ర భువనేశ్వరి, వార్డు అధ్యక్షురాలు గరికిన మాధవి, మండల ఇంచార్జి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


**ఇండియన్ బ్యాంక్ | సరస్వతి పార్క్ శాఖ**

డోర్ నెం.30-15-175, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఫోన్: 0891-2732511

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

టు : **1. శ్రీ తక్కెళ్లపల్లి కుమార్ రావు (పార్ట్నర్) మెస్సర్స్ సంజయ్ ఎంటర్ ప్రైజెస్,** డి.నెం. 5-9-22/84, ఆదర్శ్ నగర్, బిర్లా మందిర్ దగ్గర, హిల్ ఫోర్ట్, హిమాయత్ నగర్, ఎల్‌బిసి డివిజన్, హైదరాబాద్ - 500063. **2. శ్రీ సుసర్ల విజయ్ కుమార్ (పార్ట్నర్) మెస్సర్స్ సంజయ్ ఎంటర్ ప్రైజెస్,** 4ఎఫ్-1, 4ఎఫ్-2, 4ఎఫ్-3, నాల్గవ అంతస్తు, ఎస్‌విఎమ్‌సి ధర్మయ్య రెసిడెన్సీ, డి.నెం. 1-165, సుసర్ల కాలనీ, ఎస్.నెం.44/1, బాజి జంక్షన్, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027. **3. శ్రీమతి కామేశ్వరి సుసర్ల (హామీదారు) మెస్సర్స్ సంజయ్ ఎంటర్ ప్రైజెస్,** డి.నెం. 10-385/1/137, శ్రీకౌస్తుభం, శ్రీ షిర్డిసాయి వెటర్నరీ కాలనీ, విశాలక్షి నగర్, విశాఖపట్నం - 530043. **4. శ్రీ సుసర్ల వికాస్ (హామీదారు) మెస్సర్స్ సంజయ్ ఎంటర్‌ప్రైజెస్,** డి.నెం. 10-385/1137, శ్రీకౌస్తుభం, శ్రీ షిర్డిసాయి వెటర్నరీ కాలనీ, విశాలాక్షి నగర్, విశాఖపట్నం - 530043.

డియర్ సర్ / మేడమ్

విషయం : మెస్సర్స్ సంజయ్ ఎంటర్ ప్రైజెస్ (ఋణగ్రహీత), గార్ల Home లోన్ ఖాతా నెం.7779966761 ఇండియన్ బ్యాంక్, సరస్వతీ పార్క్ బ్రాంచ్- గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అక్కౌంట్ నెం | పరిమితి (రూ.లక్షలలో) | తేది:28-05-2025 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1 | OCC | 7779966761 | రూ.310.00 లక్షలు | రూ. 3,16,22,439/- |

మీలో చెల్లించవలసిన బకాయి **తేది:28-05-2025 నాటికి రూ.3,16,22,439/-** (అక్షరాల మూడు కోట్ల పదహారు లక్షల ఇరవై రెండు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) సదరు సొమ్ము పై **తేది:28-05-2025** నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా **తేది:28-05-2025** నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది:28-05-2025 నాటికి రూ. 3,16,22,439/-** (అక్షరాల మూడు కోట్ల పదహారు లక్షల ఇరవై రెండు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు **తేది.31.05.2025**న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపినను మాకు తిరిగి వచ్చినది. **తేది:28.05.2025** నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో **తేది.28.05.2025** నాటికి చెల్లించవలసిన **రూ. 3,16,22,439/-** (అక్షరాల మూడు కోట్ల పదహారు లక్షల ఇరవై రెండు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరములు**

**తనఖా ఆస్తులు :** గోపాలపట్నం ఎస్ఆర్ఓ, జివిఎమ్‌సి విశాఖపట్నం పరిధిలో, గోపాలపట్నం గ్రామం, ఎస్.నెం.44/1 పార్ట్, పట్టా నెం.43 లోని 700.14 చ॥గ॥ల మొత్తంలోని 140.028 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 4ఎఫ్-1 నందు 47.922 చ॥గ॥లు, 4ఎఫ్-2 నందు 34.438 చ॥గ॥లు, 4ఎఫ్-3 నందు 57.668 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల భవనం నాల్గవ అంతస్తు నందు 1475 చ॥అ॥లు, 1060 చ॥అ॥లు, 1775 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో సహా) ప్లింత్ ఏరియాలు కలిగిన ఫ్లాట్ నెం.లు 4ఎఫ్-1, 4ఎఫ్-2 మరియు 4ఎఫ్-3ల యావత్తు ఆస్తి యజమాని అనగా శ్రీమతి సుసర్ల కామేశ్వరి (ఫ్లాట్ నెం.4ఎఫ్-3)కు సంబంధించినది. **మొత్తం భూమికి హద్దులు: తూర్పు :** ముకరాల యొక్క ఇల్లు, **దక్షిణం :** పింజమూరి యొక్క ఆస్తి, **పడమర :** సుసర్ల పెద ధర్మయ్య గారి ఆస్తి, **ఉత్తరం :** రోడ్డు. **ఫ్లాట్ నెం.4ఎఫ్-1కు హద్దులు: తూర్పు :** కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. 4ఎఫ్-2. **ఫ్లాట్ నెం.4ఎఫ్-2కు హద్దులు: తూర్పు :** కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **దక్షిణం :** ఫ్లాట్ నెం. 4ఎఫ్-1, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై. **ఫ్లాట్ నెం.4ఎఫ్-3కు హద్దులు: తూర్పు :** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **దక్షిణం :** కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నెం.4ఎఫ్-2, **పడమర :** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **ఉత్తరం :** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్.

తేది : 28-05-2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — ఇండియన్ బ్యాంక్



**VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ**

**పబ్లిక్ నోటీస్**

**Rc.No.11025/312/2024 (e-2529421) , Dt. 16-06-2025**

సూచిక :1. Rc.No.11025/312/2024 (e-2529421), dt.21-12-2024 ద్వారా RDP No.8/2025 ఆమోదించబడింది.

2. జి.ఓ.ఎం.ఎస్.నెం. 4, ఎం.ఎ & యు.డి. (ఎం) విభాగం, తేది. 09-01-2025

ఉదహరించబడిన సూచనలో, విశాఖపట్నం జిల్లా, గ్రామీణ మండలం లోని అడవివరం మరియు విజయరాంపురం గ్రామాలు, పెందుర్తి మండలంలోని ఎస్.ఆర్.పురం గ్రామం మరియు విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలంలోని దబ్బంద మరియు గండిగుండం గ్రామాలు గుండా అడవివరం జంక్షన్ నుండి మామిడిలోవ జంక్షన్ (శొంఠ్యాం చెక్‌పోస్ట్) వరకు 8.00 కిలోమీటర్ల పొడవున ప్రతిపాదిత ఫేజ్-1 30 మీటర్ల (100 అడుగులు) వెడల్పుగల రహదారి అభివృద్ధి ప్రణాళికను విశాఖపట్నం మెట్రోపాలిటన్ కమీషనర్ ఆమోదించారు.

దీని ప్రకారం, ఈ కార్యాలయం రోడ్డు విస్తరణ భాగాన్ని భూమిపై గుర్తించి, భూమిపై సర్వేను కూడా నిర్వహించింది. క్షేత్ర స్థాయినందు పరిశీలన జరిపిన యెడల, ఆనందపురం మండలంలోని గండిగుండం గ్రామంలో మరియు పెందుర్తి మండలంలోని ఎస్ఆర్‌పురం గ్రామంలో ప్రతిపాదిత రహదారి విస్తరణలో ప్రభావితమయ్యే 95 వ్యక్తిగత ఆస్తులను గుర్తించారు, వీటిలో 76 ప్రభావిత ఆస్తి యజమానులు స్పందించగా వారికి టిడిఆర్ అవగాహన సమావేశాలు గండిగుండ గ్రామం, ఆనందపురం మండలం మరియు ఎస్ఆర్ పురం గ్రామం, పెందుర్తి మండలంలో జరిపించబడినవి. సదరు 95 వ్యక్తిగత ఆస్తుల యజమానులకు గాను 76 వ్యక్తిగత ఆస్తుల యజమానులు గుర్తించబడగా మిగిలిన 19 వ్యక్తిగత ఆస్తుల యజమానులు గుర్తించబడలేదు.

| స్థలము సంఖ్య | సర్వే నెం, గ్రామము పేరు & మండలం పేరు | ప్రభావితమైన స్థల విస్తీర్ణం AC. CTS. OR SQ.YDS |
|---|---|---|
| 1 | సర్వే నెం. 139-1 part of గండిగుండం గ్రామం, ఆనందపురం మండలం | Ac.0.02 Cts or 96.976 Sq.Yds |
| 2 | సర్వే నెం. 256 part of గండిగుండం గ్రామం, ఆనందపురం మండలం | Ac.0.05 Cts or 242.611 Sq.Yds |
| 3 | సర్వే నెం. 258-1 part of గండిగుండం గ్రామం, ఆనందపురం మండలం | Ac.0.095 Cts or 461.592 Sq.Yds |
| 4 | సర్వే నెం. 258-2 part of గండిగుండం గ్రామం, ఆనందపురం మండలం | Ac.0.101 Cts or 490.749 Sq.Yds |
| 5 | సర్వే నెం. 260-3 part of గండిగుండం గ్రామం, ఆనందపురం మండలం | Ac.0.044 Cts or 214.173 Sq.Yds |
| 6 | సర్వే నెం. 260-3 part of గండిగుండం గ్రామం, ఆనందపురం మండలం | Ac.0.002 Cts or 11.89 Sq.Yds |
| 7 | సర్వే నెం. 260-3 part of గండిగుండం గ్రామం, ఆనందపురం మండలం | Ac.0.033 Cts or 158.632 Sq.Yds |
| 8 | సర్వే నెం. 98 part of ఎస్.ఆర్.పురం గ్రామం, పెందుర్తి మండలం | Ac.0.013 Cts or 62.92 Sq.Yds |
| 9 | సర్వే నెం. 98 part of ఎస్.ఆర్.పురం గ్రామం, పెందుర్తి మండలం | Ac.0.025 Cts or 121.00 Sq.Yds |
| 10 | సర్వే నెం. 98 part of ఎస్.ఆర్.పురం గ్రామం, పెందుర్తి మండలం | Ac.0.019 Cts or 91.96 Sq.Yds |
| 11 | సర్వే నెం. 112-4 part of ఎస్.ఆర్.పురం గ్రామం, పెందుర్తి మండలం | Ac.0.003 Cts or 14.52 Sq.Yds |
| 12 | సర్వే నెం. 111 part of ఎస్.ఆర్.పురం గ్రామం, పెందుర్తి మండలం | Ac.0.001 Cts or 4.84 Sq.Yds |
| 13 | సర్వే నెం. 111 part of ఎస్.ఆర్.పురం గ్రామం, పెందుర్తి మండలం | Ac.0.015 Cts or 72.60 Sq.Yds |
| 14 | సర్వే నెం. 111 part of ఎస్.ఆర్.పురం గ్రామం, పెందుర్తి మండలం | Ac.0.015 Cts or 72.60 Sq.Yds |
| 15 | సర్వే నెం. 111 part of ఎస్.ఆర్.పురం గ్రామం, పెందుర్తి మండలం | Ac.0.014 Cts or 67.76 Sq.Yds |
| 16 | సర్వే నెం. 111 part of ఎస్.ఆర్.పురం గ్రామం, పెందుర్తి మండలం | Ac.0.019 Cts or 91.96 Sq.Yds |
| 17 | సర్వే నెం. 111 part of ఎస్.ఆర్.పురం గ్రామం, పెందుర్తి మండలం | Ac.0.017 Cts or 82.28 Sq.Yds |
| 18 | సర్వే నెం. 111 part of ఎస్.ఆర్.పురం గ్రామం, పెందుర్తి మండలం | Ac.0.215 Cts or 1040.60 Sq.Yds |

అందువల్ల, గుర్తించబడని వ్యక్తిగత ఆస్తి యజమానులు తమను తాము గుర్తించుకుని సంబంధిత పంచాయితీలు / వి.యం.ఆర్.డి.ఏ.ని 15 రోజులలోపు సంబంధిత సమాచారముతో సంప్రదించాలని ఇందుమూలంగా అభ్యర్థించబడుతున్నారు, తద్వారా ఈ కార్యాలయం ప్రస్తుత నిబంధనల ప్రకారం టిడిఆర్‌లను జారీచేసే ప్రక్రియను ముందుకు తీసుకెళ్ళడానికి మరియు ప్రజల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా రహదారి అభివృద్ధి కోసం ప్రభావితమైన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. పైన పేర్కొన్న గుర్తించబడని ఆస్తి యజమానులకు సంబంధించి తమ వద్ద అందుబాటులో ఉన్న ఏదైనా సంబంధిత సమాచారాన్ని సాధారణ ప్రజలు / ప్రభావితమైన ఆస్తి యజమానులు ఇందుమూలంగా అభ్యర్థించబడుతున్నారు., లేని యెడల రోడ్డు విస్తరణను అమలుచేసే తదుపరి ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టబడుతుంది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఎ

Main tab page 7_2_Main tab page 7_2.qxd 6/20/2025 12:08 AM Page 1






## ఓటర్లపై కక్ష తీర్చుకోవడానికే జగన్‌రెడ్డి యాత్రలు

**అనకాపల్లి, జూన్ 19, ప్రభాతవార్త**

2024 ఎన్నికల్లో వైసీపీకి 11 సీట్లు పరిమితం చేసినందుకు ఓటర్లపై కక్ష తీర్చుకోవడానికి జగన్ రెడ్డి యాత్రలు సాగుతున్నాయని, శత్రు మూకలు పై దండయాత్రి చేసినట్లు, వందల వాహనాలతో మంది మార్బలంతో భయాందోళన సృష్టిస్తూ, జగన్ రెడ్డి శవయాత్రలు సాగుతున్నాయని తెలుగుదేశం పార్టీ మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగ జగదీశ్వరరావు అన్నారు. పార్లమెంట్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలోమాట్లాడారు. సత్తెనపల్లి ప్రజలను భయపెట్టడానికి పొట్టేలును నరికినట్లు రా నరుకుతాం నా కొడకల్లారా, గంగమ్మ జాతరలో వేట తలలు నరికినట్లు రప్పా రప్పా నరుకుతామని, రాజారెడ్డి రాజ్యాంగాన్ని పల్నాడు నుండే మొదలు పెడతామని పల్నాడు జగన్‌రెడ్డి అడ్డా అని ఎవరు ముందుకు వచ్చిన నరుకుతామని బహిరంగంగా ప్రకటనలు చేస్తూ, ఫ్లెక్సీలు, నినాదాలు అరుపులు కేకలు వాహనాలతో ఎదురు వచ్చిన వారిని గుద్దుకుంటూ ఇద్దరు జీవితాలతో జగన్‌రెడ్డి చలగాటమాడి కనీసం వారి కుటుంబ సభ్యులనే పరామర్శించడానికి తీరుబాటు లేకుండా అధికార పార్టీపై అవాకులు చవాకులు పేలారని అన్నారు. పోలీసులను బెదిరించడం, రెండు మూడేళ్లలో అధికారంలోకి వస్తామని అందరి సంగతి చూస్తామని, కొంతమంది పోలీసు అధికారులకు సినిమా చూపిస్తామని జగన్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించి వైసిపి కార్యకర్తలకు ధైర్యాన్ని నూరు పోస్తున్నాడని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓడిపోయిన పార్టీ బాధ్యతలు వహించి ప్రజా సమస్యలపై పోరాటం చేయవలసిన బదులు, కుల రాజకీయాలు, ప్రాంతీయంగా రెచ్చగొడుతూ తన పార్టీ కార్యకర్తలకు డబ్బులు మద్యం, వాహనాలకు పెట్రోల్ ఇచ్చి తన బలంగా శునకానందం పొందుతున్నారని, ఇది వాపు తప్ప బలం కాదని జగన్ రెడ్డి తెలుసుకోవాలని నాగ జగదీష్




హితవు పలికారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో రెంటపాళ్ళ గ్రామంలో వైసిపి నాయకుడిగా చలామణి అవుతూ 2024 ఎన్నికల్లో జగన్ రెడ్డి మాటలు నమ్మి 175కి 175 వస్తాయని జగన్‌రెడ్డిపై విశ్వాసంతో కోటియాభై లక్షలు బెట్టింగులు కాసిడబ్బులు పోగొట్టుకొని కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్నాడని జూన్ 5న జరిగిన సంఘటన జగన్ రెడ్డి ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన దానికి కూటమి ప్రభుత్వంపై చంద్రబాబుపై ఆరోపణలు చేయడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందని, ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. జగన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలను వైసీపీని జగన్ రెడ్డిని నమ్మే పరిస్థితి లేదని రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలు మరోసారి జగన్ రెడ్డికి సినిమా చూపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల సత్యనారాయణ కుప్పిలి జగన్ మల్ల గణేష్ కాండ్రేగుల రవీంద్ర పాల్గొన్నారు.

## తల్లికి వందనం అమలు చేయండి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలకు సంబంధించిన పిల్లల విషయంలో స్పందించి తల్లికి వందనం అమలు చేయాలని మండలంలో ఉన్న అంగన్వాడి కార్యకర్తలు ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, తాహిసిల్దార్ ఆర్. నరసింహమూర్తిలకు వినతి పత్రం గురువారం అందజేశారు. అంగన్వాడి కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులు కాదు వాళ్లకు తీసుకునేది గౌరవ వేతనం మాత్రమే అందువల్ల సంక్షేమ పథకాలు అంగన్వాడి సిబ్బందికి అమలుపరచాలని అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షులు దుర్గారాణి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగా దైనందిన జీవితంలో భాగం కావాలి - హెచ్.ఎమ్. ఎస్.జయశ్రీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



యోగా ప్రతీ ఒక్కరికీ దై నందిన జీవితంలో భాగం కావాలని పెదబోదుగల్లం హైస్కూల్ హెచ్ ఎం ఎస్. జయ శ్రీ అన్నారు. జిల్లా విద్యాశాఖా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం పాఠశాల ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణంలో గ్రామ సర్పంచ్ ఫాతి మున్నీషా బేగం పాఠశాల హెచ్ఎం ఎస్ జయ శ్రీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోటోకాల్ యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్టర్ యోగ ట్రైనీ ఎన్.వి.ఎస్ ఆచార్యులు విద్యార్థులకు పలు ఆసనాలను నేర్పించారు. అనంతరం ఈనెల 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని గ్రామ సర్పంచ్ ఫాతి మున్నీషా బేగం తెలిపారు. విద్యార్థులకు ప్రోటోకాల్ యోగాకు సంబంధించిన ఆసనములను నేర్పించారు. వృక్షాసనం ,తాడాసనం, పవన ముక్తాసనం, భుజంగాసనం వంటి అనేక ఆసనాలపై మెలకువలను నేర్పించారు. ప్రతి ఒక్కరూ యోగ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ.వి. ఎల్ .ఎన్. కుమారి, వి. పద్మావతి రమేష్ బాబు,డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హాకీ క్రీడా ప్రాంగణంలో యోగా ఆసనాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి హాకీ గ్రౌండ్ లో టైక్వాండో, బాక్సింగ్, హాకీ క్రీడాకారులకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగాయోగా గురువు దవరసింగి రాంబాబు, హైస్కూల్ పీడి లక్ష్మి కామన్ యోగా ప్రోటోకాల్ పై శిక్షణ ఇచ్చారు. హై స్కూల్ హెచ్ఎం విజయ, టిడిపి నియోజకవర్గం కన్వీనర్ వెంకటేష్, టైక్వాండో, బాక్సింగ్ హాకీ కోచ్‌లు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో యోగాంధ్ర

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 100 మంది విద్యార్థులకు యోగా ప్రోటోకాల్ ఆసనాలపై శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీడీవో సీతారామరాజు, తహసిల్దార్ నరసింహమూర్తి, ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ రఘు ఆధ్వర్యంలో నిర్వహించారు.యోగా గురువు దవరసింగి రాంబాబు, కామన్ యోగా ప్రోటోకాల్ ఆసనాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.మూడు రోజుల పాటు శిక్షణ పొందిన విద్యార్థులంతా జూన్ 21న విశాఖ కేంద్రంగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొంటారని ప్రిన్సిపల్ శ్రీదేవి చెప్పారు.

## గుంతల రహదారులు మెరుగుపరుస్తాం: ఎమ్మెల్యే రాజు

**చోడవరం, జూన్ 19, ప్రభాతవార్త**



చోడవరంలో గుంతల రహదారులు మెరుగుపరిచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు గురువారం చోడవరం కొత్తూరు జంక్షన్ మెయిన్ రోడ్డులో ఉన్న గోతులును దగ్గరుండి పూడ్చిస్తున్న ఆయన మిగిలిన రహదారులు కూడా ఈ విధంగా చేసేందుకు తగు చర్యలు చేస్తున్నామని చెప్పారు. రహదారుల నిర్మాణానికి ఇప్పటికే ముఖ్యమంత్రి తీసుకెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్నపాలెం నుంచి చోడవరం వరకు ఉన్న రహదారులను అయన పరిశీలించి కాంట్రాక్టర్కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మచ్చీరాజు , గవర కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, ఎండిఓ ఆంజనేయులు, ఈవోపీఆర్డి మహేష్, సీఐ అప్పలరాజు, కాంట్రాక్టర్ సత్తిబాబు, పంచాయతీ ఈవో శ్రీనివాస్, పెద్ద అచ్చిబాబు, దేవర రవి, ముఖ్య నాయకులు పాల్గొని పర్యవేక్షించారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ.!**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మేడేటి శంకర్ నాయకత్వంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నక్కపల్లి సచివాలయం శివారు అప్పలపాయకరావుపేటలో క్రికెట్ క్రీడాకారులకు 10,000 విలువచేసే క్రికెట్ కిట్ ను శంకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలి అశోక్ ఉన్నారు.

## తోటాడలో రైతులకు విత్తనాలు పంపిణీ

**అనకాపల్లి, జూన్ 19, ప్రభాతవార్త**



తోటాడ గ్రామంలో గురువారం రైతులకు సచివాలయంలో విత్తనాలు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రైతుల శ్రేయస్ కోసం అనునిత్యం ఈ నియోజకవర్గంలో పనిచేస్తున్నారని అన్నారు. రైతులకు పంట కాలువల ద్వారా వ్యవసాయానికి సకాలంలో నీరు అందే విధంగా కాలువలు తవ్వించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని అలాగే రైతులకు ప్రభుత్వం సకాలంలో నాణ్యమైన విత్తనాలు కూడా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్డి మంగ వేణి, పోలమరశెట్టి మురళి, జనసేన పార్టీ నాయకులు ఏవి. సత్యనారాయణ, ఆవకాలువ నీటి సంఘం అధ్యక్షులు. ఆడారి ఆనంద్ సన్యాసినాయుడు ఆళ్ల వెంకటేష్,. ఎంపీటీసీ వెంకటలక్ష్మి, బి రాము, బి గణేష్, కె అప్పారావు ఆడారి గణేష్, మొల్లేటి ఆనంద్, కొయ్య శేషు, పి బాల, ఎం త్రినాథ్, డి జె భార్గవ్, రాము, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారించాం: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, జూన్ 19, ప్రభాతవార్త**

ఈ నెల 21న విశాఖపట్నం సాగర తీరంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "యోగాంధ్ర" పై ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతున్నారు. భారీ స్థాయిలో జరుగనున్న ఈ కార్యక్రమానికి అనేక జిల్లాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని అన్నారు. అనకాపల్లి జిల్లా 24 మండలాల నుంచి విశాఖ, పీఎం పాలెం, ఎన్.వి.పి లా కాలేజ్ వద్ద ఏర్పాటు చేసిన 37 కంపార్టుమెంట్లలో ప్రజలు యోగాంధ్రకు బస్సుల ద్వారా చేరుకోనున్నారని, ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు, బస్సులు కింది మార్గాల్లో ప్రయాణించాలని తెలిపారు. రూట్ 1: మండలాలు: అనకాపల్లి, వి.మాడుగుల, చీడికాడ, కె.కోటపాడు, చోడవరం, దేవరపల్లి, బుచ్చయ్యపేట, రోలుగుంట, రావికమతం, సబ్బవరం మండలాలకు చెందిన బస్సులు చిన్నయ్యపాలెం జంక్షన్ సబ్బవరం పెందుర్తి గండిగుండం శోంట్యాం అండర్ బ్రిడ్జి అడవివరం హనుమంతవాక లా కాలేజ్ ఐటి సెజ్ దారిలో ప్రయాణించాలని అన్నారు. రూట్ 2: మండలాలు: పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, ఎలమంచిలి, కసింకోట, మునగపాక, కోటవురట్ల, నర్సీపట్నం, మాకవరపాలెం, గొలుగొండ, నాతవరం మండలాలకు చెందిన బస్సులు నేషనల్ హైవే తాళ్లపాలెం జంక్షన్ కసింకోట జలగల మధుం సబ్బవరం



పెందుర్తి గండిగుండం శోంట్యాం అండర్ బ్రిడ్జి అడవివరం హనుమంతవాక లా కాలేజ్ ఐటి సెజ్ కు చేరుకుంటాయని చెప్పారు. రూట్ 3: మండలాలు: రాంబిల్లి, అచ్యుతాపురం, పరవాడ మండలాల ఇండస్ట్రియల్ విద్యార్థుల బస్సులు లంకెలపాలెం గాజువాక ఎన్ఏడి గోపాలపట్నం సింహాచలం అడవివరం హనుమంతవాక లా కాలేజ్ ఐటి సెజ్ (మరియు స్టీల్ ప్లాంట్, కూర్మన్నపాలెం, గాజువాక) ట్రాఫిక్ పరిమితులు: పాయకరావుపేట నుండి విశాఖ దిశగా వెళ్లే భారీ వాహనాలు: జూన్ 20 సాయంత్రం 6 గంటల నుంచి నిలిపివేయబడతాయని, సాధారణ వాహనాలు మరియు అత్యవసర వాహనాలు పాయకరావుపేట నుండి నేషనల్ హైవే మీదుగా ఆనందపురం వైపు మళ్లించబడతాయి. అత్యవసర వాహనాలకు ప్రయాణానికి ప్రత్యేక వెసులుబాటు కల్పించబడుతుంది. కంపెనీలకు చెందిన బస్సులు 20వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి నిలిపివేయబడతాయని తెలిపారు. "ట్రాఫిక్ రద్దీ లేకుండా యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా జరుగేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది పటిష్ఠంగా బందోబస్తు నిర్వహించాలి. 37 కంపార్టుమెంట్లలో ప్రజలు సురక్షితంగా చేరేలా చూడాలి. బస్సులను కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోకి సజావుగా నడిపేందుకు ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేయాలి. ట్రాఫిక్ నియంత్రణలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ఉండాలి," అని అన్నారు. అలాగే జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులకు సంబంధించిన 48 బస్సులు కూడా ఈ రూట్లలోనే ప్రయాణించాలన్నారు.

## విశాఖ ఎంపీ భరత్‌తో "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖ వేదికగా ఈనెల 21వ తేదీన జరిగే జాతీయ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా విజయవంతం పై విశాఖలో నిర్వహించిన సమావేశంలో విశాఖ ఎంపీ భరత్ తో గాజువాక అసెంబ్లీ కోఆర్డినేటర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్ పాల్గొన్నారు. గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న వార్డుల్లో పర్యటించడంతోపాటు యోగానందకు హాజరైన వాలంటీర్లకు కేటాయించిన విధివిధానాలపై చర్చించిన విషయాలను సమావేశంలో తెలియజేశారు. విశాఖలో జరిగే యోగ కార్యక్రమం భారత ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారాధ్యంలో ఒకే వేదికపై ఐదు లక్షల మందిని సమకూర్చడంతో పాటు ఆ తరుణంలో ప్రపంచ రికార్డు సాధించడమే కాకుండా ప్రత్యేకమైన స్థానాన్ని మన రాష్ట్రం సాధించబోతుందని, ఆ తరుణంలో మనమంతా కలిసికట్టుగా విజయవంతం చేసేందుకు సైనికుల పని చేయాలని, ఆ సమావేశంలో బోడపాటి వాలంటీర్లకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశాఖ ఎంపీ మత్తుకుమిల్లి భరత్ తో పాటు బాధ్యతలు తీసుకున్న వాలంటీర్లకు నాయకులకు విజయవంతం చేసే విషయంపై పెద్ద ఎత్తున చర్చించి పలు సూచనలు చేశారు. యోగాంధ్ర విజయవంతం పై బోడపాటి శివ దత్ వాలంటీర్లకు బాధ్యతలు నిర్వహించే విషయంలో తీసుకున్న ప్రత్యేక శ్రద్ధపై భరత్ ఆయనను అభినందించారు. శివ దత్ ఎప్పటికప్పుడు వాలంటీర్లతో కేటాయించిన బాధ్యతలపై చర్చిస్తూ వస్తున్నారు.

## రాయితీ విత్తనాలు సద్వినియోగపరచుకోండి: ఎమ్మెల్యే రాజు

**చోడవరం, జూన్ 19, ప్రభాతవార్త**

ప్రభుత్వం రైతుల సౌకర్యం సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలు వ్యవసాయ పరికరాలు సద్వినియోగపరచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు విజ్ఞప్తి చేశారు గురువారం మండలంలో లక్కవరం గ్రామంలో ప్రభుత్వ వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై విత్తన పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రైతులకు విత్తనాలను, పవర్ టెల్లర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగు చేయడానికి అనుకూలంగా ఉండే అన్ని రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి కేజీ విత్తనానికి పది రూపాయలు చొప్పున లేదా బస్తాకి 300 రూపాయలు చొప్పున ప్రభుత్వం రాయితీ అందిస్తుందని ఈ రాయితీని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా రైతులకు పెట్టుబడి తగ్గించడమే ధ్యేయమన్నారు. అంతేకాకుండా రైతులకు వ్యవసాయం లాభసాటిగా ఉండాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.దీనిలో భాగంగానే రైతన్నలకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు కూడా ఇస్తున్నామని తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ యాంత్రీకరణ చాలా అవసరమని రైతులకు యంత్ర పరికరాలను రాయితీపై అందించే విషయంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేశారు. అంతేకాకుండా రైతులు



కోరిన పలు సమస్యలను ఖచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఈ పావని,ఏఈఓ కిరణ్, లక్ష్మణ్, రైతు సేవా కేంద్రం వీఏఏ మణికుమారి, గవర కార్పరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మచ్చిరాజు, లక్కవరం గ్రామ నాయకులు నాగులపల్లి సూర్యనారాయణ, వొబ్బలరెడ్డి శ్రీను,కొప్పు నారాయణరావు, కర్రి కోటేశ్వరరావు ఇతర నాయకులు లక్కవరం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## త్రాగునీరు తీర్చే నుయ్యిను కప్పెట్టిన, ఆక్రమించిన తెలుగుదేశం పార్టీ నాయకురాలు..

**ఎలమంచిలి, జూన్ 19,ప్రభాతవార్త**





మండలంలోని సోమన్నపాలెం గ్రామంలో ప్రజల దాహార్తి తీర్చే నుయ్యను కూర్చువేసి ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకురాలు పై జనావాని కార్యక్రమంలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో సోమన్నపాలెం గ్రామానికి చెందిన రాజాన రామన్న కుమారులు ఆరుగురు ఉమ్మడి స్థలం సుమారు 50 సంవత్సరాల క్రితం గ్రామస్తులు కోసం ఇచ్చారు. అప్పటి ఎర్రవరం గ్రామపంచాయతీ సర్పంచ్ కొటారు అప్పలరాజు పంచాయితీ నిధులతో నుయ్యను తవ్వించి దానిలో బోరును కూడా తీయించారు. అటువంటి బావిని ఈ మధ్యకాలంలో ఆక్రమించాలనే ఉద్దేశంతో మాజీ జడ్పిటిసి రాజన్న నారాయణమ్మ నుయ్య ప్లాట్ఫారం పగలగొట్టి ఇంటి ప్రహారీ కట్టించుకున్నారు. ఎవరు ఏమీ అనలేదు ఈ మధ్యకాలంలో చెత్త వేయించడం తోపాటు నుయ్య గోడను కూలగొట్టించుచున్నారు. దీనిపై గ్రామ ప్రజలు ఎలమంచిలి ఎంపీడీవో 11వ నెల2024 లో ఫిర్యాదు చేసి, దీనినే ఈ ఓ పి ఆర్ డి, సెక్రెటరీ పరిశీలించారు కానీ నుయ్యను కప్పెట్టిన తెలుగుదేశం నాయకురాలు పై ఎటువంటి చర్య చేపట్టలేదు ఎవరు ఏమి చేస్తారు అనే ఉద్దేశంతో రాత్రి 12 గంటల సమయంలో వీధిలైట్లు ఆపి నుయ్యను పూర్తిగా ధ్వంసం చేశారు. దీనిపై బుధవారం జనవాని కార్యక్రమంలో గ్రామస్తులు తిరిగి నుయ్యను తవ్వించాలంటూ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు మొరపెట్టుకున్నారు. దీనిపై ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తక్షణమే అధికారులును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఇదే విషయంపై తెలుగుదేశం నాయకురాలిని వివరణ అడగగా గ్రామస్తులు అందరూ కలిపి ఆ ప్రదేశంలో గుడి నిర్మించుటకై ఆ నుయ్యను కప్పిస్తున్నామని తెలిపారు.

## పోర్టు స్టేడియంలో యోగాంధ్ర ఏర్పాట్లను పరిశీలించిన "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అత్యంత ప్రతిష్టాత్మంగా జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా విశాఖ కేంద్రంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ కను సన్నల్లో జరిగే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజంతం చేసే కార్యక్రమంలో భాగంగా గాజువాక అసెంబ్లీ కోఆర్డినేటర్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్ కూటమి నాయకులతో కలిసి గురువారం సాయంత్రం పోర్ట్ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాటులను పరిశీలించారు గాజువాక నియోజకవర్గానికి చెందిన 18 వార్డుల ప్రజలు (64 నుంచి 88 వార్డుల వరకు) యోగాంధ్రలో పాల్గొనటానికి కేటాయించిన మధురవాడ ఇంటర్ నేషనల్ క్రికెట్ స్టేడియం పోర్ట్ క్రికెట్ స్టేడియం అక్కయ్యపాలెం ప్రాంతాలను సందర్శించిన అక్కడ వాలంటీర్లతో మాట్లాడారు ముందుగా గాజువాక యోగాంధ్ర మొబిలైజేషన్ కమిటీ సభ్యులు తణుకు శాసనసభ్యులు రాధాకృష్ణ ఏపీ బీవో సిడబ్ల్యూడబ్ల్యూబి చైర్మన్ మల్లిఖార్జునరావు, అనంతపురం మాజీ శాసనసభ్యులు, టి.డి.పి ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ చౌదరి లతో కలిసి పరిశీలించారు గాజువాక 64 వ వార్డ్ నుంచి 74 వ వార్డ్ వరకు మధురవాడ క్రికెట్ స్టేడియం, 75వ వార్డ్ నుంచి 88 వ వార్డ్ వరకు పోర్ట్ క్రికెట్ స్టేడియం ప్రదేశాలను ప్రభుత్వం కేటాయించినట్లు శివ దత్ తెలిపారు.

## రాంబిల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా లాలం భరత్.. అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పీలా తులసీరామ్..

**ఎలమంచిలి, జూన్ 19, ప్రభాతవార్త**



పట్టణములో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాంబిల్లి, అచ్చుతాపురం మండల ముఖ్య నాయకుల సమావేశం రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు , మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ భవాని భాస్కర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాయి కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్, రాష్ట్ర కార్యదర్శి , యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు పాల్గొన్నారు. రాంబిల్లి మండల అధ్యక్షులుగా లాలం భరత్‌ని, అచ్యుతాపురం మండల అధ్యక్షులుగా పీలా తులసిరాం ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నూతన మండల పార్టీ అధ్యక్షులు పనిచేయాలని, తెలుగుదేశం పార్టీ ఆశయాలను చంద్రబాబు నాయుడు పాలనలో ప్రవేశపెడుతున్న విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లి తెలుగుదేశం పార్టీకి అపూర్వ మద్దతును తీసుకురావాలని, ఎలమంచిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కంచుకోట అనే విధంగా మరింత ముందుకు సాగాలని, త్వరలోనే కార్యకర్తలు సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గొంతిన హరీష్, మండల పార్టీ అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గొర్లె నానాజీ, పెంటకోట విజయ్, సేనాపతి నాగేశ్వరరావు, ఎరిపిల్లి చిట్టిబాబు, లాలం తాతబాబు, కాండ్రేగుల సూర్యనారాయణ, రెడ్డి నగేష్, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగ రావు, లాలం రాజు, రాజన విజయ్ కాండ్రేగుల అప్పారావు, కట్టమూరి చిట్టి శ్వరరావు, నానేపల్లి సుబ్బయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని మత్స్యకార రైతుల ఆందోళన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పరిశ్రమల కోసం ఏపీఐఐసి సేకరిస్తున్న భూసేకరణలో భాగంగా భూములు కోల్పోయిన మత్స్యకార రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ పరిశ్రమల కోసం జరుగుతున్న పనులు ఆ ప్రాంతంలో ఉన్న మత్స్యకారు రైతులు గురువారం ఆందోళన చేపట్టారు. మండలంలోని రాజయ్యపేట, అమలాపురం, డి ఎల్ పురం ప్రాంతాలతో పాటు మిగతా మజ్జిగ ప్రాంతాల రైతులు నష్టపరిహారం చెల్లించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పరిశ్రమలు కోసం జరుగుతున్న రహదారి పనులను మత్స్య రైతులు అడ్డుకొని ఆందోళన చేపట్టారు. మత్స్యకారులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించేంతవరకు ఎటువంటి పరిశ్రమలు నెలకొల్పడానికి వీలులేదని, పరిశ్రమలకు సంబంధించిన ఎటువంటి పనులు చేపట్టరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో మత్స్యకార కుటుంబాలు పాల్గొన్నారు.

Main tab page 62_Main tab page 62.qxd 6/20/2025 12:08 AM Page 1






# పాడేరు ఘాట్‌లో స్తంభించిన వాహన రాకపోకలు

## - గంటకు పైగా ట్రాఫిక్ జామ్





**పాడేరు, జూన్ 19, ప్రభాతవార్త**

పాడేరు ఘాట్ కోమాలమ్మ పణుకు మలుపు వద్ద కర్నూలు నుంచి పాడేరు వస్తున్న ఆర్టిసి బస్సు ఆగిపోవడంతో వాహనాలు రాకపోకలు సుమారు గంటకు పైగా స్తంభించిపోయాయి. దీంతో విశాఖ, అనకాపల్లి తదితర మైదాన ప్రాంతాల నుంచి పాడేరు వచ్చే వాహనాలు పాడేరు నుంచి మైదాన ప్రాంతాలకు వెళ్లే వాహనాలు కోమాలమ్మ మలుపు వద్ద ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో ప్రయాణికులు వాహన సాధకులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. మలుపు వద్ద ఆర్టీసీ బస్సు ఆగిపోయిన ప్రక్కనుంచి వెళ్లడానికి వీలు లేకుండా లారీ అడ్డంగా ఉండడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ఈనెల 20, 21 తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మైదాన ప్రాంతం నుంచి ఏజెన్సీ లో ఉన్న గిరిజన విద్యార్థులను విశాఖ యోగాంధ్ర కు తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 500 బస్సులను ఏజెన్సీకి పంపించారు. కర్నూల్ నుంచి పాడేరు వస్తున్న ఆర్టిసి బస్సు పాడేరు ఘాట్ కోమలమ్మ పనుకు మలుపు వద్ద ఆగిపోవడంతో వాహనాలు వెళ్ళటానికి వీలు లేకపోవడం కారణంగా గంటకు పైగా ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనాలు, ప్రైవేటు వాహనాలు నిలిచిపోవడంతో ఘాట్లో ట్రాఫిక్ జామ్ అయింది. సుమారు రెండు కిలోమీటర్లు మేర వాహనాలు ఇరువైపులా నిలిచిపోయాయి. మలుపులో ఆగిపోయిన ఆర్టిసి బస్సు నెమ్మదిగా అప్ ఎక్కడంతో వాహనాలు రాకపోకలు ఘాట్లో యధావిధిగా నడిచాయి.

## సికిల్ సెల్‌ఎనీమియా వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ

**డుంబ్రిగుడరూరల్, జూన్ 19, ప్రభాతవార్త**



సికిల్ సెల్ ఎనీ మియా వ్యాధి నిర్మూలనపై మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి రాకుండా ఉండేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి మొదలైన ర్యాలీ మూడు రోడ్ల జంక్షన్ మీదుగా డుంబ్రిగూడ పురవీధుల గుండ వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో వైద్య అధికారిని అంబిక, శౌరి, హెల్త్ అసిస్టెంట్లు స్వామి, హరికృష్ణ, ఏ నేమ్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రపాలెంలో చోరీకై విఫలయత్నం

**కొయ్యూరు, జూన్ 19, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో బుధవారం రాత్రి ఒక ఇంట్లో చోరీకై గుర్తుతెలియని వ్యక్తులు విఫల యత్నం చేసారు. గ్రామానికి చెందిన కామోజు మోద నాగ మహేష్ కు చెందిన ఇంట్లో చొరబడిన గుర్తు తెలియని వ్యక్తులు, ఇంట్లోనే కొన్ని విలువైన పత్రాలను చోరీ చేయడానికి యత్నించి, కుదరకపోవడంతో ఇంట్లోనే మంచం తదితర సామాగ్రిని చిందరవందరగా చేయడంతో పాటు, ఉచ్చలు పోసి పైశాచికత్వాన్ని చాటుకున్నట్టు తెలుస్తోంది. ఈ విషయమై బాధితులు కొయ్యూరు పోలీసులను ఆశ్రయించి, గుర్తుతెలియని వ్యక్తులు కేవలం కక్షపూరితంగానే తమ ఇంట్లో చోరీకి యత్నించినట్టు, వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

## అభివృద్ధిని ఆకాంక్షిస్తే.. ఆక్రమణలు తొలగించాల్సిందే

### - పీసా ఉపాధ్యక్ష, కార్యదర్శులు చిన్నారావు, స్వామి నాయుడు

**కొయ్యూరు జూన్ 19 ప్రభాతవార్త**



ఏజెన్సీ అభివృద్ధిని ఆకాంక్షిస్తే, ఆక్రమణలు తొలగించాల్సిందేనని మండలంలోని రాజేంద్రపాలెం పిసా కమిటీ ఉపాధ్యక్ష, కార్యదర్శులు గోకిరి చిన్నారావు, కాకర స్వామి నాయుడు డిమాండ్ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఏజెన్సీలోని అన్ని మండల కేంద్రాలతో పాటు, కొయ్యూరు మండల కేంద్రమైన రాజేంద్రపాలెం, సింగవరం,కొయ్యూరులలో ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా నిర్మించిన ఆక్రమణలు తొలగించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే చెరువులు, స్మశాన వాటికలు, పుంత రోడ్లు, తదితర సామాజిక, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను కూడా తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

## వట్టిగడ్డలో సికెల్ సెల్ ఎనిమియాపై ర్యాలీ

**రాజవొమ్మంగి, జూన్ 19, ప్రభాతవార్త**




వట్టిగడ్డ గ్రామంలో సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మీ అధ్యక్షతన గురువారం సికిల్ ఎనిమియాపై అవగాహన ర్యాలీని వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈసందర్బంగా సి. హెచ్. ఓ లక్ష్మణ్ మాట్లాడుతూ వ్యాధి ప్రాభల్యంను తగ్గించడానికి 0..40 సం. లోపు వారు స్క్రీనింగ్ పరీక్షలను చేయించుకోవాలని అన్నారు. మన ప్రధాన మంత్రి విజన్ 2047 సం. నాటికి పూర్తి వ్యాధి నివారణే లక్ష్యమని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సుబ్బలక్ష్మీ, సి.హెచ్.ఓ లక్ష్మణ్, ఏ. ఎన్ యంలు సన్యాసమ్మ, కమల, ఆశలు అమ్మిరాజు, చెల్లయ్యమ్మ, కార్యదర్శి బాలురెడ్డి, ఆనంద్ కుమార్, గిరిజ, నూకరత్నం,కుమారి,లూథరన్ పాఠశాల విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**పాడేరు,జూన్19, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలంలో కాంగ్రెస్ పార్టీ అధినేత, రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా గురువారం ఆపార్టీ నాయకులు నిర్వహించారు. రాహుల్ గాంధీ బర్త్ డే కేక్ కట్ చేసి రాహుల్ చిత్రపటానికి కేకు ను తినిపించి పార్టీ నాయకులు పరస్పరం కేకును తినిపించుకున్నారు. పార్టీ అధినేత రాహుల్ గాంధీ కి ఆ భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాలు ఇవ్వాలని కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి.రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి.కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు బి.కృష్ణకుమారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వాముల సుబ్రహ్మణ్యం, బి.అప్పలనర్సయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీనిధి సొమ్ములు జమపై సెర్ప్ అధికారులు తనిఖీలు

**రాజవొమ్మంగి, జూన్ 19, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య ద్వారా 2024.. 25 సం.లో గ్రామసమైక్యలను ఇచ్చిన శ్రీ నిధి రుణాలలో తిరిగి చెల్లింపులు విధానం పక్క జిల్లా ఓ లాగిన్ ద్వారా చెల్లింపులు లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు ఆన్ లైన్ నందు గల రిపోర్టులు ఆధారంగా సెర్ప్ అధికారులు రాజవొమ్మంగి వచ్చారు. శరభవరం, రాజవొమ్మంగి.. 4 గ్రామసమైక్యల్లో విచారణ నిమిత్తం సెర్ప్ శ్రీ నిధి అడ్మిన్ డి. జి. యం., జోనల్ డిజియం, ఏ.జి.యం, శ్రీనిది గురువారం విచారణ చేసినట్లు శ్రీ నిధి మేనేజర్ నానాజీ తెలిపారు.శుక్రవారం కూడా విచారణ కొనసాగుతుందని నానాజీ అన్నారు. మండలంలో 59 వి. ఓ లు ఉండగా ఆరెండు వి.ఓలో ఎందుకు అలా జరిగిందనే చర్చ జరుగుతోంది. ఇప్పటి వరకూ సంబంధిత మండల వెలుగు అధికారులు, సీసీలు సెర్ప్ నుండి అధికారులు వచ్చేవరకూ ఎందుకు ఈ ఆర్థిక సమస్య గుర్తించలేదని పలువురు చర్చించుకొంటున్నారు.

## ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### - బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక

**పాడేరు, జూన్ 19, ప్రభాతవార్త**

ఈనెల 21న విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయడానికి ప్రజలు మద్దతు ఇచ్చి విస్తృత సన్నాహాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ఎన్డీయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం కి మద్దతు ఇచ్చి నరేంద్రమోదీ కి యోగ ద్వారా స్వాగతం పలకాలని అన్నారు, విశాఖపట్నం లో అంతర్జాతీయ జూన్ 21 యోగడే కి ప్రతి ఒక్కరూ ఈ ఆరోగ్యకరమైన ఆసనాలు అలవర్చుకోవాలి అవగాహన పెంచుకోవాలి అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ యోగా డే విశాఖపట్నం లో జరగడం ఆంధ్రప్రదేశ్‌లో యోగ డే గిన్నిస్ రికార్డు నమోదు చేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు, అంతర్జాతీయ యోగా డే కి దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నా రన్నారు, ప్రతీ వాడ వాడ లో యోగ శిక్షణ పొంది భావితరాలకు యోగ ఒక దివ్య ఔషధ లా పని చేసి మధుమేహం ,రక్త పోటును నుండి ఉపశమనం పొందడానికి దోహదపడుతుంది మానసిక ప్రశాంతత గా ఉంటుందని అన్నారు, బీజేపీ శ్రేణులు ఈ కార్యక్రమం ప్రతీ మండలంలో చెయ్యాలి అన్నారు,దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆదేశాలు మేరకు ప్రతీ గ్రామంలో యోగా ఆసనాలు చెయ్యాలి అని రవికుమార్ కోరారు, 21 జూన్ యోగా డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.యోగా దినోత్సవాన్ని కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంచి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేలా యోగ ఒక నిరంతర ప్రక్రియగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

## పివిటిజి గ్రామసభలకు

# ముఖ్య శాఖలు గైర్హాజరు పై సర్పంచ్ ఆగ్రహం





**రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త**

భగవాన్ బిర్స ముండా 150 వ జయంతి ఉత్సవాల్లో భాగంగా దర్తి ఆబ జన్ భగీరద అభియాన్ కార్యక్రమంలో పి వి. టి. జి లకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న గ్రామసభలకు విద్య, ఉపాధి హామీ, అటవీశాఖ, రెవిన్యూ,విద్యుత్,ఐసిడిఎస్, గిరిజన ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది కూడా హాజరు కాకపోవడంపై చికిలింత సర్పంచ్ కొండ్ల సూరిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు రాకుండా సమస్యలు ఎవరికీ తెలుపాలని అసహనం వ్యక్తం చేశారు. చికిలింత, కరుదేవపాలెం గ్రామాల్లో గురువారం గ్రామసభ సర్పంచ్ కొండ్ల సూరిబాబు అధ్యక్షతన జరిగాయి. చికిలింత సభలో ఎంపీడీవో యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ ఆధార్ తో ప్రతి పని ముడిపడి ఉందన్నారు. తాగునీరు, రహదారులు, గ్యాస్ కనెక్షన్లు ఇలా ప్రతి సౌఖర్య కల్పనకు నిర్వహిస్తున్న ఈ గ్రామసభలో మండలస్థాయిలో పరిష్కారం కాని, సమస్యలను ఐటిడిఏ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుందన్నారు. హౌసింగ్ వర్క్ ఇన్ స్పె క్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 150 ఇల్లు మంజూరు కాగా 125 ఇల్లు నిర్మాణం మొదలు పెట్టారని అన్నారు. 2026 సం. మార్చి నాటికి ప్రభుత్వ పథక ఇళ్ళు అన్ని పూర్తి కావాలన్నారు. ఏ. ఓ చక్రధర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని రైతులకు సూచించారు. ఈ గ్రామ పొలాల్లో జింకు తక్కువగా ఉందన్నారు. 90 శాతం సబ్సిటీపై వరి విత్తనాలను గిరిజన రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. కొండ పోడు సాగు రైతులకు 90 శాతం సబ్సిటీ పై వ్యవసాయ పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏ. పి. యం రామాంజనేయులు మాట్లాడుతూ జీవనోపాదులు మెరుగుదలకు మహిళా సంఘ రుణాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ వర్కర్ సత్యవేణి అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. సి. హెచ్. ఓ మురళీ మాట్లాడుతూ టి. బి వ్యాధి సోకితే లక్షణాలు, నివారణకు జాగ్రత్తలు, సి కిల్ సెల్ ఎనిమియా వ్యాధిపై అవగాహన కల్పించారు. పశువులకు వచ్చే జబ్బ, గొంతు వాపు వ్యాదులకు ముందస్తుగా వేస్తున్న టీకాలను ప్రతీ రైతు వేయించాలని లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనసూరి లక్ష్మణరావు కోరారు. మాజీ సర్పంచ్ అవూరి సింహాచలం, జనుమూరి రాజబాబులు చికిలింత.. పెదగర్రంగి రహదారి, దుర్గానగర్...మద్దిబందల, కరుదేవపాలెం... జడ్డంగి రహదారి, చికిలింత.. పెదరెల్లంగిపాడు రహదారులను మెరుగుపర్చాలని ఎంపిడిఓకు అర్జీని ఇచ్చారు. అంగన్వాడీ వర్కర్స్ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో సి. హెచ్. ఓ రోగులకు వైద్య పరీక్షలను చేసి మందు లను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ్ల సూరిబాబు, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, ఏపీఎం రామాంజనేయులు, ఏ.ఓ చక్రధర్, ఆర్, డబ్ల్యూ.ఎస్.జె.ఇ సీతారాం నాయక్, రాంబాబు, పంచాయితీ కార్యదర్శి గౌతమ్, యాదవ్, యం. నవీన్ కుమార్, డి. శ్రీనివాస్ రెడ్డి, డి. శివసాయి, యం. ప్రియదర్శిని, ఆర్. జోష్న, యం. సింహాద్రి, పశు వైద్య సహాయకులు సప్పా వీరబాబు, సి.హెచ్.ఓ మురళీ, హెల్త్ అసిస్టెంట్ కొండ్ల రాజబాబు, 104 డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఏ ఎన్ యంలు కన్నయ్యమ్మ, సింహాద్రి, ఆశలు సత్యవేణి, కె. కాంతం, పద్మ, లక్ష్మీ, పార్వతి, విజయలక్ష్మీ, అంగన్వాడీ వర్కర్లు సత్యవేణి, మార్తమ్మ, అనసూయ, లక్ష్మీ, జ్యోతిబాయి, కుమారి, ప్రజలు పాల్గొన్నారు

# 27న పాడేరు ఐటీడీఏ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయండి

### - ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్

**అరకులోయ, జూన్ 19, ప్రభాతవార్త**



పీఎం జన్మన్ హౌసింగ్ బకాయి బిల్లులు విడుదల చెయ్యాలని ఈ నెల 27వ తేదీన పాడేరు ఐటీడీఏ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నా కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం అరకులోయ మండలం చినలబుడు పంచాయతీ గొందివలస గ్రామంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేసి, ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ పీఎం జన్మన్ హౌసింగ్ పథకం కింద నిర్మించిన ఇళ్లకు లెంటల్ స్థాయి, స్లాబ్ లెవెల్ బిల్లులు బకాయి ఉన్నాయని, 11 మండలాల్లో 21 కోట్ల 54 లక్షలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీఎం జన్మన్ పథకం హౌసింగ్ బిల్లులు మంజూరు కావాలంటే హౌసింగ్ అధికారులకు ముడుపులు చెల్లిస్తే తప్పా బిల్లులు మంజూరు చేయడం లేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారని, ఉన్నతస్థాయి అధికారులు సక్రమంగా పర్యవేక్షణ చెయ్యాలని, అవినీతి ఆరోపణలు రుజువైతే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పాడేరు ఐటీడీఏ పరిధిలో 2.0 హౌసింగ్ సర్వే చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఇల్లులు మంజూరు చేయలేదని, 2.0 సర్వే చేసిన గిరిజనులకు పక్కా ఇళ్ల మంజూరు చేయాలని అన్నారు. ప్రస్తుతం ఇల్లు నిర్మాణ సామగ్రి ధరలు పెరిగాయని, ఒక్కొక్క ఇల్లు నిర్మాణానికి 10 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ముసిరి మల్లన్న, ప్రకాష్ రావు, సాంబ మూర్తి, నగేశ్, రాజారావు, కృష,పీఎం జన్మన్ హౌసింగ్ లాభ్దిదారులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ రిసార్ట్‌ని మూసివేయాలని గిరిజనుల ఆందోళన

### - నిర్వాహకుడు రత్నరాజుని కఠినంగా శిక్షించాలని ఏపీఎస్‌సిఆర్‌పిఎఫ్ డిమాండ్

**అరకు రూరల్, జూన్ 19, ప్రభాతవార్త**

హని ట్రాప్ కేసులో అరెస్ట్ అయిన రత్నరాజు అరకులోయ మండలం పద్మాపురం పంచాయతీ పరిధిలో ఐదు ఎకరాల్లో బినామీ పేరిట రిసార్ట్



నడుపుతూ గిరి చిన్నారులతో గంజాయి రవాణా చేయిస్తున్నాడని, హని ట్రాప్ కేసులో అరెస్ట్ అయిన రత్నరాజుపై మరిన్ని కేసులు నమోదు చేసి, ఆర్ ఆర్ రిసార్ట్ ను మూసివేయాలని గిరిజనులు గురువారం ఆందోళన చేపట్టారు. ఇటీవల ఆర్ ఆర్ రిసార్ట్ లో పనిచేస్తున్న చిన్నారి సంతోష్ గంజాయితో విజయవాడలో అరెస్టు కావడంతో అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇదే విషయంపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కో కన్వీనర్ చిన్ని మరియు సభ్యులు ఆర్ ఆర్ రిసార్ట్ ను సందర్శించి, గిరిజను లతో మాట్లాడారు. రిసార్ట్ పేరిట రూమ్స్ కు గంజాయి తెచ్చి చిన్నారులు తో ప్యాకింగ్ చేపించి వ్యాపారం చేస్తున్నారని స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే గిరి పుత్రులు జీవితాలు చీకటి మయం చేస్తున్న ఆర్ఆర్ రిసార్ట్‌ను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ లీగల్ అడ్వైజర్ మెసియా బుజ్జి బాబు, అల్లూరి జిల్లా కో కన్వీనర్, మద్ది వెంకట రమణ (వెంకీ), సుజాత సాల్మన్, కొర్ర కుసుమ, మరియు తదితరులు పాల్గొన్నారు

# బాపిరెడ్డి మోమోరియల్ ట్రస్ట్‌చే దోమతెరల పంపిణీ

### - రాంకీ ఫౌండేషన్ విశాఖ జోన్ ప్రాంతీయ అధికారి శ్రీకాంత్

**కొయ్యూరు, జూన్ 19, ప్రభాతవార్త**




వాతావరణంలో మార్పులతో సీజనల్ గా ప్రబలే మలేరియా, సాధారణ జ్వరాలు, ఇతర వ్యాధుల నివారణకు గిరిజనుల సౌకర్యార్థం ముప్వా చిన బాపి రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో రాంకీ పౌండెక్షన్ విశాఖ జోన్ ప్రాంతీయ అధికారి కె. శ్రీకాంత్ పలువురికి దోమతెరలను పంపిణీ చేశారు. మండలంలోని రాజేంద్రపాలెం పంచాయితీ, సోలాబు గ్రామంలో గురువారం రాంకీ ఫౌండేషన్ విశాఖ జోన్ ప్రాంతీయ అధికారి కె. శ్రీకాంత్, సర్పంచ్ పిటా సింహాచలం చేతుల మీదుగా దోమతెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రాంతీయ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ ముప్వా చిన బాపి రెడ్డి ట్రస్ట్ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో చాలా సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. వాటిలో భాగంగా నిరుద్యోగ యువతకు పలు ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై శిక్షణ ఇచ్చి,ఉపాధి కలిస్తుందన్నారు. జిల్లా లో వెనుక బడిన గిరిజన ప్రాంతాలను గుర్తించి, ఆ ట్రస్ట్ అదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరుకుంటున్నట్టు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కోఆర్డినేటర్ రాజేశ్వరి, సచివాలయం సిబ్బంది, సంస్థ ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు,రేపు పాడేరు,చింతపల్లి, అరకు ఘాట్ రోడ్డులో భారీ వాహనాలు నిషేధం

### - జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

**పాడేరు, జూన్ 19, ప్రభాతవార్త**

ఈనెల 20,21 తేదీల్లో విశాఖలో జరగనున్న యోగ ఆంధ్ర కార్యక్రమానికి అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు, అరకు నియోజకవర్గ నుండి విశాఖపట్నంలో జరగనున్న యోగ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రజల కోసం సుమారు 500 బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బస్సులు అరకు, చింతపల్లి మరియు పాడేరు ఘాట్ రోడ్డు మీదుగా విశాఖపట్నం వెళ్లి రావాల్సి ఉండగా ఘాట్ రోడ్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంలో ఘాట్ రోడ్‌లో 19వ తేదీ సాయంత్రం 05 గంటల నుండి 21వ తేదీ వరకు ఘాట్ రోడ్ నందు భారీ వాహనాలు రాకపోకలను నిషేధించామని ఎస్పీ తెలిపారు. కావున ఈ విషయాన్ని గమనించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా భారీ వాహన దారులకు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ కోరారు.

## 21న పరిశ్రమల, సేవా సంస్థల ప్రతినిధులతో ముఖాముఖి

**పాడేరు,జూన్19, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో గత రెండు వారాలుగా పరిశ్రమల శాఖ ద్వారా గతంలో సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకున్న వివిధ పరిశ్రమల మరియు సేవా సంస్థల ప్రతినిధులతో ముఖాముఖి సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా పరిశ్రమల అధికారి జీ.రవి శంకర్ పేర్కొన్నారు. ఇంత వరకు హాజరుకాని అభ్యర్ధులు జిల్లా పరిశ్రమల కేంద్రం, పాడేరు ఐ.టీ.డి.ఏ, వద్దకు ఈనెల 21వ తేదీ ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు జరగనున్న సదస్సుకు వారి యొక్క పరిశ్రమ / సేవా సంస్థ యొక్క ఒరిజినల్ పత్రాలతో సంప్రదించవలసిందిగా జిల్లా పరిశ్రమల అధికారి సూచించారు. అదనపు సమాచారం కొరకు 8500541363 పైన సంప్రదించాలని రవిశంకర్ కోరారు.

## షార్ట్ సర్క్యూట్ వలన దగ్ధమైన ఎలక్ట్రిక్ కారు

**మోతుగూడెం, జూన్ 19, ప్రభాతవార్త**



మోతుగూడెం పరిధిలో ఉన్న పోలూరు మరియు మల్లవరం గ్రామాల మధ్యలో గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో అనకాపల్లీ జిల్లా యలమంచిలి మండలం కొత్తపాలెం గ్రామం నుంచి వచ్చిన పర్యాటకులు నలుగురు వ్యక్తులు వారి కారు ఏపి. 39 కేహెచ్ 5553 వేరేనా ఎలక్ట్రానిక్ కార్ షార్ట్ సర్క్యూట్ అవ్వడం వల్ల ఇంజన్ నుండి మంటలు చెలరేగాయి దాంతో కారు మొత్తం వ్యాపించి దగ్ధమైయ్యింది. ఈ సంఘటనలో ఎవరికి ఏ విధమైన గాయములు అవ్వలేదని సంఘటన స్థలం వద్దకు ఎస్సై షేక్ సాధిక్ తన సిబ్బందితొ చేరుకుని పరిశీలించి సంఘటనపై దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్సై తెలిపారు.

## రాష్ట్రస్థాయి యోగ పోటీలలో జిల్లా విద్యార్థికి మూడవ స్థానం

### - జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

**పాడేరు,జూన్19, ప్రభాతవార్త**

ఈ నెల 21న అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన యోగ పోటీలలో జిల్లాకు చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి యోగ పోటీలలో మూడవ స్థానం సాధించిందని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. పాడేరు మండలం వతాడపల్లి గ్రామానికి చెందిన గుజ్జెలి ధాత్రిక వ్యాసరచన జూనియర్స్ పోటీలో రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించింది. ఈమె గ్రామ మండల జిల్లా స్థాయిలో గెలపొంది రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించింది.



Main tab page 2_2_Main tab page 2_2.qxd 6/20/2025 12:09 AM Page 1



# అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై చట్టపరమైన చర్యలు

## - కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు

**కసింకోట, జూన్ 19, ప్రభాతవార్త**

జాతీయ రహదారిపై అధిక లోడుతో ప్రయాణించే వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు తెలిపారు. గురువారం అధిక లోడుతో లారీలు ప్రయాణించడంతో తనిఖీలలో భాగంగా లారీని పట్టుకున్నామని స్వామినాయుడు తెలిపారు. ప్రమాదకరంగా అధిక లోడుతో ప్రయాణిస్తున్న వాహనాలపై నియంత్రణ విధించేందుకు కసింకోట పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. అధిక బరువుతో వెళుతున్న లారీలు తరచూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని చెప్పారు. రహదారి భద్రత, ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా తప్పని సరిగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బయ్యవరం జంక్షన్ లో వాహనాలను తనిఖీ చేస్తుండగా అధిక లోడుతో వెళ్తున్న లారీని గుర్తించి అనకాపల్లి డిటిఓకి అప్పగించామని చెప్పారు. జిల్లా రవాణా శాఖ అధికారి అధిక లోడుతో వెళ్తున్న లారీకి 80 వేల




రూపాయలు జరిమానా విధించినట్లు చెప్పారు. ప్రతిరోజు వాహనాలు తనిఖీలు జరుపుతామని ఈ సందర్భంగా సిఐ స్వామి నాయుడు తెలిపారు. ప్రమాదకరంగా అధిక లోడుతో ప్రయాణిస్తున్న వాహనాలపై నియంత్రణ విధించేందుకు కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల జిల్లాలో రహదారుల పై అధిక బరువుతో ప్రయాణిస్తున్న లారీలు పలు ప్రమాదాలకు కారణమవుతున్న నేపథ్యంలో, రహదారి భద్రత మరియు ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఇది తప్పనిసరి చర్యగా తీసుకున్నారు.

**పోలీసు శాఖ ప్రజలకు సూచించేది ఏమనగా**

వాహనదారులు చట్టాలకు లోబడి, నిబంధనల మేరకు వాహనాలను నడపాలి. అధిక లోడుతో ప్రయాణించడం వల్ల రహదారి ప్రమాదాలు సంభవించడమే కాకుండా, వాహనాల సామర్థ్యానికి మించి లోడ్ వేయడం చట్టరహితం శిక్షార్హమైనది. ఇలాంటి తనిఖీలు రెగ్యులర్‌గానే కొనసాగిస్తామని, ఎవరు నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని కసింకోట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, ఏ స్వామి నాయుడు తెలిపారు.

## శ్రీ మెలోడి థియేటర్‌లో భారత్‌లోనే మెుట్టమెుదటి బార్కో హెచ్‌ఆర్‌డి ప్రాజెక్టర్ ప్రారంభం

**విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త**

శ్రీ మెలోడి థియేటర్‌లో కొత్త సినిమా టెక్నాలజీ అయిన హెచ్‌ఆర్‌డి ని బెల్జియంను కేంద్రంగా ఉన్న ప్రాజెక్టర్ కంపెనీ బార్కో పరిచయం చేసింది. ఇది ఆసియాలో తొలి ప్రపంచంలో ఏడవ ప్రాజెక్టర్ ఈ ప్రాజెక్టర్ ను భారత్‌లో అందుబాటులోకి తీసుకొచ్చిన సంస్థ టిడిఐ తో బార్కో భాగస్వామ్యం చేసుకుంది. ఎల్ఎస్ 4కె హెచ్‌ఆర్‌డి ప్రాజెక్టర్ ను మే నెలలో పు న నిర్మాణం అనంతరం తిరిగి ప్రారంభమైన శ్రీ మెలోడి థియేటర్‌లో మెుదటిసారిగా అమర్చారు. తగిన విధంగా ఓపెనింగ్ ఈవెంట్ జరగపోయినప్ప బార్కో యాజమాని డా.అల్లూరి బార్కో టిడిఐ సంస్థలతో కలిసి ఈ కొత్త టెక్నాలజీని ప్రజకు పరిచయం చేశారు. చెన్నైలోని ప్రసాద్ ల్యాబ్స్ తో కలిసి బార్కో హెచ్‌ఆర్‌డి గ్రేడ్ చేసిన సినిమాలు ఉన్నాయి. విడముయర్చి మెుదటి హెచ్‌డిఆర్ గ్రేడ్‌చేసిన భారతీయ సినిమా కాగా కింగ్‌డమ్, కుబేరా, కూలీ మెుదటి తెలుగు హెచ్‌ఆర్‌డి సినిమాలు గా విడుదల కానున్నాయి. హెచ్‌ఆర్‌డి టెక్నాలజీకి సంబంధించి బార్కో ప్రత్యేకంగా ఒక ప్రారంభ కార్యక్రమం నిర్వహించనుంది. డా.అట్లూరి కుటుంబం ఈ టెక్నాలజీని అధికారికంగా ప్రారంభించి ప్రేక్షకుల కోసం అందుబాటులోకి తెచ్చారు. ప్రపంచంలోనే అత్యాధునిక టెక్నాలజీని సొంతం చేసుకున్న విశాఖపట్నం గర్వించదగ్గ విషయమని ఆయన తెలిపారు.

## యోగాంధ్రకు విశాఖ దక్షిణ నుండి 40 వేల మంది హాజరు

### - నియోజకవర్గ ఇన్చార్జి సీతంరాజు సుధాకర్ వెల్లడి

**విశాఖపట్నం, జూన్ 19 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 21వ తేదీన విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం నుండి కనీసం 40 వేల మంది హాజరయ్యేలా అన్నీ చర్యలు చేపట్టామని దక్షిణ నియోజకవర్గ



తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి,ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ తెలియ జేశారు. గురువారం ఇక్కడ ఆయన మాట్లాడుతూ ప్రతీ వార్డునుండి 2400 మందికి తగ్గకుండా 14వార్డుల నుండి పార్టీ కార్యకర్తలు ఇతర శ్రేణులు అభిమానులు యోగాలో భాగస్వామ్యం అయ్యేలా కసరత్తు చేశామని తెలియజేశారు. పార్టీ నాయకులు ఇతర వర్గాల ప్రజలు యోగాలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని వివరించారు ఆర్కే బీచ్ మొదలుకొని భీమిలి వరకూ నిర్వహిస్తున్న యోగా కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధులు కార్పొరేషన్ చైర్మన్లు పార్టీ శ్రేణులు ఇందులో భాగస్వామ్యం అవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకోవడం ఖాయమని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అతి పెద్ద కార్యక్రమం నిర్వహిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు దక్కుతుందని చరిత్రలో ఈ ఘట్టం చిరస్థాయిగా నిలిచిపోనుందని చెప్పారు. ప్రజలు యోగా అ స్వచ్ఛందంగా పాల్గొని అంతర్జాతీయంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను మరింతగా ఇనుమడింప చేయాలని సీతంరాజు సుధాకర్ పిలుపునిచ్చారు.

## పల్లా కుటుంబం పరామర్శించిన "తోట"

**నక్కపల్లి, ప్రభాతవార్త**

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కుటుంబాన్ని ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ గ్రంధాల సంస్థ చైర్మన్ తోట నగేష్ పరామర్శించారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి చెందిన విషయం తెలిసినదే.! ఈ విషయం తెలుసుకున్న తోట నగేష్ గురువారం గాజువాక లో ఉన్న శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి సింహాచలం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



# పల్లా సింహాచలం సేవలు మరువలేనివి: మంత్రి కొలుసు పార్థసారథి

**విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త**

మాజీ శాసనసభ్యులు, దివంగత పల్లా సింహాచలం మరువలేనివని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి అన్నారు. విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు అక్కరమాని వెంకటరావు ఆధ్వర్యంలో, కీర్తిశేషులు మాజీ శాసనసభ్యులు, విశాఖ జిల్లా యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు పల్లా సింహాచలం స్మృతిలో సంతాప సభ కార్యక్రమం గురువారం నగరంలో ఓ హోటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లా సింహాచలం ఒక వ్యక్తి కాదని ఒక ఉద్యమని, శ్రామికుల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం, యాదవుల అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడని అన్నారు. మూడు పర్యాయాలు ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచి, విశాఖపట్నం అభివృద్ధికి పాటుపడిన నేత పల్లా సింహాచలం అని, హిందూస్థాన్ షిప్‌యార్డ్ కార్మికులకు జీత పెంపు, హక్కుల సాధన ఆయన నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనమని అన్నారు. 1984లో మాస్కో అంతర్జాతీయ కార్మిక సదస్సులో భారత్ తరపున పాల్గొన్న ఘనత ఆయనదని, ఏఐటీయుసీ, యాదవ సంఘాల వంటి అనేక ప్రజా సంస్థల్లో బాధ్యతలు నిర్వహించి, సమాజాన్ని సారథి చేసిన వ్యక్తి అని కొనియాడారు.విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు అక్కరమాని వెంకటరావు మాట్లాడుతూ సింహచలం గొప్ప కార్మిక సంఘ నాయకులని కొనియాడారు. ప్రజలకు, కార్మికులకు నిరంతరం సేవలు అందించారని



తెలిపారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని అక్కరమాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ మాజీ మేయర్, విశాఖ2 మాజీ ఎమ్మెల్యే రాజాని రమణి, సీతంరాజు సుధాకర్, బొట్టా వెంకటరమణ, పల్లా కార్తిక్ యాదవ్, గౌరవాధ్యక్షులు బర్నికాన రామారావు,తోటగురువు అధ్యక్షులు ఒమ్మి చిన్నారావు, కార్పొరేటర్లు లోడగల అప్పారావు, ఉరుకూటి నారాయణ, యాదవ సంక్షేమ సంఘం నాయకులు గోంప గోవింద్, నక్క కనకరాజు, ఐతి సింహాచలం, మన్యాల శ్రీను, గుమ్మడి నరసిం గరావు, ఎడ్ల సుమన్, అకరంబోయిన రాంబాబు, ప్రసాదాల భాగ్యానంద్, కోడిబోయన బాబ్జి, బమ్మిడి ఎల్లాజీరావు యాదవ్, ఈగల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల్లో సీసీ కెమెరాలు ప్రారంభించిన మంత్రి

**విశాఖపట్నం, జూన్ 19 ప్రభాతవార్త**

ఆర్టీసీలో ప్రయాణించిన ప్రయాణికుల మరింత భద్రత కోసం సీసీ కెమెరాలు ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ద్వారకా బస్టాండ్ లో



ఆయన సీసీ కెమెరాలను ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ద్వారక బస్ స్టేషన్ కాంప్లెక్స్ లో స్టాల్స్ తనిఖీ చేసినప్పుడు కొంతమంది ప్రయాణికులు సీసీ కెమెరాలు ఉంటే బావుంటుందని చెప్పడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. రాష్ట్రంలో 1400 కొత్త బస్సులు వచ్చేయని త్వరలో మరిన్ని ఎలక్ట్రికల్ బస్సులతో పాటు డీజిల్ బస్సులు కూడా వస్తాయని ఆయన తెలిపారు. 100 ఎలక్ట్రికల్ బస్సుల్లో 50 బస్సులు సింహపురి కాలనీ డిపోలో 50 బస్సులు గాజువాక డిపోలో ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లాకు 60 బస్సుల వరకు గతంలో తిప్పిన రూట్లో ముఖ్యంగా 900, 14, 28 కె రూట్లో ఈ బస్సులు తిప్పుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జోడి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె ఎస్ బ్రహ్మానందరెడ్డి, విశాఖపట్నం రీజినల్ మేనేజర్ బి అప్పలనాయుడు, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ ఎం సుధా బిందు, ద్వారకా బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పిబిఎంకె రాజు, పర్సనల్ ఆఫీసర్ తిరుపతి, విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్రతో విశాఖకు ఖ్యాతి: భీమిలి ఎమ్మెల్యే గంటా, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార**

విశాఖ పేరును విశ్వవ్యాప్తం చేసేలా శనివారం జరగనున్న యెఆగాంధ్రను విజయవంతం చేయాలని భీమిలీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఎంవిపి కాలనీలోని గంటా శ్రీనివాసరావు నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2023 లో 1.53లక్షల మందితో నిర్వహించిన అంతర్జాతీయ యెఆగా దినోత్సవం గిన్నీస్ రికార్డుల్లో నమెఆ్కదెందని, విశాఖలో జరగుతున్న యెఆగాంధ్రలో 3.5లక్షల మందికి తక్కువ కాకుండా పాల్గొనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచానికి భారతదేశం యెఆగాను బహుమతిగా ఇచ్చిందన్నారు. యెఆగాంధ్ర విజయవంతానికి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సహా మెుత్తం మంత్రి వర్గం ఎమ్మెల్యేలు, అధికారులు ఏర్పాట్లలో మమేకమవుతున్నారని చెప్పారు. 2కోట్ల రిజిస్ట్రేషన్ల లక్ష్యంగా 2,39కోట్ల మంది రిజిస్ట్రేషన్ల లక్ష్యం కాగా 2.39కోట్ల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారన్నారు. రాష్ట్రంలో 1.35లక్షల ప్రాంతాల్లో దేశంలో



7లక్షల ప్రాంతాల్లో యెఆగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారరు. శనివారం జరిగే అంతర్జాతీయ యెఆగా దినోత్సవం రోజున అనేక రికార్డులు నెలకొల్పబోతున్నామని వివరించారు. కూటమి నాయకులు ఎం మల్లికార్జున్ కొమ్మలపాటి శ్రీధర్ గంటా రవితేజ, పంచకర్ల సందీప్, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాముడికి పంచామృత అభిషేకం.. సీతమ్మకు సారే.. శ్రీ పుష్పయాగం





**గొలుగొండ జూన్ 19, ప్రభాతవార్త**

శ్రీ కోదండరామస్వామి కళ్యాణం అనంతరం గురువారం స్వామివారికి పంచామృత అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ అభిషేకంలో సీత, కోదండ రామస్వామి, లక్ష్మణ ఆంజనేయస్వామి లకు పంచామృత అభిషేకం జరిపించారు. ముందుగా వినాయకులకు అమృత స్నానం నిర్వహించి అనంతరం ఈ కార్యక్రమం గ్రామస్తులు ఆలయ కమిటీ పలువురు పెద్దల సమక్షంలో గోవింద నామంతో మారు మోగింది. నాలుగో వార్షికోత్సవం సందర్భంగా మొదటిరోజు గ్రామసేవ వాహనసేవలో భాగంగా కళ్యాణ మూర్తులను గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. రెండవ రోజు. కోదండ రామస్వామి కళ్యాణం వైభవంగా కన్నుల పండుగ సాగింది. మూడవరోజు పంచామృత అభిషేకం అనంతరం సాయంత్రం గ్రామస్తులంతా సీతమ్మకు చీర సారె తో ఊరేగింపుగా గ్రామదేవతను సందర్శించుకుని అనంతరం కోదండరామస్వామి ఆలయానికి చేరుకొని అమ్మవారికి అప్పగించారు. ఎంతో వైభవంగా దే దివ్యమానంగా నిర్వహించిన కార్యక్రమాల్లో చివరగా స్వామి వారికి శ్రీ పుష్పయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ మహిళలు పిల్లలు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు.

# వైసీపీ విశాఖ జిల్లా బీసీ విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పప్పల లక్షణరావు

**మాధవధార :జూన్ 18, ప్రభాతవార్త**

విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి బీసీ విభాగంలో 51వ వార్డుకు చెందిన సీనియర్ వైసీపీ నాయకులు పప్పల లక్ష్మణ్ రావుకు చోటు దక్కింది.విశాఖ జిల్లా బీసీ విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పప్పల లక్షణరావు ను నియమిస్తూ వైసీపీ కేంద్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు విడుదల చేసింది. తను నమ్మి తనకు బీసీ విభాగంలో పదవి కల్పించినందుకు వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడు కేకే రాజుకు, 51 వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు పార్టీని భవిష్యత్తులో అధికారం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని లక్ష్మణ్ రావు ఉన్నారు. అయితే గడిచిన రెండు అసెంబ్లీ, మున్సిపల్ ఎన్నికల్లో పప్పల లక్ష్మణరావు వైసీపీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పార్టీ నేతలు అభినందనలు తెలిపారు.



## వాలంటీర్లతో సమావేశమైన "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



విశాఖలో ఈనెల జరిగే జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కార్యక్రమం విజయవంతం సంబంధించి ఎంపిక చేసిన వాలంటీర్లతో కార్యక్రమం విజయవంతం పై రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి, గాజువాక అసెంబ్లీ కో ఆర్డినేటర్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్ పెద్ద ఎత్తున చర్చించారు. గాజువాక లోని వాలంటీర్లకు సంబంధించిన బాధ్యతలు పై చర్చించడంతోపాటు ఏ విధంగా యోగాకు వచ్చే వారికి సహాయ సహకారాలు అందించాలో క్షుణ్ణంగా తెలియజేశారు. మనమందరం బాధ్యతగా పనిచేస్తే మన భారతదేశానికి మన ప్రధాని నరేంద్ర మోడీకి ,మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు పేరు తెచ్చిన వారం అవుతామని, ఆ విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.

## తాళ్లపాలెంలో యోగాంధ్ర కార్యక్రమం

**కసింకోట, జూన్ 19, ప్రభాతవార్త**

మండలంలోని మేజర్ పంచాయతీ తాళ్లపాలెంలో అరబిందో ఫార్మసీ నిర్మించిన కమ్యూనిటీ హాల్ లో గురువారం కసింకోట ఎంపీడీవో వివి రవికుమార్ ఆధ్వర్యంలో యోగేంద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బలిజ ముసిలి నాయుడు, ఎస్ కే బాబార్, దాడి నాగరాజు, దొడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## 55వ వార్డులో యోగా పై శిక్షణ

**జగదాంబ, జూన్ 19, ప్రభాతవార్త**



ఈ రోజు సాయంత్రం 5గంటలకు 55వ వార్డు టిడిపి కార్యాలయం వద్ద రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డా"ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో యోగా టీచర్ జి.అంభిక చే యోగ శిక్షణా కార్యక్రమం చేపట్టారు. పిల్లలు పెద్దలు పాల్గొని యోగాసనాలు వేసారు. ఈ కార్యక్రమంలో విశాఖ నార్త్ టిడిపి తెలుగు మహిళలు టి.శ్రీదేవి, డి.లక్ష్మి లావణ్య, వార్డు నాయకులు ఈ.ఈశ్వరరావు, జి.వీరుబాబు, బి.శ్రీకాంత్, టి.నగేష్, జె.ప్రకాష్, పి.సత్యవతి, డి.లీలా తదితరులు పాల్గొన్నారు, ఈ సంధర్భంగా యోగా టీచర్ జి.అంభిక ను సన్మానించారు.

## కొబ్బరి చెక్కల బహిరంగ వేలం

**విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త**



స్థానిక మెయిన్‌రోడ్డు లో గల శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానం నందు ఈనెల 28న ఉదయం 11గంటలకు 2సంవత్సరాల కాలమునకు భక్తుల చే వదిలివేయబడిన కొబ్బరి చెక్కలు ప్రోగు చేసుకునే హక్కునకు టెండర్ కం బహిరంగ వేలం వేయబడునని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాదరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## పద్మనాభంలో ఘనంగా సిరి సహస్ర జన్మదిన వేడుకలు

**పద్మనాభం, జూన్ 19, ప్రభాతవార్త**



పద్మనాభం గ్రామంలో ఉన్న వైసీపీ కార్యాలయంలో ఎంపీపీ రాంబాబు,మండల వైసీపీ అధ్యక్షుడు లక్ష్మణరావు ఆధ్వర్యంలో గురువారం మజ్జి చిన్న శ్రీను సోల్జయర్స్ అధ్యక్షరాలు, సరి సహస్ర జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె కేక కట్ చేసారు. అనంతరం పిల్లలకు స్వీట్స్ అందజేశారు. అలాగే నాయకులు కార్యకర్తలు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిబాబు, సత్యనారాయణ, బి.శ్రీను, సన్యాసినాయుడు, అప్పలరాజు, శివరామకృష్ణ, పాల్గొన్నారు.

## విశాఖలో మరో రోడ్డు ప్రమాదం

### - బొలెరో వాహనాన్ని ఢీ కొట్టిన బైకు ఒకరు మృతి ..మరొకరి గాయాలు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



విశాఖ నగరంలోని ముఖ్యంగా గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈమధ్య రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ సరిగ్గా పాటించకపోవడం, అతివేగం, అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం తదితర కారణాల వలన రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు.. తాజాగా గురువారం రాత్రి మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. ఈ ప్రమాదంలో ఒకరి మృతి చెందారు.వివరాల్లోకెళ్తే ఇద్దరు యువకులు షీలా నగర్ నుంచి బైకుపై బయల్దేరారు. సబ్బవరం రోడ్డులో వెళ్తూ నరవగోదావరి పంపు హౌస్ వద్ద మలుపు తిరుగుతూ బొలెరో వాహనాన్ని ఢీకొట్టారు. బైక్ మీద ఉన్న ఇద్దరు యువకుల్లో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. కాగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.. సమాచారం అందుకున్న స్థానిక ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కేజీహెచ్‌కు తరలించారు. శతకాత్రాన్ని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స నేర్పిస్తున్నారు. మృతుడు వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే పల్లా మృతి ఉత్తరాంధ్ర బీసీలకు తీరని లోటు

### - ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి

**విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర జిల్లాల బీసీల నాయకుడు, కార్మికుల పక్షపాతి, మాజీ శాసనసభ్యులు పల్లా సింహాచలం మృతి ఉత్తరాంధ్ర జిల్లాల బీసీలకు తీరని లోటని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వవస్థాపక అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సుంకరి రమణమూర్తి పేర్కొన్నారు. స్వర్గీయ పల్లా సింహాచలం కుమారులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను డాక్టర్ సుంకరి రమణమూర్తి పరామర్శించారు. పల్లా సింహాచలం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుంకరి మాట్లాడుతూ విశాఖ జిల్లా కార్మిక లోకం ఒక గొప్ప కార్మిక నాయకున్ని కోల్పోయిందని పేర్కొంటూ, బీసీల ఐక్యతకు తన వంతు కృషి చేస్తూ, ఒకవైపు కార్మికులకు న్యాయం కోసం పోరాటాలు చేస్తూ, మరోవైపు శాసనసభ్యునిగా నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేసిన పల్లా సింహాచలం ప్రస్తుత తరానికి మార్గదర్శకులని కొనియాడారు.

## శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

**విశాఖపట్నం, జూన్ 19. ప్రభాతవార్త**



ఈ నెల 26 నుండి జులై 7 వరకు జరుగనున్న శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవాల గోడ పత్రికను విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు చెన్నుబోయిన వంశీకృష్ణ శ్రీనివాస్ గురువారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారికి ఎమ్మెల్యే రథయాత్రలో అన్నీ సదుపాయాలు కల్పించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా సూచనలు చేస్తూ, ఈ మహోత్సవములు అత్యంత వైభవంగా జరిగేందుకు తాము కూడా సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రాజగోపాల్ రెడ్డి, ఆలయ అర్చకులు జగన్నాధాచార్యులు, స్థానిక జనసేన నాయకులు శివ ప్రసాద్ రెడ్డి, కందుల నాగరాజు, భీశెట్టి వసంత లక్ష్మీ, సాదిక్, ఉసిరికాయల యజ్ఞశ్రీ, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## హెల్త్ ఎడ్యూకెటర్ సుధాకర్ బదిలీ

**రాజవొమ్మంగి, జూన్ 19, ప్రభాతవార్త**



లాగరాయి పి. హెచ్ సి లో పనిచేస్తున్న హెల్త్ ఎడ్యూకెటర్ సుధాకర్ కాకినాడ జిల్లా వైద్యాధికారి కార్యాలయానికి బదిలీ అయ్యారు. సుమారు తొమ్మిది సంవత్సరాలు పాటు ఈ మండలంలో పని చేసి మాతా, శిశు సంక్షేమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. కాకినాడ జిల్లా వైద్యాధికారి కార్యాలయం నుండి హెల్త్ ఎడ్యూకేటర్‌గా పూసం సత్యవతి లాగరాయి పి.హెచ్.సికి రానున్నారు.

# వృద్ధులపై బాధ్యతగా మెలగాలి: పార్వతీపురం 2వ అదనపు జిల్లా జడ్జి దామోదరరావు

గరుగుబిల్లి, జూన్ 19 ప్రభాతవార్త: వృద్ధులు సమాజంలో ఒక ముఖ్యమైన భాగమని, వారు తమ జీవిత అనుభవాల ద్వారా యువత రానికి మార్గనిర్దేశం చేసిన అనుభవం కలిగిన వ్యక్తులని వారి పట్ల బాధ్యత, మానవత్వం కలిగిన ఉండాలని పార్వతీపురం రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్ దామోదరరావు అన్నారు. అంతర్జా తీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్య క్రమంలో జడ్జి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వృద్ధుల ప్రాముఖ్యతను, అనుభవంను గుర్తించి వారిని గౌరవించాలన్నారు. .వృద్ధులు మనకు మార్గదర్శకులని, వారిని గౌరవించడం, సంరక్షించడం మన బాధ్యతని తెలిపారు. వృద్ధులు వారి హక్కులను తెలుసుకోవాలని సూచించారు.తగి నంత ఆహారం, ఆశ్రయం, దుస్తులు, వైద్య సంరక్షణతో సహా మంచి జీవన ప్రమాణాలు పొందే హక్కు ఉందన్నారు. సామాజిక భద్రత, రక్షణ, వివక్షత నుండి విముక్తి పొందే హక్కుందని పేర్కొన్నారు. స్వతంత్రం గా నిర్ణయాలు తీసుకునే హక్కుని చట్టం కల్పించిందని వివరించారు. దశాబ్దాల అనుభవంతో వారు మన కు ఎంతో నేర్పించారని, వారు మన నుండి అభిమానం, ప్రేమను మాత్ర మే కోరుకుంటారని, వృద్ధులు సమాజానికి ఎంతో విలువైన ఆస్తి అని జడ్జి అన్నారు. వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని వారికి తగిన సహాయ సహకారాలు అందిం చాలన్నారు. వృద్ధులను ఇంట్లో ఒంటరిగా వదిలేయ కుండా, వారితో ఎక్కువ సమయం గడపాలన్నారు. అవసరమైన వైద్య సదు పాయాలు అందించాలని తెలిపారు. ఈకార్య క్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె సౌమ్య జోస్పిన్, లోక్ అదాలత్ సభ్యులు తిమిటి జోగారావు, ప్రభుత్వ లాయర్ బి సత్యనారాయణ, ఉల్లిభద్ర సర్పంచ్ ఎస్. దివ్య లక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ మరడాన తవిటినాయుడు, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు, హెచ్ సి ఎన్ ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ యోగాభ్యాసనం చేయాలి: మంత్రి సవిత

నెల్లిమర్ల, జూన్ 19 ప్రభాతవార్త: ఆరోగ్యం కోసం ఆడపిల్లలు సైతం యోగాను అభ్యసించాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవితో కలిసి గురువారం ఆమె స్థానిక ఎంజెపి ఏపీ బీసీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించారు. ఉపాధ్యాయులతోనూ, విద్యార్థినులతోనూ విడి విడిగా సమావేశమై మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. జ్యోతి బా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పిల్లలు తయారుచేసిన పలు ప్రయోగాలను ఆమె పరిశీలించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా తమ కళాశాలలో ఇంటర్ తరగతుల నిర్వహణ కోసం ప్రత్యేక తరగతి గదులు నిర్మించాలని, అలాగే కళాశాలకు వచ్చే రోడ్డును బాగు చేయాలని ప్రిన్సిపాల్ కె. బిబి రావు ఆమెకు వినతి పత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన పలు పిరమిడ్ ఆకృతులను తిలకించి ఆనందం



వ్యక్తం చేశారు. పిరమిడ్లు వేసిన చిన్నారులను వారి దగ్గరకు వెళ్ళి అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధి కోసం తమ కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో విద్యా రంగం నిర్వీర్యమైపోయిందని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఇంటిలో ఎంత మంది విద్యార్థులు ఉంటే వారికందరికి తల్లికి వందనంకి అమలుచేశామని వివరించారు. ఒక్కో విద్యార్థికి 2500 రూపాయిల విలువైన కిట్లను అందజేశామని అన్నారు. తమ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులైతే రాష్ట్రం, దేశం బాగుపడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 106 గురుకుల పాఠశాలలు గతంలో తమ తెలుగు దేశం ప్రభుత్వాలు ఏర్పాటుచేసినవేనని అన్నారు. గురుకుల వ్యవస్థకు ఆద్యుడు స్వర్గీయ ఎన్టిఆర్ రామారావు అని ఆమె " గుర్తు చేశారు. రాష్ట్ర స్థాయిలో ఇంటర్మీడియేట్ పరీక్షల్లో బిసి గురుకులాలు మొదటి స్థానంలో నిలవడం గర్వంగా ఉందని ఆమె అన్నారు. ఈ నెల 21వ తేదీన విశాఖలో జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని సకలంలో హాజరు కావాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ లోకం నాగమాధవితో పాటు జనసేన నాయకులు కరుమజ్జి గోవిందరావు, పార్టీ నాయకులు ఎర్ల గోవిందరావు పతివాడ గోవిందరావు, రవ్వా నాని, అప్పికొండ రమకుమార, బీజెపి నాయకుడు బూర్లె శ్రీధర్, కళాశాల ప్రిన్సి పాల్ కెబిబి రావు, అధ్యాపకులు, ఇన్చార్జ్ ఆర్డిఓ. సవరమ్మ, డిప్యూటీ తహసీల్దార్ భవ్య శ్రీ, నగర పంచాయతీ చైర్పర్సన్ బంగారు సరోజిని, డిప్యూటీ ఎంపీడీఓ శంకర్ జగన్నాథం, ఎం ఈ ఓ లు యస్ ఎస్ మూర్తి, జ్ఞాన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల సుందరీకరణ: ఎమ్మెల్యే 'బోనెల'

పార్వతీపురం, జూన్ 19, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో చెరువులను ఉపాధి హామీ అమృత సరోవర్ పథకం ద్వారా అభివృద్ధి చేసి సుందర వనం చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. గురువారం మండలంలోని నర్సిపురం గ్రామం ప్రధాన రహదారి కి ఆనుకుని ఉన్న కోనేటిలో అమృత సరోవర్ అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ చెరువులను అభివృద్ధి చేయడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. వ్యాయామం చేసుకోవడానికి, వృద్ధులు నడకకు, చల్లని వాతావరణంలో సేద తీరడానికి, అంతేకాకుండా చెరువుల ఆక్రమణలకు గురికాకుండా కాపాడుకోవచ్చని అన్నారు. ఉపాధి హామీ అమృత సరోవర్ పథకం ద్వారా నియోజకవర్గంలోని బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం మండలాలలోని ఉన్న పలు చెరువులను అభివృద్ధి చేయడానికి పనులు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ గొట్టపు వెంకటరమణ, అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇళ్లు: ఇన్‌చార్జి తహశీల్దార్

గజపతినగరం జూన్ 19 ప్రభాతవార్త గ్రామాలలో నిరుపేదలు, ఇంటి స్థలం లేని వారు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని , అర్హులందరికి ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందని ఇంచార్జ్ తహసీల్దార్ శోభ అన్నారు ,.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఇన్ఛార్జి తహసిల్దార్ శోభ మాట్లాడుతూ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు కొత్త మార్గదర్శకాలు విడుదల చేయడం జరిగిందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ,పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు మూడు సెంట్లు చొప్పున స్థలం మంజూరు చేయడం జరుగుతుందన్నారు . 21 గ్రామాల్లో రీ సర్వే చేపట్టడం జరిగిందన్నారు .అలాగే కొత్త రేషన్ కార్డులకు సంబంధించి 2 వేల మంది కొత్తగా నమోదు చేసుకోవడం జరిగిందని జూలై మొదటి వారంలో అందజేస్తున్నట్లు తెలిపారు. ఏ పి ఎం కృష్ణవేణి .వ్యవసాయ శాఖ అధికారి కిరణ్ కుమార్ .జడ్పిటిసి గార తవుడు ,వైస్ ఎంపీపీ గెద్ద దమయంతి , ఎంపీడీవో బి .కళ్యాణి ,సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# మిలియకంచుర్రులో 'పొలం పిలుస్తోంది'

పాచిపెంట జూన్ 19, ప్రభాతవార్త ; చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని 90 రాయితీపై గిరిజనులకు విత్తనాలు అందిస్తున్నామని గిరిజన రైతులు ఈ రాయితీలను సద్వినియోగం చేసుకొని చిరుధాన్యాల విస్తీర్ణాన్ని దిగుబడులను పెంచాలని వ్యవసాయ అధికారి కె తిరుపతిరావు కోరారు. మండలంలోని మిలియా కంచూరు గ్రామంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ గిరిజన రైతులు పోడు మొక్కజొన్న సాగులో మొక్కజొన్నను సాగును చేపట్టడమెలా వద్దని ఎకరానికి కనీసం 5000 ఆదాయం కూడా రావట్లేదని గిరిజన రైతులే తెలియజేస్తున్నారని ఈ సంవత్సరం నుండి పోడి పంట కు కేజీ 49 రూపాయిల వరకు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని ఎలాంటి సాగు ఖర్చులు లేని చిరుధాన్యాల ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. చిరుధాన్యాలను జీవామృతాలను ఉపయోగించి సాగు చేసినట్లయితే దిగుబడులు మరింతగా పెరుగుతాయని మొక్కజొన్న సాగు ద్వారా రసాయన ఎరువులను పోడు భూమిలో వేయడం వలన పోడు వ్యవసాయం తొందరగా నిస్సారం అవుతుందని కాబట్టి గిరిజన సాంప్రదాయ పంటల ద్వారా రైతులు అధిక ఆదాయాన్ని పొందాలని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అనిల్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు అలవాటైతే యువత జీవితం నాశనం : టౌన్ సీఐ

సాలూరు,జూన్ 19 ప్రభాతవార్త : సాలూరు పట్టణ గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో గురువారం ఉదయం ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో 18వ జాతీయ సభల సందర్భంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా సెమినార్ నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథిగా టౌన్ సీఐ అప్పల నాయుడు హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ ఒక బీడ పురుగు లాంటిదని దానికి అలవాటు అయితే జీవితం నాశనం అవుతుందన్నారు. అలాగే బెట్టింగ్ యాప్ ల వల్ల ఎక్కువగా విద్యార్థు లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.అంతేకాకుండా వీటిని వ్యతిరేకించాలంటే యువతకే సాధ్యమని అలాగే ఏ చదువుకు నాన్ను కాకుండా ఎంత జ్ఞానం సంపాదించుకున్నవే ముఖ్యమని సీఐ పలు సలహాలు సూచనలు చేసారు.ప్రిన్సిపల్ సత్యవతి, తిరుపతిరావు, ఎస్ఎఫ్ఐ వల్లి, శరత్,ధనుంజయ్,శంకర్, వేణు ఉదయ్,ఎలిషా,తదితరులు పాల్గొన్నారు.

# యోగాను ప్రపంచం అనుసరిస్తోంది : మంత్రి 'కొండపల్లి'

విజయనగరం, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి ;భారతీయుల వారసత్వ, సాంస్కృతిక సంపదైన యోగాను నేడు యావత్ ప్రపంచం అనుసరిస్తోందని, తద్వారా సమగ్రమైన, ప్రశాంతమైన, సంతృప్తికరమైన జీవనశైలి వైపు పయనించే అవకాశం ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం విజయనగరం జిల్లా గంట్యాడ మండలం తాటిపూడి జలాశయం వద్ద జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగా సాధన భాగం కావాలని సూచించారు. భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద యోగాను విశ్వవ్యాప్తం చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడికి దక్కుతుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నిజజీవితంలో యోగాను భాగంగా చేసుకొని క్రమబద్ధమైన జీవనాన్ని అలవరుచుకోవటం ద్వారా ఒత్తిడికి దూరంగా ఉంటున్నారని, యోగాను ఆచరించటం వల్ల కలిగే ప్రయోజనానికి ముఖ్యమంత్రి ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. విద్యార్థు లు వారి జీవనంలో యోగాను భాగం చేసుకోవాలని మంత్రి సూచించారు, సామాన్యులు సైతం యోగాను ఆచరించటం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని మంత్రి తెలియజేశారు. యోగాకు ప్రపంచస్థాయిలో ప్రత్యేక స్థానముందని,భవిష్యత్తు బాగుండాలంటే యోగాను జీవితంలో అంతర్భాగం చేసుకోవాలని సూచించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించి అన్ని రంగాల్లో ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలి నుండి రక్షణ పొందేందుకు, ఆరోగ్యమయ జీవితానికి యోగా మంచి సాధనమన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర 2025 ను రాష్ట్రప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందన్నారు. 974 కి.మీల సుదీర్ఘ సముద్రతీరం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం సముద్రతీరంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించటం ద్వారా అంతర్జాతీయ స్థాయి గుర్తింపు రావటం ఖాయమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వివరించారు. యోగా పై ప్రజలలో విస్తృత అవగాన కల్పించేందుకు జిల్లా లో ప్రముఖ పర్యాటక కేంద్రాలు,ఆధ్యాత్మిక కేంద్రాల్లో విజయవంతం గా పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.

# 'యోగాంధ్ర'ను విజయవంతం చేయాలి: అశోకగజపతిరాజు

విజయనగరం, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసేందుకు అన్ని స్థాయిల నాయకులు శక్తి వంచన లేకుండా కృషిచేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా జిల్లాకు వచ్చిన తూర్పు గోదావరి జిల్లా అనపర్తి శాసనసభ్యులు నల్లమల్లి రామకృష్ణారెడ్డి, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుతో గురువారంసమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి మధ్య యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ కోసం చేపడుతున్న చర్యలు, తెసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చ జరిగింది. కేంద్ర మాజీ మంత్రిగా, సీనియర్ రాజకీయవేత్తగా తనకున్న అనుభవాలను అశోక గజపతిరాజు ఈ సందర్భంగా పలు సూచనలు చేసారు.ఈ సమావేశంలో విజయనగరం శాసనసభ్యులు అతిధి విజయలక్ష్మి గజపతిరాజు కూడా పాల్గొన్నారు.

# అశోక్ రిసార్ట్స్‌లో పిసిసి చీఫ్ షర్మిల బస

శృంగవరపుకోట, జూన్ 19 ప్రభాతవార్త ;రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న జిల్లాల విస్తృత స్థాయి సమావేశాల్లో భాగంగా ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి బుధవారం మండలంలోని భవానీనగర్ అశోక్ రిసార్ట్స్ లో బస చేశారు.ముందుగా అల్లూరి సీతారామరాజు జిల్లా(అరుకు)లో పార్టీ విస్తృత స్థాయి కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆమె రాత్రి అశోక్ రిసార్ట్స్ లో బస చేశారు. గురువారం ఉదయం విజయనగరం జిల్లా కేంద్రంలో జరిగిన పార్టీ విస్తృత స్థాయిసమావేశం కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్ళారు.ఈకార్యక్రమంలో బాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎస్.కోట మండలానికి చెందిన గడి బంగారు నాయుడు ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను ఉపాధ్యక్షుడు బంగారు నాయుడు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో పలువురు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ రోడ్డును బాగు చేద్దాం: ఎమ్మెల్యే బేబీనాయన

బొబ్బిలి. జూన్ 19 ప్రభాతవార్త ; గత ప్రభుత్వం రిపేర్లు చేపట్టిన రోడ్ల పరిస్థితిపరిస్థితి అధ్వానంగా దీంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు అన్నారు.





గురువారం ఆయన ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రాజా కాలేజ్, ఫూల్ బాగ్ జంక్షన్ వరకు రోడ్డును పరిశీలించారు. బొబ్బిలి పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రాజా కాలేజ్, ఫూల్ బాగ్ జంక్షన్ వరకు రోడ్డు పలుచోట్ల గుంతలు ఏర్పడి ప్రజలకు ఇబ్బంది కలుగుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం పట్టణ చైర్మన్ రాంబర్కి శరత్ ,మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మితో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు..ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడి తక్షణమే మరమ్మతులకు కావలసిన ప్రతిపాదన తయారుచేసి, పనులను చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఎస్ వరలక్ష్మికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

శృంగవరపుకోట,జూన్ 19 ప్రభాతవార్త ; మండలంలోని ముషిడిపల్లి పంచాయతీ చిన ఖండేపల్లి శ్రీసత్య సాయి దివ్యామృతం ఆధ్వర్యంలో మామిడిపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరమునకు విశేష స్పందన లభించింది.వైద్య శిబిరంలో కంటి పరీక్షలు,దంత పరీక్షలు,క్యాన్సర్ స్క్రీనింగ్, కీళ్ల ఎముకలకు సంబంధించిన పరీక్షలు జనరల్ వైద్య సేవలను అందించారు.మొత్తం 126 మంది వివిధ రకాల వ్యాధుల కొరకు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారని వీరిలో 28 మందికి కళ్లద్దాలను పంపిణీ చేశారు జనరల్ సర్జన్,జనరల్ మెడిసిన్, ఆర్థోపెటిక్ గైనకాలజీ ఆర్థ్మాలజీ, పీడియాటరీ, డెంటల్ మరియు జనరల్ తదితర విభాగాల డాక్టర్లు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గంగా భవానీ పలువురు ప్రజాప్రతినిధులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గణితం ఎక్స్పోజర్ విజిట్‌కు బంగారయ్య మాస్టారు ఎంపిక

నెల్లిమర్ల, జూన్ 19, ప్రభాతవార్త.. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం గుడిపల్లి దగ్గరలో ఉన్న "అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్( ఏఐఎఫ్ )"కి విజయనగరం జిల్లా నుండి గణితం సబ్జెక్ట్ కు సంబంధించి "ఎక్స్పోజర్ విజిట్ "కి జరజాపుపేట ఉన్నత పాఠశాల మాస్టారు బంగారయ్య ఎంపికయ్యారు .జూన్16 నుండి 18 వరకు 3రోజులపాటు జరిగిన



ఈ కార్యక్రమానికి రాష్ట్రం నుండి 60 మంది మ్యాథ్స్,సైన్స్ ఉపాధ్యాయులను ఎస్ సి ఈ ఆర్ టి ఎంపిక చేయగా అందులో జిల్లా నుంచి బంగారయ్య ఒక్కరు మాత్రమే ఎంపికయ్యా రు. 3రోజులు పాటు గణితం పై ఏఐఎఫ్ లో ఉన్న వివిధ లేబ్రెటరీలలో డిఫికల్టీ టాపిక్ ల పై ఎక్స్పోజర్ విజిట్ చేస్తూ "హ్యాండ్స్ ఆన్ ఫీల్ "తో కృత్యాలు చేసి డిస్ప్లే చేయడం, "మేక్ యువర్ ఓన్ ల్యాబ్ "లు ఏర్పాటు చేయడం పై పలు గణిత అంశాలును తయారుచేసి బంగారయ్య మాస్టారు ప్రదర్శించారు. కార్యక్రమం ముగింపు రోజున బుధవారం అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నుండి సర్టిఫికెట్, ఏఐఎఫ్ బ్యాడ్జి లను బంగారయ్య అందుకున్నారు .మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠ్యపుస్తకాలు లో జరుగుతున్న చేర్పులు,మార్పులను దృష్టిలో పెట్టుకొని గణితంలో వినూత్న బోధనను ఐ సి టి, టి ఎల్ ఎం లతో అందించడం ద్వారా విద్యార్థులలో ఆసక్తిని పెంపొందించి వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా ఇటువంటి ట్రైనింగ్ లు , ఎక్స్పోజర్ విజిట్లు చాలా ఉపయోగపడతాయని బంగారయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా బంగారయ్య మాస్టార్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయిని కామేశ్వరి, సహోపాధ్యాయులు అభినందించారు.

# 'బోయిన'ను పరామర్శించిన ఎమ్మెల్యేలు

కోటబొమ్మాళి, జూన్ 19 ప్రభాతవార్త ; పారిశ్రామికవేత్త, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కళింగ కోమటి సంఘం అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్‌ల మాతృమూర్తి పరమపదించడం పట్ల , వారి కుటుంబాన్ని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ లు పరామర్శించారు. గురువారం కోటబొమ్మాళి లో బోయిన గోవిందరాజులు నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష ఇటీవల దివంగతులైన ప్రేమకుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి.. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణమూర్తి మాట్లాడుతూ.. శ్రీకాకుళం జిల్లాలో బోయిన కుటుంబానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. అనంతరం బోయిన గోవిందరాజులుతోపాటు ఆయన కుటుంబ సభ్యుల వద్ద విచారం వ్యక్తం చేస్తూ.. వారిని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పలాస ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, పలాస టిడిపి నేత శాసనపురి మురళి తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

# విశాఖలోని 'యోగాంధ్ర'తో ప్రపంచ రికార్డు: ఎమ్మెల్యే కళా వెంకట్రావు

చీపురుపల్లి ప్రభాతవార్త జూన్ 19. విశాఖపట్నంలో నిర్వహించనున్న యోగేంద్ర కార్యక్రమం ప్రపంచ రికార్డుని సృష్టించనున్నదని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. గురువారం నాడు చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో గుజరాత్ రాష్ట్రంలో కోటి మందితో నిర్వహించిన యోగా కార్యక్రమానికి దీటుగా ప్రస్తుతం యోగాంధ్రా



కార్యక్రమం రెండు కోట్ల జనాభాతో విశాఖపట్నం నిర్వహించడం ఈ కార్యక్రమం ప్రపంచస్థాయిలో పికాద సృష్టించనున్నదని ఈ సందర్భంగా కళా వెంకట రావు వివరించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూటమి పాలకుల నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.యోగా కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేసేలాగా అందరూ కూటమి నాయకులు , తెలుగుదేశం కార్యకర్తలు జనసేన కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు అందరూ కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు .భారతదేశంలో పుట్టే యోగ ప్రపంచం మొత్తం ఆవిష్కరించుతుందని ఇది మన భారతదేశ ఘనత అని ఆయన కొనియాడారు. యోగ ఆంధ్ర లో భాగంగా చంద్రబాబు నాయుడు 21వ తేదీన శ్రీకారం చుట్టి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ఆహ్వానించి విశాఖ కార్యక్రమంలో భాగస్వాములు చేయడం ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందని ఎమ్మెల్యే కళా వెంకట్రావు అన్నారు. యోగాలో ప్రాణ శక్తి ఉందని యోగా చేయటం వలన మందులను పక్కన పెట్టే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి రోగాలను దూరం చేసుకోవాలని ఆయన కోరారు .యోగ శరీరంలో ఉన్న కల్మషాలను మరియు దృష్టిలోపాలను షుగర్ మరియు బిపి అనేకమైన రోగాలను దూరం చేస్తుందని గతంలో సూరత్ లో కోటి మందితో యోగ కార్యక్రమం చేశారని ఇప్పుడు రెండు కోట్లకు పైచిలుకే రిజిస్ట్రేషన్ ఆంధ్రాలో అయ్యాయని ఇది ఒక ప్రపంచ రికార్డు గా పరిగణిస్తున్నామని అన్నారు ఈ ఘనత కేవలం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడుకే ఇది దక్కుతుందని ఎమ్మెల్యే కళా వెంకట్రావు గారు పత్రిక ప్రకటనలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# నిషేధిత గ్లైఫోసెట్ విక్రయాలపై కఠిన చర్యలు: ఎఒ భారతి

## 'వార్త' ప్రభావం



మక్కువ జూన్ 19 ప్రభాతవార్త: మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారిణి చింతల భారతి మండలంలో గల పురుగుమందులు, విత్తనాలు, ఎరువుల దుకాణ దారులతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 18వ తేదీన "వార్త" దినపత్రికలో "యదేచ్ఛగా నిషేధిత గడ్డి మందు విక్రయాలు?" పేరిట వెలువడిన కథనానికి ఆమె స్పందిస్తూ దుకాణదారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గడ్డి మందును, విత్తనాలను గ్రామస్థాయిలో గాని, మండల స్థాయిలో గాని అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని దుకాణదారులకు హెచ్చరించారు. దుకాణదారులు తప్పనిసరిగా దుకాణాల వద్ద ధరల పట్టిని ఉంచాలని, రైతులు తీసుకున్నటువంటి ఎరువులు గాని, పురుగుమందులకు గాని, విత్తనాలు గాని తప్పనిసరిగా బిల్లులు ఇవ్వవలసిందిగా ఆదేశించారు. ఎరువులను, విత్తనాలను రైతుల భూమి ఆధారంగానే ఇవ్వాలని సూచించారు.అనధికారికంగా అధిక మొత్తంలో ఎరువులు విత్తనాలు అధిక మొత్తంలో ఇచ్చినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని దుకాణదారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి: ఎమ్డీఒ ఉమామహేశ్వరి

కురుపాం, జూన్ 19 ప్రభాతవార్త ; కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఉమామహేశ్వరి ఉన్నారు గురువారం మండలంలో మరుపల్లి పంచాయతీ లో జరిగిన పీఎం జుగా గ్రామ సదస్సు కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరు చదువుకోవాలి అప్పుడే గ్రామ అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో నాని, మెడికల్ సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శులు ఇతర శాఖల సిబ్బంది పాల్గున్నారు.

# జిందాల్ మోసం .. అంటూ భూనిర్వాసితుల పోరాటం

## -ప్రజాప్రతినిధులకు వినతుల అందజేత

శృంగవరపుకోట,జూన్ 19 ప్రభాతవార్త ; మండలంలోని బొడ్డవర ప్రాంతంలో పరిశ్రమను ఏర్పాటు చేయకుండా భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండా జిందాల్ సంస్థ చేస్తున్న ఎత్తు గడలు, మోసంపై ఆ ప్రాంతంలో భూములు కోల్పోయిన నిర్వాసితులు పోరాటానికి దిగారు.ఈమేరకు నిర్వాసితులు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి,మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు,డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ లకు వినతిపత్రాలను అందజేయడానికి వెళ్ళారు. అయితే వాళ్ళు అందుబాటులో లేకపోవడంతో వారితో ఫోన్లో మాట్లాడారు.సమస్యల పరిష్కారానికి మాకు మద్దతుగా నిలవాలని నిర్వాసితులు కోరారు.సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని వారు తెలియజేసినట్లు తెలుస్తుంది.అదేవిధంగా నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ,సీపీఐ రాష్ట్ర నాయకులు పి.కామేశ్వరరావు,సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ,మద్దిల రమణ, రైతు సంగం నాయకులు చల్లా జగన్ తదితర నాయకులకు కూడా నిర్వాసితులు వినతిపత్రం అందజేశారు.మీసమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని పోరాటానికి మద్దతు ఇస్తామని వారు నిర్వాసితులకు తెలియజేసినట్లు సమాచారం.ఈకార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి, ఎంపీపీ సోమేశ్వరరావు బొడ్డవర,ముషిడిపల్లి, కిల్తపాలెం భూనిర్వాసితులు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 3 గ్రామాలు నాటు సారా రహిత గ్రామాలు: ఎక్సయిజ్ సిఐ శ్రీనివాసరావు

కురుపాం, జూన్ 19,ప్రభాతవార్త ; నవోదయ 2.0.కార్యక్రమంలో భాగంగా నాసారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాడమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు కురుపాం ఎక్సైజ్, ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం కురుపాం ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో గల గుమ్మలక్ష్మీపురం మండలంలో బొద్దిడి , శ్రీ రంగ పాడు ,లాడ గ్రామాలను నవోదయం 2.0 కార్యక్రమానికి సంబంధించిన గ్రామ స్థాయి సమావేశము నిర్వహించినట్లు తెలిపారు. పై మూడు గ్రామాలను నాటు సారా రహిత, నాటు సారా లేని గ్రీన్ గ్రామములుగా దత్తత అధికారి సి ఎచ్, సింహాద్రి, విజయనగరం ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ డిక్లేర్ చేసి తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, విర్వో లు, మహిళ సంఘాల ప్రతినిధులు, ఫారెస్ట్ అధికారులు,పంచాయతీ సెక్రటరీలు, యువత పాల్గున్నట్లు తెలిపారు.

# 'ప్రతిఒక్కరూ కర్మ యోగ విశిష్టతను తెలుసుకోవాలి'

గరివిడి జూన్,19 ప్రభాత వార్త ; ప్రతీ ఒక్కరు కర్మ యోగ విశిష్టతను , త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలని త్రైత సిద్ధాంత ప్రబోధక సేవా సభ్యులు,హిందూ జ్ఞాన వేదిక బొద్దాం కమిటీ అధ్యక్షుడు రామునాయుడు అన్నారు. భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుందని ఆయన పేర్కొన్నారు. మండలం లోని దేవాడ, నడిపేనపేట గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత పై ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నామని ఆయన అన్నారు.త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితిప్రతినిధులు హిందూ జ్ఞాన వేదిక సభ్యులు సూరపనాయుడు, అప్పలరాజు , మద్దిరాజు, పూర్ణ , ఈశ్వరమ్మ , రమణమ్మ పాల్గొన్నారు.

# పాఠశాలలో మరుగు మరమ్మతులకు నిధుల మంజూరు

చీపురుపల్లి,జూన్ 19 ప్రభాతవార్త; చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల మరమ్మతు కొరకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని చీపురుపల్లి మండల ప్రత్యేక అధికారి డి ఎల్ డి ఓ హేమ సుందరరావు హామీ ఇచ్చారు గురువారం నాడు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఈనెల 21 శనివారం 11



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ మన రాష్ట్రం విశాఖపట్నం నికి రాబోతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగ దినోత్సవంలో మండలానికి చెందిన అన్ని గ్రామ సచివాలయాల నుంచి స్థానిక పట్టణంలో ఉన్నా బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. ఈ.ఓ.పి.ఆర్.డి మండల ఇన్చార్జ్ ఎంపీడీవో ఐ.సురేష్,మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎమ్.బూసి నాయుడు,ఏ.ఓ ప్రవీణ్, పాఠశాల సిబ్బంది హెల్త్ ఎడ్యుకేషన్ పి.స్వరూప్,కె.మురళి, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ జి.నరేష్ పాల్గొన్నారు

# జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: సిఐటియు పిలుపు

కురుపాం, జూన్ 19 ప్రభాతవార్త ; జులై 9 న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి. వి. రమణ కోరారు.గురువారం కురుపాం మండల కేంద్రంలో ..సిఐటియు.. ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులతో సదస్సు పి సరళ కుమారి అధ్యక్షతన నిర్వహించారు.

20-6Pg7exHNWMJQE.qxd:20-6Pg7exHNWMJQE.qxd 1/1/02 7:39 AM Page 1



# జస్టిస్ వర్మ ఇంట్లో కరెన్సీ కట్టలు నిజమే



## నివేదిక సమర్పించిన ముగ్గురు జడ్జిల కమిటీ

## సిజెఐ ఆరోపణలు నిజమేనన్న నివేదిక

## విధులనుంచి వర్మ తొలగింపునకు దొరికిన ఆధారాలు చాలని వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 19:** జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నిర్ధారించింది. ఆయన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వేళ అధికారిక నివాసంలో పెద్ద సంఖ్యలో కాలిపోయిన నోట్ల కట్టలను గుర్తించారు. దీనిపై ప్యానెల్ తాజాగా 60 పేజీల నివేదిక ఇచ్చింది. ఇందులో 30 తుగ్లక్ క్రిసెంట్ రోడ్‌లోని న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో నోట్ల కట్టలను గుర్తించడం వాస్తవమేనని పేర్కొంది. ఆ సొమ్ములున్న స్టోరూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్‌వర్మ లేదా అతని కుటుంబసభ్యుల ఆధీనంలోనే ఉందని అభిప్రాయపడింది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు వెల్లడించింది. అగ్నిప్రమాదంలో దగ్ధమైన నోట్లను మార్చి 15వ తేదీ తెల్లవారుజామున అక్కడి నుంచి తొలగించడమే బలమైన సాక్ష్యమని వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటంబ సభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు, లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. తమకు లభించిన ఎలక్ట్రానిక్, ప్రత్యక్ష ఆధారాలను దృష్టిలో ఉంచుకుని సిజెఐ ఆరోపణలు నిజమేనని తేలుతోందని నివేదిక పేర్కొంది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని అభిప్రాయపడింది. జస్టిస్ వర్మపై దర్యాప్తులో భాగంగా 10 రోజుల పాటు 55 మంది సాక్షులను విచారించారు. వారి వాంగ్మూలాలను వీడియోలో చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఓ సాక్షి మాట్లాడుతూ 'నేను ఆ గదిలోకి వెళ్లాను. అక్కడ కుడివైపు నేలపై రూ.500 నోట్ల కట్టలు భారీగా పడున్నాయి. షాకైపోయాను. నా జీవితంలో నేలపై అంత మొత్తం సొమ్ము పడి ఉండటానిన చూడలేదు' అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో జస్టిస్ వర్మ కుమార్తె దియా, ఆయన ప్రైవేట్ కార్యదర్శి రాజేందర్‌సింగ్ కార్కి తదితరులను కూడా ప్యానెల్ విచారించింది. అగ్నిమాపక సిబ్బంది తమ నివేదికలో నోట్ల వివరాలు నమోదు చేయకుండా రాజేందర్‌సింగ్ అడ్డుకొన్నట్లు తెలిసింది. కానీ, ఆ ఆరోపణలను ఆయన తిరస్కరించారు.

ఈయేడాది మార్చి14న ఢిల్లీలోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించవద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఇది నిజమేనని ధృవీకరించిన త్రిసభ్య కమిటీ సంబంధిత నివేదికను సుప్రీం కోర్టుకు అందించింది.




# దెబ్బతిన్న బ్లాక్ బాక్స్

## డేటా విశ్లేషణ కోసం విదేశాలకు తరలింపు

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం కేసు

**న్యూఢిల్లీ, జూన్19:** గుజరాత్‌లో ఇటీవల జరిగిన ఘోర విమాన ప్రమాదం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన ఎయిరిండియా విమానం కొద్దిసేపటికే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ విమానానికి సంబంధించిన అత్యంత కీలకమైన బ్లాక్‌బాక్స్ ప్రమాదంలో దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అందులోని డేటాను విశ్లేషించేందుకు దాన్ని విదేశాలకు పంపించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఈ సమాచారాన్ని అధికార వర్గాలు తెలిపినట్లు పలు మీడియాల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి. ప్రమాదం అనంతరం స్థానిక బిజె వైద్య కళాశాల భవనంపై నుంచి అధికారులు దీన్ని స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ప్రమాద సమయంలో అది దెబ్బతిన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. దీంతో దాని నుంచి మెరుగైన సమాచారం రాబట్టేందుకు అమెరికాలోని వాషింగ్టన్ డిసిలోని జాతీయ రవాణా భద్రతా బోర్డుకు పంపే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. యూఎస్‌కు పంపే సమయంలో ప్రొటోకాల్స్ పాటించడంతో పాటు భారత్‌కు చెందిన అధికారుల బృందం కూడా బ్లాక్‌బాక్స్‌తో పాటు వెళుతుందని తెలిపారు. దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

ఈ నెల 12న లండన్ వెళ్లేం దుకు అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన విమానం గాల్లోకిఎగిరిన వెంటనే ఓ మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో 241 మంది ప్రయాణ ికులతో సహా మొత్తం 270 మంది ప్రాణాలు కోల్పోయారు. విమాన ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు బ్లాక్‌బాక్స్‌లోని సమాచారం కీలకం. దీని నుంచి సమాచారం రాబట్టేందుకు నిపుణులు నిమగ్నమయ్యారు.



## ఆస్పత్రినుంచి సోనియా డిశ్చార్జ్

**న్యూఢిల్లీ, జూన్ 19:** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆమె ఈ నెల 15న ఢిల్లీలోని సర్‌గంగారామ్ అస్పత్రిలో చేరిన విషయం విదితమే. నాలుగు రోజులుగా చికిత్స పొందిన సోనియాగాంధీ ఆరోగ్యం మెరుగుపడటంతో గురువారం డిశ్చార్జి అయ్యారు. ప్రస్తుతం సోనియాగాంధీ ఆరోగ్యం నిలకడగా ఉందని, డిశ్చార్జి చేసినట్లు ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు. కాగా, ఉదర సంబంధిత సమస్యలతో సోనియాగాంధీ ఆదివారం రాత్రి ఢిల్లీలోని ఆస్పత్రిలో చేరారు. ఈ నెల 9న ఇదే ఆస్పత్రిలో సోనియా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న సోనియా గాంధీకి వైద్యులు చికిత్స అందించారు.

# బిన్‌లాడెన్‌ను అప్పుడే మరచిపోయారా?

## మునీర్‌కు డొనాల్డ్ ట్రంప్ విందుపై శశిథరూర్



**న్యూఢిల్లీ, జూన్ 19:** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్‌కు డొనాల్డ్ ట్రంప్ విందు ఇవ్వడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒసామా బిన్‌లాడెన్‌కు ఆశ్రయం కల్పించడంలో పాక్ పాత్రను అమెరికా మరచిపోకూడదన్నారు. 'వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై దాడిలో ప్రధాన సూత్రధారి ఒసామా బిన్ లాడెన్ ఎపిసోడ్‌ను పాక్ బృందాన్ని కలిసిన కొంతమంది చట్టసభ సభ్యులు మరచిపోయినప్పటికీ అమెరికా ప్రజలు మాత్రం అంత తొందరగా మరిచిపోలేరు. ఇటువంటి వ్యక్తి దొరికేవరకు.. ఓ ఆర్మీ క్యాంపుదగ్గర పాక్ దాచిపెట్టిన విషయాన్ని అమెరికన్లు అంత తొందరగా మరచిపోరు' అని శశిథరూర్ పేర్కొన్నారు. ఉగ్రవాదులకు శిక్షణాపరంగా, ఆర్థికంగా మద్దతు ఇవ్వకూడదనే విషయాన్ని పాకిస్థాన్‌కు అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా హెచ్చరించి ఉంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు.

**భిన్నాభిప్రాయాలు నిజమే : థరూర్**

కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో కొందరితో తనకు భిన్నాభిప్రాయాలు ఉన్న మాట వాస్తవమేనని ఆ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ అంగీకరించారు. అయితే, వాటిని పార్టీ అంతర్గత సమావేశంలోనే చర్చిస్తానని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన ఓ అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహించిన థరూర్.. ప్రధాని మోడీని కలిసిన సందర్భంలో పర్యటన గురించి తప్ప వేరే విషయాలేవీ చర్చించలేదని స్పష్టం చేశారు.

# ప్రమాద బాధితకుటుంబాలకు క్షమాపణలు చెపుతున్నా!

## టాటాచరిత్రలోనే ఇలాంటి ప్రమాదం జరగలేదు..

## ఎయిరిండియా చైర్మన్, టాటా అధినేత చంద్రశేఖరన్



**న్యూఢిల్లీ,జూన్ 19:** అహ్మదాబాద్‌లో గత గురువారం ఎయిరిండియా విమానం కుప్పకూలిన దురదృష్టకర సంఘటనపై టాటా సన్స్, ఎయిరిండియా చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘోర ప్రమాదంలో 279 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయనదిగ్భ్రాంతి వ్యక్తంచేస్తూ, బాధిత కుటుంబాలకు హృదయపూర్వక క్షమాపణలు తెలిపారు. లండన్‌కు బయల్దేరిన డ్రీమ్‌లైనర్ ఏఐ171 విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాల్లోనే ఒక భవనంపై కూలిపోయిన విషయం తెలిసిందే. టాటా సంస్థ నడిపే విమానయాన సంస్థలో ఈ ప్రమాదం జరిగినందుకు తీవ్రంగా చింతిస్తున్నాను. ఈ సమయంలో బాధిత కుటుంబాలకు అండగాఉంటాం. వారికి అవసరమైన సాయాన్ని అందించేందుకు కంపెనీ కట్టుబడి ఉంది. ఈ ఘటనకుగానూ బాధిత కుటుంబాలకు హృదయపూర్వకంగా క్షమాపణలు చెబుతున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని చంద్రశేఖరన్ తెలిపారు. ప్రాథమిక స్థాయి విచారణ ఫలితాలు వెలువడటానికి సుమారు ఒక నెల సమయం పట్టవచ్చని ఆయన అంచనా వేశారు. విమానం అత్యంత భద్రతా ప్రమాణాలతోనే కార్యకలాపాలు సాగిస్తోందని, ఇటీవలే నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి సాంకేతిక లోపాలు బయటపడలేదని ఆయన వివరించారు. ప్రమాదానికి గురైన ఏఐ171 విమానానికి మంచి సేఫ్టీ రికార్డు ఉందని చంద్రశేఖరన్ తెలిపారు. విమానం కుడివైపున ఉన్న ఇంజిన్‌ను మూడు నెలల క్రితమే, అంటే 2025 మార్చి నెలలో ఓవర్‌హాలింగ్ సమయంలో అమర్చాం. ఎడమవైపు ఇంజిన్‌కు చివరిసారిగా 2023 జూన్‌లో నిర్వహణ పనులు చేపట్టారు. తదుపరి షెడ్యూల్ ప్రకారం దానికి 2025 డిసెంబర్‌లో నిర్వహణ చేపట్టాల్సి ఉందని ఆయన వివరించారు. అంతేకాకుండా విమానాన్ని నడిపిన పైలట్లు కూడా అత్యంత అనుభవజ్ఞులని ఆయన స్పష్టం చేశారు.

# స్టూడెంట్ వీసా జారీ ప్రక్రియ షురూ

## అయితే సోషల్ మీడియా వెట్టింగ్ తప్పదు!

**వాషింగ్టన్,జూన్ 19:** అమెరికాలో ఉన్నతవిద్యను అభ్యసించాలనుకునే విదేశీ విద్యార్థులకు కీలక అప్‌డేట్. గత కొంతకాలంగా తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్ ప్రక్రియను డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది. అయితే, ఈసారి వీసా దరఖాస్తులతో పాటు దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలను తప్పనిసరిగా పరిశీలించనున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇందుకోసం కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనపై విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ, ఈ సోషల్ మీడియా తనిఖీ ద్వారా మా దేశంలోకి ప్రవేశించే ప్రతి వ్యక్తిని సమగ్రంగా పరిశీలించడానికి వీలుకలుగుతుంది. వీసా కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను యూఎస్ కాన్సులర్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ప్రొఫైళ్ల ప్రైవసీ సెట్టింగ్స్‌ను పబ్లిక్‌గా మార్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ఏడాది మే నెలాఖరునుంచి ప్రపంచవ్యాప్తంగాఉన్న అమెరికా రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లలో కొత్తగా విద్యార్థి వీసాలకు దరఖాస్తు చేసుకునే వారి ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. వీసా జారీ ప్రక్రియలో భాగంగా సోషల్ మీడియా ఖాతాల పరిశీలనకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నందునే ఈ విరామం తీసుకున్నామని అప్పట్లో విదేశాంగ శాఖ పేర్కొంది. తాజాగా ఈ సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేస్తూ వీసా అపాయింట్‌మెంట్ల ప్రక్రియను పునరుద్ధరించింది. సోషల్ మీడియా వెట్టింగ్ అంటే వీసా కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తులకు అనుమతి ఇవ్వవచ్చా లేదా అనే విషయాన్ని అంచనా వేయడానికి వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను, ముఖ్యంగా సోషల్ మీడియా పోస్టులను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయడం. ఉదాహరణకు ఒక విద్యార్థి తన సోషల్ మీడియా ఖాతాలో పాలస్తీనా జెండాను పోస్ట్ చేసినట్లు గుర్తిస్తే, ఆ వ్యక్తిని మరింతలోతుగా పరిశీలిస్తారు. వారి వల్ల అమెరికా దేశ భద్రతకు ఎలాంటి ముప్పు లేదని నిర్ధారించుకున్న తర్వాతే ఆ విద్యార్థికి దేశంలోని విద్యాసంస్థల్లో చదువుకునేందుకు అనుమతిస్తూ స్టూడెంట్ వీసా మంజూరు చేస్తారు. ఈ ప్రక్రియ ద్వారా దేశ భద్రతకు ప్రాధాన్యతనిస్తూనే, అర్హులైన విద్యార్థులకు అవకాశం కల్పించాలని అమెరికా ప్రభుత్వం భావిస్తోంది.

## కెంపెగౌడ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు

**బెంగళూరు,జూన్ 19:** బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో బాంబు బెదిరింపు తీవ్ర కలకలం సృష్టించింది. గుర్తుతెలియని వ్యక్తి నుంచి వచ్చిన ఓ ఈమెయిల్ సందేశంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, ఎయిర్‌పోర్ట్ అంతటా విస్తృత తనిఖీలు చేపట్టారు. వివరాల్లోకి వెళితే, బుధవారం రాత్రి విమానాశ్రయ భద్రతా విభాగానికి ఒక ఈమెయిల్ అందింది. అందులో, తాను ఒక ఉగ్రవాదినని పేర్కొన్న దుండగుడు, ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలో రెండు శక్తివంతమైన బాంబులు అమర్చినట్లు తెలిపాడు. అంతేకాకుండా, విమానాశ్రయంలోని టాయిలెట్ పైపులో మరో పేలుడు పరికరాన్ని కూడా పెట్టినట్లు హెచ్చరించాడు. ఈ సమాచారం అందుకున్న వెంటనే భద్రతా అధికారులు అత్యంత వేగంగా స్పందించారు. తక్షణమే బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లనురంగంలోకి దించి, విమానాశ్రయం నలుమూలలా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. గంటల తరబడి సాగిన ఈ ముమ్మర గాలింపు చర్యల్లో ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పద వస్తువులుగానీ లభించలేదు. దీంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం, ఇది కేవలం ఆకతాయిల పనిగా, నకిలీ బెదిరింపుగా అధికారులు నిర్ధారించారు.

# ఆంగ్లంలో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి



## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, జూన్ 19:** విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఎఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్‌షా మాట్లాడారు.

'ఈదేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడేరోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందు కోసం ప్రయత్నం చేయాలి' అని అమిత్‌షా పిలుపునిచ్చారు. మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఎఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

# కర్ణాటక ఇళ్ల పథకాల్లో మైనారిటీ రిజర్వేషన్లు పెంపు



**బెంగళూరు, జూన్ 19:** వివిధ రాష్ట్ర ప్రభుత్వ ఇళ్ల పథకాలకు సంబంధించి మైనారిటీలకు అమలవుతున్న రిజర్వేషన్లను 10 శాతం నుంచి 15 శాతానికి పెంచనున్న ప్రతిపాదనలకు కర్ణాటక మంత్రివర్గం గురువారం ఆమోదం తెలిపింది. ఈ మేరకు మంత్రివర్గ సమావేశం తర్వాత మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హెచ్.కె.పాటిల్ తెలిపారు. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని మైనారిటీల్లో ఇళ్లు లేని వాళ్లలో అసమానతలను దృష్టిలో ఉంచుకుని రిజర్వేజన్ల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుందన్నారు. ముఖ్యంగా కర్ణాటకలోని మైనారిటీలో ముస్లిం జనాభా ఎక్కువగా ఉందని హెచ్.కె.పాటిల్ అన్నారు.

కేంద్ర ప్రభుత్వం మైనారిటీ రిజర్వేషన్లకు సంబంధించి ఇంతకు ముందే మార్గదర్శకాలను జారీ చేందని, అందులో మైనారిటీల కోసం 15 శాతం రిజర్వేషన్లు కల్పించారని, కర్ణాటక ప్రభుత్వం వాటిని అనుసరిస్తున్నదని న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హెచ్.కె. పాటిల్ గుర్తుచేశారు. తమరాష్ట్రంలో మైనారిటీలు ఇళ్ల పథకాల్లో రిజర్వేషన్ కోటా పెంచాలని ఎప్పటి నుంచో కోరుతున్నారని ఆయన అన్నారు,

## దరఖాస్తుచేసిన 15రోజుల్లోనే ఓటరు కార్డు

### ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ జూన్ 19:** ఓటర్ గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం (ఇసి) కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై దరఖాస్తు చేసుకున్న వారికి కేవలం 15 రోజుల్లోనే ఓటర్ ఐడీ కార్డులను అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కొత్త కార్డు లేదా మార్పులు చేర్పులు చేసిన కార్డు పొందడానికి నెల రోజులకు పైగా సమయం పడుతుండగా, ఈ నూతన విధానంతో ఆ జాప్యం తగ్గనుంది.

ఈ కొత్త విధానం ప్రకారం, కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్న వారికి, అలాగే తమ ఓటర్ కార్డులోని వివరాలలో మార్పులు కోరిన వారికి ఇది వర్తిస్తుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. కార్డు తయారీ నుంచి ఓటరు చేతికి అందే వరకు ప్రతి దశను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఇఆర్ఒ) స్థాయి నుంచి పోస్టల్ శాఖ ద్వారా పంపిణీ చేసేంత వరకు రియల్‌టైమ్ ట్రాకింగ్ చేయనున్నట్లు పోల్ అథారిటీ తెలిపింది.

# ఉత్తమ స్కూళ్ల పోటీలో భారత్

## హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక, యుపి నుంచి పోటీపడుతున్న పాఠశాలలు



**లండన్, జూన్19:** ప్రపంచ ఉత్తమ పాఠశాల బహుమతులకు సంబంధించి వివిధ కేటగిరీల్లో తుది పది స్థానాల్లో నిలిచిన విద్యాసంస్థల్లో నాలుగు భారతీయ పాఠశాలలకు చోటు లభించింది. ఈ మేరకు ఉత్తమ ఉపాధ్యాయులను ఆకర్షించడానికి, నిలబెట్టుకోవడానికి సహాయపడేందుకు ఉద్దేశించిన 'విధి నిర్వహణకు ఉత్తమ పాఠశాల' సభ్యత్వం కోసం హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి నాలుగు పాఠశాలలు పోటీదారులుగా నిలిచాయి. ఈ యేడాది అక్టోబరులో ఇందుకు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా విజేతలను ప్రకటిస్తారు. బ్రిటన్ కేంద్రంగా పనిచేసే 'టి4 ఎడ్యుకేషన్' అనే సంస్థ కొవిడ్ మహమ్మారి నేపథ్యంలో తరగతి గదుల్లో, వెలుపల జీవితాలను మార్చుతున్న పాఠశాలలకు ఓ వేదిక సృష్టించడమే లక్ష్యంగా 'ప్రపంచ ఉత్తమ పాఠశాల బహుమతులు' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. సమాజ భాగస్వామ్యం, పర్యావరణ కార్యాచరణ, నవకల్పన, ప్రతికూలతను అధిగమించడం, ఆరోగ్యకర జీవితాలకు మద్దతుగా నిలవడం వంటి 5 విభాగాల్లో ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయనున్నారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉన్న ప్రభుత్వ బాలికల సీనియర్ సెకండరీ స్కూల్ ఆరోగ్యకర జీవితాలకు మద్దతు విభాగంలో, మహారాష్ట్రలోని పుణె సమీపంలో ఖేడ్ తాలూకా జలిందర్ నగర్‌లోని జెడ్పీ స్కూల్, సమాజ భాగస్వామ్యం విభాగంలో, కర్ణాటక రాజధాని బెంగళూరులోని జెపి నగర్ ఎక్యా స్కూల్, నవకల్పన విభాగంలో, కర్ణాటక రాజధాని బెంగళూరులోని జెపి నగర్ ఎక్యా స్కూల్, నవకల్పన విభాగంలో, వారణాసిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పర్యావరణ కార్యాచరణ విభాగంలో తుది పది పోటీదారుల జాబితాలో నిలిచాయి.

వీటితోపాటు కమ్యూనిటీ ఛాయిస్ విభాగంలో ఓ బహుమతి ఉంటుంది. పురస్కారాలకు సంబంధించి 5 విభాగాల్లో తుదిజాబితాలో చోటు సంపాదించిన 50 పాఠశాలలకు కలిపి ఓటింగ్ నిర్వహించి 'సమాజ ఎంపిక' విభాగంలో ఓ పాఠశాలకు పురస్కారం అందిస్తారు. ఇందుకు సంబంధించి ఈ వారంలోనే ఓటింగ్ ప్రక్రియ మొదలవనుంది. మరోవైపు, ఈ పోటీలోని విజేతలు, తుదిజాబితాలో చోటు సంపాదించిన 50 పాఠశాలల ప్రతినిధులను ఈ ఏడాది నవంబరు 15, 16 తేదీల్లో దుబాయ్‌లోని అబుదాబిలో జరిగే ప్రపంచ పాఠశాలల సదస్సుకు ఆహ్వానిస్తారు.

## బలవంతపు బాల్య వివాహం రద్దు కోరుతున్న బాలికకు రక్షణ కల్పించాలి: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, జూన్ 19:** బలవంతపు బాల్య వివాహాన్ని రద్దు చేయాలని కోరుతున్న బాలికకు రక్షణ కల్పించాలని బీహార్ డిజిపి, ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. తమ ప్రాణాలకు ముప్పు ఉందని బాలిక, ఆమె స్నేహితురాలు భయపడుతున్నందున అధికారులు వారికి అందుబాటులో ఉంటూ తగిన సహాయ సహకారాలు అందించాలని జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం తెలిపింది. గత ఏడాది డిసెంబర్ 9న తనకు బలవంతపు వివాహం చేశారని, అప్పటికి తన వయసు పదహారున్నర సంవత్సరాలేనని సుప్రీం కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో బాలిక పేర్కొంది. అప్పటికి పదోతరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్నానని తెలిపారు. చదువు కొనసాగించటానికి అత్తింటివారుతొలుత అంగీకరించినప్పటికీ ఆ తర్వాత సహకరించలేదని, బిడ్డను కనాలని బలవంతం పెట్టారని ఆరోపించారు. పెళ్లికి భారీగా డబ్బు ఖర్చు అయిందని చెబుతూ కాపురం చేయాల్సిందేనంటూ భర్త, అత్తమామలు భయపెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

తనను పుట్టింటికి పంపించడానికి నిరాకరించారని తెలిపారు. సివిల్ కాంట్రాక్టర్ అయిన భర్తకు 32 ఏళ్ల వయసు ఉంటుందని, తమ పుట్టింటి వారు ఆయనకు డబ్బు బకాయి పడటంతో ఈ వివాహం చేశారన్నారు. తనకు చదువుకుని ఉపాధ్యాయ లేదా న్యాయవాద వృత్తిని చేపట్టాలని ఉందని వివరించారు. బాల్య వివాహాన్ని రద్దు చేయడంతో పాటు అందుకు కారణమైన భర్త, అత్తింటివారిని శిక్షించాలని కోరారు. ఆమె పిటిషన్‌ను పరిశీలించిన ధర్మాసనం కేసు విచారణకు అంగీకరించింది. బీహార్ ప్రభుత్వం, ఆమె భర్త, అత్తమామల సమాధానాన్ని జులై 15వ తేదీలోగా తెలియజేయాలని ఆదేశించింది.

పుట్టిన పాపాయికి ఆరు నెలల వరకూ తల్లిపాలే అన్నీ. ఇక ఆ తర్వాత నుంచీ వాళ్లకు పోషకాహారం ఏం ఇవ్వాలి? ఎంత ఇవ్వాలి? ఎన్నో ప్రశ్నలు.. రకరకాల రెడీమేడ్ ఉత్పత్తులూ పెట్టేస్తుంటారు కొందరు తల్లులు. కానీ అవి బుజ్జాయిల



# బుజ్జాయిలకు పోషకాల జావ

ఆరోగ్యానికి మేలు చేయవు. బదులుగా పోషకాల సమ్మేళనం..సూపర్‌ఫుడ్ అయిన రాగిజావను చంటి పిల్లలకు ఇవ్వమంటున్నారు నిపుణులు. పురాతన కాలంలో విరివిగా వాడే ఈ జావ మళ్లీ ఇప్పుడు పిల్లలకు సూపర్‌ఫుడ్‌గా ఎందుకు మారిందో తెలుసుకుందాం పదండి.

- పసిపిల్లల్లో జీర్ణవ్యవస్థ రోజురోజుకూ వృద్ధి చెందుతుంటుంది. అందుకే తేలిగ్గా జీర్ణమయ్యే ఈ రాగిజావను పిల్లలకు తాగించడం వల్ల పొట్టకు ఏ ఇబ్బందీ కలగదు. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని పెంచి మలబద్ధకం రాకుండా నిరోధిస్తుంది. పైగా ఆకలీ పెరుగతుంది. దాంతో శరీరానికి కావాల్సిన పోషకాలు అంది ఆరోగ్యంగా ఎదుగుతారు.
- ముఖ్మంగా ఎదిగే పిల్లలకు కాల్షియం అవ సరం. ఇందులో మిగతా తృణధాన్యాల కంటే 5-30రెట్లు అధికంగా కాల్షియం ఉంటుంది. కాబట్టి రాగిజావ వారికి మంచి ఎంపిక.
- ముఖ్యంగా ఎదిగే పిల్లలకు కాల్షియం అవసరం. ఇందులో మిగతా తృణధాన్యాల కంటే 5-30 రెట్లు అధికంగా కాల్షియం ఉంటుంది. కాబట్టి రాగిజావ వారికి మంచి ఎంపిక.
- కణాల అభివృద్ధికి ప్రొటీన్ చాలా అవసరం. రాగిలో అధికంగా ఉండే ప్రొటీన్ కండపుష్టిని పెంచుతుంది. పైగా మొలకెత్తించి చేసిన రాగిపిండిలో ప్రొటీన్ రెండు రెట్లు అధికంగా ఉంటుంది. ఇది పిల్లల్లో పోషకాహారలేమి రాకుండా అడ్డుకుంటుంది.
- ఇందులోని ఐరన్ రక్తహీనత రాకుండా నిరోధిస్తుంది. అందుకే రోజూ తగిన మోతాదులో పిల్లలకు దీన్ని ఇవ్వమని సూచిస్తున్నారు.
- రాగిజావలో ఉండే పోషకాలు, మంచి కొవ్వులు పిల్లలు ఆరోగ్యకరమైన బరువుతో ఎదగడానికి సహకరిస్తాయి.
- రాగుల్లోని యాంటీ ఆక్సిడెంట్ గుణాల వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీన్ని క్రమం తప్పకుండా ఇస్తే పిల్లల్లో దగ్గు, జలుబు, జ్వరం లాంటివి రాకుండా ఉంటాయి.
- రాగిలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం నరాలను ప్రభావితం చేసి, మంచినిద్రను అందిస్తుంది. కాబట్టి వాళ్లు రాత్రుళ్లు బాగా నిద్రపోతారు.

ఎప్పుడు ఇవ్వొచ్చంటే... ఆరు నుంచి ఎనిమిది నెలల మధ్యలో పిల్లలకు రాగిజావ అలవాటు చేయొచ్చంటున్నారు నిపుణులు. ఈ సమయానికల్లా పిల్లల్లో చాలావరకూ తల నిలబెట్టడం, సపోర్టుతో కూర్చోవడం లాంటి మోటార్ స్కిల్స్ డెవలప్ అయి ఉంటాయి. కాబట్టి వాళ్లు ఆ రుచినీ, టెక్స్చర్‌నీ గ్రహిస్తారు. మొదట తక్కువ పరిమాణంతో మొదలు పెట్టి, అలవాటయ్యే కొద్దీ పరిమాణం పెంచుకుంటూ వెళ్లిచ్చు. చంటిపిల్లల నుంచి ఎదిగే వయసు పిల్లలందరికీ రాగిజావను ఇవ్వొచ్చు. మొలకెత్తించి తయారుచేసిన రాగిపిండి అయితే చాల మంచిది. మొలకెత్తించడం వల్ల అందులో ఉండే ప్రొటీన్లు అమైనో ఆమ్లాల రూపంలోకి మారి తేలిగ్గా జీర్ణం అవుతుంది. మరి జావ ఎండల్లోనే కాదు, అన్ని కాలాల్లోనూ పోషకాల రారాజైన రాగిజావను పిల్లలకు అందిద్దామా! ▫

# హురున్ మెచ్చిన మహిళామణులు

**ప్రపంచం ఇప్పుడు మహిళా నాయకత్వంవైపు ఆశగా, ఆసక్తిగా చూస్తోంది. సునిశిత పరిశీలన, సానుభూతి, స్పష్టత.. వంటి విలువైన లక్షణాలు మహిళల్ని సహజసిద్ధ మైననాయకురాళ్లుగా నిలబెడుతున్నాయి. సంపద సృష్టి, వ్యాపారం, వినోదం, కళలు, సేవ.. రంగం ఏదైనా ఆమెది చెరగని ముద్ర. అలా తమ ప్రత్యేకతను చాటుకున్నారీ మహిళామణులు. అందుకే తాజా హురున్ ప్రభావవంత భారతీయ నాయకురాళ్లలో స్థానం సంపాదించారు.**

**.బ్యాంకింగ్ రాణి..** ముంబయిలోని సిడెన్‌హామ్ కాలేజీ నుంచి బీకామ్, తర్వాత సీఏ పూర్తి చేశారు.




ఆర్థిక రంగంలో తవ ఫైనల్ ఫలితాల కోసం వేదిక చూస్తున్న సమయంలో ముంబయిలోని ఓ విదేశీ బ్యాంకు ఇంటర్వ్యూకి వెళ్లి ఎంపికయ్యారు. నాలుగున్నరేళ్లు పని చేశారు. కోటక్ బ్యాంకు వ్యవస్థాపకులు ఉదయ్‌తో పరిచయం అక్కడే. పెద్ద బ్యాంకు మారాలనుకుంటున్నా, ఎక్కడ బాగుంటుందని ఉదయ్‌ని సలహా అడిగారట. బదులుగా తమ బ్యాంకులోనే చేరమన్నారాయన. అలా 1991లో కోటక్‌లో చేరారు. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, ఐపిఓలూ, మెర్జర్లు- అక్విజషన్లు, ప్రైవేట్ ఈక్విటీ, కార్పొరేట్ బ్యాంకింగడ్ విభాగాల్లో నిపుణురాలు 2013లో 'సీఏ విమెన్ బిజినెస్ లీడర్ ఆఫ్ ద ఇయర్' అవార్డుని అందుకున్నారు. వ్యాపార ఆలోచనలూ, వినియోగదారుడి కోణంలో ఆలోచించడం, తక్షణమేనిర్ణయాలు తీసుకోవడం, అంకితభావంతో పనిచేయడం శాంతి ప్రత్యేకతలు 'ప్రొఫెషనల్స్' విభాగంలో ఈమెకు చోటిచ్చింది హురున్. తక్కువ మంది ఉద్యోగులు ఉండటం, బ్యాంకు కొత్తది కావడంతో ప్రారంభంలో కోటక్‌లో ఎక్కువగా నేర్చుకోవ డానికి అవకాశం ఉండేది. ప్రతి విభాగంలో టాప్-3లో నిలవడమే లక్ష్యంగా పనిచేసేవాళ్లం. నేను గానీ, సంస్థగానీ జెండర్ అంశాన్ని ప్రస్తావించింది లేదు. పని మీద దృష్టి పెట్టాక దాన్ని ఎలా పూర్తిచేయాలనే ఆలోచించేదాన్ని. అవసరమైనప్పుడు అదనపు సమయం పనిచేసే దాన్ని. ఓసారి అమెరికా నుంచి 22 గంటలు ప్రయాణం చేసొచ్చాక.. ఆఫీసులో పని ఉందంటే, వెంటనే వచ్చేశా' అని చెప్పే శాంతి.. మారథాన్ రన్నర్. బుద్ధిమాంద్య పిల్లల కోసం పనిచేసే 'సోపాన్' సహా పలు స్వచ్ఛంద సంస్థలకు నిధులు ఇవ్వడం, సమీకరణ చేస్తారు. ఈ అక్టోబరు చివరకు రిటైర్ కానున్నారు.

**టిక్‌టాక్ నుంచొచ్చిన స్టార్ .......** చదవే లోకంగా సాగిన మధ్యతరగతి అమ్మాయి మృణాల్ పాంచాల్. పిహెచ్‌డి చేస్తున్నప్పుడు అందిరలాగే టిక్‌టాక్‌తో ప్రేమలో పడింది. ఈమెది గుజరాత్,స్థిరపడింది మాత్రం పుణెలో. తను చేసిన లిప్‌సింక్ వీడియోలకు అభిమానులు పోటెత్తారు. పేరుకు పేరు, లక్షల్లో ఫాలోయర్లు, సెలెబ్రిటీ హోదా వచ్చిందనగా టిక్‌టాక్ కాస్తా బ్యాన్ అయ్యింది. దీంతో 'గుజ్జు యూనికార్న్' పేరుతో యూట్యూబ్‌లోకి ఆపై ఇన్‌స్టాగ్రామ్‌లోకీ వచ్చింది. ఫ్యాషన్, మేకప్, ట్రావెల్ వీడియోలెన్నో చేసింది. తన మేకప్, స్టైల్ చిట్కాలకు యువతలో క్రేజ్ ఎక్కువ. దీంతో కొలాబరేషన్స్, ఎండార్స్‌మెంట్‌లు వెల్లువెత్తాయి. వాటిల్లో దేశీవే కాదు.. విదేశీ బ్రాండ్‌లూ ఉన్నాయి. హాలీవుడ్ గాయని, నటి సెలెనా గొమెజ్ బ్యూటీ సంస్థ 'రేర్ బ్యూటీ' నుంచి మృణాల్‌కి పిలుపొచ్చింది. ఏకంగా సెలెనాతో కలిసి యాడ్‌లో నటించింది. ఈమె పాపులారిటీకి ఇదో ఉదాహరణ. తగ్గట్టే 'బెస్ట్ బ్యూటీ ఇన్‌ఫ్లుయెన్సర్'గా అవార్డులూ దక్కాయి.




సోషల్‌మీడియాలో దూసుకెళోనతన్న మృణల్ గత నవంబరులో వ్యాపార రంగంలోకి అడుగుపెట్టింది. 'మృచా బ్యూటీ' పేరుతో బ్యూటీ ఉత్పత్తుల సంస్థను ప్రారంభించింది. యువత పల్స్ తెలుసు, మార్కెటింగ్ కిటుకులూ నేర్చుకుని రూ.లక్షతో దీన్ని ప్రారంభించింది. నెలల వ్యవధిలోనే రూ.2 కోట్ల అమ్మకాలు చేపట్టింది. వయసు 26, కేవలం ఇన్‌స్టాలోనే 54 లక్షలకు పైగాఫాలోయర్లున్నారు. చిన్న వయసులో ఇంత పాపులారిటీ, భిన్న రంగాల్లో దూసుకెళ్తోందనే హురున్ ఇండియా 'లీడింగ్ విమెన్ ఇన్‌ఫ్లుయెన్సర్ ఫౌండర్స్ జాబితాలో ఈమెను ఎంపికచేసింది. దానిలో టాప్ ర్యాంకు మృణాల్‌దే. ఈసారి హురున్ ఇండియా జాబితాకి ఎక్కిన వారిలో అతి పిన్నవయస్కురాలూ మృణాలే!

**వ్యాపారంలోనూ ముందంజ ....** బాలీవుడ్‌లో పెద్ద హీరోయిన్లు అంటే శ్రద్ధాకపూర్ పేరేమీ ఠక్కుమని వినిపించదు. సినిమా రంగంలోకి రావ డమే బ్లాక్‌బస్టర్ హిట్‌లతో ఏమీ రాలేదు. అయినా




సోషల్‌మీడియాలో పాపులారిటీ మాత్రం తనకే. దేశంలో ఎక్కువమంది ఫాలోవర్లు ఉన్న హీరోయిన్ ఇన్‌ఫ్లుయెన్సర్ శ్రద్ధానే! గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, దీపిక, ఆలియా... వీళ్లంతా తన వెనకే ఇదంతా తన కష్టంతోనే సాధించింది శ్రద్ధా కపూర్. తండ్రి శక్తికపూర్ నటుడు. కాబట్టి, కోరుకున్న కెరియర్ సినిమాల్లోకి సులువుగానే రాగలిగింది. వరుసగా రెండు ఫ్లాప్‌లు. ఎన్ని ఆడిషన్స్‌కి వెళ్లినా తిరస్కరణలే. ఒకనొక దశలో కుంగు బాటుకీ గురైంది. కానీ దాన్నుంచి బయటపడి అవకాశాలను అందిపుచ్చుకుంది. తనను తాను మార్చుకుని... నటిగా గుర్తింపు తెచ్చుకుంది. తెరపై నటే.. తెరవెనక మాత్రం పక్కింటి అమ్మాయి తరహానే, తన రోజువారీ సంగ తులు, మెచ్చే ఆహారం, కుక్కపిల్లతో ఆటలు, సాధారణంగా ఇవే తను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకు నేది. ఆ సింప్లిసిటీకి మెచ్చే కోట్లమంది ఉన్నారు. తన ఫాలోయర్ల సంఖ్య ఎంతో తెలుసా? 9.4 కోట్లకు పైమాటే! ఒకానొక దశలో ప్రధాని మోదీనీ దాటేసిందామె. శ్రద్ధ... మైగ్లామ్, పవర్ గమ్మీస్, బెల్లా కాసా, పల్మోనాస్, షన్యా... వంటి లైఫ్‌స్టైల్ బ్యూటీ రంగాల్లో పెట్టుబడులు పెట్టింది. వ్యాపారంలోనూ దూసుకెళుతోంది. కాబట్టి తాజాగా హురున్ ఇండియా 'ఎక్కువ మంది అనుసరిస్తున్న సెలెబ్రిటీ ఇన్వెస్టర్ జాబితాలో తొలిస్థానంలో నిలిచింది. 'పోలికలు పక్కన పెట్టాలి బయటి ఒత్తిళ్లనూ పట్టించు కోవద్దు. మన బలాలు, సౌకర్యం వీటికి ప్రాధాన్య మిస్తూ నచ్చింది చేస్తూ ముందుకు సాగాలి' అనే శ్రద్ధ కెరియర్ ఏదైనా ఫిట్‌నెస్, ప్రియమైన వాళ్లతో సమయాన్ని గడపడాన్ని ఆశ్రద్ధ చేయొద్దన్న సలహా ఇస్తోంది.


**స్క్రీన్ సమయం తగ్గించాలని...** ఇటీవల కాలంలో ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లకు అతుక్కు పోతున్న పిల్లలే ఎక్కువ. డిజిటల్ యుగం కదా... అందుకే ఇలా ఉన్నారంటూ సరిపెట్టుకుంటున్నారు కొందరు తల్లిదండ్రులు. ఫోన్లు, టీవీ, కాలక్షేపంగా చేసుకుని... అల్లరి చేయడం లేదు కదా అని అంటున్నారు ఇంకొంతమంది. కానీ దీనివల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు. న్యూయార్క్ బిజినెస్ స్కూల్లో చదువుతున్న దేవాన్షి కేజ్రీవాల్‌ని ఈ అంశం ప్రభావితం చేసింది. పెళ్లాల స్క్రీన్ సమయాన్ని తగ్గించేందుకు ఏదైనా చేయాలను కున్నా. నా ఆలోచనలకు తగిన కమ్యూనిటీని వెతకడం ప్రారంభించా. 2016లో ధావనీల్ సేత్‌తో పరిచయం ఏర్పడింది. ఇద్దరం కలిసి 2017లో 'స్కిల్‌మాటిక్స్'ను ప్రారంభించాం. మేం ఏం తయారుచేసినా... పిల్లల్ని స్క్రీన్ నుంచి దూరం చేసేవిగా, ఆసక్తిగా ఉండాలి. ఉత్పత్తి రంగు నుంచీ కంటెంట్ అంతా వాళ్లని ఆకర్షించాలి. అలా జరగాలంటే వాళ్ల అవసరాలు తెలియాలి. అందుకే




60 మంది పిల్లలతో ఒక సర్వే నిర్వహించా అని చెప్పే దేవాన్షి దీనికోసం ఏడాది సమయం కేటాయించింది. పైగా, తానేం చేసినా పర్యావరణానికి ముప్పు కలగకూడదనుకుంది. అందుకే కార్బన్-న్యూట్రల్, బీపీఓ లేని మెటీరియల్‌తో ఉత్పత్తులు తయారు చేయాలని నిశ్చయించుకుంది. అలా 2018లో స్కిల్‌మాటిక్స్ తీసుకొచ్చిన 'గెస్' ప్లే కార్డ్స్ పిల్లల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. మూడొందల కోట్ల మందికి చేరువయ్యాయి. ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఆదిమొదలు ఈమె వెనుదిరగలేదు. 235 రకాల ప్రొడక్ట్స్‌ని డిజైన్ చేసి అంకురం. పదిహేను దేశాల్లో వీళ్ల ఉత్పత్తులు లభ్యమవుతున్నాయి. ఆ మార్కెటింగ్ బాధ్యతలూ ఈమెవే ఈ నైపుణ్యాలే 28 ఏళ్ల దేవాన్షిని తాజా హురున్ ఇండియా 'యంగ్ విమెన్ లీడర్స్' కేటగిరిలో చోటు దక్కించుకునేలా చేశాయి. ▫

# డైటింగ్ అతి అయ్యిందేమో !

**బరువు పెరిగితే ఎక్కువ తినేస్తున్నామేమో అన్న కంగారు. నిద్ర పట్టకపోతుంటే ముందే మెనోపాజ్ వస్తోందేమో అన్న భయం, గాయాలు మానకపోతేమధుమేహమేమో ఇలా అనుమానించుకుంటూ పోతుంటాం. అయితే ఒత్తిడి కలిగించే హార్మోను పెరిగిందేమో**



**గమనించుకోమంటు న్నారు నిపుణులు.**

- మెటబాలిజం సరిగా ఉండాలన్నా.. రక్తంలో చక్కెరలు, హార్మోన్ల స్థాయుల్లో సమన్వయం జరగాలన్నా కాస్త ఒత్తిడి మంచిదే. అంటే దానికి కారణమయ్యే కార్టిసాల్ కొద్దిస్థాయుల్లో విడుదలైతే ఆరోగ్యమే. అది హద్దు దాటితేనే అనారోగ్యం పొట్ట పెరిగిపోతోంది. దుస్తుల్లోంచి కనిపిస్తోందంటూ తెగ ఇబ్బంది పడిపోతాం కదా! అది పెరుగుతూ వస్తోన్నా అనుమానించాల్సిందే. ఒత్తిడితో తెలియకుండానే స్వీట్లు, చిరుతిళ్లవైపు ఆకర్షితులం అవుతాం. అదేమో బరువు పెరగడానికి కారణమవుతుంది. ఒత్తిడి పెరిగేకొద్దీ శరీరంలో నిల్వ ఉండే గ్లూకోజు ఎక్కువగా ఉత్తపత్తి అవుతుంది. అదీ పొట్ట దగ్గర కొవ్వుగా చేరుతుం దట.
- రాత్రుళ్ల నిద్ర పట్టకపోవడం పట్టినా పదే పదే మెలకువ రావడమూ కార్టిసాల్ పెరిగడానికి సూచనలే. పదే పదే ముఖం వాయడం, నీరు చేరినట్లుగా అనిపించినా తేలిగ్గా తీసుకోవద్దు. అంతెందుకు శరీరంపై ఏవైనా గాయాలైతే కొన్ని రోజుల్లో మానడం మామూలే. గాయం తీవ్రతను బట్టి నయమయ్యే సమయంలో మార్పు ఉంటుంది. చిన్నచిన్నవీ తగ్గడం లేదంటే దానికి కారణమయ్యే సైటోకైన్స్ సరిగా పనిచేయడం లేదని అర్థం పెరిగిన ఒత్తిడి హార్మోన్ ఉత్పత్తి సైటోకైన్స్ పని తీరుకు అడ్డుపడి, శరీరం లో ఇన్‌ఫ్లమేషన్‌కి కారణమవుతాయి.
- తిండి పడలేదు, జీర్ణవ్యవస్థలో ఏదో ఇబ్బంది.. గ్యాస్ పదే పదే పలకరిస్తోంటే మనం చెప్పుకొనే కారణాలే ఇవి. కొన్నిసార్లు నెలసరి రాబోతోందని సర్దిపుచ్చుకుంటాం కూడా. కానీ అతి ఒత్తిడి కూడా జీర్ణప్రనక్రియపై ప్రభావం చూపుతుంది. ▫

# వడ లాంటి ఇడ్లీ

**ఇంట్లో చేసుకునేవే కావాలో లేదా వడ లాంటి ఇడ్లీ ఎప్పుడైనా తిన్నా ఇప్పుడు ప్రయత్నించండి.**



కప్పు, పెరుగు, ఉప్మారవ్వ కప్పు చొప్పున, ఉప్పు రచికి సరిపడా, పచ్చిమిరపకాయలు 2, కొత్తిమీర తరుగు చెంచా, పుదీనా తరుగు 2 చెంచాలు, నూనె రెండు చెంచాలు కరివేపాకు రెబ్బలు తారగాలి. గట్టిగా పిండేయాలి అందుటి పుదీనా తరుగు. పెరుగు, ఉప్పు, అల్లం పచ్చిమిచ్చి ముద్ద, కొత్తిమీర తరుగు వేసి బాగా కలిపి గారెలు చేసి కోటెడ్ పేపర్ పరిచిన ఇడ్లీ పాత్రలో సుమారు పావుగంట ఉడికించాలి. కళాయిలో నూనె వేడయ్యాక.. ఆవాలు వేయాలి. అవి చిటపట లాడాక ,చీల్చిన పచ్చిమిరపకాయలను జోడించాలి. అవి వేగాక కరివేపాకు, పసుపు వేయాలి. తర్వాత ఉడికించిన గారెలను జతచేయాలి. వాటిని నాలుగైదు నిమిషాలు వేయించి.. కొద్దిగా మీద చల్లాలి. అంతే వెరైటీ వంటకం తయారై పోతుంది. వీటిలోకి పల్లీ, కొబ్బరి, పచ్చడితో బాగుంటుంది.

టొమాటో లేదా చిల్లీ సాస్తోనూ తినొచ్చు. ▫

# స్వీయ నియంత్రణ అవసరం

**కొంత మంది దంపతుల్దిరూ నింపాదిగా చర్చించుకోరు ఒకరిపై మరొకరు కోపంతో రగిలిపోతారు. ఒకరినొకరు నిందించుకోవడం** మొదలుపెడతారు. ఇటువంటి వాతావరణం కుటుంబ సంతోషాన్ని దూరం చేస్తుందంటున్నారు నిపుణులు. కాబట్టి..



ఎదుటివారితో మాట కలపడం ఓ కళ. అందులోనూ జీవిత భాగస్వామితో మరింత అపురూపంగా మాట్లాడాలి. అప్పుడే ఆ వైవాహికబంధం సాఫీగా సాగిపోతుంది. అలా జరగలంటే ఎదుటివారికన్నా తామే ఎక్కువ, నాకే అన్నీ తెలుసనే ఆలోచన భార్యాభర్తల్లో ఎవరికీ ఉండకూడదు. లేదంటే భాగస్వామిపై చులకన భావం పెరుగతుంది. అలాకాకుండా అవతలివారిలోనిప్రత్యేకతను గుర్తించి విలువనివ్వండి. ఇద్దరి మధ్యా అసమానతలకు చోటుండదు.

**నియంత్రించుకోవాలి....** దంపతులు ఏదైనా విషయంపై చర్చించుకున్నప్పుడు..ఎదుటివారు చెప్పింది నచ్చకపోతే కోపాన్ని ప్రదర్శించొద్దు. కూల్‌గా ఆ సంద ర్భాన్ని డీల్ చేయడం నేర్చుకోవాలి. స్వీయ నియంత్రణ ఉండాలి. అవతలి వారెందుకలా మాట్లాడుతున్నారని ఆలోచించాలి. ఇలా ఇరువురూ చేస్తే సమస్య తేలికవుతుంది కోపానికీ తావుండదు.

**మృదువైన మాటలతో..** ఏ విషయాన్నైనా చర్చించాలనుకున్నప్పుడు మృదువైన మాటలతోనే సంభాషణ కొనసాగించాలి. ఎదుటివారి అభిప్రాయానికి విలువనిస్తూ, వారు చెప్పేది పూర్తిగా వినాలి. ఆ తర్వాత మీ ఆలోచననీ మృదువుగా చెప్పగలగాలి. ఇది అవతలివారికి ఒత్తిడి కలిగించదు. పైగా ఒకరికొకరు సానుకూలంగా అభిప్రాయాలను పంచుకునే వాతావరణం ఏర్పడుతుంది. ఇక కోపాలకు తావేది?

**అవతలివారి గురించి ఆలోచించి..** భార్యాభర్తల్లో ఏ ఒక్కరు కోపాన్ని ప్రదర్శించినా ఎదుటివారు దాన్ని తగ్గించడానికి ప్రయత్నించాలి. మీరు బాధపడుతూ కూర్చోక. భాగస్వామికి ఎలా అనిపించిందో అన్న కోణంలో ఆలోచించాలి. వారి స్థానంలో ఉండి ఆలోచించాలి. అవతలివారి అర్థమవడమే కాదు. సమస్యా తీరుతుంది. ▫

# వ్యాక్సింగ్ సులువుగా..

దీర్ఘ కాలం పాటు అవాంఛిత రోమాలు రాకుండా ఉంటాయని చాలామంది వ్యాక్సింగ్ చేయించుకుంటారు. కానీ అన్నిసార్లూ పార్లర్‌కి వెళ్లడం కుదరకపోవచ్చు. ఇంట్లోనే చేసుకుందామంటేనేమో.. వాక్స్ ఆరిపోతోంటే పదే పదే వేడిచేయడం దగ్గర్నుంచి పూర్తయ్యాక ఆ పాత్రని శుభ్రపరచడం వరకు పెద్ద తతంగంలా తోస్తుంది. కానీ ఈ ప్రక్రియనూ సులువు చేస్తూ కొన్ని మార్గాలున్నాయని తెలుసా?



**పెదాల కోసం...** పెదవి పైభాగం, కనుబొమలకీ వ్యాక్స్ చేయించుకుంటారా? అయితే వాటికోసం ప్రత్యేకంగా వ్యాక్సింగ్ స్ట్రిప్స్ ఉన్నాయని తెలుసా? వీటిని కావాల్సిన ప్రదేశంలో అతికించుకుని, కొద్దిసేపయ్యాక లాగేస్తే సరిపోతుంది. చిన్నగా ఉంటాయి కాబట్టి, ఇబ్బందీ ఉండదు. పైగా కూల్ వ్యాక్స్ కాబట్టి, కాలుతుందన్న భయమూ అక్కర్లేదు. వ్యాక్సింగ్ పెన్ అయినా ఉత్తమ ఎంపికే! దీన్ని కాసేపు వేడినీటిలో వేసి ఉంచితే.. లోపలి పదార్థం సులువుగా బయటకు వచ్చేలా తయారవుతుంది. కావాల్సిన ప్రదేశంలో రాసి, స్ట్రిప్‌తో లాగేస్తే సరి. పై పెదవి, కనుబొమలు, గడ్డం వంటి ప్రదేశాలకు చక్కని ఏర్పాటు కదూ.

**రోల్ చేయడమే...** కాళ్లు, చేతులకు కాస్త ఎక్కువ మొత్తంలోనే వ్యాక్స్ కావాలి. అలాగని పాత్రలో ఎప్పటికప్పుడు వేడిచేసుకుంటూ వాడుకోవాలంటే చిరాకే దాన్ని సులువు చేస్తుంది వ్యాక్సింగ్ రోలర్. ఇదో ఎలక్ట్రిక్ పరికరం కరెంటులో పనిచేస్తుంది. దీనిలో వ్యాక్స్‌తో నిండిన కాట్రిడ్జ్ ఉంటుంది. అవసరమైనప్పుడు బటన్ ఆన్ చేసుకుంటే వ్యాక్స్ వేడవుతుంది. దాన్ని కావాల్సిన ప్రదేశంలో రోల్ చేసుకుంటే వ్యాక్స్ పలుచని పొరలా అంటుకుంటుంది. స్ట్రిప్స్ సాయంతో అవాంఛిత రోమాలను లాగేయడమే. ఇదైతే అతిగా వేడెక్కడం, కాలుతుందేమో అన్న భయం ఉండదు. కావాల్సినప్పుడు స్విచ్ ఆన్ చేసుకుంటే సరిపోతుంది.

**నొప్పి ఉండదు...** చాలకాలం పాటు రోమాలు రావన్నది వాస్తవమే కానీ, వ్యాక్సింగ్ చేయించుకునేప్పుడు కలిగే నొప్పి, మంటలను భరించడమే కష్టం కదూ. అయితే ఈ వ్యాక్సింగ్ పౌడర్లు ప్రయత్నించేయండి. చాక్లెట్, గంధం, రోజ్, పసుపు వంటి ఫ్లేవర్లలో. సహజ పదార్థాలతో చేస్తున్నారు. వేడిచేయాల్సిన పని ఉండదు నొప్పి భయం అసలే లేదు. కావాల్సినంత పొడిని తీసుకుని నీళ్ల లేదా పాలల్లో కలపాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్నచోట రాసి, ఆరనివ్వాలి. ఆపై తడి వస్త్రం లేదా టిష్యూతో తుడిస్తే చాలు వెంట్రుకలన్నీ ఊడొచ్చేస్తాయి. చర్మానికీ పోషణ. ▫



# కురుక్షేత్రం

కురుక్షేత్రం అంటేనే మనకు కౌరవ, పాండవ మహా యుద్ధం గుర్తుకు వస్తుంది. ఆ క్షేత్రం లోనే శ్రీకృష్ణుడు, అర్జునునికి భగవద్గిత బోధించాడు. అదే నేటికీ మనకు మూలం అయింది. భగవద్గిత ద్వారానే అర్జునుడు విజయం సాధించాడని మహాభారతం చెబుతోంది. ఈ కురుక్షేత్రం సంగ్రామం అంటుంచితే నిజ జీవితంలో ప్రతి ఇల్లు కూడా పెద్దలు, పిన్నలతో ఏవో మాటలు అనుకుని యుద్ధ వాతావరణాన్ని కల్పిస్తుంది. అదే తీవ్ర రూపం దాల్చి కుటుంబాలు వేరు పోవడం జరుగుతోంది. నేడు కులాల కురుక్షేత సంగ్రామంలో ప్రేమికులు హాతమవడం బాధాకరం. ఒకరిని ఒకరు చంపుకోవటం దానికి యువతీ యువకులు బలి కావటం శోచనీయం. కన్న వారే తమ సంతానాన్ని చంపుకోవటం దారుణం. వెర్రి తలలు వేస్తున్న ఈ విష సంస్కృతి సమిసి పోవాలి. నేడు చదువుకున్న కుటుంబాలు, చదువు లేని కుటుంబాలు ఇటువంటి దారుణాలకు పాల్పడుతున్నాయి. కొండొకచో కొన్ని కుటుంబాల వాళ్ళు పిల్లల సంతోషమే మాకు ఆనందం అని గ్రాండ్‌గా వివాహం చేసిన వాళ్ళు ఉన్నారు. ఈ రోజుల్లో కులాలు ఎవరూ పట్టించుకోవడం లేదు. పట్టించుకునే వాళ్ళు మాత్రమేదారుణాలకు ఒడిగడుతూ మా కులం, మీ కులం అంటూ పంతాలకు పోతున్నారు. నిజానికి మనకు కులాలతో పని లేదు. పిల్లలు సంతోషంగా ఉండి, అర్థం చేసుకుంటే ఈ ఆటంకాలు ఉండవు. అప్పుడు ప్రతి ఇల్లు ఆనందాల కురుక్షేత్రం అవుతుంది.

**- కనుమ ఎల్లారెడ్డి.**

ఆధ్యాత్మికం



# ఇవి కాలేయానికి మేలుచేస్తాయి..

**లేత కొబ్బరిల తియ్యగా ఉంటే తాటి ముంజలు రుచిలోనే కాదు.. మేలు చేయటంలోనూ మేటి అనిపించుకుంటాయి. వీటిలో ఎన్ని సుగుణాలున్నాయో చూడండి..**

- తాటి ముంజలు తింటే ఎండల వల్ల కలిగే తాపం తగ్గుతుంది. ఇవి మంచి పోషకాహారం. శరీరానికి అవసరమైన ఎ, బి, సి విటమిన్లు, భాస్వరం, పొటాషియం, ఐరన్, జింక్లు అందుతాయి.
- చాలామంది వీటిని పొట్టు తీసి తింటారు. నిజానికి అందులోనూ మందులున్నాయని చెబుతున్నారు. ఆహార నిపుణులు,
- చర్మం పొడిబారదు. ముఖానికి మెరుపు వస్తుంది. మచ్చలు, దద్దుర్లు, మొటిమలు ఉంటే తగ్గుతాయి.
- గర్భిణులకు మరింత మేలు చేస్తుంది.
- జీర్ణప్రక్రియ బాగుంటుంది. వేళకు ఆకలి వేస్తుంది. మలబద్దక సమస్య ఉత్పన్నం కాదు.
- బరువు పెరిగిపోతున్నామని భయపడే వారు ఈ కాలంలో ముంజలు తినటం వల్ల ఎంతో ప్రయోజనం ఉంది. వీటిలో క్యాలరీలు తక్కువ, పీచు ఎక్కువ కనుక ఊబకాయాన్ని నివారిస్తాయి.
- ఇవి ఎసిడిటిని తరిమికొడతాయి. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ముంజలు తినటం వల్ల శరీరంలో చేరిన వ్యర్థ పదార్థాలు బయటకు వెళ్తాయి. ఇవి ట్యూమర్‌లు, క్యాన్సర్‌లను సైతం తగ్గిస్తాయని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. కనుక ఈ కాలంలో తరచుగా తింటే ప్రయోజనం ఉంటుంది.
- కాలిన గాయాలు, చర్మం మీద పొక్కుల్లాంటివుంటే ముంజలను మెత్తగా గుజ్జులా చేసి లేపనంలా రాస్తే ఉపశమనం కలుగుతుంది. చికెన్‌పాక్స్ వల్ల కలిగే దురదను తగ్గిస్తాయి. ▫

# 'పెద్ది' ఫస్ట్ షాట్ గ్లింప్స్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్ఇండియా ప్రాజెక్ట్ పెద్ది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో పెద్ది భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే చిత్రం యూనిట్, విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్లో కీలక సన్నివేశాలతో పాటు ఓ భారీ యాక్షన్ బ్లాక్‌ను పూర్తి చేసింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన మ్యాసీవ్ సెట్లో భారత సినిమా చరిత్రలో ఎన్నడూ లేనంత అద్భుతమైన యాక్షన్ సన్నివేశం చిత్రీకరణ జరుగుతోంది. ఇది ఇండియన్ యాక్షన్ సినిమాల ప్రమాణాలను పెంచేలా ఉన్న హైఆక్టేన్, హై బడ్జెట్‌తో రూపొందిస్తున్న ట్రైన్ ఎపిసోడ్. ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా అద్భుతంగా సెట్స్‌ని డిజైన్ చేశారు. ఈ ట్రైన్ స్టంట్ కోసం రూపొందించిన సెట్స్ కన్నులకు పండుగగా ఉండబోతున్నాయి. ఈ ఎపిసోడ్‌లో రామ్ చరణ్ తన కెరీర్‌లోనే అత్యంత రిస్కీ స్టంట్స్ చేస్తున్నారు. ఈ యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగనుంది. పుష్ప 2 వంటి చిత్రాల్లో తనవర్కింగ్ స్టయిల్‌తో ఆకట్టుకున్న నబాకాంత్ మాస్టర్ ఈ యాక్షన్ సీక్వెన్స్ కు కొరియోగ్రఫీ వహిస్తున్నారు. పెద్ది ఐకానిక్ క్రికెట్ షాట్‌కి ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం పలు హై ప్రొఫైల్ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్న ఆయన, ఈ చిత్రంలోనే అత్యంత భారీగా రూపుదిద్దుకున్న యాక్షన్ ఎపిసోడ్‌ను తెరకెక్కిస్తున్నారు.

# డిఫరెంట్ మూవీ 'కుబేర'





సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్ఇండియా మూవీ శేఖర్ కమ్ముల కుబేర. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్ ఛేంజర్‌గా నిలవబోతోంది. కుబేర తెలుగు, తమిళం,హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకానుంది. ఈ సందర్భంగా కింగ్ నాగార్జున విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. **కుబేర లాంటి మల్టీ స్టారర్ ప్రాజెక్ట్ చేయడానికి కారణం?** మంచి కథలు రావాలంటే స్టార్స్ కలిసి పనిచేయాలి. ఇంతకు ముందు కూడా నేను చాలా సినిమాలు చేశాను. నాన్న(ఏఎన్ఆర్) ఎన్టీఆర్, కృష్ణ, శోభన్ బాబు.. ఇలా అంతమంది కలిసి ఎన్నో సినిమాలు చేశారు. శేఖర్ కమ్ములతో వర్క్ చేయాలని ఎప్పటి నుంచో ఉండేది. ఆనంద్ దగ్గర నుంచి ఆయన సినిమాలు గురించి మనందరికీ తెలుసు. ఆయన సినిమాలు నాకు బాగా ఇష్టం. ఆయన కథల్లో సోషల్ రెలివెంట్ పాయింట్ ఉంటుంది. మిగతావన్నీ కూడా కమర్షియల్‌గానే ఉంటాయి. అద్భుతమైన పాటలు ఉంటాయి. **కుబేరలో ఉన్న యూనిక్ పాయింట్ ఏమిటి?** కుబేరలో చాలా మంచి యూనిక్ పాయింట్ ఉంది. ఇప్పుడున్న సొసైటీకి ఆ పాయింట్ చాలా రిలెవెంట్. శేఖర్‌కి ఈ పాయింట్ మైండ్‌లో ఎప్పటినుంచో ఉంది. **ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?** నాది మిడిల్ క్లాస్ క్యారెక్టర్. సిబిఐ ఆఫీసర్ క్యారెక్టర్‌లో కనిపిస్తాను. మంచి చేయాలా? చెడు చేయాలా? అనే సంఘర్షణ మధ్య ఆ క్యారెక్టర్ ఉంటుంది. నా క్యారెక్టర్‌లో చాలాషేడ్స్ వుంటాయి. శేఖర్ నా క్యారెక్టర్‌ని చాలా అద్భుతంగా రాశారు. షటిల్ పెర్ఫార్మెన్స్‌కి మంచి స్కోప్ ఉండే క్యారెక్టర్. **శేఖర్ మీ ఇమేజ్‌కి తగ్గట్టు స్క్రిప్ట్ లో ఏమైనా మార్పులు చేశారా?** లేదండి. ఆయన ఏమనుకున్నారో అదే చేశారు. నేను కూడా ఎలాంటి మార్పులు అడగలేదు. మారిస్తే చెడిపోతుంది. **మీ ఫ్యామిలీలో దాదాపుగా అందరూ శేఖర్ కమ్ములతో చేశారు కదా.. ఆయన స్టైల్ గురించి ముందుగా ఎవరినైనా అడిగారా?** చైతన్యని అడిగాను. ఆయన వర్కింగ్ స్టైల్ చాలా బాగుంటుంది. మీరు సినిమా అంతా ఎంజాయ్ చేస్తారని చెప్పాడు. **ఇప్పుడు వరకు మీరు చేసిన క్యారెక్టర్ అన్నిటిలో కుబేరలో క్యారెక్టర్ డిఫరెంట్ గా ఉంటుందా?** ఈ సినిమా కథ డిఫరెంట్. నా బాడీ లాంగ్వేజ్, మాట తీరు, రియాక్షన్... అవన్నీ కూడా కొత్తగా ఉంటాయి. శేఖర్ కమ్ముల స్టైల్‌లో ఉంటాయి. సినిమాని దాదాపుగా రియల్ లొకేషన్స్‌లోనే షూట్‌చేశాం. తిరుపతి, ముంబై, గోవా, బ్యాంకాక్ ఇలా అన్ని బిగ్ రియల్ లొకేషన్స్‌లో.

# హైదరాబాద్‌లో 'తెలుసు కదా' చివరి షెడ్యూల్



స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ డ్రామా తెలుసు కదాతో అలరించబోతున్నారు. ఈ మూవీతో ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకురాలిగా డెబ్యు చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. సిద్ధు జొన్నలగడ్డ సరసన రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు.

ఈ మూవీ చివరి షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన సెట్‌లో చివరి షెడ్యూల్ జరుగుతోంది. సిద్ధు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టిలపై కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. దీనితో సినిమా మొత్తం ప్రొడక్షన్ పూర్తవుతుంది. సైమల్టేనియస్‌గా సినిమాకు సంబంధించిన డబ్బింగ్ పనులు కూడా జరుగుతున్నాయి. ఈ నెలలో ఈ సినిమా మొదటి పాటను విడుదల చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ ప్రారంభించాలని టీం ప్లాన్ చేస్తోంది. ఈచిత్రానికి ఎస్.థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. తెలుసు కదా మనసు హత్తుకునే కథ. ఇది లవ్, పర్సనల్ గ్రోత్, రిలేషన్షిప్స్ మధ్య సాగుతుంది. అద్భుతమైన ఎమోషన్, హ్యూమర్‌తో ప్రేక్షకులని అలరించబోతోంది.

# 'ఉప్పుకప్పురంబు' ట్రైలర్

భారతదేశపు అత్యంత ప్రియ మైన వినోదాల గమ్యస్థానం, ప్రైమ్ వీడియో రెండవ తెలుగు ఒరిజినల్ చిత్రము, నిరంకుశాధికార ప్రభుత్వము ద్వారా మరణిం చిన వారి సంఖ్య పెరిగిపోయిన కారణముతో శ్మశానములో చోటు తక్కువ అయిన ఒక దక్షిణ భారత పల్లె టూరులో చిత్రీకరించబడిన వ్యంగ్య హాస్యభరిత చిత్రము, ఉప్పు కప్పురంబు యొక్క ట్రెయిలర్‌ను విడుదల చేసింది. ఎల్లనార్ ఫిల్మ్స్ ప్రై లి. బ్యానర్‌పై రాధిక లావూ నిర్మించిన మరియు అని. ఐ.వి. శశి, దర్శకత్వం వహిం చిన మరియు వసంత్ మరింగంటి రచించిన ఈ రాబోయే చిత్రములో సుహాస్, జాతీయ అవార్డు గెలుచు కున్న నటి కీర్తి సురేష్ ప్రధానపాత్రలు పోషించగా, బాబు మోహన్, శత్రు, మరియు తాళ్ళూరి రామేశ్వరి ఇతర కీలక పాత్రలలో నటిం చారు. ఉప్పుకప్పురంబు చిత్రము భారతదేశము మరియు ప్రపంచవ్యాప్తంగా 240దేశాలు, భూభాగా లలో జులై 4న ప్రైమ్ వీడియోపై ప్రీమియర్‌గా ప్రత్యేక ప్రసారానికి సిద్ధంగాఉంది. తెలుగు భాషలో మరియు హిందీ, తమిళం, మళయాళం మరియు కన్నడ భాషలలో డబ్బింగ్ మరియు ఇంగ్లీష్‌తో కలిపి 12 భాషలలో సబ్ టైటిల్స్‌తో ప్రసారంఅవుతుంది. 1990 ప్రారంభములో సెట్ చేయబడిన ఈ చిత్ర కథ, చిట్టి జయపురం అనే పల్లెటూరిలో ప్రారంభం అవుతుంది. ఈ పల్లెటూరు ఒక చిత్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటూ ఉంటుంది. ఈ ఊరిలో మరణించినవారిని పూడ్చి పెట్టటానికి చోటు లేదు. కొత్తగా నియమిం చబడిన, ఆదర్శవంతురా లైన గ్రామాధికారి, అపూర్వ (కీర్తి సురేష్) పదవి చేపట్టినప్పుడు ఒక మహిళ అధికారములో ఉండడం జీర్ణించుకోలేని స్థానికులు ఆమెను



అపహాస్యం చేస్తూ ఉంటారు. సమస్యలను పరిష్కరించాలని నిర్ణయిం చుకున్న ఆమె, ఆ ఊరి కాటికాపరి అయిన చిన్న (సుహాస్) సహాయం కోరుతుంది. కాని వీరి ఉద్దేశాలు ఊరిలో గందరగోళాన్ని రేకెత్తిస్తాయి. శ్మశానములో స్లాట్ బుక్ చేసుకోవడానికి లక్కీ డ్రా నుండి పెరుగుతు న్న గ్రామీణ నాటకము వరకు, ఈట్రెయిలర్ చమత్కారం, హాస్యం, భావోద్వేగాల రోలర్ కోస్టర్‌ను అందిస్తుంది. ఈ ట్రెయిలర్ సామాజిక వ్యంగ్యముతో ఊహించని గందరగోళాన్ని సృష్టించే ఒక ప్రపంచములోకి తొంగి చూస్తుంది. ఈ ఉప్పుకప్పురంబు కథ యొక్క వ్యంగ్య మరియు హృద్యమైన సమ్మేళనము నన్ను ఆకట్టుకుంది అని కీర్తి సురేష్ తెలిపారు. తన పాత్ర గురించి మాట్లాడుతూ, ఆమె ఇలా చెప్పుకొచ్చారు, అపూర్వ అనేది ఒక భిన్నమైన పాత్ర.

# 'రాజా సాబ్'తో టాలీవుడ్‌లోకి మాళవిక ఎంట్రీ

బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ మాళవిక మోహనన్ రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్‌తో టాలీవుడ్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. రీసెంట్‌గా రిలీజైన ఈ సినిమా టీజర్‌లో మాళవిక స్టన్నింగ్ లుక్స్, బ్యూటిఫుల్ అప్పీయరెన్స్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. రాజా సాబ్ టీజర్‌కు మాళవిక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. టీజర్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటున్న నేపథ్యంలో మాళవిక మోహనన్ సోషల్ మీడియా ద్వారా స్పందించింది. రాజా సాబ్ టీజర్‌కు వస్తున్న రెస్పాన్స్‌తో హ్యాపీగా ఫీలవుతున్నట్లు ఆమె తెలిపింది. ప్రభాస్‌ను ఫస్ట్ టైమ్ సెట్స్‌లో కలిసిన సందర్భాన్ని స్పెషల్ మూవ్ మెంట్‌గా తాను ఫీలైనట్లు మాళవిక తెలిపింది. ప్రభాస్ ఎంతో గౌరవంగా, స్నేహంగా ఉంటారని, బాగా మాట్లాడతారని ఆమె పేర్కొంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రాజా సాబ్ సినిమాను టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్5న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవు తోంది.



# కాజల్ అగర్వాల్ నయా లుక్



# '8 వసంతాలు' ఎమోషన్స్ డీప్‌గా కనెక్ట్ అవుతాయి..

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన 8 వసంతాలు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమౌతోంది. ఈ చిత్రానికి ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించారు. అనంతిక సునీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్‌ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. **మను సినిమా తర్వాత ఆరేళ్ల గ్యాప్ వచ్చింది కదా... ఇంత టైం పట్టడానికి కారణం?** కొన్ని కథలపై వర్క్ చేశాను. అయితే 8 వసంతాలు మెయిన్ ప్రాయారిటీ. స్త్రీ కోణంలోకి వెళ్లి ఆ సున్నితత్వాన్ని పట్టుకోవడానికి, కథ రాయడం కంటే స్త్రీ దృక్కోణాన్ని డెవలప్ చేసుకోవడానికి ఎక్కువ టైం పట్టింది. ఒక బలమైన స్త్రీ పాత్ర చుట్టూ కథను చెప్పాలని అనిపించింది. మా అత్తయ్యలు, ఇంట్లో, చుట్టుపక్కల చాలా బలమైన స్త్రీ పాత్రల మధ్య పెరిగాను. ఎప్పటినుంచో ఆ దృక్కోణం ఉంది. ఈ ఫిల్మ్‌తో ఒక పూర్ణస్థాయి తీసుకోవాలనిపించింది. **ఇంత బరువైన పాత్ర కోసం అనంతిక సునీల్‌కుమార్‌ను ఎంపిక చేయడానికి కారణం?** నేను రాసుకున్న పాత్రకు అనంతిక పర్ఫెక్ట్ యాప్ట్. కేవలం నటిగానే కాదు, దాదాపు 13 కళలలో ఆమెకు ప్రవేశం ఉంది. తనకి మార్షల్ ఆర్ట్స్ వచ్చు. తను ఈ పాత్రను ఎలా చేస్తుందో అనే డౌట్ ఎప్పుడూ లేదు. తను చక్కగా తెలుగు మాట్లాడుతుంది. శుద్ధి అయోధ్య పాత్రకు పూర్తి న్యాయం చేసింది. **టీజర్, ట్రైలర్‌లో వాడిన భాష, కవిత్వం ఇప్పటి జెన్‌జీ ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతుందా?** మేము గ్రాంధికం వాడలేదు. ప్రేమంటే మనం చేరాల్సి న గమ్యం కాదు, చేయాల్సి న ప్రయాణం అని ఓ డైలాగ్ ఉంది. ఇందులో గమ్యం, ప్రయాణం పేర్లతో సినిమాలు వచ్చాయి. మేము కొత్తగా తీసుకొచ్చినవి ఏమీ లేవు. సినిమాలో రెండు పాత్రలు కూడా రచయితలే. ఆ పాత్రలు సహజసిద్ధంగా అలానే మాట్లాడుతాయి. భాషను బ్రతికించే శక్తి సినిమాకే ఉంది. సినిమాకి ఒక పవర్ ఉంది. ఎవరో ఒకరు ఆ భాష చూసి ఇష్టాన్ని పెంచుకోవచ్చు. నేను ఒక ప్రయత్నం చేశాను. ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత ఎంతోమంది అభినందిస్తూ మెసేజులు చేస్తున్నారు. **8 వసంతాలు ట్రైలర్ చూసిన తర్వాత రెండు ప్రేమకథలు కనిపించాయి... ఇవి కాకుండా ఇంకా ఎలాంటి ఎలిమెంట్స్ చెప్పబోతున్నారు?** ఎలాంటి పరిస్థితుల్లోనైనా తన డిగ్నిటీ కోల్పోకుండా ఉండే అమ్మాయి ప్రయాణం ఇది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా తన నిలదొక్కుకుంటుంది. ప్రేమ రెండు దశల్లో జరుగుతుంది. 19 ఏళ్లలో జరిగే ప్రేమ, 27 ఏళ్ల వయసులో జరిగే ప్రేమలో తను మానసికంగా ఉన్న తేడాను చాలా సున్నితంగా ఎక్స్‌ప్లోర్ చేయాలని అనుకున్నాను. దానికి తోడు గురుశిష్య పరంపరను చూపించాలనుకున్నాను.





# 'పాపా' చిత్రానికి ప్రేక్షకుల నీరాజనం

ఈనెల 13న ప్రేక్షకుల ముందుకు వచ్చిన పాపా చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటోందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు డైనమిక్ లేడీ ప్రొడ్యూసర్ శ్రీమతి నీరజ కోట. తమిళంలో సంచలన విజయం సాధించిన దాదా చిత్రాన్ని జె.కె.ఎంటర్టైన్మెంట్ పతాకంపై తెలుగులో పాపా పేరుతో అనువదించారు నీరజ. ఈ చిత్రానికి ప్రేక్షకులు నీరాజనం పడుతుండడం పట్ల ఆమె హర్షాతిరేకం వ్యక్తం చేశారు. కవిన్ అపర్ణాదాస్ జంటగా భాగ్యరాజా, విటివి గణేష్ కీలక పాత్రల్లో రూపొంది తమిళంలో వసూళ్ల వర్షం కురిపించిన ఈ చిత్రానికి గణేష్.కె.బాబు దర్శకత్వం వహించారు. హైదరాబాద్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శిస్తున్న సంధ్య థియేటర్‌లో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నీరజ కోట మాట్లాడారు. ఇంత మంచి చిత్రంతో సినిమా నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టడం చాలా గర్వంగా ఉందని ఆమె పేర్కొన్నారు. సినిమా చూస్తున్నవారంతా స్ట్రెయిట్ సినిమా చూస్తున్నట్లుగా ఉందని చెబుతుంటే, ఈ సినిమా కోసం తాము పడిన కష్టమంతా మర్చిపోయేట్టు చేస్తోందని తెలిపారు. జెన్.మార్టిన్ సంగీతం, ఎలిల్ అరసు ఛాయాగ్రహణం.. ముఖ్యంగా గణేష్ బాబు దర్శకత్వం పాపా విజయంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని నీరజ అన్నారు. కవిన్ అపర్ణాదాస్‌ల మధ్య కెమిస్ట్రీ, కాన్ఫ్లిక్ట్ అందరినీ కట్టిపడేస్తోందని ఆమె వివరించారు. ఈ సినిమా విజయం ఇస్తున్న ఉత్సాహంతో త్వరలో ఒక స్ట్రెయిట్ సినిమా ప్లాన్ చేస్తున్నామని నీరజ ప్రకటించారు. ఈ సక్సెస్ మీట్‌లో.. ఎన్నారై శశికాంత్, ఈ చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో 236 థియేటర్లలో విడుదల చేసిన ఎం.జి.ఎమ్ మూవీస్ ఎమ్.అచ్చిబాబు, ప్రముఖ ఆర్జే లక్ష్మీ ౹ పెండ్యాల, బిజినెస్ కోఆర్డినేటర్ నారాయణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ పాల్గొని, పాపా వంటి హార్ట్ టచ్చింగ్ ఫిల్మ్ తెలుగు ప్రేక్షకులకు అందించిన నీరజ కోటను అభినందించారు.



# 'సోలో బాయ్' ట్రైలర్ లాంచ్

సెవెన్ హిల్స్ బ్యానర్‌పై వేణుదారి బేబీ నేహశ్రీ సమర్పణలో సెవెన్ హిల్స్ సతీష్ నిర్మాతగా నవీన్ కుమార్ దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సోలో బాయ్. ఈ చిత్రంలో బిగ్ బాస్ ఫేమ్ గౌతం కృష్ణ హీరోగా నటిస్తుండగా పసుపులేటి రమ్య, శ్వేత అవస్తి తనతో జంటగా నటించారు. పోసాని కృష్ణ మురళి, అనిత చౌదరి, షఫీ, ఆర్కే మామ, భద్రం ఆనంద్ చక్రపాణి, సూర్య, ల్యాబ్ శరత్, అరుణ్ కుమార్, రజిని వర్మ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి త్రిలోక్ సిద్దు సినిమాటోగ్రాఫర్‌గా పని చేయగా జుడా సంధ్య చిత్రానికి సంగీతం అందించారు. జులై 4వ తేదీన వెండి ధరపై ప్రేక్షకులను పలకరించనున్న సందర్భంగా చిత్ర బృందం ట్రైలర్ విడుదల చేయడం జరిగింది. అయితే ఇటీవలే భారతదేశ రక్షణాదనం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ లో అమరుడైన తెలుగు జవాన్ మురళి నాయక్ తల్లిదండ్రుల చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మురళి నాయక్ తల్లిదండ్రులు మాట్లాడుతూ, మేము ఎంతో పేద కుటుంబం నుండి వచ్చాము. మాకు ఉన్న ఒక్క కొడుకు దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పిం చడం మాకు ఎంతో గౌరవంగా ఉంది. మా కొడుకు ఈరోజు మాకు దూరమైనప్పటికీ గౌతమ్ లాంటి మరొక కొడుకు మాకు దొరి కాడు అనుకుంటాము. గౌతమ్ మాట్లాడుతుంటే మా అబ్బాయి మాట్లాడుతున్నట్లే ఉంది. అందుకే నేడు వేరే పని ఉన్నా కూడా కేవలం ఈ చిత్రం కోసం వచ్చాము. గౌతమ్ కృష్ణ హీరోగా నటిస్తూ రాబోతున్న ఈ చిత్రం మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, చిత్ర ట్రైలర్ ఎంతో బాగుంది. చాలా మంచి విజువల్స్ కనిపించాయి. సాధారణంగా ఎవరైనా కొత్త నిర్మాతలు చిత్ర పరిశ్రమంలోకి వచ్చినప్పుడు ప్యాషన్ తో వచ్చాము అంటారు కానీ ఒకటి రెండు సినిమాలు తీసిన తర్వాత వెళ్ళిపోతారు. కానీ సతీష్ అలా వెళ్ళిపోయేవాడు కాదు. ప్రస్తుత రోజులలో ఏదైతే మంచి విజయం సాధిస్తుందో అదే పెద్ద సినిమా. అంతేకానీ ఇక్కడ చిన్న సినిమా అంటూ ఏమీ లేదు. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ ఫ్రేమ్ సుధాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన చిత్ర బృందానికి నా కృతజ్ఞతలు. నా మొదటి సినిమా లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ కూడా ఇక్కడే ట్రైలర్ లాంచ్ చేసాము. చిత్రం మంచి విజయం సాధిం చింది. అలాగే సోలో బాయ్ చిత్రం కూడా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఓ సాధారణ మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చిన సతీష్ సినిమా మీద ఉన్న ప్యాషన్‌తో నిర్మాతగా మారారు. చిత్రానికి ఎంతో గొప్పవారు పాటల అందించారు. చిత్రానికి గౌతమ్ కూడా కొంత డబ్బు ఖర్చుపెట్టడం జరిగింది. అలాగే మురళి నాయక్ కుటుంబాన్ని ఆహ్వానించినందుకు చిత్ర బంధాన్ని అభినందిస్తున్నాను అన్నారు. దర్శకుడు యాట సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి హాజరైన అందరికీ నా నమస్కారం. ముందుగా దేశ రక్షణ కోసం తన ప్రాణాలను నడిపించిన మురళి నాయక్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఎంతో చిన్న వయసులోనే తనకు వేరే ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పటికీ వారిని కాదనుకుని మిలటరీకి వెళ్లి దేశం కోసం తన ప్రాణాలను అర్పించారు మురళి నాయక్. అటువంటి వ్యక్తిని ఈ దేశానికి అందించినందుకుగాను ముందుగా ధన్యవాదాలు అన్నారు.



20-06pg10exHMNWJQE.qxd:20-06pg10exHMNWJQE.qxd 1/1/02 6:17 AM Page 1



### ఆసియా కప్ స్టేజ్ 2లో

# ఫైనల్స్‌కు భారత్ ఆర్చర్లు

### 5-1తో ఓడిన జపాన్




**న్యూఢిల్లీ:** ఆసియా కప్ స్టేజ్ 2లో భారత జూనియర్ ఆర్చర్లు దూసుకుపోతున్నారు. సింగపూర్‌లో గురువారం జరిగిన ఆసియా కప్ స్టేజ్ 2లో భారత జూనియర్ ఆర్చర్లు మూడు టీమ్ ఫైనల్స్‌కు దూసుకెళ్లడం ద్వారా తమ ఆధిపత్య పరుగును కొనసాగించారు. పురుషుల రికర్వ్ విభాగంలో రెండో సీడ్ గా నిలిచిన భారత జట్టు, ఐదో సీడ్ బంగ్లాదేశ్ ను 5-1 తేడాతో ఓడించి, మూడో సీడ్ జపాన్ తో ఫైనల్ పోరుకు సిద్ధమైంది. విష్ణు చౌదరి, పరాస్ హుడా, జుయెల్ సర్కార్ త్రయం ప్రారంభం నుండే ఆధిపత్యం చెలాయించి, తొలి సెట్‌ను 55-48తో కైవసం చేసుకుంది. రెండవ సెట్ 55-55తో సమంగా ఉన్నప్పటికీ, భారత్ ఆర్చర్లు బలంగా పుంజుకున్నారు,

మూడవ సెట్‌లో కేవలం ఒక పాయింట్ మాత్రమే కోల్పోయి 59-56తో గెలిచి పోటీని ముగించారు. నాలుగు సెట్ల తర్వాత రెండు జట్లు 232 పాయింట్లతో సమంగా నిలిచిన తర్వాత షూట్‌ఆఫ్ ద్వారా నిర్ణయించబడిన ఉత్కంఠభరితమైన సెమీఫైనల్లో కుశాల్ దలాల్, గణేష్ తిరుమురు మరియు మిహిర్ అపార్ త్రయం ఐదవ సీడ్ ఆస్ట్రేలియాను ఓడించడంతో కాంపౌండ్ పురుషుల టీమ్ ఈవెంట్‌లో భారతదేశం కూడా పతకాన్ని ఖాయం చేసుకుంది. ఫైనల్లో భారత్ ఆర్చర్లు కజకిస్తాన్‌తో తలపడనున్నారు. ఇక షణ్ముఖి బుడ్డే, తేజల్ సాల్వే మరియు తనిష్కా తోకల్‌లతో కూడిన టాప్‌సీడ్ భారత కాంపౌండ్ మహిళల జట్టు నాల్గవ సీడ్ కజకిస్తాన్‌ను 230-229 తేడాతో ఓడించి మరో పతకాన్ని నిర్ధారించుకుంది. వారు ఫైనల్‌లో మలేషియాతో తలపడతారు. అయితే, భారత మహిళల రికర్వ్ జట్టు నిరాశపరచింది. ఐదో సీడ్ వైష్ణవి పవార్, కీర్తి, తమన్నాతో కూడిన జట్టు ఐదు సెట్ల పోరాటం తర్వాత షూట్‌ఆఫ్‌లో నాల్గవ సీడ్ జపాన్ చేతిలో 4-5 తేడాతో ఉత్కంఠభరితమైన క్వార్టర్ ఫైనల్‌లో ఓడిపోయారు. వారు తొలి సెట్‌ను 47-49 తేడాతో కోల్పోయారు. జపాన్ 5-5తోను, రెండవ సెట్‌లో 3-4 మాత్రమే చేయగలిగిన తర్వాత మరింత దిగజారిపోయారు. భారత్ జట్టు మూడవ సెట్‌ను 55-53తోను, నాల్గవ సెట్‌ను 54-52తో కైవసం చేసుకున్న తర్వాత స్కోర్‌లను 4-4తో సమం చేయడానికి గొప్ప స్థితిని ప్రదర్శించారు. షూట్‌ఆఫ్‌లో జపాన్ కేవలం రెండు పాయింట్ల ఆధిక్యంలో ఉంది.

### ఫుట్‌బాల్ టోర్నీ: తజకిస్థాన్ చేతిలో

# భారత్ ఓటమి



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ ఫుట్‌బాట్ టోర్నమెట్‌లో భారత పురుషుల జట్టు ఓటమిపాలైంది. సెప్టెంబర్‌లో జరగనున్న ఎఎఫ్‌సి అండర్23 ఆసియా కప్-2026 క్వాలిఫైయర్స్ సన్నాహాల్లో భాగంగా తుర్సుంజోడాలోని టాల్కో అరీనాలో గురువారం జరిగిన అండర్ 23 భారత్ పురుషుల జట్టు తజికిస్తాన్ చేతిలో 2-3 తేడాతో ఓడిపోయింది. మోహన్ బగాన్ సూపర్ జెయింట్ ఫార్వర్డ్ సుహైల్ అహ్మద్ భట్ 33వ నిమిషంలో ప్రతిష్టంభనను ఛేదించి భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత అన్సోర్ ఖబిబోవ్ గంట సమయంలో తజికిస్తాన్ తరపున గోల్ చేసి గోల్‌ను సమం చేశాడు. అయితే, నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఫార్వర్డ్ పార్థిబ్ గొగోయ్ 85వ నిమిషంలో భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. భారత్ మొదటి గోల్ కోసం, మాకార్టన్ కుడివైపు నుండి వేగంగా దూసుకుపోతూ, దూసుకు వస్తున్న సుహైల్ పిన్‌పాయింట్ తక్కువ క్రాస్ పంపాడు, అతను ఒకే టచ్‌తో బంతిని గోల్ కీపర్ దాటి వెళ్ళేలా చేశాడు. తజికిస్తాన్ తొలి గోల్ చేయడానికి కొన్ని నిమిషాల ముందు, ఇండియన్ సూపర్ లీగ్‌లో ఎఫ్‌సి గోవా తరపున ఆడుతున్న ఆయుష్ దేవ్ ఛెత్రికి రెడ్ కార్డ్ చూపించాడు. మ్యాన్ అడ్వాంటేజ్‌తో, 59వ నిమిషంలో ముసో ఖఖోరోవ్ ఇచ్చిన క్రాస్‌లో ఖబిబోవ్ టర్నింగ్ చేయడంతో ఆతిథ్య జట్టు స్కోరును సమం చేసింది. భారత్ రెండవసారి ఆధిక్యంలోకి వెళ్ళగలిగింది, మహమ్మద్ ఐమెన్ హాఫ్‌లైన్ దగ్గర బంతిని అడ్డగించి, పార్థిబ్‌కు ఖచ్చితమైన త్రూ బాల్ ఆడాడు, అతను కీపర్‌ను చుట్టుముట్టి గోల్ చేశాడు. అయితే, ఆతిథ్య జట్టు ఇంజూరీ టైమ్‌లో రెండు సెట్‌పీస్‌ల నుండి గోల్స్ చేయడంతో భారత్ ఆశ ఎక్కువసేపు నిలవలేదు. అబుబకర్ సులేమోనోవ్ ఇచ్చిన ఫ్రీకిక్‌ను ముహమ్మదిక్‌బోల్ టర్నింగ్ చేయడం ద్వారా తజికిస్తాన్‌ను సమం చేశాడు, ఆ తర్వాత అజీజ్‌బోవ్ ఒక కార్నర్‌లో ఆతిథ్య జట్టుకు అద్భుతమైన పునరాగమనాన్ని పూర్తి చేశాడు.





# నేటి నుండి ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్

### బ్యాటింగ్, బౌలింగ్‌లో సమస్యలు

### టీమిండియాను వేధిస్తున్న బలహీనతలు

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌జట్టు 5మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌లో ఇంగ్లాండ్‌ను ఎదుర్కోవడానికి సిద్ధమైంది. ఈ సిరీస్ ఈ నెల 20 నుండి ప్రారంభమవుతుంది. అయితే టీమిండియాకు ఇంగ్లాండ్ పర్యటన ఎప్పుడూ పెద్ద సవాల్‌గా నిలుస్తోంది. మరోపక్క ఈ సిరీస్‌కు ముందు, టీమ్ ఇండియాలో కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. టీమిండియాకు తలనొప్పిగా ఐదుప్రధాన బలహీనతలు ఉన్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి అనుభవజ్ఞులు టెస్ట్ ల నుంచి రిటైర్ అయిన తర్వాత, టీం ఇండియా బ్యాటింగ్ చాలా సమస్యలను ఎదుర్కొంటోంది. టీం ఇండియా బ్యాటింగ్ లైనప్‌లో అనుభవం లేదు. సాయిసుదర్శన్, కరుణ్‌నాయర్, శుభ్‌మాన్ గిల్, ఇంగ్లాండ్‌లో ప్రతి ఒక్కరూ బ్యాటింగ్ చేయడంలో ఇబ్బంది పడవచ్చు. ఆస్ట్రేలియాలో బుమ్రాపై భారత్ ఎక్కువగా ఆధారపడుతోంది.మరే ఇతర బౌలర్‌వికెట్లు తీయడం కనిపించలేదు. మహ్మద్‌షమీ కూడా ఈ పర్యటనలో లేదు, కాబట్టి బుమ్రా మరియు మహ్మద్ సిరాజ్‌లను ఆడించిన తర్వాత ఇంగ్లాండ్ పరుగులు సాధించే అవకాశం ఉంటుంది. బుమ్రా ఐదు టెస్ట్ మ్యాచ్‌లూ ఆడకపోవచ్చని భారత చీఫ్‌సెలెక్టర్ అగార్కర్ స్పష్టం చేశారు. అటువంటి పరిస్థితిలో, భారత యువ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ మరియు అనుభవజ్ఞుడైన శార్దూల్ ఠాకూర్ వంటి ఆటగాళ్ళు బాగా రాణిస్తారని ఆశిస్తున్నాడు. కుల్దీప్ యాదవ్‌కు కూడా బాధ్యత ఉంటుంది. భారత కొత్త కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ స్వదేశానికి వెలుపల బ్యాటింగ్ రికార్డు ప్రశ్నార్థకంగా ఉంది. టెస్ట్ క్రికెట్‌లో గిల్ సగటు 35, ఇది అంత బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న దేశానికి సరిపోదు. స్వింగ్ బాల్‌పై అతని బలహీనత కూడా అందరికీ తెలిసిందే. గిల్ కెప్టెన్సీకి పదోన్నతి పొందడంపై చాలా మంది మాజీ క్రికెటర్లు సందేహం వ్యక్తం చేశారు. అలాగే ఇంగ్లాండ్‌లో బ్యాటింగ్ చేసే పాత పద్ధతి చాలా సులభం. ముఖ్యంగా బంతి స్వింగ్ అవుతున్నప్పుడు. వారు స్వింగ్ ముందు తమ సమతుల్యతను కోల్పోతారు. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ స్వయంగా స్వింగ్ ముందు అంత బలంగా కనిపించడు. అయితే, కెఎల్ రాహుల్‌కు ఇంగ్లాండ్‌లో ఆడటంలో చాలా అనుభవం ఉంది. బ్యాటింగ్ సరిగా లేకపోవడంతో పాటు, భారత క్రికెటర్లు ఫీల్డింగ్ కూడా సరిగా లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు, సులభంగా క్యాచ్‌లు వదులుకుంటారు. స్లిప్ కార్డన్ కారణంగా ఇంగ్లాండ్‌లో భారత్ చాలా టెస్ట్ మ్యాచ్‌లను కోల్పోయింది. ఇంగ్లాండ్‌లో స్లిప్ క్యాచింగ్ అంత సులభం కాదు. డ్యూక్స్ బంతి కూడా చాలా స్వింగ్ అవుతుంది, బంతి స్టంప్‌లను దాటిన తర్వాత కీపర్ చాలా సమస్యలను ఎదుర్కొంటాడు. స్లిప్ ఫీల్డర్లకు కూడా ఇదే సమస్య వర్తిస్తుంది. బంతి అంచుకు చేరుకున్న తర్వాత కూడా స్వింగ్ అవుతుంది. కాబట్టి క్యాచింగ్ ప్రాక్టీస్ చాలా ముఖ్యం. ఇంగ్లాండ్‌ను ఢీకొట్టే ముందు వీటన్నింటినీ టీమిండియా అధిగమించాల్సి ఉంటుంది.

### ఆసియా స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో

# క్వార్టర్ ఫైనల్స్‌కు వేలవన్

### నిరాశ పరచిన అనాహత్, జోష్నా, ఆకాంక్ష

**న్యూఢిల్లీ:** ఆసియా స్క్వాష్ ఛాంపియన్‌షిప్-2025లో మూడో సీడ్ భారత ఆటగాడు వేలవన్ సెంథిల్‌కుమార్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. మలేషియాలోని కుచింగ్‌లో జరిగిన ఈ టోర్నీలో 16వ రౌండ్‌లో తన జపాన్ ప్రత్యర్థి టోమోటకా ఎండోను తేలికగా ఓడించి, మూడు ఆటలలో (11-3, 11-1, 11-4) కేవలం 8 పాయింట్లు మాత్రమే కోల్పోయి మ్యాచ్‌ను కైవసం చేసుకుని చివరి 8లో తన స్థానాన్ని నిర్ధారించుకున్నాడు. ప్రస్తుత రజత పతక విజేత వేలవన్, గత ఎడిషన్ నుండి తన స్వర్ణం సాధించడంతో పాటు, సౌరవ్ ఘోషల్ తర్వాత ఆసియా వ్యక్తిగత టైటిల్‌ను గెలుచుకున్న రెండవ భారతీయుడిగా అవతరించాలని పట్టుదలతో ఉన్నాడు.



అంతకుముందు, వేలవన్ మొదటి రౌండ్‌లో బై పొందిన తర్వాత రెండో రౌండ్‌లో చైనాకు చెందిన లి హైజెన్‌పై వరుస గేమ్ విజయంతో పోటీని ప్రారంభించాడు. సూరజ్ చంద్ తన ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో హోమ్ ఫేవరెట్ అమీషేన్‌రాజ్ చందరన్ చేతిలో నాలుగు గేమ్‌లలో (11-5, 3-11, 4-111, 3-11) ఓడిపోవడంతో క్వార్టర్ ఫైనల్స్‌లో ఉన్న ఏకైక భారతీయుడు అతనే అయ్యాడు. క్వార్టర్ ఫైనల్లో అతను మలేషియాకు చెందిన జోచిమ్ చువాతో తలపడనున్నాడు, ఈ మ్యాచ్ విజేత అతనికి కనీసం కాంస్య పతకాన్ని నిర్ధారిస్తాడు. కాగా మహిళల సింగిల్స్‌లో జరిగిన 16వ రౌండ్‌కు చేరుకోకపోవడంతో భారతదేశం నిరాశపరిచింది. అనాహత్ సింగ్ మరియు జోష్నా చినప్ప వైదొలిగిన తర్వాత, ఆకాంక్ష సలుంఖే భారత డబ్ల్యూఎస్ బృందానికి నాయకత్వం వహిస్తోంది. కానీ ఆమె రెండవ రౌండ్‌లో మలేషియాకు చెందిన విట్నీ ఇసాబెల్లె విల్సన్ చేతిలో ఓడిపోయి ఘోర పరాజయం పాలైంది. ఫలితంగా వరుసగా మూడో ఎడిషన్‌లో మహిళల సింగిల్స్‌లో భారత్‌కు ఆసియా పతకం చేజారినట్లే అయింది. 2019లో టైటిల్ గెలుచుకున్న జోష్నా చిన్నప్ప భారతదేశం తరపున చివరిగా ఆసియా పతకం గెలుచుకుంది.





# పట్టుబిగిస్తున్న శ్రీలంక

### తొలి ఇన్నింగ్స్‌లో 127 రన్స్‌తో బంగ్లా ఆధిక్యం

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో శ్రీలంక పట్టు బిగిస్తోంది. నాలుగో రోజు గురువారం ఆట ముగిసే సమయానికి శ్రీలంక తమ తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు నష్టానికి 368 పరుగులు చేసింది. క్రీజులో కమిందు మెండిస్ (37), ధనుంజయ డి సిల్వా (17) ఉన్నారు. లంక బ్యాటర్లలో ఓపెనర్ ఫాథుమ్ నిస్సాంక అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ రైట్ హ్యాండ్ బ్యాటర్ తృటిలో డబుల్ సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. 256 బంతుల్లో 23 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 187 పరుగులు చేసి ఔటయ్యాడు. నిస్సాంక చండీమాల్ (54)తో కలిసి రెండో వికెట్‌కు 157 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 495 పరుగుల భారీ స్కోర్ సాధించింది. 9 వికెట్లు నష్టానికి 484 పరుగులతో ఓవర్ నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన బంగ్లా జట్టు కేవలం 11 పరుగులు మాత్రమే చేసి తమ ఇన్నింగ్స్‌ను ముగించింది. బంగ్లా బ్యాటర్లలో ముష్ఫికరల్ రహీమ్ (350 బంతుల్లో 163 పరుగులు, 9 ఫోర్లు), కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో (279 బంతుల్లో 148 పరుగులు, 15 ఫోర్లు, 1 సిక్స్) భారీ సెంచరీలతో కదం తొక్కారు. వీరిద్దరితో పాటు వికెట్ కీపర్, బ్యాటర్ లిటన్ దాస్ (123 బంతుల్లో 90 పరుగులు, 11 ఫోర్లు, 1 సిక్స్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. శ్రీలంక బౌలర్లలో అశిత ఫెర్నాండో 4 వికెట్లు, మిలన్ రత్నానాయకే 3 వికెట్లు, తరిందు రత్ననాయకే 3 వికట్లు పడగొట్టారు.

# వాణిజ్యం

# నష్టాలను వీడని స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 19:** ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మన సూచీలు మరోసారి నష్టాల్లోనే ముగిశాయి. అంతర్జా తీయ మార్కెట్ల నుంచి బల హీన సంకేతాలు, క్రూడాయిల్ ధరల్లో హెచ్చుతగ్గులు దీనికి తోడయ్యాయి. ప్రతీకార సుంకాల అమలుకు ట్రంప్ విధించిన 90 రోజుల విరామం గడువు సమీపిస్తుండడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో రోజంతా మొస్తరు శ్రేణిలో కదలాడిన సూచీలు.. స్వల్ప నష్టాల్లో ముగిశాయి. బ్లూచిప్ స్టాక్స్ స్వల్ప స్థాయిలో కదలాడగా.. మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్ మాత్రం అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 81,403.94 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,444.66) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,191.04 81,583.94 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 82 పాయింట్ల నష్టంతో 81,361.87 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 18.80 పాయింట్ల నష్టంతో 24,793.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి



మారకం విలువ 86.72గా ఉంది. అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్, నెస్లే ఇండియా షేర్లు నష్టాల్లో ముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఎల్‌అండ్‌టీ, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్‌క్రూడ్ బ్యారెల్ 76.90 డాలర్ల వద్ద కొనసాగింది. బంగారం ఔన్సు 3,392 డాలర్ల వద్ద ట్రేడయింది.

# గోల్డ్ ఈటీఎఫ్‌లతో రెట్టింపు రాబడులు

**న్యూఢిల్లీ, జూన్ 19:** ఎల్‌ఐసీ ఎంఎఫ్ గోల్డ్ ఈటీఎఫ్ మూడు సంవత్సరాల కాలంలో 23.32 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దీని నిర్వహణలో ఉన్న ఆస్తులు రూ.330 కోట్లు కాగా మే 9, 2025 నాటికి దాని నికర ఆస్తి విలువ (ఎన్‌ఏవీ) రూ. 8,848.3616గా ఉంది. దేశీయ బంగారం ధరతో పోలిస్తే ఈ ఈటీఎఫ్ నవంబర్ 2011లో ప్రారంభమైనప్పటి నుంచి 8.42 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. యూటీఐ గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ మూడు సంవత్సరాల కాల వ్యవధిలో 23.14 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దీని ఏయూఎం రూ.1,983 కోట్లు కాగా మే 9, 2025 నాటికి దాని ఎన్‌ఏవీ రూ.82.5825గా ఉంది. బంగారం దేశీయ ధరతో పోలిస్తే ఈ ఫండ్ మార్చి 2007లో ప్రారంభమైన ప్పటి నుంచి 12.65 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. ఇన్వెస్కో ఇండియా గోల్డ్ ఈటీఎఫ్ 3 సంవత్సరాలలో 22.84 శాతం వార్షిక రాబడిని అందించింది. దీని ఆస్తి బేస్ రూ. 277 కోట్లు కాగా, మే 9, 2025 నాటికి దాని యూనిట్ ధర రూ.8,528.7274గా ఉంది. దేశీయ బంగారం



ధరతో పోలిస్తే ఈ ఫండ్ మార్చి 2010లో ప్రారంభించినప్పటి నుండి 11.24 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. క్వాంటం గోల్డ్ సేవింగ్స్ ఫండ్ మూడు సంవత్సరాల కాల వ్యవధిలో గోల్డ్ ఇటిఎఫ్ 22.69 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దీని ఏయూఎం రూ.192 కోట్లుగా ఉంటే మే 9, 2025 నాటికి దాని ఎన్‌ఏవీ రూ. 37.5149గా ఉంది. బంగారం దేశీయ ధరతో పోలిస్తే ఈ ఫండ్ మే 2011లో ప్రారంభమైనప్పటి నుంచి 9.86 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. హెచ్‌డీఎఫ్‌సీ గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ మూడు సంవత్సరాలలో 22.65 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దీని నిధి పరిమాణం రూ. 3,871 కోట్లు కాగా, మే 9, 2025 నాటికి దాని యూనిట్ ధర రూ. 30.6635గా ఉంది. దేశీయ బంగారం ధరతో పోలిస్తే ఈ ఫండ్ జనవరి 2013లో ప్రారంభమైనప్పటి నుండి 8.55 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది.




# వారెన్ బఫెట్ రూ.52వేల కోట్ల విరాళం!

**న్యూఢిల్లీ, జూన్ 19:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన వారెన్ బఫెట్ మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. దాతృత్వ కార్యక్రమాల కోసం ఈ ఏడాది 6 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.52వేల కోట్లు) విలువైన బెర్క్‌షైర్ హాథ్‌వే వాటాలను విరాళంగా ప్రకటించనున్నారు. దీనిపై త్వరలోనే ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. బెర్క్‌షైర్ హాథ్‌వే సీఈఓ అయిన బఫెట్ 2006 నుంచి ఏటా జూన్‌లో ఇలా దాతృత్వ కార్యక్రమాల కోసం తన వాటాల్లో కొంత విరాళంగా ఇస్తోన్న సంగతి తెలిసిందే. ఈ మొత్తాన్ని గేట్స్ ఫౌండేషన్‌తో పాటు తన కుటుంబానికి చెందిన నాలుగు ఫౌండేషన్లకు అందజేస్తున్నారు. ఏటా తాను విరాళమిచ్చే వాటాల్లో 5శాతాన్ని బఫెట్ తగ్గిస్తూ వస్తున్నారు. అయితే, బెర్క్‌షైర్ కంపెనీ షేర్ల విలువ పెరుగుతుండటంతో ఈ విరాళాల మొత్తం కూడా పెరుగుతోంది. గతేడాది జూన్‌లో ఆయన విరాళాల ప్రకటన చేసిన తర్వాత నుంచి ఇప్పటివరకు కంపెనీ షేరు విలువ 19శాతం పెరిగింది. 2006 నుంచి ఇప్పటివరకు బెర్క్‌షైర్ కంపెనీల్లో తన వాటా నుంచి సగానికంటే ఎక్కువే బఫెట్ విరాళంగా ఇచ్చేశారు. దీంతో ఆయనకు ఇప్పుడు కంపెనీలో 198119 క్లాస్‌ఎ షేర్లు ఉన్నాయి. వీటి విలువ ప్రస్తుతం దాదాపు 144 బిలియన్ డాలర్లుగా ఉంది. బఫెట్ ఏటా ఇచ్చే విరాళాల్లో అత్యధికం అంటే దాదాపు 75శాతం గేట్స్ ఫౌండేషన్‌కే వెళ్తుంది. మిగతా మొత్తం తన కుటుంబానికి చెందిన స్వచ్ఛంద సంస్థలకు కేటాయించారు.



# సాఫ్ట్ డ్రింక్స్‌పై రిలయన్స్ దృష్టి..

**ముంబై, జూన్ 19:** ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ కన్జ్యూ మర్ ప్రోడక్ట్స్ సంస్థ శీతల పానీయాల వ్యాపారంపై దృష్టిసారించిం ది. ఈ వ్యాపారంపై పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతోంది. రాబోయే 1215 నెలల్లో దాదాపు రూ.8 వేల కోట్లకు వరకు పెట్టుబడులు పెట్టాలని భావిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తద్వారా శీతల పానీయాల విభాగంలో పెప్సీ, కోకాకోలా వంటి బహుళజాతి సంస్థల తోపాటు దేశీయంగా ఉన్న చిన్న బ్రాండ్లకు సైతం సవాలు విసరా లని చూస్తోంది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ ద్వారా 2022లో శీతల పానీయాల విభాగంలోకి రిలయన్స్ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కాంపా కోలా, సోస్యో సాఫ్ట్‌డ్రింక్స్‌తో పాటు స్పిన్నర్ స్పోర్ట్స్ డ్రింక్, సన్‌క్రష్ జ్యూస్, ఇండిపెం డెన్స్ వాటర్ బాటిళ్లను విక్రయి స్తోంది. వీటి ఉత్పత్తిని మరింత పెంచేం దుకు 1012 గ్రీన్‌ఫీల్డ్, కో ప్యాకింగ్ ప్లాంట్లను ఏర్పాటుచేయాలని కంపెనీ భావిస్తోంది. ఇందుకోసం రూ.68వేల కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలనుకొంటోంది. రిలయన్స్ కన్జ్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ పెట్టబోయే పెట్టుబడుల్లో ఇప్పటివరకు ఇదే అత్యధికం కావడం గమనార్హం. రిలయన్స్‌తో పాటు, భాగస్వామ్య కంపెనీలు కలిసి ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో గువాహటిలో జెరిఖో ఫుడ్స్ అండ్ బేవరేజస్ ఎల్‌ఎల్‌పీతో కలిసి సాఫ్ట్ డ్రింక్స్, వాటర్ బాటిళ్ల ఉత్పత్తి ప్లాంట్‌ను నెలకొల్పింది. ఈశాన్య ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకొని ఈ ప్లాంట్‌ను కంపెనీ ఏర్పాటు చేసింది. త్వరలో బిహార్‌లోనూ ఇలాంటి ప్లాంట్ అందుబాటులోకి రాబోతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.